ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, డిశంబరు 22, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- IX నంబరు --4

శక సంవత్సరము - 1928, పుష్యం - 1

**FRIDAY, THE 22nd DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- IX No. - 4**

**1 - Pushyam, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఎనిమిదవ సమావేశము : పదవ రోజు )**

**శుక్రవారము, డిశంబరు 22, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు, వాయిదా వేయబడిన ప్రశ్నలు మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము-1)

3. ప్రకటన

    టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి

4. సభా కార్యక్రమము

5. నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై వ్యవసాయ శాఖామంత్రి ప్రకటన

6. ప్రకటన

7. నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై వ్యవసాయ శాఖామంత్రి ప్రకటన(కొనసాగింపు)

8. ప్రభుత్వ బిల్లు

    1. 2006, ఆంధ్రప్రదేశ్ తహసిల్దార్లు, ఉప తాహసిల్దార్ల (నిర్దేశముల అన్వయ) (రద్దు) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం. 37) (ఆమోదించబడినది)

9. సభా కార్యక్రమము

10. ప్రభుత్వ తీర్మానము

    తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

11. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    మార్గదర్శి ఫైనాన్షియర్స్ వారు చట్ట విరుద్ధంగా నాన్ బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని వచ్చిన ఆరోపణల గురించి

12. వివరణలు

    1. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మరియు వెనుకబడిన తరగతుల వసతి గృహములు, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలల స్థితిగతుల మెరుగుదలకు మరియు ఉపకార వేతనాల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి
    2. విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి
    3. పన్నెండవ శాసనసభ ఎనిమిదవ సమావేశపు గణాంక వివరములు


-------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

(జె.సి.దివాకరరెడ్డి తెలంగాణా ప్రజలకు బేషరుతుగాక్షమాపణ చెప్పాలి, నిధులలో న్యాయాన్ని కోరితే నిందలు వేస్తారా? జె.సి. దివాకరరెడ్డిని మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి అని టిఆర్ఎస్ శాసన సభ్యులు ప్లకార్డ్సు ప్రదర్శించారు)

( గీత కార్మికులకు అను కూలమైన నూతన ఎక్సైజ్ పాలసీని వెంటనే ప్రకటించాలి , ప్రభుత్వం చేతకాని తనం చేతి వృత్తుల పనులు హతం, అని సిపిఎం శాసన సభ్యులు ప్లకార్డ్సు ప్రదర్శించారు)

( పేదల సంక్షేమం సున్న, ఇదేనా ఇందిరమ్మ ప్రభుత్వం అని టిడిపి శాసన సభ్యులు ప్లకార్డు ప్రదర్శించారు)

( మార్గదర్శిపై చర్చ జరపాలని కాంగ్రేస్ శాసన సభ్యులు ప్లకార్డ్సు ప్రదర్శించారు)

MR. SPEAKER: Adjournment Motions have been received today. The Adjournment Motion given notice of by Sri T. Devender Goud garu and others regarding the poor living condition of artisans and saving of 9,299 crores allocated for welfare programmes as pointed out in C & A.G Report is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the comments made by the Minister for Panchayat Raj hurting the feelings of Telangana people is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the problems faced by the artisans in the State is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding allocation of special budget for artisans and the steps to be taken for their welfare is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding utilisation of services of RMP and PMP doctors is disallowed.

The Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding problems faced by the people in girijan areas due to natural calamities and waiver of loans is disallowed.

Today is the last day and I request all the Members to kindly co-operate. We have a lot of agenda today.

(Interruptions)

MR. SPEAKER: Vijayarama Rao garu ఒక నిమిషం వినండి, I want all the placards down please. I want all the placards down. It is not good. No placards. All the placards

down. Every day I am telling. In fact, in the first BAC meeting itself, I have said. The rules do not permit placards.

(Interruptions)

Abstain from bringing the placards. The rule position I am telling you. I am also appealing to you. It does not reflect well on us. ఈ రోజు లాస్టుడే , గత వారం రోజుల నుంచి అనేక సందర్భాలలో ఈ అడ్జెర్నమెంటు మోషన్సు మీరు ఇవ్వడం జరిగింది. ప్రతి అడ్జర్నమెంటు మోషన్ ఈ హౌస్‌లో ఏదో రూపంలో చర్చించడానికి ప్రయత్నాలు చేశాము కూడా మీరు స్టేట్‌మెంట్సు కావాలని చెప్పారు. సుమారు 5 స్టేట్‌మెంట్సు ఉన్నాయి, గత వారం రోజుల నుంచి అడ్జెర్నమెంటు మోషన్సుపైన. సి అండ్ ఎజి రిపోర్టుపైన వారి అబ్జర్వేషన్సుపైన ఒక అడ్జెర్నమెంటు మోషన్ ఇవ్వడం జరిగింది. ఈ ఇష్యూను మీకు కూడా తెలుసు గపూర్‌సాబ్, సి అండ్ ఏజి రిపోర్టుపైన మళ్లీ దాంట్లో కామెంట్సు ఉంటాయి. పబ్లిక్ అకౌంట్సు కమిటి ఉంటుంది. They will also review the whole thing. Today is the last day of the Winter Session. కావున లిస్టి ఆఫ్ అంజెండా ఈరోజు చాలా హెవీగా వున్నది. లెఫ్టుఓవర్ ఎజండాలో మీరు అడిగిన అనేక అంశాలపైన ఈ రోజు నా దగ్గర 5 స్టేట్‌మెంట్సు ఉన్నాయి. ప్రభుత్వం ముందుకు వచ్చి 5 స్టేట్‌మెంట్సు చేస్తున్నారు. అనేక అంశాలపైన పోతిరెడ్డిపాడుపైన నిత్యావసర సరుకుల దాని పైన ఇంకా ఎస్.సి., బి.సి., హాస్టల్సులో పిల్లలకు కావలసిన సౌకర్యాలపైన ఈ విధంగా5,6 స్టేట్‌మెంట్సు ఉన్నాయి. All the issues have to be taken up. My appeal to the Hon'ble Members is kindly understand. Today is the last day and let us finish the agenda. I am appealing to you. ఇప్పుడు విజయరామారావుగారు

(Interruptions)

MR. SPEAKER: ఇప్పుడు వాఖ్యలపైన, విజయరామారావుగారు మీరు దయచేసి వినండి, మీరు మినిష్టర్‌గారి రిమార్క్సు, మీరు కామెంటు చేయాలని అనుకున్నారు We will sort it out. We will clarify it. నేను మినిష్టర్‌గారిని మిమ్ములను నా చాంబర్ లోకి పిలుస్తాను If anything is there we will work it out. మీరు దయచేసి సహకరించండి ఈ రోజు లాస్టు డే కాబట్టి అజెండా మీరు అడిగిన అంశాలు చాలా వున్నాయి. నేను మినిష్టరుగారిని మిమ్ములను పిల్చి నా చాంబర్‌లోకి I will sort it out. He will also explain his view point. నేను మాట్లాడుతాను If you are not satisfied you can take your action. If you are not satisfied then you can take it up. Leave it there. I appeal to all the Hon'ble Members. No placards in the House please. You know the procedure.

MR. SPEAKER: గఫూర్‌సాబ్ సి అండ్ ఏజి అబ్జర్వేషన్సుని పరిశీలించడానికి పబ్లిక్ అకౌంట్సు కమిటి వుంది. ఈ కాగ్ రిపోర్టు పరిశీలించడానికి పబ్లిక్ అకౌంట్సు కమిటి వుంటుంది, దానికి అపోజిషన్‌లో ఉన్న గౌరవ సభ్యులు దానికి చైర్మన్ headed by a senior Member in this House.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను సభకు నా వినయపూర్వకమైన విజ్ఞప్తి ఏమిటంటే మనం ఏర్పాటు చేసుకున్నటువంటి కార్యక్రమం పరంగా ఈరోజు లాస్టు డే, ఈ సిటింగ్‌కు సంబంధించినంతవరకు చాలా బిజినెస్ పెండింగ్ ఉన్నది. ప్రభుత్వం కొన్ని ప్రధానమైనటువంటి ప్రజా సమస్యల మీద ప్రకటనలు చేయాలి అని ప్రభుత్వ ఉద్దేశ్యం, ప్రతిపక్షాలు కోరాయి. తమ చాంబరులో చేసుకున్న నిర్ణయం ప్రకారంగా ప్రకటనలు చేయడానికి నిన్న, మొన్న నుంచి ప్రయత్నిస్తున్న సాధ్యం కావడంలేదు. అలాగే మరికొంత లెఫ్టోవర్ బిజినెస్ వుంది. ఇవి అన్ని కూడా ప్రజలను వేదిస్తున్న సమస్యలు మీరు లేవనెత్తిన అంశాలకు ప్రాధాన్యం లేదని నేను అనను సర్, వరుస క్రమంలో ఇంతకుముందు మనందరం కూడా ఏకగ్రీవంగా తొలుతగా చర్చించుకొని

చేసుకున్న అంగీకారం ప్రకారంగా వరుసలో వచ్చే కాలాన్ని మనం వృధా చేసుకోకుండా మిగుల్చుకొని మీరు ఏ సమస్యని ప్రస్తావన చేసేదానికి ప్రయత్నం చేసినా స్పీకర్‌గారి అనుమతితో మీరు ప్రస్తావనచేయవచ్చు ఇంతకుముందు చేసుకున్నటువంటి ఏర్పాటు గవర్నమెంటు చేసిన ఏర్పాటు కాదు. ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రక్షాన, ప్రతిపక్షాల ప్రతినిధులు అందురు కూర్చొని ఇంకా చర్చలు చేసి కొన్ని అంగీకారానికి రావడం జరిగింది. దయచేసి సమయాన్ని వృధాచేసుకోకుండా మనం చేసుకున్న ఏర్పాటును మనం అంగీకరించి, కాలక్షేపం చేయడానికి బదులుగా కార్యక్రమం చేపడదాము. కార్యక్రమంలో మీరు మాట్లాడండి స్పీకర్‌గారి అనుమతితో మాట్లాడండి ఇంకా యాడ్ చేయండి, యాడ్ చేయించండి, మేము అభ్యంతరం పెట్టం .

మిస్టర్ స్పీకర్:అవునండి సి అండ్‌ఎజి రిపోర్టు వచ్చిన తరువాత సి అండ్ ఎజి రిపోర్టు పైన గవర్నమెంటు కామెంట్సు ఉంటాయి. మీకు తెలియంది ఏమి లేదు.
ఉ.8.40

అవునండీ ఇప్పుడు సి అండ్ డి.జి ఆ రిపోర్టు ఉంటుంది. అందులో గవర్నమెంట్ కామెంట్స్ ఉంటాయి. ఈ విషయం మీకు తెలియనిది కాదు. మన శాసన సభా కమిటీ ఉంది. Kindly understand. శాసన సభా కమిటీ వాటిని పరిశీలిస్తుంది. That is enough. Kindly co-operate. Kindly understand. గఫూర్ గారూ మనకు శాసన సభా కమిటీ ఒకటి ఉంది. అది సీనియర్ ఆఫ్ ది హౌస్ మెంబర్సు ఆధ్వర్యంలో పరిశీలిస్తుంది. దానిని దయచేసి మీరు గమనించాలి. అందుకే పి.ఎ.సి కమిటి ఉంది.

(At this juncture, the TRS Members entered the Well of the House. )

Madam, this is not proper. Kindly understand it. Go back to your seats. మీరు అందరూ అర్థం చేసుకోవాలి. మినిస్టరు గారు మీతో మాట్లాడుతారు. ఈ ఇష్యూపైన మినిస్టరు గారు మీతోను, మీ పార్టీ సభ్యులతోను మాట్లాడుతారు. మీరు గానీ వారు గానీ మీ మధ్య ఏమి జరిగిందో నేను అడగను. నేను వారిని ఛాంబర్సుకు పిలిపించి చెబుతాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, 610 జీవో పైన సబ్ కమిటీ కి సంబంధించి అధికారులతో డిస్కస్ చేస్తున్నప్పుడు ఈ పవిత్రమైన ప్రాంగణంలో జిందాబాద్ , ముర్దాబాద్ అంటూ టిఆర్ఎస్ సభ్యులంతా అరవడం , మాట్లాడటం, సరైన పద్ధతి కాదని, సరైనది కాదనేటువంటి ఉద్దేశ్యంతో మేము మాట్లాడాం తప్ప హౌస్‌లో ఇచ్చే ఫండ్సు విషయంలో మాట్లాడలేదు. మీరు ఆ విధంగా జిందాబాద్, ముర్దాబాదు అని చెప్పడం గురించి నేను మాట్లాడినటువంటి మాటలవల్ల వారికి బాధ కలిగిస్తే , ఆ మాటలను వెనుకకు తీసుకోవడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

MR. SPEAKER: If the Members are hurt he has withdrawn it. హరీష్ రావు గారు మంత్రి గారు తాము చేసిన రిమార్క్సుకు మీరు భాధ పడి ఉంటే తమ మాటలను విత్ డ్రా చేసుకుంటున్నామని చెప్పారు. Please go back to your seats. Those remarks he has withdrawn. If you are hurt he has withdrawn those remarks. Have you heard what did he say? This is not good. Please go back to your seats. He has withdrawn it. విజయ

రామా రావు గారు  మంత్రి గారు తమ మాటలను విత్‌డ్రా చేసుకుంటున్నామని చెప్పారు .Vijaya Rama Rao garu, you have to co-operate.  మీరు అర్థం చేసుకోవాలి.  He has withdrawn.  You have to co-operate with me in the larger interests of running of the House and today is the last day of the Session.  The Minister has expressed his regrets.  He has gone on record. రికార్డులోకి పోయింది.  ఇంక మీకు ఏమి కావాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :    అధ్యక్షా,  ఇవ్వాళ పేపర్లో వచ్చిన విషయాన్ని  చూశాను.   తర్వాత దివాకర రెడ్డి గారు ఇచ్చిన ఎక్స్‌ప్లనేషన్‌ను  కూడా  లోపల నుంచి విన్నాను.   మీరు చెప్పింది విన్నాను.   I heard what he said.  ఆయన చెప్పిందల్లా     తాను  అన్న మాటలకు మీరు హర్ట్ అయివుంటే  వాటిని విత్‌డ్రా  చేసుకుంటామని అన్నారు.

(Interruptions)

హరీష్ రావు గారు  మీరు You are youngesters   ఫస్ట్ టైం  అసెంబ్లీకి వచ్చారు.   Please do not allow the tempers to get flared.  విత్‌డ్రా  అనేది చాలా పెద్ద  మాట.   ఇంతకూ. జరిగింది ఏమిటంటే ఆయన అన్నదేమిటి?  610 జీవో ఇంప్లిమెంటేషన్ గురించి తన ఛాంబర్‌లో అసెంబ్లీ ప్రిమిసెస్‌లో, అదీ  స్పీకర్ ఆధ్వర్యంలో ఉండే అసెంబ్లీ ప్రిమిసెస్‌లో తమ ఛాంబర్స్‌లో  610 జీవో ఇంప్లిమెంటేషన్ గురించి అధికారులతో మాట్లాడుతున్నప్పుడు తెలంగాణాకు సంబంధించిన  ప్రయోజనాలను , ఆ ప్రయోజనాలకు  ఎక్కడ ఇబ్బంది కలుగుతుందోనని, ఆ విధంగా ఇబ్బంది జరుగకుండా  చూసుకోవాలన్న ప్రయత్నాలు చేస్తున్నప్పుడు

(Interruptions)

ఆ విధంగా  వారు ప్రయత్నం చేస్తున్నప్పుడు He is duly discharging his duties.  ఆ విధమైన ప్రయత్నం ఆయన చేస్తున్నప్పుడు బయట టిఆర్‌ఎస్ పార్టీకి  సంబంధించిన అభ్యర్థులు , జిందాబాద్  , ముర్దాబాద్ అంటూ అరవడం చేస్తుంటే , మంత్రి గారు తాము  తెలంగాణా ప్రయోజనాలకోసం  తాము చేస్తున్న డిస్కషన్‌కు ఇబ్బంది కలుగుతుందన్న   సందర్భంలో తాను అన్న మాటలు టిఆర్‌ఎస్ వారికి  బాధ కలిగించినట్లైతే  నేనన్న మాటలను విత్‌డ్రా చేసుకోవడానికి  వెనుకకు పోనన్నారు.    వారు వీరు ఏమి అనుకున్నారు అన్న మాటలలోకి నేను వెళ్లను.  వాటిని నేను మళ్లీ చెప్పవలసిన  పని లేదు.   అవన్నీ పేపర్లో చ్చాయి.  అటువంటి మాటను నేను  అనను. మంత్రి గారు చెప్పిన మాటలు ,  ఉద్దేశ్యం, వారు అప్పుడు చేస్తున్న పనికి ఇబ్బందిని  టిఆర్‌ఎస్ సభ్యులు  కలుగచేస్తున్నప్పుడు , తెలంగాణా ప్రజలకు    ఇబ్బంది కలుగ కుండా ఉండాలన్న సందర్భంలో తాను  అన్నటువంటి మాటలు  టిఆర్‌ఎస్ పార్టీ  వారికి  ఏదైనా  బాధ కలిగిస్తే వాటిని  I withdraw" చేసుకుంటానని మంత్రి గారు  అన్నారు.  To the best of my knowledge in democratic practice it is a perfectly understandable thing.  I urge upon the TRS Members. ఎక్కడైనా ఏ ఒక్కరూ  ఒక లెవెల్ దాటి పోకూడదు.  Just leave it there.  You just leave it there.  We should not go beyond certain levels.  I urge upon the TRS Members to just leave it there.

MR. SPEAKER: We will leave it there.

డా.జి. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) :  అధ్యక్షా,  టి.ఆర్.ఎస్ శాసన సభ్యులకు ప్రజాస్వామ్య బద్ధంగా  తెలంగాణాకు సంబంధించిన నిధుల కేటాయింపు  పర్టిక్యులర్‌గా హడ్కో నిధులు  తెలంగాణాకు కేటాయించే  ఇతర నిధుల  గురించి వారికి  రిప్రెజెంట్  చేయడానికి వెళ్లిన సందర్భంగా గతంలో  కూడా వారికి రిప్రెజెంట్ చేశాము.   వారు ఇవ్వము అని అన్నారు.   మొన్న మా  సమస్యలను వారికి చెప్పుకునేందుకు, మళ్లీ

రిప్రెజెంట్ చేయడానికి వెళ్లిన సందర్భంగా ఆ రోజు మేము డిమాండు చేశాము. మేము అందరం వేరే విధంగా చేయలేదు. ముర్దాబాద్, జిందాబాద్ అని అన లేదు. అప్పుడు వారు ఏమన్నారు సార్? తెలంగాణా వాంకి ఏమిస్తాం ? బొచ్చు ఇస్తాం అన్నారు. నిన్న తెలంగాణా శాసన సభలో వీధి రౌడీలుగా ప్రవర్తిస్తున్నారు అని చెప్పి చూపించారు. అలా ప్రవర్తించి చూపించాలా? మా డిమాండు తెలంగాణా ప్రాంతం 3 కోట్ల ప్రజానీకాన్ని వారు అవమానపరచారు. తెలంగాణా ఉద్యమకారుల మనసులను వారు గాయపరిచారు. అందుకే జె.సి. దివాకర రెడ్డి గారు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

ఉ.8.50

అప్పటి వరకు మా హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తాము. మేము ఈ సభలో నిరసన వ్యక్తం చేస్తాము.

(కొంత మంది టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు పోడియం వద్దకు దూసుకొని వచ్చారు)

మిస్టర్ స్పీకర్ :- ఇప్పుడు మంత్రిగారు ఏమి చెప్పారంటే what did he say?. దయచేసి అర్థం చేసుకోవాలి. Withdrawing the remarks అంటే he has already expressed his regrets. మీరు హర్ట్ అయి ఉన్నారు. అది మంచి మాట కాదు. వారు అంగీకరించారు. He has withdrawn it. Now we have to leave it here. హరీష్‌రావు గారు వారు (మంత్రి) వితడ్రా చేసుకొన్నారు. మీకు ఫరథర్‌గా ఏమి కావాలన్నా మీరు నాకు నోటీస్ ఇవ్వాలి. దయచేసి నోటీసు ఇవ్వండి. ఈ విధంగా మొత్తం సభని స్టాల్ చేయడం సరైన విధానం కాదు. పోతిరెడ్డిపాడు పై చర్చ కావాలని అన్నారు. I will take it up immediately. I will set aside all the Questions immediately and take up Pothireddipadu issue.

(అంతరాయం)

(నాయని నర్శింహా రెడ్డిగారు ఇది అనంతపూర్ కాదు, హైదరాబాద్. జె.సి. దివాకర్‌రెడ్డి గారు క్షమాపణ చెప్పాలి అని నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారు అంగీకరించారు. హరీష్‌రావు గారు, మీరు మాట్లాడిన విషయమ్మై వారు సమాధానం ఇస్తున్నారు. You go back to your seat. వారు మాట్లాడాలా వద్దా. Let him express his opinion. He has expressed his regrets. He said he has withdrawn it. You have heard. మంత్రి గారు ఏమి చెపుతారో వినండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :-అధ్యక్షా, నిన్న అన్న మాట గురించి, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన మాట గురించి ఎవరైనా బాధ పడితే నేను విత్‌డ్రా చేసుకొంటానని స్పష్టంగా చెప్పడం జరిగింది. నేను అనని మాటలను వారు ఇక్కడ చెపుతుంటే, వాటికి నేను బాధ్యుణ్ణి కాను. నిన్న ప్రెస్ కాన్‌ఫరెన్స్‌లో మాట్లాడిన మాటను విత్‌డ్రా చేసుకొంటాను. తెలంగాణా అంటే ప్రేమ ఉంది కాబట్టే మా డిపార్ట్‌మెంట్ నుండి మిగతా ప్రాంతాల కంటే తెలంగాణా కంటే ఎక్కువ ఖర్చు చేశామని మళ్లీ చెపుతున్నాను. వారు మనస్సులో ఏదో పెట్టుకొని ఈ సభకి వచ్చి అనని మాటలు ఆపాదిస్తే దానికి మేము సిద్ధంగా లేము. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అన్న మాటను నేను విత్‌డ్రా చేసుకోవడంలో నాకు అభ్యతరం లేదు.

(అంతరాయం )

( శ్రీమతి పద్మా దేవేందర్‌రెడ్డి గారు, నాయిని నర్శింహారెడ్డి గారు, 'విత్‌డ్రా చేసుకోవడం కాదు, క్షమాపణ చెప్పాలి' అని నినదించారు)

MR. SPEAKER: The Minister has expressed his regrets. ఇక్కడ కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. మీరు చెప్పింది, it is a normal parliamentary practice. It automatically means he has expressed his regrets. Minister Garu, if you want to express regrets you can do so. Withdrawal means regrets.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, నేను అన్న మాట ఒక పవిత్రమైన ఆవరణలో, ఒక ముఖ్యమైన విషయంలో మంత్రి వర్గ ఉపసంఘంలో సభ్యునిగా ఉండి మాట్లాడేటప్పుడు, మా కార్యక్రమాలకు అంతరాయం కలిగిందన్న ఉద్దేశ్యంతో , 'లాగా' అన్నాను తప్ప వీళ్లు అనే మాట ఎక్కడా అనలేదు. ఒకవేళ ఆ విషయంలో నేను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అన్న మాట వారికి బాధపడి ఉంటే, ఆ మాటను తప్పకుండా విత్‌డ్రా చేసుకొంటాను.

(అంతరాయం)

MR.SPEAKER: Now that is enough. He has made it very clear. Now you are crossing limits. Vijaya Rama Rao Garu, on the Floor of the House if a Hon'ble Minister has withdrawn his remarks, you have to take it in the true spirit of it. This is what parliamentary decency calls for. మీరు సభని నడుపుకోవాలని సీరియస్‌గా ఉనారా, లేదా. You want to run the House? Vijaya Rama Rao Garu, you are a Floor Leader. It is your responsibility also. మీ పై బాధ్యత ఉంది to advice your member. He has withdrawn his remarks. Please go back. I am telling you. This is not a good practice. You are not serious of running the House. I am setting aside all the questions and straightaway taking up Pothireddipadu issue. పోతిరెడ్డిపాడు పైనా, ధరల పెరుగుదలపైనా చ ర్చించుకొందాము. Nothing more on this..

(అంతరాయం )

దయచేసి మీరు మీ మీ సీట్స్‌కి వెళ్లి కూర్చోండి. మీరు అడిగారు. మంత్రి గారు సమాధానం చెప్పారు. Yesterday there was a request to take up price rise issue. Immediately after Pothireddipadu, I will take it up. Now this is the agenda. Now, on Pothireddipadu. Please go back to your seats

(అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, నేను ఇప్పుడు లేచి మాట్లాడేది not to precipitate the issue.

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్) :- అధ్యక్షా, వారన్న మాటలను మేము పత్రికల్లో చూశాము. అదే విధంగా ఇదేదో మొదటిసారి ఈ మంత్రి గారు ఏదో ఒకటి నోరు జారి అన్నారు రంటే అర్థం చేసుకోవచ్చు. ఇది ఆయనకు ఒక దురభ్యాసం. ఈ అభ్యాసం ఉన్న వ్యక్తి, డెలిబరేట్‌గా ఈ విధంగా చాలా సందర్భాల్లో కోట్ చేశారు. చాలా సందర్భాల్లో చూశాము. కనుక ముఖ్యమంత్రి గారు వారినైనా మార్చుకోమనండి, లేక వారి ప్రవర్తననైన మార్చుకొనే విధంగా చెప్పాలి. It is our feeling. That is why we want to express. He is a Minister. He must realise it.

ఉ.9.00

ఆ విధంగా ఉంటే వారి ప్రవర్తనను అయినా మార్చుకోమనండి. వారి ప్రవర్తనకు సంబంధించి కొన్ని సంఘటనలు చెబితే బాగుండదు. ఖచ్చితంగా ఈ విధంగా వారు ప్రవర్తించి ఉంటారు. అందుకుగాను వారు ఖచ్చితంగా క్షమాపణ చెప్పవలసినదే. డెమాక్రసీలో మనం ఉన్నాము.

( అంతరాయం )

ఇది వారి రాజ్యం అనుకుంటున్నారా? మంత్రిగారు రియలైజ్ అవ్వాలి.

MR.SPEAKER: He has already made it very clear.

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూల్)ః మనం అందరం ప్రజల తరఫున ఎన్నిక అయ్యాము. ఆ ప్రాంతానికి సంబంధించి అన్యాయం జరుగుతోందని వారు ధర్నా చేశారు. అక్కడ లోపల పోయి ఎక్స్‌ట్రా యాక్టివిటి, ధ్వంసాలు చేసి ఉంటే ఆ పదాలు చెప్పవచ్చు. వారు ధర్నా చేయడం జరిగింది. అది ' వీధి రౌడీ ' లా ఎలా అవుతుంది? డెమాక్రసీ ప్రిన్సిపల్ ప్రకారంగా మంత్రిగారు నేను అలా అనలేదనీ, అని ఉంటే గనుక ' సారీ 'అని అంటే అయిపోతుంది. అక్కడ ఏమి జరిగిందో మనం వినలేదు. పత్రికలలో వచ్చింది చదివాము. ఒక గౌరవ మంత్రిగారు బాధ్యతగా ఉండవలసినవారు ప్రజలకు ఏమి మెసేజ్ ఇవ్వాలి? ఇక రెండవ విషయం, ఒకవైపు ఈ చర్చ జరుగుతోంది. ఇంకా తొమ్మిదిన్నర కూడా కాలేదు. అప్పుడే ' పోతిరెడ్డిపాడు ' తీసుకుంటానని తమరు అన్నారు. అది కరెక్ట్ కాదు. దీనిని విత్‌డ్రా చేసుకోమనండి. మంత్రిగారిని వాపసు తీసుకోమనండి. క్షమాపణ చెప్పమనండి, అయిపోతుంది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అన్ని పూర్తి కావాలంటే, దేర్ షుడ్ బీ సమ్ అండర్‌స్టాండింగ్.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః ఇటువంటి సన్నివేశాలు సభలో చర్చకు రావడం బాధాకరం. మనం అంతా గౌరవ ప్రదమైన పదవులలో ఉన్నాము. టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు మంత్రిగారి ఛాంబర్ ముందు ధర్నా చేస్తున్న సందర్భంలో మంత్రిగారు అరిష్టమైన పదాలు వాడినప్పుడు పత్రికలలో వచ్చింది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఫ్లోర్ లీడర్స్ అందరూ వారి వారి అభిప్రాయాలు చెబుతున్నారు. మీరందరూ మీ మీ సీట్లలో కూర్చోండి. I request the members kindly to go back to their seats. Harish Rao Garu, you are coming in my way. I cannot even see the member. Please go back to your seat.

శ్రీ చాడా వెంకటరెడ్డిః అది ఆవేదన, బాధను కలిగిస్తున్న పరిస్థితి. ఆ పదాలు వారు వాడి ఉంటే, ' వీధి రౌడీ 'లాగా వ్యవహరించారని అని ఉంటే అది సమంజసం కాదు. వారు స్వచ్ఛందంగా ఆ పదాలను వాపసు తీసుకుంటాననే పద్ధతిలో చెబితే హుందాతనంగా ఉంటుంది. భేషజాలకు పోకుండా ఆ పదాలను వాపసు తీసుకోమనండి. క్షమాపణ చెప్పాలని అభిప్రాయపడుతున్నాను. రెండవ ఇష్యూ, క్వశ్చనేర్ గురించి మధ్యలోనే

తమరు నిర్ణయం తీసుకున్నారు. మా అందరి అభిప్రాయం తీసుకోకుండా, ఇంకా 9 కూడా కాలేదు. ప్రశ్నలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః మనం తీసుకుందాము. అది ఇష్యూ కాదు.

శ్రీ కె. రోశయ్యః నా విజ్ఞాపన ఒక్కటే. ఎవరు ఏ ప్రాంతానికి సంబంధించిన ఫీలింగ్స్‌ని హర్ట్ చేసే రకంగా మాట్లాడినా అది వాంఛనీయం కాదు. కానీ దీనిలో రెండు అభిప్రాయాలు లేవు. కానీ మేము విడిపోవాలని కోరుకోవడం వేరు. దానికి తప్పు లేదు. ఎవరి కోర్కె వారిది. ఎవరూ ఒకరిని ఒకరు హర్ట్ చేసుకునే మాటలు ఎవరూ ప్రయోగించకూడదు. ఏమైనా, వారొక మాట చెప్పారు. నేను అనలేదు, నేనన్నాను అనే వివాదంకన్నా మిమ్ములను హర్ట్ చేసినట్లు పదాలుగా భావించి ఉంటే విత్‌డ్రా చేసుకుంటున్నాను అని వారన్నారు....

(ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

సభను ఒక్క 5 నిమిషాలు కూడా నడవనివ్వరు. దేనికి రన్నింగ్ కామెంటరీ, రన్నింగ్ కామెంటరి దేనికి? నేను స్పీకర్‌గారి అనుమతితో మాట్లాడుతున్నాను. ఎంత సేపటికీ, ఎక్కడ నుండి అయినా ఒక గరిట ఆజ్యం తీసుకువచ్చి పోసి రగల్చడానికితప్ప ఈ రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచడానికి దోహదపడే వ్యాఖ్యలు చేయవద్దనండి.

( ఈనేపథ్యంలో పోడియం వద్దనున్న గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు విసురుగా గౌరవ సభ్యులు శ్రీ కె. రోశయ్యగారి సీటు వద్దకు చేరుకున్నారు )
హరీష్, నేను మిమ్ములను కాదు, వాళ్లనయ్యా .....

MR.SPEAKER: The House is adjourned for ten minutes.

(The House adjourned at 9.05 a.m., for ten minutes)

**The House Reassembled at 9-17 AM with**
**Hon'ble Speaker in the Chair**

* * *

(TRS Members who were standing at the Podium earlier to adjournment continued their stand even at the time of reassembling of the House)

MR. SPEAKER : Mr. Harish Rao, you immediately go back to your seat and tender and apology to the Chair. You tender and apology to the Chair on whatever has happened. మీ ప్రవర్తన ఈ హౌస్‌లో ఏవిధంగా ఉన్నది? ఈ హౌస్‌కు క్షమార్పణ చెప్పాలి. I am directing you to tender and apology to the House.

. మొదటి మీ మీ సీట్లలో కూర్చోండి. క్షమార్పణ చెప్పండి.

(Interruptions continued)

బయట అనేక విషయాలు జరుగుతూ ఉంటాయి. బయటి విషయాలు చర్చించటానికే ఇక్కడ అవకాశం ఇవ్వటం జరిగింది.

I am directing all the TRS Members to go back to your respective seats and tender an apology to the House. I am directing you on behalf of the House.

(Repeated Interruptions from TRS Members)

I am again telling you that you have to go back to your seats and tender an apology to the House. I am telling you that it is a direction from the Chair.

(Interruptions continued)

Mr. Harish Rao, first, you apologise to the House. I am directing you to do that. What is this? All the Members have once again requested to go back to your seats. Narishmha Reddy Garu, you tender apologize to the House. All the Members are requested to do that. I am once again directing to go back to your seats.

( In response to Speaker's direction, the TRS Members left the podium and resumed there seats)

Now, Harish Rao Garu, tender an apology to the House. You have to tender an apology to the House. .మీరు ఏవిధంగా ఈ హౌస్‌లో ప్రవర్తించారో దానిపై మీరు సభకు క్షమార్పణ చెప్పాలి. This is the direction from the Chair. మీరు, దివాకరరెడ్డిగారు బయట మాట్లాడిన విషయాలు వేరు. సభలో చర్చ జరిగింది. ఆ చర్చలో ఆయన మాట్లాడినదానికి మీరు సంతృప్తి చెందలేదు. You were not satisfied with that. దానిపై లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు ఇంటర్‌వీన్ అయ్యారు. He was trying

to bring the House in order. వారు చెప్పే ప్రయత్నంలో ఉంటే ఆ సందర్భంలో మీ ప్రయత్నం ఏదైతే ఉన్నదో దానిపై తప్పనిసరిగా ఈ సభకు క్షమార్పణ చెప్పాలి. You have to apologize to the house for the way in which you have ran to his Chair, for the way in which you have rushed to his Chair. That was very... very bad. You have to tender an apology for that.

ఉ.9.20

హరీష్ రావు గారూ, ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్. First, you have to tender an apology to the House. First, you tender an apology.

శ్రీ టి. హరీష్ రావ్ (సిద్ధిపేట): సార్, ఈ రోజు సభ ప్రారుభమైనప్పటి నుండి కూడా అధికారపక్షం తన మందబలంతో తెలంగాణా గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. నేను ఒకటే విషయం చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : హరీష్ రావు గారూ, బయట జరిగిన విషయాలపై మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో చర్చించటానికి సభలోకి తీసుకొచ్చారు. దానిపైన మినిస్టర్ గారు మాట్లాడారు. సిఎం గారు కూడా రిప్లై చేశారు. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు లేచి... he was trying to clarify the things. ఆ సమయంలో వారికి అక్కడున్న అచ్చెన్నాయుడు గారికి మధ్య జరిగిన సంభాషణలో చేసిన కామెంట్ పైన... the way you reacted.. దాని తరువాత the way you had approached him and the way you had rushed to his seat... on that you have to apologize to the House.

శ్రీ టి.హరీష్ రావ్: అధ్యక్షా, నేననేది ఒకటే. రోశయ్య గారు అంటే మాకు గౌరవం ఉంది. వారి వయసును కాని, వారి అనుభవాన్ని కాని మేము తప్పకుండా గౌరవిస్తాము. రోశయ్య గారంటే మాకు డెఫినిట్‌గా గౌరవముంది. వ్యక్తిగా వారిని కించపరచాలని కాని, వారిని బాధ పెట్టాలని కాని ప్రయత్నం మేము చేయలేదు. అయితే వారు మాట్లాడుతూ మీరు ఆజ్యం పోశారని మమ్మల్ని అన్నారు. నేననేదేమంటే ఆజ్యం పోసింది మేము కాదు. దివాకర రెడ్డి గారు ఆజ్యం పోశారు, మీరు ఆయనను అనాల్సింది పోయి మమ్మల్నంటున్నారు. సభను పక్క దోవ పట్టిస్తున్నారనే విషయాన్ని వారి దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేశానే తప్ప నాకు వేరే ఉద్దేశం లేదు. అయినప్పటికి కూడా ఈ సభ, రోశయ్య గారు ఆవిధంగా భావిస్తే దానికి నేను చింతిస్తున్నాను. అయితే నేను ఒక విషయం చెబుతున్నాను. ముందుగా మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది దివాకర రెడ్డి గారు క్షమాపణ కోసం. వారు క్షమాపణ చెప్పకుండా పదేపదే రఘువీరా రెడ్డి గారు, రోశయ్య గారు లేచి మళ్లీ తెలంగాణని కించపరిచే విధంగా, అగౌరవపరచేవిధంగా, మమ్మల్ని రెచ్చగొట్టేవిధంగా ప్రకటనలు చేయడం వల్లనే ఆ విధంగా జరిగింది. జూనియర్ శాసనసభ్యునిగా నేను చాలా నేర్చుకోవాలి. రోశయ్య గారిని చూచి తప్పకుండా నేర్చుకుంటాను కాని ఈ సభలో అధికారం ఉందనో, మందబలం ఉందనో మా మీద దాడి చేయడానికి రావడం చాలా దురదృష్టకరం. ఏదియేమైనప్పటికీ నేను ఒక జూనియర్ శాసనసభ్యునిగా క్షమాపణ చెబుతున్నాను. అయితే ఒకటే డిమాండ్..... దివాకర్‌డ్డి గారు ఈ సభలో క్షమాపణ చెప్పాల్సిందే. చెప్పకపోతే మా హక్కులను కాపాడవలసిన బాధ్యత స్పీకర్‌గా మీ మీద ఉంది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నా ప్రయత్నం శాసన సభ వ్యవహారాల మంత్రిగా వాతావరణ ఉద్రిక్తతను తగ్గించటం కోసం శతవిధాలా ప్రయత్నం చేస్తూ దివాకర రెడ్డి గారికి కూడా చెప్పాను. దివాకర రెడ్డి గారూ, ఏమి జరిగిందో...... వారు అపార్థం చేసుకున్నారు. దానిని విత్‌డ్రా చేసుకుంటున్నానని మీరు చెప్పారు. అదే కాకుండా మీ విచారం కూడా వ్యక్తం చేయండని కోరటం కోసం నేను లేచాను. అధ్యక్షా, తమరు ఒకసారి రికార్డులు చూడండి. ఒకవేళ యువకులు హరీష్ రావు గారు కూడా రికార్డులు చూడండి. నేను చెప్పిందేమిటి? నేను సమాధానం చెప్పటానికి ప్రయత్నం చేస్తూ ఒక ప్రాంతీయులు మా ప్రాంతం విడిపోవాలని కోరటంలో తప్పు లేదని చెప్పటం అంటే మీకు వ్యతిరేకంగా నేను మాట్లాడినట్టా? సార్, నేను .....

(తెరాస సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, రెండు నిమిషాలు దయచేసి ఓపికతో వినాలని కోరుతున్నాను. నేను ఈ మాటలు మాట్లాడుతున్నప్పుడు అవతలవైపు నుండి ఎవరో, ఏమో నేను చెప్పలేను కాని రన్నింగ్ కామెంట్రీలాగా మాట్లాడుతూ వుంటే ఎట్లా? ఐదు నిమిషాలు కూడా నేను మాట్లాడటానికి అవకాశమివ్వరేంటయ్యా? ..... ఏంపద్ధతి ఇది? అగ్నికి ఆజ్యం పోసినట్లు చేస్తున్నారని ఎవరో అన్నారు మీరు ఎవరైనా కామెంట్ చేశారా? మీరేమీ కాదు. సైలెంటుగా మీరు ప్రొటెస్ట్ చేస్తూ నిలుచున్నారు. మీ కోరిక మీరు వెలిబుచ్చడంలో తప్పు లేదు అని అంటూ విడిపోవాలని కోరుకుంటే స్నేహితులుగా విడిపోవచ్చు . అంతేగాని ఏ ప్రాంతీయులు మరొక ప్రాంతం మీద కష్టం కలిగే మాటలు అనకూడదని, వద్దని నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే దాన్ని అపార్థం చేసుకున్నారు.

(తెరాసా సభ్యుల నుంచి అంతరాయం)

విజయరామారావుగారూ, దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడుతున్నపుడు నేను కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు నాకు రెండు నిముషాలైనా టైము ఇవ్వండి. ఆ టైములో మీరు మధ్యలో లేచి మాట్లాడడం న్యాయం కాదు. నేను సర్దుబాటు కు ప్రయత్నం చేస్తూ న్నానో లేదో అడగండి ఆయణ్ణి . ఎందుకు మాటకు మాట పట్టింపు, వద్దు అని అన్నాను.

(అంతరాయం)

నేను మాట్లాడుతూ ఉంటే రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. సార్, రన్నింగ్ కామెంటరీ సభ గౌరవాన్ని పెంచదని భావించే ఛాందసవాదుల్లో నేను ఒకణ్ణి, అందువల్ల నేను ఆవిధంగా చేయవద్దని చెప్పాను . కాని కొంతమంది మరలా ఆ రకమైన ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఓ.కె., నేను ఈ వయసులో మీ చేతుల్లో రెండు దెబ్బలు తిన్నా తిరుగుబాటు చేయగల శక్తి వున్న వాణ్ణి కాదు నేను . మీరొక్కరే కాదు, మిగతా మిత్రులు కూడా దూసుకొచ్చారు. నేను మిమ్ములను తిరిగి దూషించడం గాని, నేను మీతో కుస్తీ పట్టడానికి గాని శక్తి వున్న వాణ్ణి కాదు. ఆ ధోరణి వున్న వాణ్ణి కాదు. అయినా, I leave it to you. కేవలం ఈ హౌసులో ఎవరి మాటలను వారు ఎక్స్‌ప్రెస్ చేసే స్వేచ్ఛ ఈ సభలో తమరి అనుమతి తీసుకొన్నవారికి ఉంటుంది. మీ వాదనను మీరు వినిపించండి, బయటగాని లోపల గాని నేను ఒక్క రోజు కూడా మీ సెంటిమెంట్స్‌ను హర్ట్ చేసే రకంగా

వ్యవహరించలేదు. ఇంకొక ప్రాంతీయులను హర్ట్ చేసే విధంగా మాట్లాడి ఎరుగను. ఇవ్వాళ కూడా నా ప్రయత్నమంతా సర్దుబాటు చేయాలనే . నిన్నటి నుంచీ మాట్లాడుతున్నాను. పోతిరెడ్డిపాడు మీద చర్చ కావాలన్నారు, ఈ సభలో అందరూ అది అంగీకరించిన మాట . అలాగే ప్రైస్ రైజ్ మీద కూడా చర్చ కావాలన్నారు. అది కూడా డిస్కస్ చేసుకోవాలి. అలాగే ఇంకా గఫూర్ గారు గాని మిగిలిన వారు గాని చెప్పినవి చాలా ఉన్నాయి.వీరభద్రం గారు మాట్లాడింది ఇప్పుడే నేను టివి లో విన్నాను. వీరభద్రంగారు మాట్లాడుతూ రోశయ్యగారు ఇలా మాట్లాడడం తప్పంటున్నారు . వారు తెలంగాణాపైన వ్యాఖ్యలు చేశానని అంటున్నారు, నేను తప్పు మాట్లాడానా? వారిని కించపరిచేటట్లు మాట్లాడానా? టివి 9 లో వీరభద్రంగారు మాట్లాడేటపుడు నేను విన్నాను . అదే కాక , జరిగిన సంఘటన గురించి నేను చాలా బాధపడుతున్నాను. తప్పు ఎవరిదనే విషయంలోకి వెళ్లడం లేదు. బహుశా నేను నుంచొని సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేయడమే తప్పయితే తాము గాని, సభ గాని నేను అలాంటి ప్రయత్నం చేయకూడదనుకుంటే ఏ శిక్షకైనా నేను బద్ధుడనై ఉంటాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను అనని మాటల గురించిసభ్యులు ఆ రకమైన మాటలు ప్రస్తావన చేయడం ఏ ఒక్కరికీ కూడా మంచిది కాదని మనవి చేసుకుంటున్నాను. నేను నిన్న మాట్లాడిన ప్రతి మాటకు సంబంధించి కెమెరాలున్నాయి, వీడియోలున్నాయి అవన్నీ చిత్రీకరించాయి. నేను ఎక్కడా అన్నటువంటి మాట వల్ల వాఎవరికి ఏమైనా బాధ కలిగి వుంటే నేను దానికి చింతిస్తున్నాను.

(ఈ దశలో తెరాస సభ్యులు – జె.సి. దివాకర్‌రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్త్‌రఫ్ చేయాలని వ్రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ జె.సి. దివాకర్‌రెడ్డి తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు. )

శ్రీ కె. రోశయ్య : సార్, సభను ఆర్డర్‌లోకి తీసుకొచ్చి కార్యక్రమాన్ని నడిపించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఈ రోజు సభలో చాలా ఇంపార్టెంట్ బిజినెస్ ఉంది. రాష్ట్రంలోని ప్రజలంతా ఒక ముఖ్యమైన ఇష్యూ గురించి చర్చించాలని కోరుకుంటున్నారు. మీరు ఎన్ని విజ్ఞప్తులు చేసినా సభ్యులు ఆ మాటను గౌరవించడం లేదు. మీరు ఈరోజు బిజినెస్ నడిపించవలసిన అవసరం వుంది కనుక నేను ఈ రెజల్యూషన్ మూవ్ చేయదలుచుకున్నాను.

ఉ.9.30

MR. SPEAKER: We have lot of agenda before us.

(INTERRUPTIONS)

(Addressing Sri J.C. Diwakar Reddy) Minister Garu, do you want to add anying?

## ప్రకటన

## టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI DHARMANA PRASADA RAO: Speaker sir, I beg to move:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for One Day:

Sri Ch. Lakshma Reddy
Captain V. Lakshmikanth Rao
Sri Nayani Narasimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Dr. G. Vijayarama Rao
Sri T. Harish Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri A. Chandrasekhar "

MR. SPEAKER: Motion moved.

(ఈ దశలో తెలుగుదేశం మరియు సిపిఎం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. He has expressed regrets. వీరభద్రం గారూ, ఈ ఇష్యూను క్లారిఫై చేస్తామంటే చేయండి . ఇక్కడ రెండు, మూడు ఇష్యూలు వచ్చాయి. మీరు ముందు ఇక్కడి నుంచి వెళ్లండి, after that you can speak. మీరు మీ సీటు దగ్గరకు వెళ్లి మాట్లాడండి. Please, go back. మీరు మాట్లాడే అవకాశం వస్తుంది. చింతిస్తున్నానన్నా, క్షమాపణన్నా, రిగ్రెట్ చేస్తున్నానన్నా – ఇవన్నీ కూడా these are all part of it. నేను చింతిస్తున్నాను, క్షమాపణ చెబుతున్నాను, విత్‌డ్రా చేసుకుంటున్నాను, ఇవన్నీ - these are all parliamentary expressions. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. I will sort it out in my chambers. The House is adjourned for five minutes.

(The House then adjourned at 9.34 a.m., for five minutes)

**The House Reassembled at 10-00 AM with**
**Hon'ble Speaker in the Chair**

MR. SPEAKER: I have called all the Opposition Floor Leaders. All the Opposition Floor Leaders have advised to close this matter. Now, let us go ahead with Agenda. ఎందుకంటే పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో whatever expression has come forward, that is acceptable. But the behaviour here by some of the Members is totally undemocratic. It is totally un-civilized. Such attitude is uncalled for. Nevertheless the issue is closed. Now I request all the Members to go back to their seats.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి జె.సి.దివాకర్‌రెడ్డిగారు క్షమాపణ చెప్పాలని స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, నేను ఇప్పటికే మూవ్ చేయడం జరిగింది.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: The question is:

"That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for One Day:

Sri Ch. Lakshma Reddy
Captain V. Lakshmikanth Rao
Sri Nayani Narasimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Dr. G. Vijayarama Rao
Sri T. Harish Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri A. Chandrasekhar "

(PAUSE)

The Motion was carried and the Members named were suspended from the service of the House for oneday.

I request the Members to leave the House.

(INTERRUPTIONS)

దివాకర్‌రావుగారూ ఒక ఇన్సిడెంట్ బయట జరిగింది, ఒక ఇన్సిడెంట్ లోపల జరిగింది. లోపల జరిగిన ఇన్సిడెంట్ was also very unfortunate and un-pardonable. Today being the last day బయట జరిగిన ఇష్యూపై I have asked the Member to express regrets and he has expressed regrets. The matter is closed now. We have to go on Agenda. ఆ విధంగా కాకుండా సభ నడవనివ్వమంటే కుదరదు.

(INTERRUPTIONS)

The persons named are requested to leave the House. Kindly leave the House. ఎవరెవరైతే సభ్యుల పేర్లు చెప్పామో వారు హౌస్ నుండి బయటకు వెళ్లాలి. ఈ విధంగా కాకుండా మేము ఎట్టి పరిస్థితులలో హౌస్‌ను స్టాల్ చేస్తామంటే ఎలా?

డా.ఎన్.జనార్థన్ రెడ్డి (నాగర్‌కర్నూల్): ఇది పద్ధతి కాదు, ఇది అన్యాయం .

శ్రీ ఎమ్.ఏ. గఫూర్: ఇది ఏమి పద్ధతి

శ్రీ చాడా వెంకటరెడ్డి : భేషజాలకు పోతున్నారు. ఇది అన్యాయం సర్.

MR. SPEAKER: The Members named are requested to leave the House. I request the other Members not to obstruct them. Let the Members leave the House.

(టిఆర్ఎస్ సభ్యులు సభ నుండి బయటకు వెళ్లారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు, వాయిదా వేయబడిన ప్రశ్నలు మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు (అనుబంధము – 1)

MR. SPEAKER: All the questions, postponed questions and short notice questions are all deemed to have been answered.

# ప్రకటన

I am to announce to the House that as per the proviso to rule 41 and sub rule 7 of rule 51 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, answers to 120 starred questions, 41 un-starred questions and 9 short notice questions which were not included in the list till 22.12.2006 are placed on the table of the House. They shall form part of the proceedings of the House. SNQs and Notice under Rule 74 and 304 which were admitted and communicated to the departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

I request all the Members to go back to their seats. You have been watching the entire proceedings inside the House.

# సభా కార్యక్రమము

(అంతరాయం)

హౌస్ స్టార్ట్ అయినప్పటి నుండి నేను చెప్పాను. హౌస్ స్టార్ట్ అయిన తరువాత అనేక అంశాలపై 5,6 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. ఈ రోజు లాస్ట్ డే. గత నాలుగైదు రోజుల నుండి చర్చిస్తున్నాము. ఈ రోజు ఈ లిస్టెడ్ ఎజెండా పూర్తి చేయాలి. ఈ విధమైన ప్రొసిజర్ అడాప్ట్ చేస్తే బాగుంటుందని మీరు ఇచ్చిన సూచనల మేరకు ఐదు స్టేట్‌మెంట్లు, 304లు మొదలైన ఎజెండా అంతా పూర్తి చేయాలని అనుకున్నాము. మీరు సిఎజి రిపోర్టుపైన, ప్రైస్ రైజ్ పైన, మినిస్టర్ రిమార్క్స్ పైన అడ్జర్న్‌మెంట్ మోషన్లు ఇచ్చారు. ప్రైస్ రైజ్ పైన, సిఎజి రిపోర్టు పైన వివరణ ఇచ్చి చెప్పాము. మినిస్టరుగారి కామెంట్ పైన I asked the Minister. Minister garu ఆ ఇన్సిడెంట్ బయట జరిగింది దాని గురించి మాట్లాడుతూ విత్‌డ్రాన్ అని అన్నారు. టిఆర్ఎస్ మెంబర్లు చాలా యాజిటేటింగ్‌గా ఉన్నారు. The Minister got up and expressed regrets. రిగ్రెట్లు రెండవ సారి చెప్పి నేను చింతిస్తున్నానని చెప్పారు. ఈ ఇష్యూ పార్లమెంటరీ పద్ధతిలో విత్‌డ్రా చేసుకున్నారు. When he expressed regrets, it is accepted. ఆ తరువాత మెంబర్లు శాటిస్‌ఫై కానప్పుడు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ లేచి మాట్లాడుతున్న సమయంలో ఏమి జరిగిందో మీరందరూ చూశారు. The Legislative Affairs Minister was trying to explain the position to the House. With due respect, Roshaiah garu is very senior Member. You have to understand. He is also the Legislative Affairs Minister. The Legislative Affairs Minister always tries to guide the House, tries to advise us and tries to bring the House to order. సభాపతిగారు చేసే ప్రయత్నంలో వారి సహకారంతో ఇంకా మీ అందరికీ హౌస్‌లో వివరించేది ఉంటే he always advises the Chair. That is the normal practice. అది చేస్తున్న సంధర్భంలో ఏదైతే జరిగిందో అది మీరు చూశారు. Immediately I had to adjourn the House. ఇటువంటి సంఘటన ప్రజలు చూస్తే ఈ సభ పైన మన పైన ఎలా ఉంటుంది? That is the reason why I immediately adjourned the House. Immediately after I came back, I asked the Member to express his regrets. వారు కూడా రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు.

(INTERRUPTIONS)

When the Minister expressed regrets for the comments which certain Members felt that they were hurt, it has to be accepted. But what has happened in the House? ఏదైతే హౌస్‌లో జరిగిందో you being witnesses in the House you being Members of the House witnessing such an incident, it is something unpardonable and unforgiveable. In spite of that, in the larger interests of the House, to continue with the Business, to ensure that the Members get their opportunity, I said that what has happened is something regrettable. Now let us close the issue.

ఉ.10-10

తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దేవేందర్ గౌడ్ గారూ, మీరు తప్పు చేశారు, మినిస్టరుగారు తప్పు చేశారని నేను చెప్పలేదు. మీరు నేను చెబుతున్నది వినాలి. మినిస్టర్‌గారు బయట కామెంట్ చేశారు. I said I am not getting into the merits or demerits, but the Members were hurt by the comments. Therefore, I have asked him to express regrets. I have made it clear. మొదట సభలోకి రాగానే అది చెప్పించాను. ఇప్పుడు సభ్యుల ప్రవర్తన కూడా తప్పని చెప్పాను. వారిని రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయమని చెప్పాను. ఇద్దరు ఎక్స్‌ప్రెస్ చేసిన తరువాత the matter has to be closed. It cannot prolonged. ఇప్పుడు ఇంకా ఎన్నో సమస్యలు చర్చించవలసినవి ఉన్నాయి కదా. నిన్న మీరు లేవనెత్తిన అంశాలపైన 5 స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. Those five statements have to be taken up. You have to realise this. వీరభద్రంగారూ, మీ ఇష్యూలో కూడా మీరు దయచేసి వినండి. మీరు దయచేసి ఒక్క నిమిషం కూర్చోండి. On your issue also, Legislative Affairs Minister has only brought to the notice of the House what he saw on TV and he has expressed it. మినిస్టర్‌గారు మాట్లాడుతూ ఏ విషయంమీద కామెంట్ చేశారో, and also the running commentary that has been made also are regrettable. Definitely I am not trying to protect the Minister or trying to protect you. Whatever even they have said is regrettable. Everybody should co-operate to ensure that the House is run.

( సభ్యులు శ్రీ ఎం ఏ.గఫూర్ గారు, ఇతర సీపీయం సభ్యుల నుంచి అంతరాయం)

Veerabhadram garu, let us go ahead with the Agenda. కిష్టారెడ్డిగారూ, ఒక సభ్యులు మీపై పడి గాయపరచారని మీరు చెప్పడం జరిగింది. Now we will leave it here. వెంకటరెడ్డిగారూ, వీరభద్రం గారూ, ఇప్పుడు రోశయ్యగారు మాట్లాడుతూ ఒక కామెంట్ చేశారు.

( ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

గఫూర్‌గారూ, మీరు వినండి. The issue is directly related to the Legislative Affairs Minister. వారికి నేరుగా సంబంధమున్న విషయం . వారు మాట్లాడుతూ చెప్పారు. నేను మాట్లాడే ప్రయత్నం చేస్తున్న

సమయంలో ఇటువంటి సంఘటన నాపై జరిగిందని చెప్పారు. బయటికి వెళ్లిన తరువాత ఇటువంటి కామెంట్స్ వచ్చాయి. అది కాదనే మాట వారు చెప్పారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

వీరభద్రంగారూ మీ సీటు దగ్గరకు వెళ్లి మాట్లాడండి. నేను కూడా అదే చెబుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

(సభ్యులు శ్రీ వై.కిష్టారెడ్డిగారు సీటునుంచి లేచి నిలబడ్డారు)

Kishta Reddy garu, I know you have been injured. I will look into that. మీరు కూర్చోండి. వీరభద్రంగారూ ఒక్క నిమిషం కూర్చోండి. Kista Reddy garu, please resume your seat. I will also come to you. క్రిష్టారెడ్డిగారూ, నేను మీకు అవకాశం ఇస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ తమ్మినేని వీరభద్రంః అధ్యక్షా, ఎట్టకేలకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. పెద్దలు రోశయ్యగారు మాట్లాడుతూ, నేను బయట టీవీలో మాట్లాడుతూ రోశయ్యగారిని తప్పుపట్టానని, ఇది దారుణమని చెప్పారు. అదొక్కటే మాత్రం కాదు నేను తప్పపట్టినది. మీరు ఈటీవీ2, టీవీ9ల నుంచి రికార్డులు తెప్పించి చూడండి. నేను చెప్పిన దానిలో హరీశ్‌రావుగారు స్పీకర్ పోడియం దగ్గరనుంచి మంత్రిగారి దగ్గరకు దూసుకపోవడం, ఆవేశం ప్రదర్శించడం తప్పని స్పష్టంగా చెప్పాను. సభను మంత్రిగారు సర్దుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో మాట్లాడుతుండగా ఎవరో ఒక వ్యాఖ్య చేశారు. ఆ వ్యాఖ్యను నేను వినలేదు, గమనించలేదు. ఆ వ్యాఖ్యను ఉద్దేశించి చూడండి, ఇటువంటి వ్యాఖలు చేస్తున్నారు, ఆజ్యం పోసి రాష్ట్రాన్ని తగులపెడుతున్నారు అనే మాట వాడారు. ఆ మాట రికార్డులలో కూడా ఉంది. ఈ మాటను నేను కోట్ చేసి పెద్దలు అలా మాట్లాడకూడదు. రాష్ట్రాన్ని రక్షించేవారేమో వారు, అనగా రోశయ్య గారు, మిగతా ప్రతిపక్షంవారు తగులపెట్టేవారా. ఇది సరైనది కాదు. కాబట్టి ఈ రెండు విషయాలను నేను మా పార్టీవైపు నుంచి ఖండిస్తున్నానని చెప్పాను. అందులో తప్పు ఏమీ లేదు. అయితే రోశయ్యగారంటే పెద్దవారు, వారంటే నాకు గౌరవం . నేను ప్రజల వినతులు ఇవ్వడానికి వెళ్లినపుడు నన్ను వారు ప్రేమిస్తారు. ఆ బంధం రీత్యా, అంత పెద్ద వయసులో ఉన్నావారికి బాధ కలిగిస్తేగ వ్యక్తిగతంగా సారీ చెబుతున్నాను. నేను అన్న ప్రతి మాట న్యాయమైన మాట. మంత్రిగా ఆయన మాట్లాడిన మాటను అప్పుడు ఖండించాను. ఇప్పుడూ ఖండిస్తున్నాను. రోశయ్యగా వారిని నేను గౌరవిస్తున్నాను. ఆయన ఈ వయసులో బాధపడడం మంచిది కాదు.

(సభ్యులు నాగం జనార్ధనరెడ్డిగారిచే అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః  జనార్ధనరెడ్డిగారూ, వ్యక్తిగతంగా ఏదో ఒక మాట అన్నారని మాట్లాడుకుంటుంటే దయచేసి మీరు సహకరించండిగానీ, నాతో పోటీ పెట్టుకుని నాకు సమయం ఇవ్వమని వాదన వద్దు. వీరభద్రంగారూ, నేను మిమ్మల్ని దయచేసి మిస్‌కోట్ చేసినందులకు బాధపడ్డాను. ఒకటి మీరు నోట్

చేసుకోండి. ఇప్పుడు కూడా ఏమన్నారు, ప్రతిపక్షంవారు రాష్ట్రాన్ని నాశనం చేసేవారా అన్న పదం వచ్చింది. నేను ఆ మాట అన్నానాండీ? ఆ పదం అన్నానా? ఎవరైతే రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారో, ఆ రన్నింగ్ కామెంటరీ చేస్తున్న వారిని దృష్టిలో పెట్టుకొని చెప్పాను. నేను అంతకు ముందు కూడా చెప్పాను. ఎవరైనా విభజన కోరితే తప్పులేదు. వారి కోరిక అది. దానికి తోడుగా ఒకరిని ఒకరు దూషించుకోవడమో, ఒకరి ఫీలింగ్స్‌ను మరొకరు హర్ట్ చేసుకోవడమో మంచిది కాదు అని అంటున్నప్పుడు ఒక మిత్రుడు రన్నింగ్ కామెంటరీ చేశారు.

(అంతరాయం)

నేను ప్రతిపక్షాలు అనే మాటను వాడాను. ఆజ్యంపోసి తగలపెట్టే ప్రయత్నం చేయవద్దని అన్నాను. నేను మిమ్మల్ని అనలేదు. ఏమైనప్పటికీ, మీకు నాగురించి ఉన్నటువంటి సదభిప్రాయానికి ధన్యవాదాలు. నేను మిమ్మల్ని అనలేదు. మీరు నన్ను అనలేదు. Let us forget about this. టీవీలో వస్తూ ఉంటే, మీరు దానిపైన చేసిన కామెంట్‌ను అన్నాను. టీవీలో మీ మనసులో ఉన్నటువంటి మాటలు రావు. టీవీలో వచ్చిన మాటనే చూశాను, మొదట్లో కానీ, చివర్లో కానీ చూడలేదు. ఒక పదాన్ని చూసాను. అది నాగురించి మీరు అన్న మాట. నేను అంతవరకే విని ఆ మాట అన్నాను. అది కూడా మిమ్మల్ని హర్ట్ చేయాలని గానీ, లేదా మీరు తగులపెడుతున్నారని కానీ నేను నిద్రలో కూడ అనలేదు. నేను అనబోను, ఊహించబోను. మీరు ఆ కోవకు చెందరని అనుకుంటున్నాను.

(సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డిగారు అబ్బా అని అన్నారు)

అధ్యక్షా, అబ్బా అనే వారితోనే వస్తుంది సార్ చావంతా.

ఉ.10.20

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, ఈరోజు జరిగిన సంఘటన మాకందరకూ బాధ కలిగించింది. ఈ హౌస్‌కు ఒక గౌరవం ఉండాలి. ఈ హౌస్‌యొక్క గౌరవం పెంచేవిధంగా అందరం ప్రవర్తించాలని మేమందరం భావిస్తాము. మీరు, మేము కూడా బాధపడ్డాము. ఇది పద్ధతి కాదని మేము వారికి కూడా చెప్పాము. ఇమ్మీడియెట్‌గా వారు వెళ్లారు. తమరు చెప్పారు, తమ ఆదేశాల ప్రకారం క్షమార్పణలు చెప్పారు. తాను క్రొత్త సభ్యుడనని కూడా సభ్యుడు చెప్పాడు. దీనికి మెయిన్ కారణం మంత్రిగారి ప్రవర్తనే. క్షమార్పణ చెప్పాలని వారు అడిగారు. అదే సందర్భంలో మారుతి మరియు నరేంద్రరెడ్డిగారు అక్కడే ఉన్నారు. మారుతిగారు ఎవరినీ సామాన్యంగా హర్ట్‌చేసే వ్యక్తి కాదు. నరేంద్రరెడ్డిగారు కూడా ఎవరినీ హర్ట్ చేయరు. వారిద్దరు ఉన్నారు. వారే చెబుతున్నారు. మంత్రిగారు మాట్లాడిన పద్ధతికి మేము కూడా హర్ట్ అయ్యామని చెప్పారు. అందుకే

నేను మార్నింగ్ కొంచెం గట్టిగానే మాట్లాడాను. ఒక రీజన్‌కు సంబంధించి ఆయన ఆవిధంగా మాట్లాడే పద్ధతి బాగోలేదు, మేము కూడా హర్ట్ అయ్యాము, మాకు మైక్ ఇస్తే మేము కూడా చెబుతామని వారు అంటున్నారు. కావాలంటే ఇప్పుడైనా వారు ఏమి చెబుతారో వినండి. ముఖ్యమంత్రిగారికి నేను అదే రిక్వెస్ట్ చేశాను.

ఆయనను మార్చుకుంటారా, ఆయన ప్రవర్తనను మార్చుకుంటారా? ఆయన పద్ధతి మూలంగా చాలమంది హర్ట్ అవుతున్నారు. ఆయన ఆవిధంగా మాట్లాడటం బాగోలేదు. కనుకనే మేము గట్టిగా ఇన్‌సిస్ట్ చేశాము. ఇంత పట్టుదల ఎందుకండీ? స్పీకర్‌గారు పిలిస్తే అధికారపక్షం మీవద్దకు రాదా? వారు ఏమడిగారండీ? క్షమార్పణ చెప్పమని అడిగారు. అధికారంలో ఉన్న వ్యక్తులకు ఈవిధమైన పట్టుదల ఉండి మేము అన్నదే కరెక్ట్ అని, అన్‌పార్లమెంటరీగా వారు మాట్లాడినప్పటికీ టాలరేట్ చేయాలని, ఎవరైనా శాసనసభ్యులు వారివద్దకు వెళ్లినా, ఒక రీజియన్‌వారు అతనివద్దకు వెళ్లినా ఆయన మాట్లాడే పద్ధతి మంచిగా లేదు. This I want to go on record. Ten times I want to insist this with my own experience. కనుక వారిని ఖచ్చితంగా క్షమార్పణ చెప్పించాలని వారు పెట్టిన డిమాండ్‌తో నేను హండ్రెడ్ పర్సెంట్ ఏకీభవిస్తున్నాను. ఖచ్చితంగా అతను క్షమార్పణ చెప్పటానికి అర్హుడు. అతను చెప్పాల్సిందే. మీరు అవతలివారిపై కోపం చేస్తారు. మీ ఛైర్‌లో ఎవరు ఉన్నప్పటికీ ఆ ప్రవర్తన ఖండించాల్సిందే. ఒక లెజిస్లేటివ్ మినిస్టర్ మీదికి వెళ్లటం, గొడవ పెట్టటం, ఇవన్నీ అందరికీ బాధ కలిగించేవే. జరిగిన సంఘటనను చూసి మేము కూడా షాక్ అయ్యాము. ఇంత జరుగుతున్నప్పుడు మీరు డైరెక్ట్ చేయండి. You direct the Minister. Because he hurt everybody. అతన క్షమార్పణ చెప్పాలని అపోజిషన్ మొత్తం చెబుతోంది. ఇప్పటికైనా డైరెక్ట్ చేయండి.

MR. SPEAKER: He already expressed.

SRI T. DEVENDER GOUD: If you don't want to direct, I am leaving it to you. I am leaving it to the Chair. మీకు, ముఖ్యమంత్రిగారికి వదిలేస్తున్నాము. పరిణామాలను ప్రజలే తేల్చుకుంటారు.

MR. SPEAKER: Devender Goudgaru, I have already directed him. He has already expressed his regrets.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, బి.జె.పి. శాసనసభ్యుడు కూడా కొంత హర్ట్ అయ్యారు.

MR. SPEAKER: I already spoke to him.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేము చెప్పాలి కదా సర్? మేము కూడా ఈ హౌస్‌లో మెంబర్స్. మీరేమో ఇంగ్లీష్‌లో చదువుకున్నారు. మేము ఇంగ్లీష్‌లో చదువుకోలేదు. మేము చెట్లక్రింద చదువుకున్నాము. మీరు ఇంగ్లీష్‌లో పదాలు వాడినప్పుడు దయచేసి కొంచెం ఆ పదాలను గౌరవంగా వాడండి. ఛైర్‌మీద ఉన్న గౌరవంతో, sometimes మీరు వాడిన లాంగ్వేజ్ అర్థంకాక కాదు, మేము చదువు పెద్దగా చదువుకోకపోవచ్చునుగాని we understand what you are speaking. తమరిన అనటం భావ్యంగా ఉండదని అనటంలేదు. కాని మాకు తప్పటంలేదు. ఖచ్చితంగా మీరు ఈ విషయాన్ని గుర్తించాలి. మాకు తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఈ

విషయాన్ని గుర్తుచేస్తున్నాము. Don't hurt us also. అప్పుడప్పుడు మమ్మల్ని కూడా దయచేసి హర్ట్ చేయకుండా మీరు మాట్లాడండి.

MR. SPEAKER: From the very first day onwards, I made it very clear. Sitting in his Chair, some times to control the Members, I have to command this House. నిన్న కూడా చెప్పాను, ఆరోజు కిషన్‌రెడ్డిగారు మాట్లాడేప్పుడు కూడా చెప్పాను, When the Speaker speaks you should listen. When I am the servant of this august House, the will and expressions of the House has to be communicated through the Speaker. When I keep talking and if you keep disturb the Chair, how can you understand as to what I am telling. When the Chair addresses means it addresses not only single Member, but also addresses the entire House . Minimum parliamentary practices and procedures have to be observed by one and all. మీరు ఇంగ్లీష్, తెలుగు అనేదాంట్లో ఏమీ ఇబ్బందిలేదు. డీసెన్సీ అనేది మర్యాదపూర్వకం. అంతేగాని దాంట్లో పెద్ద ఇబ్బందికరమైనది ఏమీ లేదు. We will leave it here. As far as the Minister is concerned, he has already expressed his regrets. చింతిస్తున్నానని చెప్పారు. పట్టింపులకు పోకుండా ultimately, on the end of the day ప్రజల ఇష్యూస్ ఏవి చర్చించామనేది గౌరవసభ్యులు గమనించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడుగారిని నేను ఎప్పుడూ 'గురూజీ' అంటాను. ఎందుకంటానంటే వారు ఈ సీటులో కూర్చున్నప్పుడు అనేకమైన డైరెక్షన్స్ ఇచ్చారు. వారు ఒక స్పష్టమైన డైరెక్షన్ ఏమి ఇచ్చారంటే ఛైర్‌గురించి హౌస్ లోపలగాని, బయటగాని మాట్లాడటానికి వీలే లేదన్నారు. అయినా వారిచ్చిన డైరెక్షన్స్ నేను ఎక్కువగా పాటించటంలేదు. అదే ఇబ్బంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈరోజు ఆఖరి రోజు. ఈరోజు హౌస్ ప్రారంభంనుండి ఆవేశకావేశాలకు లోనవుతూ వస్తున్నారు. సభలో ఈరోజు జరిగిన అనూహ్య పరిణామాలు ఒక రకంగా ఆవేదనను, బాధను కలిగిస్తున్నాయి. సభను మీరు ఎంత సజావుగా నడపటానికి ప్రయత్నించినప్పటికీ ఈ సన్నివేశాలు ఆగకుండా జరుగుతున్నాయి. మంత్రి దివాకరరెడ్డిగారు ఒకసారి విత్‌డ్రా చేసుకున్నారు, మరొకసారి చింతిస్తున్నానని చెప్పారు. అయినప్పటికీ టి.ఆర్.ఎస్. సభ్యులు సంతృప్తిచెందలేదు. మంత్రి రోశయ్యగారు సభను కంట్రోల్ చేయటానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో హరీష్‌రావుగారు అక్కడదాకా వెళ్లటం సబబు కాదు, సాంప్రదాయం కాదు. అది సరైన చర్యకాదు, విరుద్ధమైనదని మేమంతా ఖండించాము. వారు కూడా క్షమార్పణ చెప్పారు. మంత్రిగారు క్షమార్పణ చెప్పాలనేది మిగిలిన అంశం. చింతిస్తున్నాననే పదం చెప్పారు. ఈ విషయం వారి విజ్ఞతకు, మీకు వదిలేస్తున్నాను. సారీ చెబితే బాగుంటుందనేది మాకున్న అభిప్రాయం. దానిని కూడా మీరు ఆలోచించమని చెబుతున్నాము. ఒకవైపు నెట్టుకోవటం జరిగింది. మన సభలో జరిగినటువంటి పరిస్థితులుచూస్తే కిష్టారెడ్డిగారు, మంత్రిగారు అంతా వెళ్లి నెట్టుకోవటం జరిగింది. ఇది చాలా బాధాకరం. అదుపుతప్పిన పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఇవి ఆవేదనను, బాధను కలిగిస్తున్నాయి.

ప్రజలచే ఎన్నుకోబడి గౌరవప్రదమైన పదవిలో ఉన్నవారము కాబట్టి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలి.  హరీష్‌రావుగారు అక్కడకు వెళ్లిన పరిస్థితిని సి.పి.ఐ. (ఎమ్) పార్టీ తరపున ఖండిస్తున్నాము.  మంత్రిగారు కూడా హుందాగా సారీ చెబితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:  అధ్యక్షా, ఈరోజు జరిగిన సంఘటనలు సభాగౌరవాన్ని పెంచేట్లుగా లేవు. ఇక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు ఆవేశాలకు లోనై వ్యవహరించటం, ఈరకంగా ప్రవర్తించటం ఎవరూ హర్షించరు.  జరిగిన సంఘటనలు దురదృష్టకరమైన సంఘటనలుగా మా పార్టీ తరపున భావిస్తున్నాము.  ఒక విషయం చెప్పదలచుకున్నాను.  ఏ ఒక్క పక్షం ప్రతిష్టలకు పోవలసిన పనిలేదు.  జరిగిన విషయంమీద వారు మాట్లాడుతూ స్పష్టంగా పత్రికల్లో వచ్చిందని చెప్పారు.  ఆరకంగా శాసనసభ్యులను కించపరచటం భావ్యం కాదు. ఒక్క తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన్నే కాదు మొత్తం శాసనసభ్యులను కించపరచినట్లుగా వస్తుంది.  ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించినప్పుడు మనం కూడా గౌరవించాలి.  అక్కడ కూర్చున్న మంత్రివర్యులు ప్రజల తరపున పనిచేయటానికి ఉంటారు తప్ప అదేమీ వారి జాగీరు కాదు.  ఇతర శాసనసభ్యులను గౌరవించటం కూడా నేర్చుకోవాలి.  ఏ పక్షానికి మెజారిటీ ఉంటే వారు ప్రభుత్వంలో ఉంటారు.  పట్టుదలకు పోకుండా ఒక మాట చెప్పి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదు.  ఏదేమైనా జరిగింది దురదృష్టకర సంఘటన.  దీనిని ఎవరూ హర్షించరు.  ఒక మాట చెప్పి అందరం కలిసి సభను సజావుగా నడిపితే మంచిది.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta):  Mr. Speaker, Sir, before I

اخلاق کا جلتا ہوا گھر دیکھ رہا ہوں
دیکھا نہیں جاتا لیکن دیکھ رہا ہوں

start, I would like to

just read one beautiful quotation in

This means that the educated individuals are supposed to follow, but in stead of following, they are burning it.  I cannot see, but it is so unfortunate that I have to see to it.

MR. SPEAKER: You have to bear it.

SRI AKBARUDDIN OWAISI: That is what we are doing it today.
ఉ.10.30

It is a very sad day. All of us are one for this and we all have condemned and feel sad as to what had happened. But as far as my party and myself is concerned, my head is down today and we are very saddened about as to what has happened today in this House. And Members have also rendered apology to the House and also to the Chair. But I think the Members need to apologise to the people of the State also.

Sir, the people are looking at us and what is the behaviour that we have shown. There are two issues which need to be dealt with very seriously. One is the agitation which had been carried out by the T.R.S. party was against some remarks passed by the Minister. Sir, the first thing; before going into that, an unparliamentary word was used. It is so sad. Everyone says that a particular word is unparliamentary. But that unparliamentary word was used again and again. That should not have been used. When it is unparliamentary, it should have been taken as an unparliamentary. But reference was given again and again and that agitation was because of those remarks. But in between, a very unfortunate incident happened wherein a Member ran towards the Treasury Benches and marching towards the Finance Minister. It could have happened anywhere. That Member could have mis- behaved with the Leader of the House. That Member could have misbehaved with the Minister for Finance and Legislative Affairs and also manhandled in this House. It is very sad. It is so unfortunate that such an incident happened and we, all of us are part and Members of such an Assembly which has to witness such an unfortunate incident that has happened in this House. It is very sad sir.

But Sir, one more thing. For any reaction, just because of an action, reaction occurs.Their reaction was based on the few comments made by the Hon'ble Minister. Sir, nobody is going to go down

عزت کسی کے ہاتھ میں نہیں ہے وہ صرف اللہ کے ہاتھ ہے۔

I do think why did Sri J.C. Diwakar Reddy, such a senior politician took it as a prestige issue and did not say sorry or submit an apology. He could have just got up and said "I am sorry and I take back my words." The issue would have finished then and there. He could use pure and simple words and say "I am sorry." That would have sorted out the issue.

Also Sir, when we are all addressing standing here and saying that this act was wrong, I would like to request the major Oppoisition Party. If in real sense, if everybody is saddened and condemn as to what has happened, please take an oath that your party Members and all our Party Members would never ever march towards the podium of the Speaker. This should be decided because it has become a routine. What are the etiquettes of the House? No Member is supposed to walk and march towards the podium and protest in front of the Speaker. And also about placards we have to decide. We are celebrating Golden Jubilee Celebrations. For any issue, the first thing the

Members do is that they first rise up from their chairs, walk to the Speaker, they shout slogans before the Speaker and then they sit there. Speaker Sir, everybody has the right to protest. We can lodge our protest standing here. If nobody is listening, let us go out of this House and address the people. Let the people decide. Once in five years, Democracy gives a chance for the people to decide as to who is going to lead the country as also the State. People are there to decide. Wait. Let us not hurry. Let us not hurry and decide on our own selves as to what is right or wrong.

Now, about suspension of TRS Members also, it is not called for. They have rendered their apology. A simple 'sorry' from Sri J.C.Diwakar Reddy would have sorted out the issue. If the Minister had said "I am sorry. I will take back my words.", the issue would have been sorted out. You could have called for the meeting. We would all have sit togethr and sort it out. I would also like to say that a Cabinet Minister, a responsible man, for using such unparliamentary words, should not only render sorry but if he owes, I leave it for his morals, for using such a language, he should resign as the Cabinet Minister and see that the Democracy is restored. I would say that the Chief Minister should also call for his resignation for using such unparliamentary words on all the Telangana Legislators. My party agitates and requests the Minister to please say a simple sorry and sort out the issue. And also let us all come together and decide that no placards and no walking to the podium. Whatever protests we have to make, we will make it from here and then we can go out and address the issue to the people.

As far as my party is concerned, I want to use this opportunity and apologize. We have not done anything. But I apologize to the people of the State as to what has happened. We are sorry for it. Please forgive us. We will try our best and see that we would not repeat such incidents in the august House.

MR. SPEAKER : You have made some suggestions. Of course, you have expressed your views and also as to how you are also saddened by the way the things have happened today. And during the course of your expression, you have also made a suggestion which is very valid for the entire House to consider. How do we discipline ourselves and how does the House move forward; how does the House conduct its Business; how does everybody gets an opportunity to speak on issues. On this, some time in next month, I will have a meeting with all the Floor Leaders and try to take in their suggestions and see. Rules are very clear; practices are very clear. Procedures are very clear. The conventions are there. Directions are there. In spite of all these, there are still grey areas which have to be settled. Probably, some time in next month, we will try to sort it out and ensure that at least in the next session, these things do not occur at all.

శ్రీ వై. కిష్టారెడ్డి:– అధ్యక్షా,

శ్రీ ఎమ్.ఎ.గఫూర్:– సర్. ఇదేమిటి? వారికి ఎలా ఇస్తున్నారు?

మిస్టర్ స్పీకర్:– He has been hurt. అయినా పార్టీకి ఒకరికి ఇవ్వాలి కదా. గఫూర్ గారూ మైకు ఇచ్చేవరకు మీరు పోరాడతారు. మైకు ఇచ్చిన తరువాత ఈ చర్చ ఖతం కాదు అంటారు. ఎట్లా చెప్పండి?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– జరిగిన ఇన్సిడెంట్‌ను అందరూ ఖండించారు. పర్సనల్‌గా ఒక్కొక్కరు చెప్పడం మొదలు పెడితే ఎలా? టి.ఆర్.ఎస్ వారు హౌస్‌లో లేరు. చెప్పుకోవడానికి వారికి అవకాశం లేదు.

(అంతరాయం)

MR. SPEAKER: He is expressing it.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, ఈరోజు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ రోశయ్య గారు సభలో మాట్లాడుచున్నప్పుడు పోడియం ముందు నుంచి శ్రీ హరీష్‌రావు గారు ఎంత వేగంగా వారిపైపు పరిగెత్తినారో మనమందరం చూశాము. రెండవసారి నేను శాసనసభ సభ్యునిగా ఎన్నికైనాను. రాజకీయాలలో వార్డు మెంబర్‌గా , రెండు మార్లు మేజర్‌గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా , మొదట మండల్ పరిషత్ అధ్యక్షునిగా , నేడు రెండవసారి శాసనసభ్యునిగా ఎన్నికైనాను. ఎప్పుడు కూడా నాకు తెలిసినంతవరకు శాసనసభ లోపల ఇలాంటి సంఘటన జరగలేదు. గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు ఒక గౌరవసభ్యుడు వారిపై ఈ రకంగా దూసుకువెళ్లిన సంఘటనను నేను యింతకుముందెన్నడూ వినలేదు. కళ్లారా చూడలేదు.

ఉ. 10.40

గౌరవ మంత్రివర్యులు శ్రీ రోశయ్య గారి మీదికి శ్రీ హరీష్ రావు గారు దూసుకువెళ్లుచున్నప్పుడు అక్కడే ముందు కూర్చున్న గౌరవ మంత్రివర్యులు శ్రీ షబ్బీర్ ఆలీ గారు పరుగిడుతూ శ్రీ హరీష్‌రావు గారిని అడ్డుకొని పెద్దలు శ్రీ రోశయ్య గారికి రక్షణగా నిలబడినారు. నేను వెంటనే పరిగెత్తి చేతులతో శ్రీ నాయని నర్సింహారెడ్డి గారిని, మిగతా వారిని ఆపేను. శ్రీ నాయని నర్సింహారెడ్డి గారంటే నాకు చాలా గౌరవం . పూర్వాశ్రమంలో సోషలిస్టు పార్టీలో, జనతా పార్టీలో కలిసి పనిచేశాము. శాసనసభలో నేను పెద్ద వారయినా, చిన్న వారయినా, ఏ పార్టీ వారయినా అందరినీ గౌరవించి పలుకరిస్తూ ఉంటాను. చేయి అడ్డం పెట్టి అడ్డుకోవడం తప్ప నేనెవరినీ ఒక్క మాట కూడా అనలేదు. మీరు నన్ను ఎందుకు కొడుతున్నారని శ్రీ నాయని నర్సింహారెడ్డి గారితో అన్నాను. శ్రీ గఫూర్ గారు మరియు ఇతర సభ్యులు జరిగిందంతా కళ్లారా చూశారు. అధ్యక్షా, వారు చాలా పెద్ద వారు.

( శ్రీ యన్. దివాకరరావు నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, పెద్దాయన గౌరవనీయులు శ్రీ రోశయ్య గారంటే అందరికీ అభిమానం . వారంటే నాకు చాలా అభిమానం . నేను పరుగెత్తి వారిని అడ్డుకున్నాను తప్ప ఒక్క మాట కూడా అనలేదు. నేను శాసనసభ లోపల,

బయట, సహచర శాసనసభ్యులతో, అన్ని పార్టీల వారితో మంచిగా వుంటాను. ఎవరైనా కోపంగా సభ లోపల గాని బయటగాని మాట్లాడితే వారిని కలిసి చక్కగా, ప్రేమతో మాట్లాడి పనులు సాధించాలని, అంత కోపం మంచిది కాదని వేమన పద్యం చదివి వినిపించే వాడిని.

కోపమున ఘనత కొంచెమై పోవును
కోపమున మిగుల కీడు కలుగు
కోపమణగారిన కోర్కెలు నెరవేరు
విశ్వదాభిరామ వినుర వేమ.

ఈ రోజు జరిగిన సంఘటన నాకు చాలా బాధ కలుగజేసింది. గౌరవ శ్రీ హరీష్ రావు గారు, శ్రీ నాయని నర్సింహారెడ్డి గారలు మాజీ మంత్రులుగా అనుభవం వున్న వారు. ఈ రోజు ఈ రకంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. శాసనసభలో యికముందు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడవలసిన బాధ్యత అందరిపైన వున్నది.

దయచేసి తమరు ఏ చర్య తీసుకుంటారో, మమ్ములను ఎలా కాపాడతారో మీరే తగు నిర్ణయం తీసుకోవాలి. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటాను.

MR.SPEAKER: Now we will take up statements.

శ్రీ మందాడి సత్యన్నారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, నాకు మైక్ యిచ్చినందుకు ధన్యవాదాలు. దురదృష్టకరమైన సంఘటన, ఈనాడు మనం చెవులారా విని, కళ్లారా చూశాము. నేను ఈ వయసులో ఈ దురదృష్టకరమైన సంఘటనపట్ల బాధపడుతున్నాను, విచారపడుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు అనుభవం ఉన్న వారు, పెద్దలు చెప్పారు. దివాకరరెడ్డి గారు బయట చాలాసార్లు యిలా మాట్లాడి హర్ట్ చేస్తున్నారు. ఇది తగదు అని వారు చెప్పారు. మిగతావారు కూడా చెప్పారు. నేను ప్రతిపక్షనాయకులకు, మీ చెయ్యెత్తి నమస్కారం చేసి అడుగుతున్నాను. మేము శాసనసభ్యులం కాదా? కేంద్రమంత్రులు నరేంద్రగారు, కెసిఆర్ గారు కానీయండి, ఈ రాష్ట్రంలో మంత్రులుగా పనిచేసిన నాయని నర్సింహారెడ్డి గారు కానీయండి వేదికలెక్కి, మైకులు పట్టుకొని, టివిల ముందు అసమ్మతి ఎంఎల్ఏలను బట్టలు ఊడదీసి, ఊరూరా తన్ని తరుముతాము అని మాట్లాడినప్పుడు మీరు ఎవరూ ఎందుకు స్పందించలేదు సర్?

(ఇంటరప్షన్స్)

మేము డెమోక్రాటిక్‌గా ప్రజాస్వామ్యబద్ధంగా, పార్టీని కాపాడుకోవాలని, తెలంగాణా ఉద్యమాన్ని కాపాడుకోవాలని మేము కొన్ని ప్రశ్నలు వ్రాతపూర్వకంగా అడుగుతే మమ్ములను దొంగలు, ద్రోహులు, తరిమికొడతాము అంటూ మైకుల ముందు, టివిల ముందు మాట్లాడుతూ వుంటే, ఈనాడు యిన్ని చెబుతున్నారు కదా, మేము ఈశాసనసభలో సభ్యులం కాదా? నోరు విప్పి మాట్లాడే అధికారం మాకు లేదా? నిన్న పి.జనార్ధనరెడ్డి గారు పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడుతూ తెలంగాణాకు రావలసిన నికర జలాలు పోతే మా కొంప మునుగుతుంది అని మాట్లాడుతూ వుంటే కాంగ్రెస్ వారు ద్రోహి అనలేదే. మేము తెలంగాణా ఉద్యమం పాడైపోతున్నది.

నాశనం అవుతున్నది. మంత్రివర్గంలో చేరడం తప్పు అంటే మేము దోషులం, దొంగలం మా బట్టలు ఊడదీసి తరుముతామంటారు. ఏమి మాటలు?

MR. SPEAKER: Please, leave the issue there.

శ్రీ మందాడి సత్యన్నారాయణ రెడ్డి : నిన్న కూడా జె.సి. దివాకరరెడ్డి ప్రెస్ మీటింగ్‌లో చెప్పినప్పుడు, యస్ఆర్‌యస్‌పి కాడా మీటింగ్ కొరకు నరేంద్రారెడ్డి, మారుతి, నేను టిఆర్‌యస్ నాయకులు రాజేంద్రగారు అక్కడ వున్నాము. మేము వుండవలసిన మీటింగ్ కాదు. మీటింగ్ కొరకు పోయి వెనుక బెంచెస్‌లో కూర్చు న్నాము. వారు మాట్లాడారు. తెలంగాణాకు నిధులు తక్కువ యిచ్చారంటే మంత్రిగారు లెక్కలు చెప్పారు. ముఖ్యమంత్రిగారి జిల్లాకు ఆరున్నర కోట్ల రూపాయలు పెట్టాము. హరీష్ గారి మెదక్ జిల్లాకు రు.24 కోట్లు, నాస్వంత జిల్లాకు రు. 7కోట్లు పెట్టాను, తెలంగాణాకు ఎక్కువ నిధులు పెట్టాము అంటూ లెక్కలు చెప్పారు. ముఖ్యమైన సమావేశంలో మేము అధికారులతో మాట్లాడుతూ వుంటే బయట ఎవరు మాట్లాడినా, లోపల ఎవరు మాట్లాడినా స్థాయి తగ్గించుకొని మాట్లాడవద్దు. తెలుగుదేశం పార్టీతో మాకు బేదాభిప్రాయాలు వున్నాయి. అయినా దేవేందర్ గౌడ్ గారిని, ఆపార్టీ సభ్యులను గౌరవిస్తాము. అవమానం చేయము . వీధులు తిప్పము. వినయపూర్వకంగా వ్యవహరిస్తాము. మమ్ములను నిందలపాలు చేస్తూ వుంటే, తూలనాడుతూ వుంటే ఒక్కరైనా మాట్లాడారా సర్?

MR. SPEAKER: That is enough.

శ్రీ పి. జనార్థనరెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, వారు నాపేరు లేవనెత్తారు. నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ః వారు మీపై కామెంట్ చేయలేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః అధ్యక్షా, ఈ రోజు యిక్కడ జరిగిన చర్చ చూస్తే ప్రత్యేకంగా, పనిగట్టుకొని కొంత మంది వ్యక్తులు నన్ను దోషిగా ప్రపంచానికి చిత్రీకరించాలనే వుద్దేశం వున్నట్లుగా కనబడుతోంది. అధ్యక్షా, నాకు చాలా బాధ కలుగుతూ వుంది. నేను మాట్లాడిన మాటలన్నింటిని టివిలు రికార్డు చేశాయి. నేను మాట్లాడేటప్పుడు తెలుగుదేశం ఎంఎల్ఏలు వున్నారు. టిఆర్‌యస్ ఎంఎల్ఏలు వున్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఏలు వున్నారు. వ్యక్తులైతే చెప్పిన మాటలు చెప్పలేదు అనడానికి అవకాశం వుంది. కానీ వీడియోలు అబద్దాలు చెప్పవు కదా అధ్యక్షా, నేను మరలా మనవి చేస్తున్నాను. అపోజిషన్ పార్టీల నుండి మాట్లాడిన వారందరూ మీకిష్టమైన టివి, ఈటివి, మాటివి, ఏ టివి తెప్పిస్తారో తెలియదు గాని రికార్డులు, టేపులు ఒకసారి వెరిఫై చేయండి. నేను అన్నటువంటి మాట యిందాక సత్యానారాయణ రెడ్డిగారు చెప్పారు. ఆమాట పేపర్‌లో కూడా వచ్చింది. నేను రిపీట్ చేయదలచుకోలేదు. ఇది తప్ప యింకొక దుర్భాష ఏదయినా, ఎవరికైనా బాధకలి గంచే మాట నేను చెప్పలేదని చెబుతున్నాను. ఈ సభలో ఈరోజు చర్చ అయిన తరువాత కూడా అందరూ నేను క్షమాపణ చెప్పాలని అంటున్నారు. నేను విచారణ చేస్తున్నాను అని చెప్పాను. వెనక్కు తీసుకుంటాని అని చెప్పాను. విచారణ చేస్తున్నాను, చింతిస్తున్నాను అని చెబితే దాని అర్థం ఏమిటి? సారీ అని కాదా? ఆ ఒక్క పదం కావాలంటే నాకు అభ్యంతరం లేదు 'సారీ' అని చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. ఉద్యమ పెద్దలు ఈ సభలో ఈ రకంగా చిత్రీకరించడం న్యాయం కాదని అడుగుతున్నాను. ఫ్లోర్ లీడర్స్ అందరూ దయచేసి

వీడియోస్ వెరిఫై చేయండి. నేను అక్కడ సత్యనారాయణ రెడ్డిగారు చెప్పిన మాట తప్ప యింకొక అసభ్యమైన మాట మాట్లాడితే ఏ శిక్షవేసినా భరించడానికి నేను సిద్ధంగా వున్నాను.

ఉ.10.50

సార్, తెలంగాణ వాళ్ల గురించి నేను ఎక్కడ కూడా మాట్లాడలేదు. " లాగా " అని మాత్రమే చెప్పాను. ఫలానా ఆయన చేశాడు అనే మాట ఎక్కడా చెప్పలేదు. నేను మీతో మనవి చేస్తున్నాను--ప్రతిపక్ష నాయకులందరూ కూడా తమకు ఇష్టం వచ్చిన టి.వి. టేపులు తెప్పించుకుని చూడవచ్చు. ఇందాక సత్యనారాయణరెడ్డిగారు చెప్పిన మాట కంటే ఎక్కువ ఏ ఒక్క మాట చెప్పినా, మీరు నన్ను హౌజ్ వదిలిపెట్టి వెళ్లిపోమంటే వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నాను.

MR. SPEAKER : We will leave it there. సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారూ, మీరు నిన్న స్టేట్‌మెంట్ మధ్యలో ఉన్నారు....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఒక నిమిషం ..

మిస్టర్ స్పీకర్ : రాములుగారూ మీరు కూర్చోండి. You please sit down.

శ్రీ చాడ వెంకట రెడ్డి : సార్, నిన్న ప్రైజ్ రైజ్ గురించి మంత్రిగారు స్టార్ట్ చేసి, ఆపారు. కాబట్టి దాన్ని కంప్లీట్ చేయించండి.

MR. SPEAKER : నిన్న స్టార్ట్ అయింది. Now we will take up the statement of price rise. Yes, Minister for Civil Supplies.......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా సభ్యురాళ్ల నుండి అంతరాయం )

I have restored the House to order. Now you kindly cooperate.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు .....

(మహిళా సభ్యురాళ్ల నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ఒక నిమిషం. All the lady Members, please sit down.

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట) : అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుండి శాసనసభలో జరిగినటువంటి సంఘటనల్ని ఒకసారి పరిశీలిస్తే చాలా బాధపడవలసి వస్తోంది. వాళ్లు ప్రతిసారీ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకుని వస్తారు. అందులో ప్రజా సమస్యల గురించి డిస్కస్ చేయాలి. కాని ఈ రోజు వాళ్లకు

తోచినట్లుగా జె.సి. దివాకర్‌రెడ్డిగారు బయట ఎక్కడో ప్రెస్ మీట్ పెట్టి చేసిన కామెంట్స్ విషయమై ఇక్కడ మంత్రిగారు క్షమాపణ చెప్పాలంటూ అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకుని రావడం ఎంతవరకు సమంజసం? ఇది ప్రజాస్వామ్యానికే మచ్చ. బయట ప్రెస్ మీట్లు పెట్టుకుని మాట్లాడే పవర్స్ అందరికీ ఉంటాయి. బయట జరిగిన వాటిని బయటే పరిష్కరించుకోవాలి. కాని బయట జరిగిన దాన్ని ఇక్కడ ప్రస్తావించి క్షమాపణలు కోరడం బాగోలేదు .

MR. SPEAKER : He has already expressed his regrets…..

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యురాళ్ల నుండి అంతరాయం కొనసాగింపు)

మినిస్టర్‌గారు ఆల్‌రెడీ స్పందించారు. All the lady Members are also hurt with what has happened. But, the issue is closed.

(అంతరాయం)

ఆల్‌రెడీ మినిస్టర్‌గారు రియాక్ట్ అయ్యారు. దానిపైన చెప్పారు. Kindly understand. Yes, Minister for Civil Supplies……

(interruption)

ఏదైనా హౌజ్ సక్రమంగా నడిపేందుకు సలహా ఇవ్వాలనుకుంటే ఇవ్వండి. Surekha garu, What is your submission?

శ్రీమతి కొండా సురేఖ : సలహానే చెపుతున్నాను సార్. బయట జరిగిన వాటిని ఇక్కడ ప్రస్తావించడాన్ని ఈ రోజు మీరు పర్మిట్ చేస్తే రేపటి నుండి వంద మంది మరో వంద మీద కామెంట్ చేస్తే, ఆ ఇష్యూని ఇక్కడకు తీసుకుని వచ్చి మాట్లాడుతారు. దాంతో కొత్త ఆనవాయితీకి దారి తీసినట్లవుతుంది. దాని వల్ల సభా సమయం వేస్ట్ అవుతుంది. ప్రజా సమస్యల గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తారు. కాని ఇటువంటి వాటి మీద కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చి సభా సమయం వృధా చేస్తూ, అసలైన ప్రజా సమస్యల్ని పోస్ట్‌పోన్ చేసుకుంటున్నారు. ఇంతకు ముందు 610 జి.ఓ. మీదే అలాగే చేశారు. ఇప్పుడు పోతిరెడ్డిపాడు వస్తుంటే అదే విధంగా చేస్తున్నారు. ఎప్పుడైనా మధ్యలో లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు లేచి మాట్లాడితే తెలుగుదేశం పార్టీలోని ప్రతి ఒక్కరు రన్నింగ్ కామెంటరీ చేస్తుంటారు...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : No running commentaries from any side. We do not want any commentators. We want speakers in the House.

(మహిళా సభ్యురాళ్ల నుండి అంతరాయం కొనసాగింపు. శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి, శ్రీమతి జె.గీతారెడ్డిలతోపాటు ఇతర మహిళా సభ్యురాళ్లు శ్రీమతి కొండా సురేఖకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : సురేఖగారు, చాలా ఇబ్బందులు పడి హౌజ్‌ను ఆర్డర్‌లోకి తెచ్చాను. Please sit down.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అంతరాయం )

Kindly understand. The Chair has made an appeal. There are no sweeping remarks. కాంగ్రెస్ వైపు నుండి కాని, టి.ఆర్.ఎస్. వైపు నుండి కాని, బి.జె.పి. వైపు నుండి కాని, టి.డి.పి. నుండి నుండి కాని ఎవరైనా సరే రన్నింగ్ కామెంట్రీ ............

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

ప్లీజ్ దయచేసి కూర్చొండి. Yes, Minister for Civil Supplies:

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా .....అధ్యక్షా...

(కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యురాళ్లు నుండి అంతరాయం )

MR.SPEAKER : I appeal to all my sisters here. You have to save me today. సురేఖగారూ, ఇప్పుడే హౌజ్ ఆర్డర్‌లోకి వచ్చింది. ఏదైనా సబ్మిషన్ ఉంటే నిమిషంలో చెప్పాలి. ఈ విధంగా కాదు. I have given you chance to speak. Now no more on that

(కాంగ్రెస్ మహిళా సభ్యురాళ్ల నుండి అంతరాయం )

If you are coming to the Chair's rescue, you will have to make only suggestions మళ్లీ ఈ పార్టీ వారు మాట్లాడితే, ఆ పార్టీ నుండి అనడానికి వీల్లేదు. నాకేదైనా మీరు సూచనలు ఇవ్వదలచుకుంటే అంతవరకే ఇవ్వండి. ఎస్...సురేఖగారు కంప్లీట్ చేయండి.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, ఈ రోజు సభలో జరిగినటువంటి ఇన్సిడెంట్ ఏదయితే ఉందో రోశయ్యగారి మీదకు హరీష్‌రావు దూసుకుని రావడం, ఆయన్ని అడ్డుపడిన కిష్టారెడ్డిగారిని నాయిని నర్సింహారెడ్డిగారు చేయి చేసుకోవడం కాని సభా సాంప్రదాయాలకు అగౌరవం తెచ్చిన సంఘటన. మేము ఈ ఇన్సిడెంట్ పట్ల బాధ పడుతూ, తీవ్రంగా ఖండిస్తున్నాము. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, కేవలం క్షమాపణలు చెప్పడంతో సమస్య పరిష్కారం కాదు. మీరు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని యాక్షన్ తీసుకోవాలి. కాబట్టి మా పార్టీ తరపున ఆ ఇద్దరి శాసనసభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు )

కేవలం క్షమాపణలు చెప్పితే మేము ఊరుకునేది లేదని ఈ సభా ముఖంగా మీకు విన్నవించుకుంటున్నాము. ఇది 294 మంది శాసనసభ్యుల గౌరవానికి సంబంధించిన విషయం. మీరు కూడా దీనిని చాలా తీవ్రంగా గర్తించాలి. క్షమాపణలు చెప్పితే పోయే ఇష్యూ కాదు ఇది.

మిస్టర్ స్పీకర్ : అందుకే సురేఖగారూ, మీరు చెప్పిన సూచనల మేరకే వచ్చే నెలలో we will have meeting with all the Floor Leaders and we will settle the issue.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయసాగారు)

MR. SPEAKER : I have appealed .........

(శ్రీ పి.కేశవ్ తనకు అవకాశం ఇవ్వవలసిందిగా అంతరాయం కల్గించసాగారు)

I have appealed to all the Floor Leaders, next month I will have meeting with all the Floor Leaders and we will settle the issue. అరుణగారూ మీరు మాట్లాడండి.

ఉ.11.00

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సార్. ఒక పొలిటికల్ పార్టీపై స్వీపింగ్ రిమార్క్స్ చేసేటప్పుడు వారికి అవకాశం ఇస్తున్నారు. మేము మాట్లాడేటప్పుడు మైక్సు కట్ అవుతున్నాయి. పదం బయటకు రాకుండానే కట్ అవుతున్నాయి. ఒక పొలిటికల్ పార్టీని పట్టుకుని స్వీపింగ్ రిమార్క్స్ చేసేటప్పుడు తమరు అబ్జెక్షన్సు చెప్పడం లేదు. పొలిటికల్ పార్టీగా మాట్లాడే హక్కు మాకుంది.

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ, నేను అన్నది కూడా వినాలి మీరు. రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారని వారన్నారు. Immediately what did I say? తెలుగుదేశం వారైనా, కాంగ్రెసు వారైనా ఎవరు రన్నింగ్ కామెంటరీ చేసినా బాగుండదు అన్నాను. రెండవది, డీవియేట్ అయితే, రూల్సు అండ్ ప్రొసీజర్సు ఉన్నాయి. డీవియేట్ అయినారు కాబట్టి, sometime next month I will have meting with all of you and ensure that the House continues its business as per the Rules and Regulations.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, We appreciate what you have said. మేము ఒకటే చెప్పేది. సభ్యులు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆజ్యం పోసే విధంగా మాట్లాడుతున్నారు. ఒక పొలిటికల్ పార్టీగా మా వాదనను వినిపించడం కోసమే ఉన్నాం తప్ప కాంగ్రెసు పార్టీని రెచ్చకొట్టడానికి మేము లేము. అది మా ఉద్దేశ్యం కాదు. కాని ఈ రోజు రోశయ్య గారు గాని, వారి పార్టీ గాని మాట్లాడుతూ ఒక సమసిపోయిన అంశం మీద, స్పీకరు గారు క్లోజ్ అయిపోయిందన్న తర్వాత మినిస్టరు గారు లేచేక, ఆ ఇష్యూని రీఓపెన్ చేయడమే కాకుండా తెలుగుదేశం పార్టీ మీద రిమార్క్స్ చేయడం జరిగింది. తమరు అబ్జర్వు చేయాలి. రికార్డుల్లోకి పోయాక ఏమీ జరగడం లేదు అంటున్నారు. కాంగ్రెసు పార్టీ అయితే లేదనే వాక్యం అంటున్నారు. అదే తెలుగుదేశం పార్టీ అయితే ఈ వైపు నుంచి రిమార్క్స్ పోకుండానే మైక్సు ఆపివేయబడుతున్నాయి. మేము ఎక్స్‌ప్రెస్ చేసేది, అటువంటి ప్రవర్తన ఎవరూ చేయకూడదని స్పష్టంగా చెబుతున్నాము. దానిని వారు విత్‌డ్రా చేసుకోవాలని డిమాండు చేస్తున్నాను.

MR. SPEAKER: Now I have already made it clear. Five minutes time will be given for clarification, if need be. After that I will take up the next statement. మినిస్టరు గారు స్టేట్‌మెంట్ ఇచ్చాక 5 నిమిషాల చొప్పున అవకాశం ఇస్తాను.

## నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై వ్యవసాయ శాఖామంత్రి ప్రకటన

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ అనుమతి ప్రకారం రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెంపుదల విషయంగా ఒక స్టేట్‌మెంటు చేస్తున్నాను. 7 పేజీల స్టేట్‌మెంట్ నిన్ననే సర్క్యులేట్ చేయడం జరిగింది. కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రమే ప్రస్తావిస్తాను.

MR. SPEAKER: Statement copies are here. They will be circulated.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ముందు ఈ రాష్ట్రంలో తెల్ల కార్డులు గాని బి.పి.ఎల్. కార్డులు గాని 1 కోటి 35 లక్షలుంటే వాటిని ఈ కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా తెల్ల కార్డులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో దాదాపు 1 కోటి 78 లక్షల కార్డులు ఇవ్వడం జరిగింది. దాదాపు అది పూర్తి అయింది. ఇంకా ఒకటో అరో ఉంటే అది కూడా ఈ సంవత్సరం ఆఖరుకు పూర్తి అవుతుంది. వీటికి బియ్యం కోటాగా మేము ప్రభుత్వంలోకి రాకపూర్వం ఈ రాష్ట్రంలో బీదవారికి తెల్ల కార్డులకు 1 లక్షా 71 వేల 458 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తెల్ల కార్డుల కోసం వారు పంపిణీ చేశారు.

( శ్రీ ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

అదే ఈవేళ మేము కార్డులు ఇచ్చేక ఈ డిసెంబరు నెలలోనే 2 లక్షల 96 వేల 882 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈ ఒక్క నెలలోనే ఇవ్వడం జరిగింది. అంటే, ఈ రాష్ట్రంలో 73 శాతం అదనంగా బియ్యాన్ని బీద వారికి ఇస్తున్న విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఈ రాష్ట్రంలో నేను దరఖాస్తు చేసుకున్నాను, నా వద్దకు తెల్ల కార్డు రాలేదు అని చెప్పగలిగిన వాళ్లు ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరూ లేకుండా చేయగలిగిన ఘనత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి, ఈ ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఒక్క కార్డులు ఇవ్వడం మాత్రమే కాదు, ఇచ్చిన వారికి బియ్యాన్ని ఇవ్వడం కూడా జరిగింది. అదే విధంగా కిరసనాయిలు విషయంలో మేము ప్రభుత్వంలోకి రాక ముందు 55,585 కిలో లీటర్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేది. గత ప్రభుత్వంలో ఇక్కడ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు అక్కడ కేంద్రంలో ఎన్.డి.ఎ. ఉన్నపుడు గతంలో ఇస్తున్న కిరోసిన్‌లో 20 వేల కిలోలీటర్లను గత ఎన్‌డిఎ ప్రభుత్వం కట్ చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఈ రాష్ట్రానికి వస్తున్న కిరోసిన్‌ను మళ్లీ మాకు ఎలాట్ చేయాలని అనేక సందర్భాలలో కోరిన దరిమిలా ఇటీవల 3,800 కిలోలీటర్లు ఈ రోజు అదనంగా ఇవ్వడం జరిగింది. ఈ నాటికీ 58,368 కిలో లీటర్ల కిరోసిన్‌ను ఈ రోజు రాష్ట్రంలో సరఫరా చేస్తున్నాము.

అధ్యక్షా, ధరలు ఈ రోజు కొన్ని పెరిగాయి. ముఖ్యంగా పప్పుధాన్యాలు, అందులో మినపప్పు, పెసరపప్పు, ఎడిబుల్ ఆయిల్స్, చింతపండు, మిరపకాయలు – వీటికి సంబంధించి, బాగా పెరిగాయి. సామాన్యుడు ఇబ్బంది పడేలా ఈ ధరలు పెరిగాయి. దీనికి అంతర్జాతీయ కారణాలు కూడా ఉన్నాయి. పెట్రోలియం ధరలు పెరగడం ఒక కారణం. ఓపెన్ మార్కెట్ విధానం మన దేశంలో ఉండటం మూలంగా ఈ అంతర్ రాష్ట్ర రవాణా ఫ్రీగా ఉండటం వల్ల అది కూడా ఒక ప్రధాన కారణంగా ఉంది. గత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో స్టాక్ లిమిట్స్ వెల్లడి చేసే విధానం లేదని, ఆ విధానాన్ని రద్దు చేయడం ఒక ప్రధానమైన ప్రతిబంధకంగా తయారైంది. దీనిని గమనించి, గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సోనియా గాంధీ గారితో మాట్లాడి ముఖ్యమంత్రుల సదస్సులో ప్రత్యేకించి మాకు పప్పుధాన్యాల ధరలు ఆకాశాన్ని

అంటుతున్నాయని చెప్పేరు. స్టాకు ఎవరైనా ఎక్కువగా పెడితే ఆ నిల్వలను చెక్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. అందుచేత గత ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఏదైతే గెజిట్ నోటిఫికేషను ఇచ్చారో ఆ లైసెన్సింగ్ విధానం గాని, స్టాక్ లిమిట్స్ వెల్లడి చేసే విధానాన్ని పునరుద్ధరించుకోవాలని అంటే 28-8-2006న మళ్లీ నోటిఫికేషన్ జారీ చేశారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తర్వాత 23-9-2006న గెజిట్ నోటిఫికేషన్ ఇష్యూ చేశాము. దాని తర్వాత దాదాపు స్టాకుకు అనుమతించిన దానికంటే ఎక్కువ ఎవరు పెడతారో వారి మీద కేసులు 224 వరకూ పెట్టాము. దాదాపు రూ. 18లక్షల విలువైన నిల్వలను మేము సీజ్ చేయడం జరిగింది.

ఉ 11 . 10

అధ్యక్షా, పప్పుధాన్యాలు, చింతపండు ధరలు పెరగడానికి మరీ ముఖ్యమైన కారణం మన రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో కూడా ఈ చింతపండు పంట ఫెయిల్ కావడం, అక్కడ కూడా పప్పుధాన్యం నిల్వలు లేకపోవడం వలన ధరలు బాగా పెరిగాయి . ఈ పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తుందనే అపోహలు ప్రధాన ప్రతిపక్షం చేస్తుంది . దయచేసి వారిని కోరుతున్నాను , మీరు ఇచ్చిన వాయిదా తీర్మానంలో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది అనే పదం మీరు కాకపోతే మీ పక్కన ఉన్నవాళ్లు వాడారు . ఇదివరకే నేను చెప్పినట్లుగా నిర్ణీత నిల్వల కంటే ఎక్కువ ఉండడానికి వీలులేదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొట్టమొదటి నిర్ణయంగా తీసుకున్నారు . తద్వారా వాటిని నియంత్రించడానికి కేసులు పెట్టాము . అంతేకాకుండా ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా మినపప్పు, పెసరపప్పు, కందిపప్పు కొనుగోలు చేసి, రాష్ట్రంలో ఉన్నరైతు బజార్లలోను, ఫెయిర్‌ప్రైస్ షాపుల ద్వారాను మినపప్పు కిలో రు . 43, పెసరపప్పు కిలో రు.. 42 , కందిపప్పు కిలో రు . 30 లకు మొదటి రకం, రెండవరకం కిలో రు . 26 లకు వినియోగదారులకు మేము రైతు బజార్ల ద్వారా పంపిణీ చేస్తున్న విషయం మీదృష్టికి తెస్తున్నాను . ఇందులో కందిపప్పుకు కిలోకు రు . 5 ల సబ్సిడీ రాష్ట్రప్రభుత్వం భరిస్తుందనే విషయం కూడా తెలియజేస్తున్నాను . ఇంతకుమించి మరొక ప్రధాన ప్రతిబంధకం ఏమిటంటే 1958 – 59 నుండి ఈనాటి వరకు ఈ పప్పుధాన్యాల ఉత్పత్తి రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ పెరగలేదు . స్టాగ్నేట్‌గా ఉండిపోయింది . అందువలన కూడా బాగా రేట్లు పెరిగాయి . అందుకోసమే దీనిని గుర్తించిన రాష్ట్రప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకున్నారు . ఈ రోజు పప్పుధాన్యాలు పండించాలంటే కనీస మద్దతుధర పెంచాలి . ఈరోజు రు . 1500 లు టన్ను ఉన్న దానిని కనీసం రు . 1750 లు చేయాలని కేంద్రాన్ని కోరాము . కేంద్రప్రభుత్వం ఇంకా దానికి ఒప్పుకోలేదు గానీ ఈ లోపల రాష్ట్రప్రభుత్వం నుండి ఇన్సెంటివ్‌గా రు . 1750 లతో పప్పుధాన్యాలు కొలుగోలు చేయాలి, కనీస మద్దతుధర ఇచ్చే విధాన నిర్ణయమైన పూచి రాష్ట్రప్రభుత్వమే తీసుకుందని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను . తద్వారా రైతులను ప్రోత్సహించడానికి ప్రయత్నం చేస్తున్నాము . చాలా పెద్దఎత్తున ఈ రబీలో రు . 13 కోట్ల సబ్సిడీ విత్తనాలు ఇచ్చే కార్యక్రమం, పప్పుధాన్యాలు పెంచడానికి, గతం కంటే విస్తీర్ణం పెంచడానికి బావులు, బోర్ల క్రింద, కృష్ణా, గోదావరి క్రింద కూడా పప్పుధాన్యాలు వేసుకుంటామంటే 50 శాతం సబ్సిడీతో ఎక్కువగా విత్తనాలు ఇచ్చే కార్యక్రమం ఈ రబీలో చేస్తున్నాము . ఇప్పటికే గత సంవత్సరం కంటే విస్తీర్ణం పెరిగింది . జనవరి వరకు విత్తే అవకాశం అవకాశం ఉంది కాబట్టి పెద్దఎత్తున రైతులను ప్రోత్సహిస్తున్నాము . గత సంవత్సరం మొక్కజొన్న ఇందిరా క్రాంతి పథకం గ్రూపుల ద్వారా పెద్దఎత్తున సేకరించి రైతలకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా విజయవంతంగా అందించడానికి మహిళా సంఘాల ద్వారా 4 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశాము . ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక

సమావేశంలో పప్పుధాన్యాలు, వరి విత్తనాలను ఇందిరాక్రాంతి గ్రూపుల ద్వారా కొనుగోలు చేసే బాధ్యత మార్క్‌ఫెడ్‌కు అప్పగించారు . రాబోయే రోజులలో పప్పుధాన్యాలు, చింతపండు, మిరపకాయలు రైతుబజార్ల ద్వారా , కొన్నిచోట్ల ఫెయిర్‌ప్రైస్ షాపుల ద్వారా అందుబాటులో తేవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామనే విషయం గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను .

శ్రీమతి పి . అరుణ (గజపతినగరం) ః అధ్యక్షా, ఈరోజు మన మంత్రిగారు నిత్యావసర ధరల మీద విషయాలు చెప్పారు . ఆయన చెప్పిన దాంట్లో నూటికి నూరుశాతం వాస్తవాలు ఉన్నాయి . ఎందుకంటే నిత్యావసర ధరల మీద మధ్యతరగతి, చిన్న కుటుంబాల అవసరాలను తీర్చలేని పరిస్థితిలో పప్పుధాన్యాలు, బియ్యం, నూనె ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ఉంటే మంత్రిగారు మొక్కజొన్న గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు, రైతుమిత్ర , మహిళా సంఘాలకు ఇచ్చామని చెబుతున్నారు . దానికి దీనికి పొంతన ఏమిటనేది వారు ఆలోచించాలి . ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు పాదయాత్రలు చేశారు . చేస్తూ ఒకటే చెప్పారు, కాంగ్రెస్‌కు వోటువేస్తే పౌర సరఫరాల రేటు తగిస్తాము, మహిళలకు రు . 100 చొప్పున గ్యాస్ సబ్సిడీ ఇస్తాము . ఎన్‌డిఏ ప్రభుత్వం వస్తే ఈ ధరలు ఇంకా ఎక్కువ పెరిగిపోతాయని మాకు వోట్లు వేయండి అని చెప్పి ఈ రోజు అధికారంలోకి వచ్చారు . వచ్చిన తరువాత సంవత్సరం లోపలే , గ్యాస్‌మీద మూడుసార్లు రేట్లు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను . రేషన్ కార్డులు 1 కోటి 98 లక్షలు ఇచ్చామని మంత్రిగారు చెప్పారు . నేను ఒకటే అడుగుతున్నాను . కార్డులు ఇచ్చారు కానీ పంచదార, కిరోసిన్ కోటా ఎంతవరకు పెంచారు, ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది . గ్రామీణ ప్రాంతాలలో అన్నపూర్ణ పథకం క్రింద గాని, పేదలకు ఇచ్చే బియ్యంపైన మీరు కోత విధించారు . రోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు అన్నపూర్ణ పథకం క్రింద గానీ , రేషన్‌కార్డులు ఇచ్చేప్పుడు సుమారు 4400 అన్నపూర్ణ పథకం, వృద్ధపేదలు ఎవరైతే ఉన్నారో వారికి ఇస్తే, వారికి 4 వేలు తీసివేసి 400 ఇచ్చారు . పేదవాళ్లకు ఆపద్బంధు క్రింద ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు కార్డులు ఇస్తే అవి 3600 ఉంటే వాటిని 2600 లకు దించే పరిస్థితి వచ్చింది . బియ్యం చూస్తే హర్యానా నుండి దించుకుని, పిడిఎస్ ద్వారా, రేషన్ షాపుల ద్వారా మీరు ఇస్తున్నారు . గ్రామీణ ప్రాంతాలలో 5 లీటర్లు కిరోసిన్ ఇవ్వాలని అనుకుంటే, 3 లీటర్లు ఇస్తున్నారు . పంచదార ఇచ్చే పరిస్థితి లేదు . మీ అందరికీ తెలుసు . ఆ రోజు సంక్రాంతి పండుగ వస్తే రేషన్ షాపుకు కార్డు తీసుకుని వెళితే పంచదార, బియ్యం, కిరోసిన్ , పప్పుధాన్యాలు ఇచ్చే పరిస్థితి ఉండేది . ఈనాడు పంచాదార బ్లాక్‌మార్కెట్‌లో రు . 21 లు బజారులో ఉంది . ఆ రోజు రు . 9, 10 లకు వచ్చే పంచదార రు . 21 లకు వచ్చే పరిస్థితి ఈనాడు ఉంది .

ఉ.11.20

పప్పు ధాన్యాల ధరల విషయం చూస్తే, మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. మేము రైతు బజార్ల ద్వారా అన్నీ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మినపపప్పు ధర కిలో రు.63 వుంది. మిరపకాయల ధర కిలో రు.80, చింతపండు కిలో రు.60 – ఈ విధంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా వుండి, సామాన్య ప్రజలు అల్లాడే పరిస్థితి వుంది. ఈ సరకులను అన్నిటినీ రైతు బజార్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు కాని, ఆ విధంగా ఎక్కడా ఇవ్వడం లేదు. ఇక జి.సి.సి.ల ద్వారా చింతపండు కాని, మరే వస్తువులనూ ప్రజలు కొనుక్కునే పరిస్థితి లేదు. జి.సి.సి. కేవలం అలంకార ప్రాయంగా మారిపోయింది,

దానిని నియంత్రించే పరిస్థితి లేదు, మానిటర్ చేసే పరిస్థితి లేదు. అందువల్ల ఏ వస్తువుల ధరలు చూసినప్పటికీ, సామాన్య మానవుడికి ధరలు అందుబాటులో వుండడం లేదు.

ఈ రోజున మనం కూరగాయలు కొనుక్కోవాలంటే, డబ్బులను సంచులలో తీసుకెళ్లి, కూరగాయలను జేబులలో వేసుకుని తెచ్చుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వచ్చింది. ఒక సామాన్య మానవుడికి చారు, పచ్చడి అన్నం తినే పరిస్థితి కూడా చాలా దుర్లభమవుతోంది. ఎక్కడా మానిటరింగ్ లేదు. రేషన్ కార్డులపై పంచదార, కిరసనాయిలు వంటి నిత్యావసర వస్తువులను కొనుక్కునే పరిస్థితి లేదు. మంత్రి గారు ఒక వైపున రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేసేస్తున్నామని చెబుతున్నారు కాని, వాస్తవ పరిస్థితి మరొక రకంగా వుంది. మాటలు కోటలు దాటితే చేతలు గుమ్మం కూడా దాటడం లేదు. వారు చెబుతున్న అభివృద్ధి కాంగ్రెస్ నాయకుల అభివృద్ధిగా కనిపిస్తోంది కాని, సామాన్య మానవుడి అభివృద్ధిగా ఎక్కడా కనిపించడం లేదు.

మరొక విషయం ఏమిటంటే గ్రామీణ ప్రాంతాలలో రేషన్‌కార్డులను ఇస్తున్నామని చెబుతున్నారు. 20 ఎకరాల భూమి వున్న వారికి తెల్ల కార్డులు ఇచ్చారు. అంతే కాని, సామాన్య మానవుడికి మాత్రం ఇవ్వలేదు. ఒక వేళ అక్కడక్కడా సామాన్య మానవులకు ఇచ్చిన రేషన్‌కార్డుల మీద కూడా బియ్యం ఇవ్వడం లేదు. అంతే కాకుండా గతంలో ఇచ్చిన రేషన్ కార్డుల మీద కూడా బియ్యాన్ని తగ్గించే పరిస్థితి వుంది. గ్రామీణ ప్రాంతాలలో కాని, పట్టణ ప్రాంతాలలో కాని, పేద ప్రజలకు కిరసనాయిలు అందే పరిస్థితి లేదు. ఎక్కడా ఈ సరకులను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారు.

గతంలో, మా ప్రభుత్వ హయాంలో అటు రైతుకు, ఇటు సామాన్య మానవునికి అనుకూలంగా వుండాలనే ఉద్దేశ్యంతో రైతు బజార్లను ఏర్పాటు చేసి, కాయగూరల ధరల స్థిరీకరణ చేయగా, ఈ రోజున ఆకు కూరలు కూడా కొనుక్కునే పరిస్థితి లేదు. ఇక వంట గ్యాస్ ధరలు చూసినట్లయితే గ్యాస్ ధరను 3 సార్లు పెంచారు. రు.200 రూపాయలు వుండే సిలెండర్ ధరను రు.310 చేసారు. మహిళలకు రు.100 సబ్సిడీ ఇస్తామని చెప్పిన తరువాత, సబ్సిడీ ఇవ్వకపోగా రేట్లను అందుబాటులో కూడా లేకుండా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ రోజు గ్యాస్ బుక్ చేసుకుంటే సుమారు 20, 25 రోజుల వరకూ గ్యాస్ దొరకడం లేదు.

మా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 23 లక్షల గ్యాస్ కనెక్షన్లు వుండేవి. ఆ రోజు మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు గ్రామ గ్రామానికీ గ్యాస్ వెళ్లే పరిస్థితి వుండేది. కాని ఇప్పుడు మండల హెడ్ క్వార్టర్స్‌కు కూడా గ్యాస్ అందడం లేదు. గ్యాస్ వుంటే కిరసనాయిల్ కట్, కిరసనాయిల్ వుంటే గ్యాస్ కట్. మొత్తం బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకునే పరిస్థితి వుంది. గతంలో మహిళలకు మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన గ్యాస్ స్టవ్‌లు అటకలెక్కి మళ్లీ కట్టెల పొయ్యిలతో వంట చేసుకుంటున్న పరిస్థితి వచ్చేసింది. తమరు పత్రికలలో చూసే వుంటారు, టన్నులకు టన్నుల టొమాటోలు రైతు బజార్లలో కుప్పలు పోసి తగల పెట్టుకునే పరిస్థితి వుంది. మార్క్‌ఫెడ్ కాని మరే సంస్థ కాని వారి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించిన పరిస్థితి లేదు. మిరపకాయల విషయంలో కూడా అదే పరిస్థితిని మనం చూసాము.

సర్, మా డిమాండ్ ఒక్కటే. ప్రభుత్వం నిత్యావసర వస్తువుల, కూరగాయల ధరలను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా వుంది. బుక్ చేసిన 20 రోజుల వరకూ గ్యాస్ దొరికే పరిస్థితి లేదు. ఆ విధంగా కాకుండా వంటగ్యాస్‌ను ఎప్పటికప్పుడు దొరికేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదే విధంగా మీరు ఇచ్చిన రేషన్‌కార్డులు అన్నిటికీ బియ్యం ఇచ్చే పరిస్థితులు వుండాలి. నిత్యావసర వస్తువులైన వంట నూనెలు, పప్పుధాన్యాల ధరలు అందుబాటులో వుంచాలి. కిలో రు.20 లకు అమ్ముతున్న ఉల్లిపాయల ధరలను నియంత్రించి, వాటిని రైతు బజార్ల ద్వారా, రేషన్ షాపుల ద్వారా సరసమైన ధరలకు సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు అందేలాగ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ (విశాఖపట్నం 1) : అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు 2004 వ సంవత్సరంలో ప్రమాణ స్వీకరం చేసిన తరువాత, గతంలో మన రాష్ట్రంలో మహిళలు పడుతున్న బాధలు చూసి వంట గ్యాస్, నిత్యావసర సరుకులను అందుబాటులోకి తేవాలని సంకల్పించారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక రేషన్ కార్డు తీసుకోవాలంటే రెవిన్యూ ఆఫీసు చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి వుండేది. ఆ పరిస్థితి రాకుండా రాష్ట్ర ముఖమంత్రి గారు మహిళలకు, పేద వారికందరికీ కూడా రేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలను చేపట్టారు. ప్రజలు 3 సంవత్సరాల వరకూ సరుకులు తీసుకునే విధంగా కూపన్లను ఇవ్వడం జరుగుతోందని మన గౌరవ మంత్రి గారు తెలియజేసారు. గతంలో చాలా లోపభూయిష్టంగా వుండే దీపం పథకాన్ని సరి చేసి మహిళలందరికీ వంట గ్యాస్‌ను తీసుకునే అవకాశం కల్పించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల కోసం రేషన్ షాపుల చుట్టూ తిరిగే దుస్థితి వున్నపుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన గౌరవనీయులైన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు వారి పరిస్థితులను గమనించి అన్ని వస్తువులనూ వారికి సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

కాని దురదృష్టవశాత్తు మన ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి గారినీ, కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ విమర్శించడానికే అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు కాని సరియైన సూచనలూ, సలహాలూ ఇచ్చి ఈ ప్రభుత్వం ఈవిధంగా నడుచుకోవాలి, ఈ సమస్యలను ఈ విధంగా పరిష్కరించాలనే దృక్పథంతో లేకపోవడం చాలా దురదృష్టకరం. సోదరి శ్రీమతి అరుణ గారు మా ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోసే కార్యక్రమానికి ప్రాధాన్యతనిచ్చారు తప్ప ఒక సలహా కాని, సూచన కాని చేయకపోవడం చాలా దురదృష్టకరమైన విషయంగా భావిస్తున్నాను. ఏది ఏమైనా, ఈ ప్రభుత్వం పూర్తిగా ప్రజలకు న్యాయం చేయాలనే దృక్పథంతో వుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 1130

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, మంత్రిగారు కనబడడం లేదు. దీన్ని బట్టి ప్రభుత్వం ఎంత సీరియస్‌గా వుందో అర్థం అవుతోంది.

( కందిపప్పు ధర ఎంత పెరిగిందో కనుక్కోడానికి వెళ్లి వుంటారు సర్ అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్)

మంత్రిగారు నోట్ యిచ్చారు. మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చినప్పుడు ఏదో ఆరోపించామని చెప్పారు మంత్రిగారు. ఆయన యిచ్చిన నోట్ అదే పద్ధతిలో వుంది సర్. ప్రభుత్వానికి యితరుల మీద బాధ్యత ఎలా నెట్టాలనే ప్రయత్నం తప్ప, రాష్ట్రంలో ధరలను తగ్గించాలనే సీరియస్‌నెస్ వున్నట్లు దీనిలో కనబడలేదు సర్. పప్పు ధాన్యాల ధరలు పెరిగాయి. కారణం ఏమిటంటే మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ , కర్నాటక రాష్ట్రాలలో పంటలు పండలేదు. చింతపండు ధర పెరిగింది. దానికి కారణం ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ల నుండి సేకరణ సరిగా జరగలేదట. ఆయిల్ ధర ఎందుకు పెరిగిందంటే, ఆయిల్ ప్రొడ్యూస్ చేసే స్టేట్స్‌లో పంటలు సరిగా లేవట. ఇది ఆన్సర్ ఎట్లా అవుతుంది? కోట్ల ప్రజలకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి వుంటుంది. పంటలు ఎక్కడ పండినా, పండకపోయినా సరకులను నిరంతరం సరఫరా చేయించడం ద్వారా ధరలను తగ్గించే ప్రయత్నం ప్రభుత్వం సీరియస్‌గా చేయవలసిన అవసరం వుంది. ఆ రకంగా చేయడం లేదనేది మా ఆరోపణ . ప్రభుత్వ నోట్ ద్వారా ఆ విషయం స్పష్టం అయింది. ప్రభుత్వం యిచ్చిన నోట్‌లో వారెంత దాచుకోవాలన్నా , ఎంత ప్రయత్నం చేసినా ధరల పెరుగుదలతగ్గేటట్లు లేదు సర్. వారు అంగీకరించిన వాటిలో కందులు, మినుములు, పెసలు, గ్రౌండ్‌నట్, చింతపండు, మిర్చి, పామ్ ఆయిల్ , వీటి ధరలు పెరిగాయని వారే అంగీకరించారు. ప్రభుత్వం హోల్ సేల్ ధరలను దృష్టిలో పెట్టుకొని స్టేట్‌మెంట్ యిచ్చినట్లుగా కనబడుతోంది. రిటెయిల్ మార్కెట్‌లో సామాన్య ప్రజలు వెళ్లి కొనుక్కుంటే ఈ ధరలు వుండవు. ఇంతకంటే ఎక్కువ ధరలు వుంటాయి.ప్రభుత్వం రిటెయిల్ ధరలు పరిగణనలోనికి తీసుకోవలసి వుండగా తీసుకోలేదు. ప్రభుత్వం చెప్పే హోల్‌సేల్ ధరలను తీసుకున్నా సామాన్యుడు భరించలేనంత భారంగా ధరలు వున్నాయి. పోయిన సంవత్సరం రు. 34 వున్న గ్రీన్‌గ్రాం హోల్‌సేల్ రేట్ నేడు రు. 45. 86 పైసలు. పోయిన సంవత్సరం రు. 38 వున్న బ్లాక్ గ్రాం హోల్‌సేల్ ధర నేడు రు.53 అయింది. ఈ రకంగా ప్రతి ఆహార పదార్థం ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం నుండి, ‘ మేము , ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడాము’ అని చెబుతున్నారు. మాటలద్వారా కాకుండా, ఆచరణలో మనం ప్రజలను ఆదుకోవడానికి ఏమి చేస్తున్నాము? ప్రభుత్వం వైపునుండి ఏమి చెబుతున్నారంటే రైతు బజార్ల ద్వారా రు. 5 తగ్గించి యిస్తున్నాము అని చెబుతున్నారు. సర్, రైతు బజార్ల ద్వారా ఎంత ఎఫెక్టివ్‌గా జరుగుతున్నాయో శాసనసభ్యులందరికీ తెలుసు. రైతు బజార్ వ్యవస్థ ఈరోజు నిర్వీర్యం అవుతూవుంది. అది పటిష్టీకరణగా లేదు. మీరు సబ్సిడీ యిస్తూ వుండవచ్చు. ఇవ్వడం లేదని నేను చెప్పడంలేదు. ప్రభుత్వం లెక్కలు వ్రాసుకుంటారు. కానీ సబ్సిడీలు నేరుగా వినియోగదార్లకు అందడంలేదు. మధ్యదళారీల స్వాహాలోకి పోతున్నాయి. దానివల్ల ధరలు తగ్గకపోగా వినియోగదార్లు బాధపడుతున్నారు. పప్పు ధాన్యాలు, మిర్చి, నూనెలు వంటి వస్తువులే కాదు, మార్కెట్లో కూరగాయలు కూడా కొనే పరిస్థితి లేదు. మార్కెట్లో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితి వుంది. ప్రభుత్వ స్టేట్‌మెంట్‌లో బియ్యం ధర రు. 17.14 పైసలని చెబుతున్నారు. బహుశా మంత్రిగారు ఎప్పుడూ మార్కెట్‌కు పోయినట్లు లేదు. మార్కెట్‌కు పోతే తెలుస్తుంది. ఫైన్ రైస్ ధర రు. 17 కాదు, రు. 20 , రు. 22 ఆ రకంగా వుంది. మంత్రిగారు ధరలు పెరగలేదు అని స్టేట్‌మెంట్ యిస్తారు. బియ్యం, పప్పు ధాన్యాలు, చింతపండు, నూనెల ధరలుపెరిగాయి. ఉప్పు ధర కూడా పెరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. దీనికితోడు బ్లాక్‌మార్కెట్ వ్యవస్థ విశృంఖలం అయింది. నేను నా స్వీయ అనుభవం చెబుతున్నాను. నా కాన్‌స్టిట్యుయెన్సీలో గ్యాస్ సిలిండర్ కావాలంటే వినియోగదారుడు నెల రోజులు సఫర్ కావలసి వస్తున్నది. గ్యాస్ సిలిండర్స్ బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్నాయి. ఈరోజు పత్రికల్లో చూశాము. అసెంబ్లీ క్యాంటీన్‌లో కూడా డొమెస్టిక్ కంజమ్షన్ కోసం యిచ్చే సిలిండర్స్ వాడుతున్నారనే విషయం పేపర్లలో వచ్చింది. ఎంత స్వేచ్ఛగా కమర్షియల్ యూజ్‌కి డొమెస్టిక్‌యూజ్ సిలిండర్స్ పోతున్నాయి? వినియోగదార్లకు ఇళ్లలో వాడుకోవడానికి దొరకడంలేదు. వ్యాపారస్థులకు హోటల్స్‌లో

వాడుకోవడానికి, కార్స్‌లో వాడుకోవడానికి గ్యాస్ యిస్తున్నట్లుగా కనబడుతోంది. మంత్రిగారు చెప్పిన ప్రకారం 149 కార్లలోనే వాడుతున్నట్లుగా తెలుస్తోంది.

( బెల్ )

చైర్మన్ : క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ ఎం . ఎ. గఫూర్: నేను చెబుతున్నాను, 149 కాదు. మీరు మీ వ్యవస్థ పేరు కోసం కొన్ని కేసులు పెడుతూ వుండవచ్చు. అసెంబ్లీ క్యాంటీన్‌లో కూడా బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతోంది.

చైర్మన్: మా వ్యవస్థ కాదు.

శ్రీ ఎం . ఎ. గఫూర్: మీరంటే మీరు కాదు గవర్నమెంట్. మీరు సభాపతి, మిమ్ములను ఎందుకు అంటాము? డొమెస్టిక్ కంజమ్షన్‌కు గ్యాస్ దొరకడంలేదు. నేను ఫ్యాక్ట్ చెబుతున్నాను, నా కాన్‌స్టిట్యుయెన్సీ ఎక్స్‌పీరియన్స్ చెబుతున్నాను. బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోంది. గ్యాస్ మాత్రమే కాదు, కిరోసిన్ కూడా బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్నది. కిరోసిన్ సామాన్య మానవుడికి దొరకడం లేదు. డబుల్ ది ప్రైస్, ఫెయిర్ ప్రైస్ డీలర్ ద్వారా దొరికే ప్రైస్ కంటే డబుల్ ప్రైస్‌కి వినియోగదార్లు కొనవలసిన పరిస్థితి వస్తోంది. పౌర సరఫరాల వ్యవస్థను గురించి నేను గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే పౌర సరఫరాల వ్యవస్థ కుప్పకూలి పోతున్నది. పౌరసరఫరాల శాఖతో 15 రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ జరుపుతున్నట్లు మీరు వ్రాశారు. జరుపుతూ వుండవచ్చు, జరపడం లేదని నేను అనడం లేదు. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఫుడ్ అడ్వయిజరీ కమిటీ మీటింగులు జరగడం లేదు. మరొకటి, పంచాయతీరాజ్ వ్యవస్థకు అధికారం యిచ్చామని చెబుతున్నారు. శాసనసభలో మీరు చెప్పడానిక మాత్రమే బాగుంది. పంచాయతీరాజ్ శాఖలో కూడా రెవ్యూ జరగడం లేదు. పౌరసరఫరాల శాఖ అధికారులు చెక్ చేయకుండా క్రింద స్థాయిలో ఎకౌంటబిలిటీ లేకుండా వుంది. దానివల్ల పౌర సరఫరాల వ్యవస్థ కుప్పకూలి పోతున్నది. దయచేసి జోక్యం చేసుకోండి. మంత్రిగారు చెబుతున్నారు 16 లక్షల కార్డులు ఎగ్జిస్టెన్స్‌లో లేకపోయినా బియ్యం అన్నీ యిస్తున్నాము అని. కానీ యింతకంటే ఎక్కువ సంఖ్యలో పేదవారు వున్నారు. మీరు బియ్యం యిస్తూ వుండవచ్చు. కార్డులు పేదవారి దగ్గర వున్నాయి. కానీ వారికి బియ్యం, కిరోసిన్ దొరకడం లేదు. హైదరాబాదులో తీవ్రమైన పరిస్థితి వుంది. కార్డులు పట్టుకుని జనం డీలర్ల చుట్టూ తిరుగుతున్నారు. హైదరాబాదు నగరంలో ఒక్క లీటర్ కిరోసిన్ కూడా యివ్వడం లేదు. పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టీకరించండి. కేరళలో అందిస్తున్న మాదిరిగా అన్ని నిత్యావసర వస్తువులను చౌక డిపోలద్వారా అందించవలసిందిగా గతంలోకూడా డిమాండ్ చేశాము. కేవలం రెండు, మూడు వస్తువులే యిస్తున్నారు. పింకు కార్డులు ఎందుకు యిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. దయచేసి మంత్రివర్యులు చెప్పాలి. పింకు కార్డుల మీద బియ్యం, కిరోసిన్ లేదు. చక్కెర లేదు. పింకు కార్డు ఎందుకు యిస్తున్నాము మనం? పింకు కార్డు వారికి కూడా నిత్యావసర వస్తువులు యివ్వాలి. కందిపప్పుపై రు. 5 తగ్గిస్తామని, మంచి నూనెపై తగ్గిస్తామని అంటున్నారు. పింకు కార్డు వారికి కూడా యివ్వండి. వారు మనుషులు కాదా? పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టీకరించండి. ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీలను ఫంక్షన్ చేయించండి. బ్లాక్ మార్కెటీర్స్‌పై కేసులు పెట్టడం లేదు. లెక్క లేకుండా నిత్యావసర వస్తువులు గోడౌన్స్‌లో చేరడం వల్ల ధరలు పెరుగుతున్నాయి.
బ్లాక్ మార్కెటీర్స్‌పై కేసులు పెట్టండి అంటే అడిగిన వారిపై కేసులు పెట్టే పరిస్థితి వుంది. యన్‌డిఎ గవర్నమెంట్‌లో కిరోసిన్ కోటా తగ్గించారని నోట్‌లో యిచ్చారు. ఎస్, కరెక్టే. అలా తగ్గించడం తప్పు. మీ

ప్రభుత్వం వచ్చి రెండున్నర, మూడు సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికీ కిరోసిన్ కోటా పెంచకపోతే ఎలా? కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వమే వుంది. మనం ఎన్నెన్నో సాధించుకుంటున్నాము. ఐఐటి తెచ్చారు, మంచిది. కిరోసిన్ తేకపోతే ఎలా? కిరోసిన్ ఎందుకు తేలేకపోతున్నారు?

ఉ.11.40

కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి కిరోసిన్ కోటా పెంచండి రోడ్డు ప్రక్కన ఉండే బండీలవారు కిరోసిన్ దొరక్క బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవాల్సి వస్తోంది. దయచేసి కిరోసిన్ కోటా పెంచండి. ఫుడ్ అడ్వయిజరీ కమిటిల గురించి ఇందాకన ప్రస్తావించాను. కిరసనాయిలు, గ్యాస్, నిత్యవసరవస్తువులు, కూరగాయల ధరలను నియంత్రించాలని, పౌర సరఫరాల వ్యవస్థను బాగుచేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న మాట వాస్తవం. మధ్యతరగతివారు, బీద వారు ఈ ధరల పెరుగుదల వల్ల ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ ధరల పెరుగుదల కేవలం మన ఒక్క రాష్ట్రానికే పరిమితమైనది కాదు. ఇది దేశ వ్యాప్తంగా ఉంది. ధరలు పెరుగుదల డిమాండ్, సప్లై పైన ఆధారపడి ఉంటుంది. సప్లై తక్కువగా ఉన్నప్పుడు, డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు ధరలు పెరగడం సహజం.

ఛైర్మన్ :- ఇప్పుడు టీ బ్రేక్ నిమిత్తం సభను వాయిదా వేస్తాను. మీరు తరువాత కంటిన్యూ చేయండి. ఒక అనౌన్‌మెంట్ చేస్తాను.

## ప్రకటన

Members of the Andhra Pradesh Legislative Assembly are informed that Dr. Y.S.Rajasekhara Reddy, Chief Minister will release the Golden Jubilee Souvenir and the digitised version of Assembly debates will be released by the Hon'ble Speaker during Tea Break on 22nd December, 2006 in the Central Hall, Old Assembly Buildings, Hyderabad.

Members are requested to participate in the programme.

Now Tea Break.

(The House adjourned at 11.43 a.m. for Tea-Break)

( సభ తేనీటి విరామానంతరం తిరిగి మ. 12.00 నిమిషములకు సమావేశమైంది. )

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై వ్యవసాయ శాఖామంత్రి ప్రకటన(కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : చిన్నా రెడ్డి గారూ మీరు కంటిన్యూ చేసి కంప్లీట్ చేయండి.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, నిత్యావసర వస్తుల ధరలు పెరగడం అనే విషయంలో డిమాండు సప్లై పైన ఆధారపడుతుందని ఇంతకు ముందు చెప్పడం జరిగింది. డిమాండులో పెద్దగా మార్పు ఉండకపోయినా సప్లైలో వచ్చే మార్పుల వల్ల ధరల పెరుగుదలకు ప్రధాన కారణం అవుతుంది .

అధ్యక్షా, ఈ సప్లై లో వ్యత్యాసం రావడానికి రెండు విషయాలు మనం ప్రధానంగా దృష్టిలో ఉంచుకోవాలి. ఒకటి ప్రొడక్షను తక్కువ అవడం మూలంగా మనకు సప్లై ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. ప్రొడక్షన్ బాగానే ఉన్నా కొంత మంది వ్యాపారస్థులు ముఖ్యంగా హోల్‌సేల్ వ్యాపారస్థులు ఆర్టిఫిషియల్ స్కేర్ సిటీని క్రియేట్ చేసి కావలసిన నిత్యావసర వస్తులను తమ అధీనంలో అట్టేపెట్టుకోవడం వల్ల ఈ ధరలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ఇది కేవలం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితిని మనం చూస్తున్నాము.

ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ధరలు పెరిగాయి అనుకునేటువంటి వస్తువులలో మిరపకాయల ధరలు బాగా పెరిగాయన్న మాటను ముఖ్యంగా మధ్య తరగతి పేద కుటుంబాల వారు అనుకుంటున్నారు. అదే ప్రకారం చింతపండు, దాని తర్వాత గ్రామ్స్, రెడ్ గ్రాం, బ్లాక్ గ్రాం, బెంగాల్ గ్రాం ఈ గ్రామ్స్ ధరలన్నీ బాగా పెరిగాయి. వంట నూనెల విషయంలో చూసినట్లయితే, వేరుశెనగ, పామ్ ఆయిల్ ధరలు బాగా పెరిగాయన్న మాటను జనం అనుకోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. అదే విధంగా వెల్లుల్లి, గార్లిక్ ధర చాలా విపరీతంగా పెరిగింది. కూరగాయల ధరలు బాగా పెరిగాయనే మాట మనం విన్నప్పుడు, అదే విధంగా కొన్ని వస్తువుల ధరలు తగ్గిన విషయం కూడా మనం ఇక్కడ చూస్తున్నాం.

( శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానం వహించారు. )

ఈ నాడు పంచదార ధర పోయిన సంవత్సరం రూ. 19.07 పైసలు కె.జి ఉంటే , ఈ సంవత్సరం అది కె.జి. రూ. 18.36 పైసలకు తగ్గింది. అదే విధంగా ఉల్లిపాయల ధరలు ఈ సంవత్సరం తగ్గాయి. ఆనియన్స్ ధర పోయిన సంవత్సరం గ్రేడ్ –1 కె.జి. రూ. 11.15 పైసలు ఉంటే, ఈ రోజు అది రూ. 8.07

పైసలకు తగ్గింది. ఉల్లిపాయలు గ్రేడ్-2 పోయిన సంవత్సరం రూ. 9.70 పైసలు ఉంటే, ఈ సంవత్సరం అది రు. 6.71 పైసలకు తగ్గిపోవడం జరిగింది. దానికి కారణం ఈ సంవత్సరం ఉల్లిపాయల ఉత్పత్తి చాలా ఎక్కువగా ఉంది. ఉల్లిగడ్డ ఉత్పత్తి చాలా ఎక్కువగా ఉంది. డిమాండు ఎక్కువగా ఉన్నా సప్లై ఎక్కువగా ఉండటం మూలంగా ఈ సంవత్సరం ధరలు తక్కువగా ఉన్నాయి. ఇంటర్నేషనల్ మార్కెటులో పంచదార అవెయిలబిలిటీ చాలా ఎక్కువగా ఉండటం మూలంగా ధర తగ్గడానికి ఆస్కారం కలిగింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం, కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌరవ శరద్ పవార్ గారు ఈ దేశంలో గోధుమ బఫర్ స్టాక్స్ పడి పోవడం మూలంగా వారు గోధుమను దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది అంటున్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 50 సంవత్సరాలు గడచిన తర్వాత గోధుమలకు ఈ బఫర్ స్టాకు తగ్గడం ఇది రెండవ సారి . గతంలో 50 సంవత్సరాల క్రితం ఈ స్టాకు తగ్గడం జరిగింది. దాని మూలంగా గోధుమల ధరలు పెరిగాయి. మళ్లీ ఇప్పుడు ఈ బఫర్ స్టాక్ పడిపోవడం జరిగింది. ముందు జాగ్రత్తగా గోధుమను దిగుమతి చేసుకునేందుకు భారత ప్రభుత్వం ఈ సంవత్సరం అనుమతి ఇవ్వడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను.

మ.12.10

అందుకని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ, మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగారికి నా విజ్ఞప్తి. ప్రొడక్షన్ తక్కువ వుంటే ప్రొడక్షన్ పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి అది దీర్ఘకాలిక ప్రణాళిక కాబట్టి తాత్కాలిక ధరలు తగ్గించడానికి మనకు సరిపోయినటువంటి స్టాక్స్‌ను మనం అంచనా వేసుకొని వాటిని దిగుమతి చేసుకోడానికి ప్రయత్నం చేయాలి బఫర్‌స్టాక్స్ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి అంటేనే ఈ హోల్‌సేల్ ట్రేడర్సు దిగివస్తారు. ధరలు తగ్గడానికి మార్కెట్టులో అవకాశం వుంటుంది అనే మాట నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు పాలసీ భారత ప్రభుత్వంపైన ఆధారపడుతుంది. కాబట్టి మన రాష్ట్రానికి అవసరమైన స్టాక్స్ కావాలని భారత ప్రభుత్వానికి తెలియచెప్పి స్టాక్స్ మన దగ్గర అందుబాటులో ఉండే విధంగా మనం చూసుకుంటే మనం ఈ నిత్యావసర వస్తువులను ధరలను తగ్గించడానికి అవకాశం కల్గుతుందనే మాట నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఒకవేళ అందుబాటులో స్టాక్స్ ఉన్నా అవి మార్కెట్‌లో సరఫరా లేకపోతే దాని కృత్రిమ కొరత కల్గించడానికి హోల్‌సేల్ ట్రేడర్సు ప్రయత్నం చేస్తావుంటే మనకు ఉన్న చట్టాలు సరిగా లేకపోతే చట్టానికి సవరణచేసి ఏవరైతే బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారో అక్రమంగా స్టాక్స్‌ను గోడౌన్సులో నిలువచేయడానికి ప్రయత్నం చేస్తున్నారో అలాంటి వాళ్లపైన చట్టం ప్రకారం చాలా తీవ్రమైన చర్య తీసుకుని వాళ్ల కబంధహస్తాల నుంచి ఈ స్టాక్స్ అన్నీ మార్కెట్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటే మనం ధరలు నియంత్రించగల్గుతామని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ మధ్య కాలంలో ఎక్కడకు పోయినా ధరల గురించి చర్చించుకోవడం జరుగుతున్నది. అందుకని ప్రభుత్వం ధరలు నియంత్రించడానికి తప్పకుండా తమ ప్రయత్నం పెద్దఎత్తున చేయవలసిన అవసరం వున్నది కనుక మనకు దీర్ఘకాలిక ప్రణాళికగా ప్రొడక్షన్ పెంచుకోవడానికి కాని, కావలసిన స్టాక్స్‌ను ఇంపోర్టు చేసుకోడానికి లేకపోతే ఉండేటటువంటి స్టాక్స్ హోల్‌సేల్ ట్రేడర్సు కబంధహస్తాలలోకి పోకుండా మార్కెట్‌లో అందుబాటులో ఉండే విధంగా వాళ్లపైన చర్య తీసుకోడానికి మనం తప్పకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది . ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పౌరసరఫరాల మంత్రిగారి వివరణ దానిని పురస్కరించుకొని కొన్ని విషయాలలో నేను క్లారిఫికేషన్సు అడగవలసిన అవసరం వున్నది తమరు కొంత సమయం ఇవ్వవలసిన అవసరం

వుంటుంది. మంత్రిగారు వ్యవసాయం, పౌరసరఫరాలు అంటే ఉత్పత్తి, పంపిణీ ఆయన దగ్గర ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు ఆయనకు రెండు అనుకూలనమ్మైనటువంటి శాఖలు ఇచ్చారు. అందువల్ల సమస్యలు ఉత్పన్నం కాకూడదు. అయితే వారి సమాధానం అంత బ్రహ్మాండంగా వున్నది, అసలు సమస్యలు లేవు అనే పద్దతుల్లో వారు సమాధానం చెప్పారు. రేషన్ కార్డ్సు ఇస్యూ చేసినారు బాగానే ఇస్యూ చేయలేదని చెప్పవలసిన అవసరం అంతలేదు. అయితే ఇంకా కూడా ఈ ఐరిష్ కెమేరాలు అందుబాటులోలేవు. ఆ కారణంచేత ఇంకా అర్హులైన వారికి రేషన్ కార్డ్సు ఇవ్వవలసినటువంటి సంఘటనలు కోకొల్లొలుగా ఉన్నాయి. నేను ఈ మధ్య బెజ్జం మండల పరిషత్ జనరల్ బాడికి వెళ్లినప్పుడు మా దృష్టికి వచ్చాయి. అక్కడ ఎంఆర్ఒను అడగడం జరిగింది. అందువల్ల మండలానికి 400,500 రేషన్ కార్డ్సు ఇంకా ఇవ్వవలసిన అవసరం వున్నది. అందువల్ల కెమెరాలు లేవనే పేరుతో ఇంకా రేషన్ కార్డ్సు ఇవ్వవలసినటువంటి పరిస్థితి వుందని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. అలాగా దీనికి ఇంబంధించి దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజల ఇబ్బందులే కాకుండా తక్షణమే వాటిని ఏర్పాటు చేయమని ఉత్తర్వులు ఇస్తే మంచిదని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కొత్త కార్డ్సు ఇచ్చిన వాళ్లకి మేము బియ్యం ఇచ్చినాము కిరోసిన్ ఇచ్చినామని చెప్పినారు అది కరెక్టు కాదు తమరి ద్వారా నేను మంత్రిగారికి చెబుతున్నాను. నేను నిన్న, మొన్న 2,3 జనరల్ బాడిస్‌కి హాజరైతే చెప్పినారు. తరువాత చాలా జిల్లాలో నుంచి మాకు వర్తమానం ఉంది. నవంబరు వరకు కొత్తకార్డులకు బియ్యం ఇవ్వలేని పరిస్థితి వున్నది. డిసెంబరు నెల నుంచి ఇస్తామని చెబుతున్నట్టు పరిస్థితి వున్నది యదార్థమైన విషయం నేను సభ ముందు ఉంచదల్చుకున్నాను. వేరే జిల్లాలో ఎక్కడన్నా ఇస్తే ఇచ్చి ఉండవచ్చు కాని కరీంనగర్ జిల్లాలకు సంబంధించి ఏరియా తిరిగాను, నాదృష్టికి వచ్చాయి మీ ద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. ఈ నాడు ఆహార సలహా సంఘాలు సమావేశాలకు సంబంధించి అయితే చాలా అధ్వాన్నంగా వుంది. ఆహార సలహా సంఘాల సమావేశాలు జరగడంలేదు. 3 మాసాలకు ఒకసారి సమావేశం జరగాలి మ్యాండేటరీలో వున్నది . పొల్టికల్ పార్టీస్‌ను ఇన్‌వాల్వు చేయాలి ఎం.ఎల్‌ఏల భాగస్వాములు కావాలి కానీ అది జరగడం లేదు. మండలాల మీటింగ్ లేదు. జిల్లాలోనే లేదు మండలాలలో ఎక్కడ జరుగుతాయి. గ్రామాల్లో కమిటిలు ఏర్పడలేదు, అవి జరిగే పరిస్థితి కూడా లేదు. అందువల్ల గ్రామస్థాయిలో అవకతవకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఈ మధ్య కిరోసిన్ బ్లాక్ మార్కెటింగ్ బాగా పెరిగిపోయింది. హద్దు అదుపు లేకుండా పెరిగిపోయిన సంఘటనలు కోకొల్లలుగా కనపడుతున్నాయి. బ్లాక్ మార్కెటింగ్ తరలిపోతున్నటువంటి పరిస్థితి కూడా వున్నది. మహారాష్ట్రలో పప్పులు లేవని గుజరాత్‌లో ఆయిల్ ఉత్పతి లేదని మంత్రిగారు చెప్పారు, కాని మన దగ్గర నిల్వల గురించి అడుగుతున్నాను. శనగపప్పు, పెసర పప్పు, కందిపప్పు, ధరలు 60 రూపాయల వరకు పెరిగి పోతున్నాయి. సామాన్యుడు బిలో పావర్టీలైన్ వాడుకొనుక్కొనేటటువంటి పరిస్థితి లేదు. ఆకాశాన్ని తాకుతున్న ధరలు ఈరోజు మనం ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తుంది. మిర్చి ధరలు మండి పోతున్నాయి. చింతపండు ధర చింతలు ఎక్కి కూర్చొనే పరిస్థితి వున్నది. కూరగాయలు ధరలు ఇదే విధంగా పెరిగాయి. ఇవి అన్ని ఏమిటని అంటున్నాను. ఇతర రాష్ట్రాలలో ప్రొడక్షన్ తగ్గిపోతే మనం ఎందుకుప్రొడక్షన్ చేసుకోలేకపోయాము. వ్యవసాయశాఖ మంత్రి ఎందుకు కాన్‌సెంట్రేషన్ చేయలేకపోతున్నాడు. అంతేకాదు ఇవాళ నిల్వలు లేవనే పరిస్థితి చాలా అన్యాయం . దొంగ నిల్వలు ఉన్నాయి హోల్ సేలుగా వ్యాపారస్థులు అంతాకూడా పెద్ద పెద్ద గోడౌన్సులో నిల్వచేసి ఉంచినారు కృత్రిమకొరతను సృష్టిస్తున్నారు. వాళ్ల మూలంగా తాత్కాలికమైన కొరత కనపడుతున్నటువంటి పరిస్థితి వున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో కొరత లేదు. అందువల్ల ఇలాంటి దశలో దీనికి సంబంధించి ఒక ఉధాహరణ, విశాఖపట్టణంలో ఈ మధ్య సిపిఐ పార్టి తరపున 19వ తారీఖున మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా మేము నిత్యావసరధరలు విపరీతంగా పెరిగిపోయినాయి, సామాన్యులకు అందకుండా పోతున్నాయని చెప్పి ధర్నాలు పికిటింగ్ చేయడం జరిగింది. గోడౌన్సులో నిల్వలు ఎక్కడ ఉన్నాయో

పసికట్టడం, కనిపెట్టడం అందులో భాగంగా కల్యాణి,కిరాణా స్టేషనరీ అండ్ స్పెన్సరీషాపు విశాఖపట్టణంలో మన రాష్ట్ర కార్యదర్శి నారయణగారు అక్కడ చూస్తే, వాస్తవంగా ఆ షాపుపైన 10 సంవత్సరాల క్రితం బుక్ అయినది. బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతున్నటువంటి ఆ షాపులో నిల్వలు ఉన్నాయి. మొన్న నవంబరు 23 తారీఖున కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసరు వెళ్లి స్వయంగా పర్చేజ్ బిల్సు, సేల్సు బిల్సు లేవని అసలు సరైన అకౌంట్సు లేవని చెప్పి నోటీసు ఇచ్చినటువంటి పరిస్థితి కూడా ఉన్నది. హోంమంత్రిగారు సభలో దానికి సంబంధించి ఈ మధ్య కాలంలో కేసులు లేవని చెప్పినారు అది సరైనది కాదు. తమరి ద్వారా నేను మంత్రిగారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నేను ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. వాటిపైన ముందు సూచనలు చేయదల్చుకున్నాను. అందువల్ల దీనికి పంపిణీ వ్యవస్థ పటిష్టవంతంగా జరగాలంటే మొట్టమొదట ప్రభుత్వం సీరియస్‌గా పట్టుదలతో ఈ పెరుగుతున్న ధరల్ని అరికట్టే దానికి కంట్రోల్ చేసేందుకు చిత్తశుద్ధిని పట్టుదలతో ప్రదర్శించాల్సిన అవసరం వుందని చెప్పదల్చుకున్నాను. ప్రభుత్వ పరంగా నిఘవిభాగాలు ఉన్నాయి. పౌరసరఫరా విభాగం వున్నది. అయినా ఈ రోజు అక్రమ వ్యాపారస్థులపైనప్రభుత్వ అజమాయిషీ ఉందా అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వానికి పట్టింపు వుందా అని నేను ప్రశ్నిస్తున్నా ను.

మ.12.20

పౌర సరఫరాల విభాగం ఏమైందని ప్రశ్నిస్తున్నాను. నిద్రపోతున్నాయా? పౌరసరఫరాల విభాగం పనిచేస్తోందా? అట్లయితే వారు ఎన్ని దాడులు చేశారు? ఎన్ని కేసులు పెట్టారు? ఎంత మొత్తం వసూలు చేశారు? నిల్వలు లేవా? నిల్వలు ఉన్నాయి, రండి నాతో వస్తే చూపిస్తానని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. పేదప్రజలకు భారంగా పెరుగుతున్న ధరలను అరికట్టటంలో, తగ్గించటంలో ప్రభుత్వం పట్టుదలతో ఉండి ఈ సమస్య పరిష్కారంపై ప్రత్యేకమైన శ్రద్ధపెట్టాలి. Day to day దీనిపైన efforts పెట్టాలి. నిరంతరం కనిపెట్టవలసిన అవసరం ఉన్నది. కూరగాయలకు సంబంధించి విపరీతంగా ధ రలు పెరుగుతున్నాయి. రైతుబజార్లు సక్రమంగా పనిచేయటానికి, చౌకధరల దుకాణాల పంపిణీ వ్యవస్థ పటిష్టపరచటానికి అవసరమైతే మినిస్టర్‌గారు ఆల్ పార్టీస్ ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ పిలిచి అవసరమైన సూచనలు తీసుకుని క్రమబద్ధమైన పద్ధతుల్లో విభాగాన్ని పనిచేయించటానికి, చట్టబద్ధమైన చర్యలు తీసుకుని సక్రమమైన పంపిణీ చేయటానికి, నిత్యావసర వస్తువులను వినియోగించే పేదవారిని ఆదుకోవటానికి సత్వర చర్యలు తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. నేను అడిగిన అన్ని ప్రశ్నలకు మంత్రిగారిచే సమాధానం చెప్పించాలని తమరిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Panel Speaker sir, the price hike has become impossible for the commonman to live his daily life. This is a proved reality. With the latest reforms and the action intiated by the Government the rich man has been becoming more richer and the poorman is becoming more poorer. It has become impossible task for a poor man to have an independent house but now it is becoming impossible task for the poo rman to have even his daily food also.

As far as I know, if I am wrong, I may be corrected by the Hon'ble Minister, the reason behind this is that the previous NDA led Government is responsible for bringing an amendment to the Essential Commodities Act. This amendment has been the major cause for the price rise in the essential commodities. This is a very serious issue and it is not only existing in the State of Andhra Pradesh but all the States in the country are facing it. However, this has been well addressed

by the U.P.A. Government. The Chairperson of U.P.A. Government had called for the meeting of all the Chief Ministers' and the main point that was discussed in that meeting was to control the increasing prices of essential commodities. But sir, here in the State of Andhra Pradesh the prices are going up everyday, every month and every year. Sir, I have the comparitive prices of various essential commodities with me and I will read out the same.

| Name of Essential Commodity | Price during Last year(Rs.) | Price during this year(Rs.) |
|---|---|---|
| Greengram per k.g. | 30.08 per k.g. | 47.29 |
| Blackgram per k.g. | 29.15 per k.g. | 51.66 |
| Tamarind per k.g. | 27.86 per k.g. | 42.64 |
| Chillies per k.g. | 24.47 per k.g. | 49.72 |
| Bengalgram per k.g. | 29.73 per k.g. | 33.32 |
| Groundnut Oil per k.g. | 51.43 per k.g. | 55.98 |
| Palm Oil per k.g. | 39.97 per k.g. | 47.28 |

The prices of all the essential commodities are going up. What are the reasons for the increase of prices? What is the Government machinery doing to check this price rise? In the last few months, the State of Andhra Pradesh is also facing the shortage of onions and the price of onions has also gone up. It will be surprising to note that the price of iodized salt, which was Rs.4 per k.g., last year, went upto Rs.10 per k.g. And the Government had assured that they would release this through its fair price shops but that has failed. In respect of tamarind also, a decision was taken to release thirty-one thousand quintals through G.C.C. and that also has not worked out.

The Hon'ble Members, who spoke prior to me have mentioned about the ration cards. There is also shortage of kerosene and LPG Gas in the State. It is a matter of concern, which we need to address very seriously. Sir, this House will be surprised to know that a survey was conducted in the country and according to it Andhra Pradesh stood 5th in the blackmarketing of kerosene. If I am wrong,

the Hon'ble Agriculture Minister in his reply may correct me. We have reached fifth place in the blackmarketing of kerosene. I would like to know the steps taken by the Government to stop this blackmarketing of kerosene. You would be surprised to note that out of the total quantity of kerosene that the State of Andhra Pradesh is getting, 39.9% of kerosene is being sold in the blackmarket and the real cardholders are suffering due to the same.

According to the figures available with me, there are 1.70 crore white ration cards in the state, to which 80 lakh litres of kerosene should be supplied as per the prescribed norms. But the Central Government supplies only 55 lakh kilolitres and there is a shortfall of twenty-five lakh kilolitres. I would like to know the measures taken by the Government to meet this shortfall. As far as the Central supplies to Andhra Pradesh is concerned, the monthly supply for each family is only 7.5 kilolitres, which is lowest among all the states in the country. Surprisingly, the national per capita for each family stands at 10.6 kilolitres. And you would be more surprised to know that in Gujarat the per capita supply for each family is 17.2 kilolitres. When the per capita supply to Andhra Pradesh is 7.5 kilolitres and the national percapita supply is 10.6, what is the Government doing to come upto the mark of national per capita supply?

As far as the question of twin cities of Hyderabad and Secunderabad is concerned, we have 2.70 lakh white ration cards and after the issue of new white ration cards this figure rose to 6,03,735. In respect of pink ration cards, we had 2.30 lakh cards and this has gone upto 5,07,479 after the issue of new pink ration cards. The AAY Cards after the new issue have reached to 21,362. The total increase of ration cards in the twin cities of Hyderabad and Secunderabad is 155%. Now, you would be more surprised to know that the total quota, which has been given before i.e., when the ration cards were only 5.5 lakh, the quota of kerosene for twin cities was 6828 kilolitres.
ఓ.12.30

After increase of 155% of ration cards going to 11.22 lakh, the quota instead of increasing has decreased. Even late in the night people are gathering and standing at the ration shops. My question to the Hon'ble Minister through you is that when the ration cards have risn to 155%, hundred per cent more shops have to be given. But this has not been addressed. Earlier, one shop used to have 430 cards. Now, the same shop has 2300 cards. When a huge number of cards are given, what about shops?. Ration card holders are living in one locality and shops are situated in another locality. 2 to 3 kms. the ration card holder has to go.

Kerosene that has bee issued in Hyderabad city is very surprising. Issuing of stocks is on 12th of every month and closes by 20th. Every shop should be given 16,000 lts, but only 2,000 lts are being given. Everywhere in parts of old city many shops are closed down in stead of shops being increased. On pink ration card, not a single item has been given. Even for white ration card, no token of ration card is being issued, no token of kerosene is issued. Even if the token is issued, there would be no kerosene in the shop. No rice is there, no wheat is there, no sugar is there ifn the shop. Everybody is suffering. That is the reason our Party has demanded to call for a meeting to sort out these issues. Once again I request the Hon'ble Minister to please call for a meeting of all the city legislators and look into this matter.

Lastly about LPG. The previous Government has issued a number of LPG connections and the Connection holder is not getting kerosene. That poor man does not

have that much money to book LPG cylinder. In spite of that the city is facing shortage of gas cylinders. Once we book gas cylinder, after issuing cylinder after ten days, only after one month thereafter we have to again book for new cylinder. This needs to be looked into. Hyderabad city is suffering like anything - no kerosene, no LPG, no wheat, no rice. I hope the Government will take a serious note of this.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మీ అనుమతితో నేనిచ్చిన స్టేట్‌మెంట్ మీద గౌరవ సభ్యులు శ్రీమతి అరుణ గారు, శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు, శ్రీ గఫూర్ గారు,శ్రీ చిన్నారెడ్డి గారు, శ్రీ చాడ వెంకటరెడ్డి గారు, శ్రీ అక్బరుద్దీన్ గారు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు.......

(శ్రీ నోముల నర్సింహయ్య గారి నుంచి అంతరాయం )

నేను కాదు పర్మిషన్ ఇవ్వాల్సింది. చైర్మన్ గారు పర్మిషన్‌తో ఎవరైనా మాట్లాడ వచ్చు.

(శ్రీ నోముల నర్సింహయ్య గారి నుంచి అంతరాయం )

చైర్మన్ః నాకు పద్ధతి తెలియదని అంటారా? సభను ఎట్లా నడపాలో నాకు తెలుసు. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా? చైర్‌కు పద్ధతి తెలియదని అంటారా? కిషన్‌రెడ్డి గారు మాట్లాడతానని రిక్వెస్ట్ చేస్తే కన్సిడర్ చేసే అవకాశముంటుంది...... వారు మాట్లాడతానని నన్నడగలేదే? ...........

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః ఇది పద్ధతి కాదు సార్...... చైర్‌ను ఉద్దేశించి సభ్యులు ఈవిధంగా ప్రవర్తించటం మంచిది కాదు. చైర్‌లో ఎవరున్నా గౌరవించాల్సిందే సార్..... ఇది పద్ధతి కాదు ఇలాంటి బిహేవియర్ ఎవరికి మంచిది కాదు.......

శ్రీ జి.కిషన్ రెడ్డిః సభాధ్యక్షుల వారికి నమస్కారాలు.... నిత్యావసర వస్తువుల ధరలకు సంబంధించి ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులెదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆధీనంలోని నిత్యావసరవస్తువుల ధరలు కాని, డీజిల్, పెట్రోల్ లాంటి వస్తువుల ధరలుకాని విపరీతంగా పెరగడం వల్ల దాని ప్రభావం మిగతా అన్ని వస్తువులపై పడటం వల్ల ప్రధానంగా మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగస్తులు, కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వాలు అనుసరించిన విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ రోజు హైదరాబాదు నగరంలో రేషన్ కార్డ్సపై ఇచ్చే కిరోసిన్‌ను దశలవారీగా తగ్గించివేయడం జరిగింది. గతంలో 22 లీటర్ల నుండి, 18కి, 18 నుండి10కి, 10 నుండి 8కి, 8 నుండి ఈ రోజు రెండు లీటర్లకి తగ్గిపోయింది. అంతే కాకుండా గతంలో వాజపేయి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వంలో దీపం పథకం క్రింద ఇచ్చిన గ్యాస్ సిలిండర్ ఉన్న వారికి శిక్ష వేస్తున్నట్లు అది కూడా ఇవ్వడం లేదు. అందువల్ల అనేక ప్రాంతాలలోని ప్రజలు సిలిండర్ వాపసు చేయడానికి కూడా సిద్ధపడుతున్నారు. ఇక గ్యాస్ సిలిండర్ ఉన్న వారికి కొన్ని చోట్ల రెండు లీటర్లు మాత్రమే ఇస్తున్నారు. కొన్నిచోట్ల అసలు కిరోసినే ఇవ్వటం లేదు. పైగా వంటగ్యాస్ సిలిండర్ బుక్ చేయాలంటే 21 రోజుల తరువాత మాత్రమే బుక్ చేయాలంటున్నారు. అలా బుక్ చేసినప్పటికి అది రావడానికి మరో పది రోజుల సమయం పడుతున్నది. ఒకవైపు గ్యాస్‌కొరత ఉంది మరొక వైపు కిరోసిన్‌కు కోత వేస్తే ఆ విధంగా నెల రోజుల పాటు అటు గ్యాస్ లేక ఇటు కిరోసిన్ ఇవ్వకా ప్రజలు ఎలా వంట చేసుకోవాలని నేను అడుగుతున్నాను. ఇది మహిళకు సంబంధించి, ప్రధానంగా పేదప్రజల సమస్య. గత అనేక సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయం గురించి ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించాలని నేను కోరుతున్నాను. వారికి గ్యాస్ విషయంలో కాని కిరసనాయల్ విషయంలో కాని దారిద్రరేఖకు దిగువన వున్న పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కోట్లు ఖర్చు చేసినా ఫరవాలేదు. అదేవిధంగా నిత్యావసర ధరల పెరుగుదల

విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదేవిధంగా మీరు పింక్‌కార్డ్స్ ఇచ్చారు. ఆ పింక్ కార్డ్స్ కోసం ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడి రు.40, 50 ఖర్చు చేసి తీసుకున్నారు. అయితే దాని మీద కిరసనాయిల్, చక్కెర, గోధుమలు వంటివి ఏవైనా సరుకులు ఇస్తున్నారా? మరి ఎందుకు పింక్‌కార్డ్స్ ఇచ్చినట్లు?

అలాగే ఈ రోజువైట్ రేషన్ కార్డ్స్ ఉన్నవాళ్లు రేషన్ షాపులకురేషన్ కోసం వెళితే 10 తారీఖు తరువాతనేరమ్మంటున్నారు ఇంతకుముందు మిత్రులు ఒవైసీ గారు చెప్పినట్లు రేషన్ షాపులో ఇచ్చే బియ్యం, కిరసనాయిల్ లాంటి ఒకటి, రెండు సరుకుల కోసం ఉదయం పది గంటలకు వెళితే తిరిగి వచ్చేసరికి రాత్రి 12 గంటలు, రెండు గంటల వరకు కూడా క్యూలలో నిలబడి ఉండాల్సిన పరిస్థితులున్నాయి. అ విధంగా ఐదు నుండి పది గంటల సేపు క్యూలలో నిలబడినా ఇచ్చేది కేవలం రెండు లీటర్ల కిరోసిన్ మాత్రమే. కాబట్టి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి వారి సమస్యల పరిష్కారం వైపు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేడు పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ప్రధానంగా పేద వారికి ముఖ్యంగా మురికివాడలలో బ్రతుకులు కొనసాగిస్తున్న వారికి జీవనం దుర్భరంగా మారిపోయింది. హైదరాబాదు నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తోడు ఈనాడు ఆర్‌టిసి బస్సు ఛార్జీలు,ఆటో ఛార్జీలు, స్కూళ్లకు వెళ్లే వారి పిల్లల స్కూలు ఫీజులు,యూనిఫామ్ ధరలు, బట్టల ధరలు, ఉప్పులు, పప్పులు మొదలైన వాటి ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. ఫలితంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల, కర్షకుల, కార్మికుల, చిన్న చిన్న ఉద్యోగుల జీవన పరిస్థితులు మరింత దుర్భరంగా తయారై వారి బ్రతుకులు కొనసాగలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈనాడు హైదరాబాదు నగరంతో పాటు విశాఖపట్నం, విజయవాడ లాంటి నగరాలలో కూడా చిన్న చిన్న ఉద్యోగులు, కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు, దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రజలు, మురికివాడలలోని ప్రజలు ఈ విధంగా నిత్యావసరవ స్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల వారి జీవన పరిస్థితులు మరింత దుర్భరంగా మారిపోవడంతో తమ బ్రతుకులు కొనసాగించే పరిస్థితి కానరాక భిక్షమెత్తుకునే పరిస్థితులు కూడా వస్తాయి. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని వాటి ధరలను తగ్గించినట్లయితేనే వారు కనీసం తమ బ్రతుకులు కొనసాగించుకునే అవకాశముంటుంది. లేకపోతే ఆయా వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోలేని పరిస్థితులు కూడా తలయెత్తే అవకాశముందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

మ.12.40

ఈరోజు పేద ప్రజలు హైదరాబాదులో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఉద్యోగ స్తులు కలలో కూడా హైదరాబాదులో ఇళ్లు కట్టుకునేటటువంటి పరిస్థితి లేదు. స్థలం ప్రక్కన పెట్టండి, కనీసం అపార్టుమెంటులో ఫ్లాట్ కూడా కొనలేని పరిస్థితి వుంది, అపార్టుమెంటులో ఫ్లాట్ కొనాలంటే రూ. 35 లక్షలు కావాలి. ఆనందపు జల్లులు అని ముఖ్యమంత్రిగారు, హుడా ఛైర్మన్, మున్సిపల్ మినిష్టర్‌గారు అడ్వర్టయిజ్ మెంటు చేశారు, పేద ప్రజల ఇళ్లల్లో ఆనందపు జల్లులన్నారు. రూ. 8 లక్షలకే, రూ. 6 లక్షలకే ఇళ్లు ఇస్తామన్నా రు,కానీ ఎవ్వరూ రాలేదు. ఈ విషయాన్ని ఆలోచించండి. నగరంలో హుడా తరపున ఎంతో ఖర్చు చేసి అనేక హోర్డింగుల పెట్టారు, కనీసం ఒక్క హోర్డింగుకు ఒక ఇళ్లయినా కట్టండి. రాజీవ్ గృహ కల్ప పథకం క్రింద ఇళ్లు కడతామని వెయ్యి వెయ్యి రూపాయలు తీసుకున్నారు. తీసుకున్న ఆడబ్బును వాపసు చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ఈరోజు లక్ష ఇళ్లు కడతామన్నారు గాని కనీసం 15 ఇళ్లు కూడా ప్రారంభించలేదు. వెయ్యి వెయ్యి రూపాయలు ఇచ్చిఈరోజు చాలా మంది పేద ప్రజలు మోసపోయారు. ప్రభుత్వం వారిని చాలా

మోసం చేసింది. ఈ విధంగా చేస్తూ మిగతా సంస్థలను ఫైనాన్షియల్‌గా మోసం చేస్తున్నారని చెప్పడానికి ప్రభుత్వానికి ఏవిధంగా నైతిక హక్కు వుందని అడుగుతున్నాను. రెండు సంవత్సరాల క్రితమే రాజీవ్ గృహ కల్ప క్రింద వెయ్యి వెయ్యి రూపాయలు తీసుకుని ఇళ్లు కట్టివ్వలేదు. మధ్యతరగతి ప్రజలు హైదరాబాదు నగరంలో బతకలేకపోతున్నారు. వారిని ఆదుకోవడం కోసం, ఉద్యోగస్తుల కోసం చిన్నచిన్న దుకాణాలలో పని చేస్తున్న వారి కోసం మేము రాజీవ్ గృహకల్ప పథకం పెట్టామన్నారు . మేము ఆరోజే చెప్పాం, గృహకల్ప అనే పేరు పెట్టండి,రాజీవ్ పేరు పెట్టకండని . కాని పెట్టారు . అయ్యా, రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు కాబట్టి కనీసం ఆ రకంగానైనా ప్రభుత్వం ఈ స్కీమును చేస్తారని అనుకున్నాం గానీ అది కూడా చేయలేదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను, ఈ రాజీవ్ గృహకల్ప పథకాన్ని కొనసాగిస్తారా? మధ్య తరగతి ప్రజలను ఆదుకుంటారా లేదా చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు హైదరాబాదు నగరమంతా సూపర్ బజార్ కల్చర్ వచ్చేసింది. ఈరోజు హాస్టల్ విద్యార్థులకు సంబంధించి కూడా సమస్యలున్నాయి.

ఛైర్మన్ ః హాస్టల్ విద్యార్థులకు దీనికి ఏమిటండీ సంబంధం ? చాలా బిజినెస్ వుంది . I don't allow you.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః సార్, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డితోబాటు చాలా మంది ఇతర సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగారు. నేను మనవి చేసేదేమంటే, నా నోట్‌లోనే డీటెయిల్డ్‌గా వుంది. మళ్లీ దాన్ని రిపీట్ చేసి సభాసమయాన్ని నేను ఎక్కువ తీసుకోదలుచుకోలేదు గాని ఒకటి, రెండు విషయాలు మాత్రం మరొకసారి క్లారిఫై చేస్తాను. మేము ప్రభుత్వం లోకి రాక ముందు 1.11 కోట్ల తెల్లకార్డులుంటే, ఈరోజు 1.63 కోట్ల తెల్లకార్డులున్నాయి. అంటే 50 లక్షల తెల్లకార్డులు అదనంగా ఈరాష్ట్రంలో ఇచ్చాం . ఎవై కార్డులు తగ్గించామనే భావన వారికి కలిగినట్లుంది, అది కరెక్టు కాదు. మేము ప్రభుత్వంలోకి రాకముందు 9లక్షల ఎవై కార్డులుంటేఈరోజు 15.56 లక్షల ఎవై కార్డులకు తెచ్చామనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. అదే విధంగా దీపం కనెక్షన్స్ క్రింద గత రెండు సంవత్సరాలలో ఐదు లక్షల కొత్త దీపం కనెక్షన్సను ఇచ్చాం . మళ్లీ ఈ సంవత్సరం కూడా మరో 3.80 లక్షల దీపం కనెక్షన్సను అదనంగా ఇవ్వబోతున్నామని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. మనమందరమూ కూడా బాధ్యతగల వాళ్లమే, రైట్ . మేము ఈరోజు ప్రభుత్వం లో వుండవచ్చు, మీరు ప్రతిపక్షంలో ఉండవచ్చు . కాని ఒక క్షణం ఆలోచన చేస్తే – ఈ రాష్ట్రంలో కిరోసిన్ మీద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రూ. 1320కోట్లు, గృహావసరాలకు ఇస్తున్న గ్యాస్ సిలిండర్స్ మీద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సబ్సిడీ రూ. 1200 కోట్లు, బియ్యానికి సంబంధించి తెల్లకార్డులు గాని, ఎవై కార్డులకు గాని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ రూ. 1200 కోట్లయితే కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 1000కోట్లు భరిస్తోంది. అంటే రూ. 4520 కోట్లు ఒక్క సంవత్సరానికి ఈ పేద ప్రజల కోసం మనం సబ్సిడీ రూపేణా పెద్ద ఎత్తున ఇస్తున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తించుకోవాలి. ప్రాపర్ డిస్ట్రిబ్యూషన్ కోసం చర్యలు తీసుకోమన్నారు. గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. ఫుడ్ అడ్వయిజరీ కమిటీ మీటింగులు సక్రమంగా జరగడం లేదన్నారు. ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్ వల్ల కొంత సరిగా జరగనటువంటి మాట వాస్తవమే. మళ్లీ మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం . కొత్తగా ఎన్నికైన వారిలో చాలా మంది యువకులు సర్పంచులు, మండలధ్యక్షులుగా ఉన్నారు. ఎప్పటికపుడు రెగ్యులర్‌గా మానీటరింగ్ చేస్తూ ఫుడ్‌అడ్వయిజరీ కమిటీ మీటింగులు పెట్టమని చెప్పాం . అంతేగాకుండా, పంచాయతీరాజ్ సంస్థలకు పూర్తి అధికారాలు కూడా ఇవ్వడం జరిగింది. అక్కడ జరిగే గ్రామ పంచాయతీ సభలో గాని, మండలంలో గాని, జిల్లా పరిషత్‌లో గాని దీన్ని ఎప్పటికపుడు రెవ్యూ చేయమని ఆదేశించడం జరిగింది. గౌరవ సభ్యులు కూడా కోరుతున్నారు, ఇక్కడ మమ్ములను కూడా పిలిచి సమావేశం పెట్టమని కోరుతున్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఫుడ్ అడ్వయిజరి కమిటీ సమావేశానికి అన్ని

రాజకీయ పార్టీల వారికి ప్రత్యేకంగా ఆహ్వానం పంపిస్తాం . వారం , పది రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కార్డులైతే ఇచ్చారు గాని దానికి సరిపడ రేషన్ ఇవ్వలేదన్నారు. అది సరైనది కాదు. మేము కార్డులు ఇవ్వక పూర్వం 1.70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వస్తే ఈరోజు 2.96 లక్షల మెట్రిక్ టన్నులు వారికి ఇస్తున్నాం . అంటే 73 శాతం అదనంగా బియ్యం ఎలోకేట్ చేస్తున్నామనే విషయాన్ని దయచేసి గౌరవ సభ్యులు దృష్టిలో ఉంచుకోవాలి. అదే విధంగా కిరోసిన్ సమస్య వుంది. గతంలో ఈ రాష్ట్రానికి వస్తున్న కిరోసిన్ 20వేల కిలో లీటర్లు 2002 లోనే కట్ అయింది. దాన్ని ఇవ్వండని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో కోరారు. కోరిన తర్వాత 3600 కిలో లీటర్ల కిరోసిన్‌ను అదనంగా పెంచారు. ఇంకా ప్రయత్నం చేస్తున్నాం . కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌లోకి డైవర్షన్ జరుగుతోందని అంటున్నారు. లీటరు కిరోసిన్‌ను రూ. 9.50 లకు మనం ఇస్తున్నది,కాని బయట ఓపెన్ మార్కెటులో దాని ధర రూ. 33 లు . ఇంత పెద్దగా డిఫరెన్స్ వుంది కాబట్టి కొంత డైవర్షన్ జరుగుతోందని గౌరవ సభ్యులు చెప్పిన విషయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. తప్పకుండా దీన్ని నిరోధించాలి. ఎవరికి అవసరం, ఎవరికి అవసరం లేదనే విషయంపై ఒక సైంటిఫిక్ స్టడీ జరపవలసిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. పంజాబు రైసు తీసుకొస్తున్నారని అంటున్నారు. ఇది కొత్తగా జరుగుతున్నది కాదు, అనాదిగా జరుగుతున్న విషయమే. ఆవిధంగా జరగవద్దని గౌరవ ముఖ్యమంత్రిగారిచ్చిన ఆదేశాల ప్రకారం ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఈరోజు మనం వీలైనంత వరకు ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయాలని, ఆంధ్ర బియ్యమే ఎక్కువగా ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాం . జిసిసి నుంచి చింతపండు తీసుకోవడం లేదని అంటున్నారు, అది సరైనది కాదు. కిలో రూ. 30 లకు కొని రైతు బజార్లలో, అదే విధంగా ఎఫ్.పి . షాపుల్లో కూడా మనం ఇస్తున్నామనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. గ్యాస్ సిలిండర్స్ సరిగా రావడం లేదని చెప్పారు. దాని గురించి చర్యలు తీసుకుంటాం . అదే విధంగా పప్పు ధాన్యాల ప్రొడక్షన్ పెంచమన్నారు. ఇది వరకే నేను చెప్పాను . ఈ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ఏవైతే కొరత వున్నాయో ప్రత్యేకించి పప్పు ధాన్యాలను పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం . బఫర్ స్టాక్ నిజంగా ఉండవలసిన అవసరం వుంది. ఆవిధంగా వుంటే అక్రమ నిల్వలను నిరోధించవచ్చు . కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిగారు ఇది వరకే కోరారు, మళ్లీ కోరడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 12.50

గత ఖరీఫ్‌లో భారీ వర్షాల మూలంగా డ్రౌట్‌వల్ల మొత్తం పంటలు ఫెయిల్ అయ్యాయి. నూనె గింజలు, పప్పుధాన్యాలు గణనీయంగా తగ్గాయి. అయోడైజ్డ్ సాల్ట్ రు.10లు అంటున్నారు. ఫెయిర్‌ప్రైస్ షాపుల ద్వారా రు.4లకు అమ్ముతున్నాము. ఇప్పటికి 29వేల అయోడైజ్డ్ సాల్ట్ ఎఫ్‌పి షాపులకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. కార్డ్స్ పెరిగాయి కాబట్టి కొత్త షాపులు కావాలని అంటున్నారు. తప్పకుండా పరిశీలన చేస్తాము. అనాదిగా వస్తున్న 102 కేంద్రాల నుండి రిటైల్ ధరలు మీకు ఇచ్చిన నోట్ ప్రకారం ప్రైసెస్ ఉన్నాయని గమనించాలి. యుపిఏ గవర్నమెంట్ వచ్చిన తరువాత గ్యాస్, కిరోసిన్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని అన్నారు. ఒకసారి గుర్తు తెచ్చుకోమని అడుగుతున్నాను. 1996లో ఆ రోజు కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. ఆరోజు రు.138లు సిలిండరు ధర . మరల ఎన్‌డిఏ ప్రభుత్వంలో దానిని రు.138ల నుండి రు.288లకు పెంచింది. అంటే రెండింతలు పెరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండున్నర సంవత్సరాలలో రు.288 నుండి రు.302లు వరకు మాత్రమే పెంచింది. కిరోసిన్ అనేది దాదాపు 50 సంవత్సరాలు నుండి రు.3లతో నియంత్రించాము. కేవలం రు.3లతో పేదవారికి కిరోసిన్ ఇస్తూ వచ్చాము. గత ఎన్‌డిఏ ప్రభుత్వంలో రు.9.50పైసలు పెంచారు. దానిని మేము పెంచలేదు. అలాగే ఇస్తున్నాము. ఈ ధరల పెరుగుదల గురించి

ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనతో ఉంది. ఒకపక్క ఉత్పత్తి పెంచడం మరో పక్క బ్లాక్‌మార్కెటింగ్‌ను కంట్రోల్ చేయడం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఒక గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2002లో యుపిఎ ప్రభుత్వం కనీసం స్టాక్స్‌ను కూడా వెరిఫై చేయలేదు. కనపడితే కేసులు కూడా పెట్టే పరిస్థితి కూడా లేకుండా ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు సోనియా గాంధీ గారితో మాట్లాడిన తరువాత నోటిఫికేషన్ ఇచ్చారు. ఇటీవల 243 కేసులు పెట్టారు. పప్పుధాన్యాల వరకు నియంత్రించే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యల వల్ల రాబోయే రోజులలో ధరల కంట్రోల్ చేయడానికి సామాన్యునికి అందుబాటులో ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. హైదరాబాదు సిటీలో 18 లీటర్సు, మెదక్ అయితే 1 లీటరు అస్థవ్యస్థంగా ఉంది. గతంలో క్యాబినెట్ సబ్‌కమిటీ అధ్యయనం చేసి రేషనలైజ్ చేయడానికి పూనుకుంది. కార్డ్స్ ఇచ్చే కార్యక్రమం పూర్తి అయింది. సైంటిఫిక్‌గా స్టడీ చేశాము. వారు చెప్పిన వాటిని నేను ఒప్పుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు (వర్థన్నపేట)ః అధ్యక్షా, మంత్రిగారు చాలా అవాస్తవాలు చెప్పారు. చింతపండు రు.60లు అమ్ముతుంటే రు.30లు అమ్ముతుందని నోట్‌లో ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రు.302లకు దొరుకుతుందని చెప్పారు. రు.300 ఉన్న దానిని రు.400 పెట్టినా బ్లాక్ మార్కెట్‌లో దొరకడం లేదు. వారు చెప్పిన వాటిలో చాలా తేడా ఉంది. సభ నుండి అందరం కలిసి మార్కెటుకు వెళదాము. మీరు చెప్పిన రేట్సుకు చూపించండి. దయచేసి తప్పు దోవ పట్టించకండి. సామాన్యుడు బ్రతికేట్టు లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. గ్యాస్, పప్పుధాన్యాలు, కూరగాయలు అన్ని రేట్లు పెరిగాయి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః పింక్ కార్డ్స్ గురించి అడిగారు. వారికి అయోడైజ్డ్ సాల్ట్ రు.4లకు, ఆట పిండి బయట కిలో రు.27లకు దొరికేది రు.10లకు, గోధుమలు రు.7 లకు ఇవ్వడం జరుగుతుంది. వైట్ కార్డ్స్ అంటే బిలో ది పావర్టీలైన్ అని మనం గమనించాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో ట్రాన్స్‌పరెంట్‌గా ప్రభుత్వం ఇస్తున్న రు.4520కోట్లలో ఏ ఒక్క రూపాయి దుర్వినియోగం చేయకుండా అర్హులైన వారికి సమర్థవంతమైన విధానాన్ని రూపొందిస్తున్నాము. దిసీజ్ ఈజ్ ది బెస్ట్ పిడిఎస్ సిస్టమ్స్ ఇన్ ది కంట్రీ. నేను చెప్పేది కాదు. ఇది భారత ప్రభుత్వం చెబుతున్న మాట. దీనిని పటిష్టం చేయడానికి మీ అందరి సలహాలు తీసుకొని ముందుకు వెళతాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, రు.500కోట్లు పై చిలుకు సబ్సిడీ ఇచ్చారు. దానికి మిమ్ములను స్వాగతిస్తున్నాము. కాని వెల్లుల్లి, ఉల్లిపాయ, మిర్చి, నూనె సామాన్యుడికి అందుబాటులో ఉండకుండా 100శాతం పైగా పెరిగింది. సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావడానికి ఏమైనా దోహదపడ్డాయా? ఈ సబ్సిడీ వల్ల పెరిగిన రేట్సు ఎంత పర్సెంటేజ్ తగ్గిందో సెలవివ్వాలి. ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్టుకు సంబంధించి ఇంతకుముందు మనం ఒకసారి రిజిస్టర్ చేసేవారము. ఇప్పుడు ఏ గోడౌన్‌లో ఎంతైనా ఉండవచ్చు. ఎంతైనా నిల్వ చేయవచ్చు.

మ. 1.00

అధ్యక్షా, ఆరోజు నర్సింహయ్య గారు మధ్యలో వచ్చారు. నర్సింహయ్య గారు! అయిదు వందల కోట్ల రూపాయలు కాదు మహానుభావా ! నాలుగు వేల అయిదు వందల ఇరవై కోట్ల రూపాయల సబ్సిడీ అనే విషయాన్ని దయచేసి గమనించాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మంత్రి గారి సమాధానం ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. వాస్తవాలను వక్రీకరించి మాట్లాడారు. వాస్తవాలను రిఫ్లెక్ట్ చెయ్యలేకపోయారు. మంత్రి గారు కొన్ని రీజన్స్ ఇచ్చారు. గవర్నమెంట్ అఫ్ ఇండియా రిఫార్మ్స్ వచ్చాయి కాబట్టి ధరలు పెరిగుతున్నాయని చెప్పారు. అదే మాదిరిగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ప్రొడక్షన్ తగ్గిపోయింది కాబట్టి ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. పల్సెస్‌కైతే ప్రొడక్షన్ తక్కువ వచ్చింది కాబట్టి రేట్లు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ధరలు పెరుగుతున్నాయని ఒప్పుకున్నారు. పెరిగిన ధరలు వివరాలన్నీ చూపించలేదు. అన్నీ పూర్తిగా చూపించలేకపోయారు. ఫిగర్స్ వారి దగ్గర ఉన్నాయి.

ఛైర్మన్: చంద్రబాబు నాయుడు గారు! మీకు రాజకీయాలలో ఇరవై అయిదేళ్ల ఎక్స్‌పీరియన్స్ ఉంది. మీరు ముఖ్యమంత్రి కాకముందు మంత్రిగా ఉన్నారు అంతకుముందు కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కూడా మంత్రిగా పనిచేశారు. మీకు అన్నీ తెలుసు. వాకవుట్ చెయ్యడానికి పదిహేను నిముషాలు కావాలా? ఈ ప్రొసీజర్ ఇప్పుడు ఉండదు. తొందరగా ఫినిష్ చెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, చాలా మంది ఆవేదన తెలియజేశారు. హైదరాబాద్‌లో కిరోసిన్‌ను పదిలీటర్లకు, టౌన్స్‌లో 5 లీటర్లకు, గ్రామీణ ప్రాంతాలలో మూడు లీటర్లకు తగ్గించారు. పేదవారికి ఇచ్చే బియ్యాన్ని కూడా తగ్గించారు. కార్డ్స్ పెంచామని చెబుతున్నారు కాని రేషన్ మాత్రం ఇవ్వడం లేదు. పంజాబ్ బియ్యం ఫెయిర్ ప్రైస్ షాపుల్లో వచ్చే పరిస్థితి ఉంది, అదీ సరైన క్వాలిటీ రాలేదు, సామాన్య ప్రజానీకం, మధ్యతరగతి ప్రజానీకం చాలా అవస్థ పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, చింతపండు, ఎండుమిర్చి, చెక్కెర రేట్లు విపరీతంగా పెరిగాయి. పెట్రోల్ ధర యాభై రూపాయల వరకూ పెరిగింది, డీజిల్ ధర ఇరవై నాలుగు రూపాయల ఇరవై పైసల నుండి ముప్పై నాలుగు రూపాయల డెబ్బై పైసలవరకూ పెరిగింది. ఏదేమైనాసరే పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించలేకపోయారు. పెద్దఎత్తున రైతులకు .....

ఛైర్మన్: ఈ లిస్ట్ చదవడానికి కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మిమ్మల్ని కాదు మమ్మల్ని అపార్థం చేసుకుంటారు. ఓన్లీ ఒన్ మినిట్ అధ్యక్షా. నిత్యావసరవస్తువుల ధరలు పెరుగతున్నాయి. ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేదల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ విధంగా నిర్లక్ష్యం చెయ్యడం వల్ల పేదవాళ్ల బ్రతుకు భారం అవుతుంది. ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకోవడం లేదు దానికి నిరశనగా మా పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

CHAIRMAN: The Minister for Revenue ....

(అంతరాయం)

ఏమిటి మీ గొడవ?

శ్రీ నోముల నర్సింహయ్య: సార్ మమ్మల్ని ప్రొటెస్ట్ చెయ్యనివ్వరా?

ఛైర్మన్: తొందరగా చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మీరు తెలంగాణా వాది. అన్ని రకాలుగా మీరు మాకు సహాయం చేస్తారనుకుంటే ఇబ్బంది పెడుతున్నారు. అక్కడ టమోటలను బయట పడేస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యమా? సర్క్యులేషన్ తగిన విధంగా అందించడంలో ప్రభుత్వం దాదాపుగా విఫలమైనది. అది అర్థం చేసుకోమని చెబుతున్నాను. నిత్యావసరవస్తువుల ధరల పై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. అర్థం చేసుకోమని మీరైనా ఈ ప్రభుత్వానికి చెప్పండి సార్. మీరు ఈ ప్రభుత్వాన్ని డైరెక్ట్ చెయ్యాలి. ప్రభుత్వం ఏమి చెప్పినా వినడం లేదు. దీనికి నిరశనగా సి.పి.ఐ(యం) పార్టీ సభ నుండి వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ(యం) పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, నిత్యావసరవస్తువుల పెరుగుదలకు సంబంధించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మా పార్టీ సెక్రటరీని నారాయణ గారిని అరెస్ట్ చేసి జెయిల్‌లో పెట్టారు. మంత్రి గారి సమాధానం పూర్తిగా నిర్యక్ష్యంగా ఉంది. నిఘా విభాగాలు ఏమి చేస్తున్నాయో సరైన జవాబు చెప్పలేదు. రేషన్ కార్డులు ఇవ్వమంటే, ఇవ్వలేని పరిస్థితి ఉంది. తప్పనిసరిగా ఇస్తామనే సమాధానం రాలేదు. కార్డ్స్ ఇచ్చిన వారికేమో రేషన్ లేదు. నిత్యావసరవస్తువుల ధరలు పెరిగాయి కాబట్టి వాటిని పరిశీలిస్తామనే మాట వారి నుండి వస్తుందని ఆశించాము, కాని రాలేదు. నిత్యావసరవస్తువుల ధరలు బాగా పెరిగాయి. వాటిని ఏ విధంగా చేస్తారో చెప్పలేదు. విశాఖపట్నంలోని షాపుకు సంబంధించి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను, దాని పై చర్య తీసుకుంటాము, పరిశీలిస్తామని చెప్పలేదు. మేము ఎంత చెప్పినా కూడా అరణ్య రోదనగా ఉంది తప్ప మరొకటి కాదు. మంత్రి గారి ఆన్సర్ సరైన పద్ధతిలో లేనందున నిరశన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

మ.1.10

جناب اکبرالدین اویسی۔ ہماری جانب سے جو جو سوالات اٹھائے گئے تھے لیکن اُس کا منسٹر صاحب نے کوئی موثر جواب نہیں دیئے۔ بلخصوص ایک سوال یہ تھا کہ ریاست آندھراپردیش میں per-capita required kerosene supply نہیں کیا جارہاہے۔ اس تعلق سے بھی کوئی موثر جواب نہیں دیاگیا۔ Shortfall کو Overcome کیسے کیا جائے گا اسکا بھی جواب نہیں دیاگیا۔ Pink Ration Card رکھنے والوں کو کوئی راشن دیا جارہا ہے اور نہ ہی گیس کے تیل کے ٹوکن دیئے جارہے ہیں ۔ اس تعلق سے بھی منسٹر صاحب نے کوئی موثر جواب نہیں دیا۔ شہر حیدرآباد جو گیس کا تیل برابر مہیا نہیں کیا جارہا ہے۔ اس تعلق سے بھی کوئی جواب نہیں دیا گیا۔ گیس کے تیل کے ٹوکن بھی نہیں دیئے جارہے ہیں۔ لوگ رات رات بھر ٹوکن لینے کیلئے ٹہر رہے ہیں ۔ گیس کے سلنڈر شہر حیدرآباد میں نہیں ہے ۔ راشن کارڈس بڑھ گئے ہیں لیکن راشن کی دوکانوں میں کوئی اضافہ نہیں کیا گیا۔ اس تعلق سے بھی منسٹر صاحب نے کوئی موثر جواب نہیں دیا۔ میں منسٹر صاحب سے ایک درخواست کیا تھا کہ سٹی اراکین اسمبلی کی ایک میٹنگ بلائی جائے تاکہ اس تعلق سے میٹنگ میں مسائل پیش کرتے ہوئے اُن کی یکسوئی کیلئے تجاویز رکھ سکتے تھے ۔ لیکن میٹنگ رکھنے کے تعلق سے بھی منسٹر صاحب نے کوئی جواب نہیں دیا۔ منسٹر صاحب کی جانب سے خاطر خواہ جواب نہ ملنے کی وجہ سے ہماری پارٹی احتجاج کرتی ہے اور حکومت کو چاہیئے کے ہمارے احتجاج پر غور کرے۔

మిస్టర్ ఛైర్మన్: మినిస్టర్ గారూ, మీటింగ్‌కు పిలవండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, హైదరాబాదు నగర ప్రజాప్రతినిధుల సమావేశంలో నగర ఇన్‌చార్జ్ మంత్రి రఘువీరారెడ్డిగారు కిరోసిన్ కోటా పెంచామని చెప్పారు. అన్ని పార్టీల శాసనసభ్యులకు ఇచ్చిన హామీని కాదని హైదరాబాదు నగరానికి కిరోసిన్ కోటా తగ్గించడంతో బస్తీలలో ప్రజాప్రతినిధులు తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మంత్రిగారి స్టేట్‌మెంట్ పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉంది. ఈ డిపార్టుమెట్‌పై వారికి ఆసక్తిలేదు. ఎందుకంటే వారు ఒరిజినల్‌గా వ్యవసాయశాఖా మంత్రిగారు కావున పౌరసరఫరాల శాఖకు వారు పూర్తి న్యాయం చేయలేకపోతున్నారు. కావున ఆ శాఖాధికారుల మీదనే ఆ బాధ్యతలను వదలివేశారు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున వెంటనే ముఖ్యమంత్రిగారు ఒక మంత్రిని పౌరసరఫరాల శాఖకు నియమించాలని కోరుతున్నాను. పేద ప్రజలకు సంబంధించినటువంటి నిత్యావసర వస్తువులను అదుపు చేయాల్సిన అవసరముందని నేను చెబుతూ, కిరోసిన్ కోటా తగ్గించినందుకు, ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు భారతీయ జనతా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు సభనుంచి వాకౌట్ చేసిన వారందరూ కూడా మంత్రి సమాధానం బాగాలేదని వాకౌట్ చేశారు. ధరలు పెరిగాయని కానీ, ప్రజలమీద ఉన్నటువంటి ప్రేమతో కానీ వారు వాకౌట్ చేయలేదు. నాకు భాష రాకపోతే వారి దగ్గర నేర్చుకుంటాను. నాకు అర్థం కానిదేమంటే గౌరవ ప్రతిపక్ష నాయకులు కనీసం ఒక మాట కూడా మేం పెద్దఎత్తున రేషన్ కార్డులను ఎంతో పారదర్శకంగా రాష్ట్రంలోని ప్రతిఒక్కరికి ఇచ్చామని అభినందన చెప్తారనుకున్నాను. వారు దాని ఊసే ఎత్తలేదు. కానీ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని దానిలో రంధ్రాన్వేషణ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కారణాలు చెప్పడానికి కూడా తప్పు పడుతున్నారు. అంటే నేను ఇక ఏమి స్టేట్‌మెంట్ ఇవ్వాల్నో నాకు అర్థం కావడంలేదు. అబద్ధాలు అవలీలగా చెప్పడం వారికి అలవాటు. కిరోసిన్ గురించి వారు చెబుతున్నారు. గతంలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేంద్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇరవై వేల కిలో లీటర్ల కిరోసిన్ ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తే ఆరోజు వీరంతా ఏమి చేస్తున్నారు? మీరు ఆరోజు చేత కాకుండా ఉన్నారు. వారు ఏ ఆశలు, ప్రయోజనాలు ఆశించి ఆ రోజు ప్రజల ప్రయోజనాలు ఫణంగా పెట్టారని అడుగుతున్నారు. వారు చేసిన పాపాలవలన మన రాష్ట్రానికి కిరోసిన్ కోటా తగ్గిపోయింది. కానీ వారు కిరోసిన్ తగ్గిపోయిందని మాట్లాడుతున్నారు. అదే విధంగా పంజాబు బియ్యం గురించి చెబుతూ మేమే కొత్తగా ఇస్తున్నామని చెబుతున్నారు. ఇది కూడా బాగాలేదు. వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా పౌరసరఫరాల శాఖ కమీషనర్‌గా భన్వర్‌లాల్‌గారు ఉన్నారు. పంజాబు బియ్యం ఆరోజు నుంచి ఈరోజువరకు ఇస్తున్నారు. వారు ఇంకొక విషయం అన్నారు. ప్రభుత్వ సంస్థలు పనిచేయడం లేదని. గతంలో రాష్ట్రంలో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్క్‌ఫెడ్ టర్నోవర్ 114 కోట్ల రూపాయలు. గత ప్రభుత్వ హయాంలో 74 కోట్ల రూపాయల టర్నోవర్ ఉంది. ఇప్పుడు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మార్క్‌ఫెడ్ టర్నోవర్ 540 కోట్ల రూపాయలు. దానిని కూడా వారు తప్పు పడితే ఎట్లా? ప్రభుత్వం సంస్థలు పనేమీ చేయడంలేదంటే ఎట్లా? ప్రభుత్వం సంస్థలను అమ్మడానికి ప్రయత్నం చేసింది ఎవరు? అదే విధగా రైతు బజార్ల గురించి చెబుతున్నారు. మేం రైతు బజార్లను నిర్లక్ష్యం చేశామని వారు చెబుతున్నారు. వారి ప్రభుత్వంనుంచి దిగిపోయేనాటికి రైతు బజార్లలో 160 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగితే ఇప్పుడు 190 కోట్ల రూపాయలకు పెంచాం . దాదాపు వంద రైతు బజార్లను చాలా పటిష్టంగా నిర్వహిస్తున్నామని చెప్పడానికి ఈ విషయం దోహదపడుతుంది. అదే విధంగా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ విషయంలో వారు ప్రభుత్వంలో ఉన్న 2004-05 సంవత్సరంలో వరి ధాన్యం కాకుండా టర్నోవర్ 7 కోట్ల రూపాయలుంటే ఈ రోజు మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2005-06లో 170 కోట్ల రూపాయల టర్నోవర్ జరిగింది. మేం చేయడంలేదని వారు వారి

ఇష్టం వచ్చినట్లు మాట్లాడం సరైనది కాదు. అదే విధంగా ఇంకొక విషయం కూడా క్లారిఫై చేయాలి. మరొక సభ్యులు ఒక విషయం చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు జారీచేయమని చెప్పారు. రాష్ట్రంలో కోటీ తొంబై లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇప్పటికి రెండు కోట్ల ఇరవై నాలుగు లక్షల తెల్లకార్డులు గానీ, పింక్ కార్డులు గానీ జారీ చేయడం జరిగింది. ప్రతి కుటుంబంలోనూ పెళ్లైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కార్డు జారీ చేయడం జరిగింది. ఎవరికైనా ఇంతవరకు కార్డు లేకపోయినట్లుయితే మండల కేంద్రాలలోని ఐరిస్ కెమెరాలు అందుబాటులో ఉంచాము. కార్డులు లేనివారు వెళ్లి తీసుకోవాలి. ఒకవేళ ఎవరికైనా కార్డులు మంజూరు చేయని పక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొంటాం . ఈ దిశలో ఇప్పటివరకు 2470 మంది సిబ్బందిపై కేసులు పెట్టడం జరిగింది. అటువంటివారి పైన కఠిన చర్యలు తీసుకొంటాం . నగరానికి సంబంధించిన శాసనసభ్యులతో మీటింగ్ పెట్టమని సభ్యులు అడిగారు. తప్పకుండా సమావేశపరుస్తాం . నగరానికి సంబంధించిన శాసనసభ్యులతోనే కాకుండా, రాష్ట్రానికి సంబంధించి కూడా సమావేశం ఏర్పాటుచేస్తాం . అన్ని పార్టీల వారితో రాష్ట్ర స్థాయిలో ఫుడ్ అడ్వైజరీ బోర్డులు కూడా ఏర్పాటుచేస్తాం . ఈ విషయంలో వారి సలహాలు కూడా తీసుకుంటామని మీ ద్వారా తెలియజేసన్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ తహసిల్దార్లు, ఉప తాహసిల్దార్ల (నిర్దేశముల అన్వయ) (రద్దు) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం. 37) (ఆమోదించబడినది)

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of References) (Repeal) Bill, 2006 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now, Discussion on the Bill.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన తహశిల్దార్ల వ్యవస్థను ఎమ్మార్వోల వ్యవస్థను రద్దుచేసి తీసుకొస్తున్నందుకు స్వాగతిస్తున్నాను. దేశమంతటా తహశిల్దారు వ్యవస్థ ఉంటే రాష్ట్రంలో ఎమ్మార్వోల వ్యవస్థ ఉన్నందున బయటి రాష్ట్రాలకు ఉన్నత విద్యకు వెళ్లిన విద్యార్థులకు గానీ ఇక్కడి ఎమ్మార్వోలు ఇస్తున్న సర్టిఫికెట్లను సమర్పిస్తే వాటిని వారు చెల్లవని చెబుతున్నారు. ఆ విధంగా విద్యార్థులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. కనుక ఆ విధానాన్ని రద్దుచేసి తహశిల్దారు వ్యవస్థను తెస్తున్నందుకు సంతోషం . ఇది చాలా మంచి విషయమని నేను భావిస్తున్నాను. రెవిన్యూ అసోసియేషన్ వారు కూడా దీనిని వెంటనే అములులోకి తీసుకరావాలని మనవిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవస్థను తీసుకొచ్చిన తరువాత, తహశిల్దార్లందరికీ తగిన సదుపాయాలు కల్పించాలని, దీనిని అత్యంత ప్రతిష్టాకరమైన సంస్థగా రూపొందించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇప్పటివరకు రెండు ధపాలు భూ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఉప ఎన్నికల సందర్భంగా ఒక దఫా భూపంపిణీ జరగలేదు. తహశిల్దార్లగా పేరు మార్చిన తరువాత అధికారులు పెద్దఎత్తున భూపంపిణీలో పాల్గొని సమర్థవంతంగా పనిచేయాలని మనవిచేస్తూ ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

మ 1.20

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఎమ్.ఆర్.ఒ బదులు తహశిల్దారు పెట్టడానికి నేను వ్యతిరేకం కాదు. మా పార్టీ వ్యతిరేకం కాదు. టెక్నికాలిటీస్ ఏమి ఉన్నాయో పెట్టుకోండి. ఉద్దేశాలు చెప్పలేదు కాబట్టి

చెబుతున్నాను. పాయింట్ ఏమంటే – మాండలీక వ్యవస్థ ఏర్పడింది. మాండలీక వ్యవస్థ ఏర్పడిన తరువాత క్రింది స్థాయి ప్రజలకు మనం అందుబాటులోకి తీసుకుపోవాలని. అయితే మండల్స్ చాలా ఇర్రేషనల్‌గా ఉన్నాయి. ఒక మండలంలో 40 వేల జనాభా ఉంటే ఇంకో మండలంలో 40 లక్షల జనాభా ఉంది. అర్బన్ ప్రాంతాలలో చాలా సఫర్ అవుతున్నారు. కాబట్టి దీనిని రేషనలైజ్ చేయవలసిన అవసరం ఉంది. మాండలీక వ్యవస్థను మీరు బలపరచాలి అనుకున్నప్పుడు పేరు మార్పు ఒక్కటే కాదు. దానికి సంబంధించిన జనాభాను రేషనలైజ్ చేయండి. మిషినరీ కూడా చాలా చోట్ల ముగ్గురు, నలుగురు స్టాఫ్ తప్ప ఇంకెవరూ ఉండరు. ప్రజలు పోతే పలకరించే నాథుడు లేడు. కాబట్టి మాండలీక వ్యవస్థను బలపరచండి. ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి ప్రధానంగా జనాభాను రేషనలైజ్ చేయండి. డీ లిమిటేషన్స్‌లోకి పోతున్నాము సార్ మనం. చాలా *చిక్కులు వస్తున్నాయి దీనివల్ల. డీ లిమిటేషన్‌లో మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకున్నప్పుడు ఒకో మండలంలో నాలుగు లక్షల జనాభా ఉన్నప్పుడు చాలా ఇబ్బంది అయిపోతుంది. కాబట్టి దానిపైన కూడా ప్రభుత్వం స్పందించి* పేరు మార్చేదానికి పరిమితం కాకుండా నిజంగా ఇది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అర్బన్ మండల్స్‌లో చాలా సఫర్ అవుతున్నారు. రికార్డులు లేవు. ఆదుకునే నాథుడు లేడు. అర్బన్ మండల్స్ రేషనలైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):- అధ్యక్షా, ఈ మాండలీక విధానం అన్నది ఆ రోజున తెలుగు దేశం ప్రభుత్వం డీసెంట్రలైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టాము. అందువల్ల మండలాలు ఎప్పుడైతే ఏర్పడ్డాయో తాసీల్దార్ డిజిగ్నేషన్ కూడా ఎమ్.ఆర్.ఓ గా రావడం జరిగింది. అందువల్ల ఇప్పుడు ఎమ్.జర్.ఓ డిజిగ్నేషన్ మార్చి మళ్లీ తాసీల్దారు డిజిగ్నేషన్‌కి వెళ్లడంలో ఏ విధమైన శాంక్టిటీ గానీ, ఏ విధమైన అవసరం కూడా లేదు. తాసీల్దార్ అన్న నేమ్ ఇప్పుడు కాదు. దాదాపు బ్రిటిష్ రూల్ నుంచీ వస్తున్నటువంటి సంప్రదాయం మళ్లీ కొనిసాగించాలని చేస్తున్నారు. ఒక్క పేరు మార్చడం కాదు. దీనికి సంబంధించి ఇంకా ఏమైనా లోపల హిడెన్ స్ట్రాటజీ ఏదైనా ఉందా అని అనుమానం వచ్చే విధంగా ఉంది. ఇప్పుడు ఇమీడియట్‌గా పేరు మార్చవలసిన అవసరం ఏమి ఉంది. దాదాపు 1987 లో ఈ మాండలీక విధానం వచ్చిన తరువాత 87 సంవత్సరం నుంచీ ఎమ్.ఆర్.ఓ గానే డ్యూటీస్ అన్నీ కూడా నెరవేరుస్తున్నారు. ఫంక్షన్స్ నెరవేరుస్తున్నారు. ఇప్పుడు పేరు మార్చవలసిన అవసరం లేదు. అయినప్పటికీ కూడా మార్చాలనుకుంటున్నారు. దీని వల్ల అనుమానం వచ్చేది రాబోయే రోజులలో మళ్లీ బ్రిటిష్ వ్యవస్థలో ఏ విధమైన తాసీల్దారీ వ్యవస్థ ఉన్నదో ఆ విధమైన వ్యవస్థను ఈ ప్రభుత్వం ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నదా అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుచేత అటువంటి అనుమానాలకు తావు లేకుండా ఉండాలంటే మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- సర్. సి.పిఎమ్ అలాగే టి.డి.పి కి చెందిన గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదించిన బిల్లు ఎమ్.ఆర్.ఓ నుంచి తాసీల్దార్ అని పేరు మార్పు మాత్రమే అధ్యక్షా. దీని వల్ల అదనంగా ప్రభుత్వానికి ఆర్థికభారం కానీ దీని వల్ల అదనంగా అధికారాలు కానీ అధికారులకు వచ్చేది కాదు. ఇది ప్రతిపాదించిన నేపథ్యం ఏమంటే దేశంలో అన్ని రాష్ట్రాలలో తాసీల్దార్ అనే పదంతో ఆ స్థాయి అధికారిని పిలిచే కార్యక్రమం జరుగుతున్నది. ఈ ప్రాంతం నుంచి కొన్ని సందర్భాలలో ఎమ్.ఆర్.ఓ అధికారి ఇచ్చిన సర్టిఫికేట్స్ తిరస్కరించి తాసీల్దారు స్థాయి అధికారి కాదేమో అన్న భావంతో క్రూషియల్ టైమ్‌లో కొంతమంది నిరుద్యోగ యువకులు ఇతర ప్రాంతాలకు ఇతర రాష్ట్రాలకు వెళుతున్న నేపథ్యంలో ఇబ్బందులు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ దృష్టికి చాలా కాలంగా నిరుద్యోగ సంఘాలు

రిప్రజెంట్ చేయడం జరిగింది. అందుచేత ఎమ్.ఆర్.ఓ అనే బదులుగా తాసిల్దార్ అంటున్నాము. అధికారాలు మారే ఇది లేదు. పరిధులు మారే అవకాశం లేదు. ఫైనాన్షియల్‌గా ప్రభుత్వానికి బర్డెన్ లేదు. ఇది కేవలం మేము ఎమ్.ఆర్.ఓగా పెట్టాం కనుక మీరు ఎమ్.ఆర్.ఓ గానే కొనసాగించండి అన్న మాట అది మొండి వాదనగా అనిపించుకుంటుంది. దీని వల్ల ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అనేకమంది యువకులు కొన్ని సందర్భాలలో నష్టపోయే విధంగా ఉంది. అది నివారించడానికి మాత్రమే ఈ బిల్లు ప్రతిపాదించాము. ఇది తప్పనిసరిగా అవసరం అని భావిస్తున్నాము. అనేకమంది నిరుద్యోగులను వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేసినటువంటి సవరణగా మార్పుగా ఆలోచించాలని టిడిపిని కోరుతున్నాను. అలాగే గౌరవ గఫూర్ గారు తెచ్చిన విషయం నిజంగానే ఆ సమస్య ఉంది. ఇది కొంత పరిశీలన చేయాలి. ఒకసారి పరిశీలన చేసి తగు సందర్భంలో తగు విధంగా చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మంత్రి గారు హౌస్‌కు సత్యదూరమైన విషయం చెబుతున్నారు. ఒకవేళ తాసీల్దార్ అని పిలవాలని దేశవ్యాప్తంగా ఒకటే వర్డ్ ఉంది కాబట్టి ఆ వర్డ్ మారుస్తున్నామని చెప్పడం కరక్టు కాదు. దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాలను చూసుకుంటే మనం కలక్టర్ అంటున్నాము. మిగతా వారు అలా పిలవడం లేదు కలక్టర్స్ అని. వారికి వేరే నామిన్‌క్లేచర్ ఉంది. ఆ విధంగా ఇతర స్టేట్స్‌కు కూడా ఒక విధమైన కలక్టర్స్‌కు కూడా డిఫరెంట్ నేమ్స్ ఉన్నాయి. డిఫరెంట్ నేమ్స్‌తో పిలుస్తున్నారు. మనం కలక్టర్స్ అని పిలుసున్నాము తప్ప ఇంక చాలా స్టేట్స్‌లో కలక్టర్ అని పిలవడం లేదు. అక్కడ టి.ఎమ్ అనో, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ అనో ఇంకో రకంగానో పిలుస్తున్నారు. అందుచేత హౌస్‌ని తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. Therefore, I oppose this Bill.

**"The Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of References) (Repeal) Bill, 2006**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of References) (Repeal) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

I shall now put the Clauses to vote.

**Clause 2, Caluse 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of References) (Repeal) Bill, 2006 be passed."

CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of References) (Repeal) Bill, 2006 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: Now we shall take up the matter posted under Rule 304.

(INTERRUPTIONS)

శ్రీ వై. రామకృష్ణుడు:– పవర్ సార్.

శ్రీ ఎమ్. ఏ. గఫూర్:– హాస్టల్స్ గురించి తీసుకోండి సర్.

## సభా కార్యక్రమము

చైర్మన్:– ఇప్పుడు 304. Alleged Illegal Non-Banking Financial Activities by M/s. Margadarsi Financiers.

(అంతరాయం)

శ్రీ పట్టి వసంతకుమార్(ఉంగుటూరు) :– అధ్యక్షా, రూల్ 304 ప్రకారం మార్గదర్శి పైన చర్చ కోరడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ. కె. రోశయ్య:– సార్. హాస్టల్స్‌కు సంబంధించిన పరిస్థితుల మీద సంబంధించిన మంత్రి గారు ~~ఈ~~ 304 తరువాత వారు ప్రకటన చేస్తారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ పవర్ పైన, పోతిరెడ్డిపాడు పైన చర్చ కావాలని డిమాండ్ చేయసాగారు)

శ్రీ కె. రోశయ్య:– నాకు తెలిసినంత వరకు వరుస క్రమంలో నిన్న అనుకున్నాము. పోతిరెడ్డిపాడు ఇస్యూ మీద నోటీసు ఇచ్చిన వారు ఎవరూ లేనందువల్లన రెండవ అంశానికి వెళ్లడం జరిగింది. This is what I heard. అది చైర్మన్ గారిని క్లారిఫై చేయమని కోరుతునాను. రెండవది. 304 తీసుకుంటామని మొదటి రోజునుంచీ మనం అనుకుంటున్నాము. అందుకని వరుసలో నేను వెళుతున్నాను. 304 తరువాత హాస్టల్స్ కానీ ఇంకా ఏమైనా స్టేట్‌మెంట్స్ గానీ వాటి మీద కూడా చేద్దాం. చేయకుండా కాదు. అంగీకరించిన మాటను గౌరవిద్దాం. అంతవరకే నేను మనవి చేస్తున్నాను.

చైర్మన్:– మీరు ఒకటి వినండి. విన్న తరువాత–––

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ, సి.పి.ఐ(ఎమ్) పార్టీ సభ్యుల నుంచీ అంతరాయం)

శ్రీ పి. కేశవ్:– మా వర్షన్ వినకుండా ఏమి చెబుతారు?

ఛైర్మన్:– నేను ఒక డెసిషన్ ఇచ్చిన తరువాత వర్షన్ ఏమి వింటాం?

(అంతరాయం)

ఛైర్మన్:– నేను ఒకటి హౌస్‌కు క్లియర్‌గా చెప్పదలచుకున్నాను. ఏ విషయాన్నీ కూడా ఎవరైనా స్టాల్ చేయడానికి ప్రయత్నిస్తే మంచిది కాదు. అన్ని విషయాల్లో కూడా మొన్న సి. ఎమ్ విషయంలో కూడా మేము ఎలా చేశాం. సి. ఎమ్ దాని మీద కూడా చాలా కూలంకషంగా మాట్లాడడం జరిగింది. అట్లాగే ఎవరి విషయం అయినా మాట్లాడే హక్కు ఉంటుంది. కాబట్టి స్టాల్ చేసే ప్రయత్నం ఎవరూ చేయకూడదు. ఇది అయిన తరువాత మీరు ఏదైనా అడగండి. తరువాత చెబుతాను.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– సర్. బి.ఎ.సి లో ఏమి జరిగిందో చెబుతాను. ఇస్యూ పైన అసలు మాట్లాడను. బి. ఏ.సి లో మీ సమక్షంలో స్పీకర్ గారి సమక్షంలో నిర్ణయం తీసుకున్నాము.

(అంతరాయం)

మ. 1.30

ఛైర్మన్: దీని తరువాత ఎలా చేస్తాను అన్నప్పుడు మీరు దయచేసి కూర్చోండి. తప్పకుండా ఎలా చేస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: బిఎసిలో యస్‌సి, యస్‌టి విద్యార్థుల సమస్య తరువాత 304 తీసుకుంటామని అన్నారు సర్.

శ్రీ పి. కేశవ్: కరెంట్ కోతతో చస్తున్నాము సర్. ముందు కరెంట్ కష్టాలను గురించి చర్చించాలి సర్.

ఛైర్మన్: ఎన్నిసార్లు చెబుతారయ్యా? ఏమి చెబుతారు? నేను డీవియేట్ అయ్యే ప్రశ్నే రాదు.

( ఇంటరప్షన్స్ )

I don't allow anybody to interrupt. No interventions please.

శ్రీ వట్టి వసంతకుమార్: మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై చర్చ అంటే వారు ఎందుకు ఉలికిపడతారు? గత పది రోజులుగా దీనిపై చర్చ రాకుండా వీరు అడ్డుపడుతున్నారు సర్.

( ఈ దశలో తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తాము కోరిన అంశాలపై చర్చ జరగాలంటూ పట్టుపట్టసాగారు)

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): రైతులకు సంబంధించిన అంశం, పవర్‌పై మాట్లాడాలి.

చైర్మన్: నేను 304 ఎలౌ చేసిన తరువాత బిఏసి అంటే ఎలా?

( పవర్ కష్టాలపై చర్చ జరగాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

నేను యిక్కడ వున్నంతవరకు I will not deviate from the procedure.

( పవర్ కష్టాలపై చర్చ జరగాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

(మార్గదర్శి అంశంపై చర్చ జరగాలి అంటూ శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి నినాదాలు )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

మిష్టర్ స్పీకర్: సుబ్బారాయుడు గారూ, వన్ మినిట్. Now you want discussion on Power. First let me explain the position. Please go to your seats.

( మార్గదర్శిపై చర్చ రాకుండా అడ్డుపడుతున్నారు అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

నర్సింహయ్య గారూ, మార్నింగ్ మనం డిసైడ్ చేసింది ఏమంటే గత ఐదారు రోజులుగా వస్తున్న అనేక యిస్యూస్‌ను టేకప్ చేయడానికి స్టేట్‌మెంట్స్ కావాలన్నారు. గవర్నమెంట్‌తో మాట్లాడిన తరువాత స్టేట్‌మెంట్స్ ప్లేస్ అవుతాయి. అంతే కాకుండా లాస్ట్ డే అజండా పూర్తి చేద్దాము అని చెప్పాను. ఈరోజు నాలుగైదు స్టేట్‌మెంట్స్ వున్నాయి. We just completed one. ఈ స్టేట్‌మెంట్స్‌పై ఏమి నిర్ణయం చేశాము? ప్రతి స్టేట్‌మెంట్ యింపార్టెంటే. స్టేట్‌మెంట్ చేసిన తరువాత ఒక్కొక్కరికి 3 నిముషాలో, ఐదు నిముషాలో అవకాశం యిచ్చి క్లోజ్ చేద్దామని అనుకున్నాము. మీరిచ్చిన సలహానే అది. దానిమేరకు ఒక స్టేట్‌మెంట్ అయింది. దానికి రెండున్నర గంటల కంటే ఎక్కువ సమయం పట్టింది.

( ఇంటరప్షన్స్ )

కంట్రోల్ చేయండి అని మీరు అంటున్నారు. నేను అదే ప్రయత్నంలో వున్నాను. We have just completed one. That has taken more than 2 ½ hours. రెండు 304లు వున్నాయి. ఒక స్టేట్‌మెంట్ పూర్తి చేశాము. We will take up 304 now.

( ఇంటరప్షన్స్ )

బిఏసిలో డిసైడ్ అయింది ఏమిటి? పవర్ విషయంలో మొట్టమొదటి రోజు నుండి చెప్పాను. పవర్ అంశం డ్రౌట్‌లో లిస్ట్ అయింది. డ్రౌట్ సందర్భంగా మాట్లాడేటప్పుడు పవర్ అంశం కూడా మాట్లాడండి అని, నిన్న, మొన్న యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ సందర్భంగా కూడా చెప్పాను. డ్రౌట్ డిస్కషన్‌కు రాలేదు. ఒకటి, రెండు యిస్యూస్ తప్ప ఏవీ చర్చకు రాలేదు. చివరి రోజు ఎజండా పూర్తి చేద్దామని చెప్పాను. We will try to ensure that whatever is in the agenda, to the best possible we will clear it.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: డ్రౌట్ అండ్ పవర్ మోస్ట్ యింపార్టెంట్ సర్.

మిష్టర్ స్పీకర్: కరువు అంశం ముఖ్యమే. I am not disputing it. Now you have to understand that హౌస్ ఒపీనియన్ ప్రకారం నడవాలి. హౌస్ ఒపీనియన్‌లో అందరు సభ్యులు వుంటారు.

మనం బిఎసిలో కూర్చున్నప్పుడు స్టేట్‌మెంట్స్ మీద ఐదు నిమిషాల చొప్పున మాట్లాడతారని చెప్పారు. కానీ ఒక్క స్టేట్‌మెంట్‌కు రెండున్నర గంటలు పట్టింది. నెక్స్ట్ అయినా త్వరగా పూర్తి చేద్దాము. At the same time there is a request from the same House that we will take up 304 also. 304 టేకప్ చేయకుండా ఓన్లీ స్టేట్‌మెంట్స్ అంటే బాగుండదు. Yes, going by the mood of the House we will finish off one 304 and immediately take up next item. దీనిలో యిబ్బంది ఎందుకు? కిషన్‌రెడ్డిగారు, రామకృష్ణుడు గారు, నర్సింహయ్య గారు, వట్టి వసంతకుమార్ గారు, అందరూ కూర్చోండి. ఇక్కడ ఎజండా పూర్తి చేయాలనే మూడ్ వుంది. I will also have to see the mood of the House. To the best possible we will finish it off.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు )

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, దాదాపు నిన్న బిఎసిలో ఫైనలైజ్ చేసింది ఏమిటి? నెంబర్ వన్, స్టేట్‌మెంట్స్ పూర్తి చేశాక 304లు తీసుకోవాలని అనుకున్నాము. రోశయ్య గారు నిన్న అన్నారు ' ప్రభుత్వం స్టేట్‌మెంట్స్ యిస్తుంది. క్లారిఫికేషన్స్ కొరకు 5 నిముషాల చొప్పున టైమ్ యివ్వడం జరుగుతుంది' అన్నారు. 304 లు తీసుకుందాము అనుకున్నారు. పోతిరెడ్డి పాడు, పవర్, డ్రౌట్‌మ, మద్దతు ధరలు, హాస్టల్‌స్టూడెంట్స్ ఫెసిలిటీస్, యిలా నాలుగైదు పబ్లిక్ యింపార్టెంట్ యిస్యూస్ వున్నాయి. మేము అనేదల్లా ఈ పబ్లిక్ యింపార్టెంట్ యిస్యూస్ ముందు తీసుకోండి. పబ్లిక్ యిస్యూస్ అయిన తరువాత స్టేట్‌మెంట్స్ యివ్వండి. తరువాత మార్గదర్శి, ఎల్లంపల్లిపై 304లు తీసుకోండి. ఏదో ఒక విధంగా యివి తీసుకోకుండా 304 తీసుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రభుత్వం వుంది. ఇది కరెక్ట్ కాదు. డ్రౌట్, పవర్, పోతిరెడ్డిపాడు, హాస్టల్స్, గిట్టుబాటుధరలు మొదలైన ప్రధానాంశాలు మనముందు వున్నాయి. స్టేట్‌మెంట్స్‌యిచ్చిన తరువాత అర్ధరాత్రి అయినాసరే 304లు తీసుకుందాము. మేము పార్టిసిపేట్ చేస్తాము. ఇస్యూస్‌ను ప్రయారిటీ బేసిస్‌పై తీసుకోండి.

మ.1.40

శ్రీ కె.రోశయ్య : గౌరవనీయులైన రామకృష్ణుడుగారు వారికి ఉన్న ఆలోచన చెప్పడంలో అభ్యంతరం లేదు. అంతేగాని రోశయ్యగారు ఇట్లా అన్నారు అని దయచేసి అబద్ధం ఆడకండీ. నేను మూడు రోజుల నుండి categorical గా చెపుతున్నాను. మనం ఒక అంగీకారానికి వచ్చాము, దానిని అమలు చేద్దాము. తమరు ఏమన్నారు? నేను మినిట్స్ కూడా నోట్ చేస్తున్నాను అన్నారు. ఒకసారి వాటిని తెప్పించి చూడండి. ప్రతి రోజూ కొత్త కొత్త సమస్యలు వస్తున్నా,యి. అన్నీ ప్రధానమైనవే. ఏ సమస్యా అప్రధానమైనది కాదు అని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఇప్పుడూ చెప్పబోను. కాని కొత్త సమస్య రాగానే పాత ఎజెండా పక్కన పడేసి కొత సమస్య తీసుకుని దానిని పూర్తి చేసి, లిస్టెడ్ బిజినెస్ తరువాత చేద్దామనే మాట నేనైతే ఎప్పుడూ చెప్పలేదు. దానికి మేము అంగీకారంగా లేము. అది మీ కోరిక కావచ్చు. అజెండాలో ఉన్న అంశాలు తరువాత మాట్లాడుదాం, మేము ఇప్పుడు రేయిజ్ చేసిన అంశాలకే ప్రయార్టీ ఇద్దాము అంటే అది సరైనటువంటి మాట కాదు. మీకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, మొట్టమొదటి నుండి కూడా పోతిరెడ్డిపాడు మీద స్టేట్‌మెంట్ చేద్దామనుకున్నాము. అయితే సభ్యులు సభలో లేనందువల్ల చేయలేదు అన్నారు. రెండవది, ప్రైజ్ రైజ్ మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఆ విధంగానే స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అయితే అది రెండున్నర గంటల వరకు సాగింది. దానికి కూడా నేనేమి అనడం లేదు. కాని నేను మనవి చేసేది--లిస్టెడ్ బిజినెస్‌కు ప్రయార్టీ ఉండాలి. అన్‌లిస్టెడ్ బిజినెస్‌లో కూడా ప్రజా సమస్యలు ఉన్నాయి అన్నారు. వాటిని కూడా టేకప్ చేద్దాము. ప్రయార్టీ విషయానికి

వచ్చేసరికి మీరు మధ్యేమార్గంగా ఒక సలహా ఇచ్చారు. ముందు ఒక 304 తీసుకుని, దాని తరువాత ఒక స్టేట్‌మెంట్, మళ్లీ ఒక 304, ఆ తరువాత ఇంకొక స్టేట్‌మెంట్ తీసుకుందామని మీరు చెప్పారు.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అహా, ఓహో అని అనసాగారు)

అంటే వారు చెప్పలేదా? అహ, ఓహో అంటారే? జనార్దనరెడ్డిగారూ, ఎట్లా ఇది? ఏదైనా అంటే తిరిగి మమ్మల్ని అన్నారు అని అంటారు. మంచిది, చెడ్డదా అనే దానిని మీరు నిర్ణయించనక్కర్లేదు. సార్, మీరు చెప్పిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక 304 తీసుకోండి. దాని తర్వాత స్టేట్‌మెంట్ చేయించండి. మరలా 304 తీసుకోండి. ఆ తర్వాత మరొక స్టేట్‌మెంట్ చేయించండి. ఎన్ని మిగిలి ఉన్నాయో, మేము చెప్పిన మాట ప్రకారంగా స్టేట్‌మెంట్స్ రెడీ అయితే వాటిని కూడా తీసుకుందాము. ఇప్పటికే మనం నాలుగు స్టేట్‌మెంట్లు ఇచ్చాము. అవే కాకుండా ఏదైనా ఒక చర్చ వస్తే కూడా విని సముచితమైన రీతిలో మంత్రిగారు స్పందిస్తారు. మాట తప్పే ప్రసక్తే లేదు. కాని సభాపతిగా మీరు ఏ ఆదేశాలైతే ఇచ్చారో వాటిని అమలుపరచమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారు చెప్పినట్లు ముందు ఒక 304 తీసుకుని, ఆ తరువాత స్టేట్‌మెంట్లు టేకప్ చేద్దాము. ఒక్కొక్కరు అయిదు, అయిదు నిమిషాల్లో కంప్లీట్ చేద్దామనుకున్నాము. ఎప్పుడు అనుకున్నాము? నిన్న అనుకున్నాము. నిన్నటి స్టేట్‌మెంట్ పూర్తి చేశాక ఈ రోజు మిగిలిన స్టేట్‌మెంట్లు కంప్లీట్ చేద్దామనుకున్నాము. అయితే నిన్నటి ఎజెండా పూర్తి కాలేదు. ఈ రోజున టేకప్ చేయడమయింది. నిన్నటి అజెండా ఈ రోజు క్యారీ ఫార్‌వర్డ్ అయింది. కాబట్టి the entire House has to be balanced. దానిని దృష్టిలో పెట్టుకుని we will take up one statement and one 304. ఈ విధంగా చేస్తూ పోతే it will be better. ఇప్పుడు మీ వైపు నుండి మీకు కావలసిన అంశం కావాలంటున్నారు. అటు వైపు నుండి ఇంకొక అంశం కావాలంటున్నారు. కాబట్టి మొత్తం హౌజ్ కోరిన అంశాల్ని తీసుకోవడానికి చేస్తున్న అడ్జస్ట్‌మెంట్ ప్రయత్నంలోనే అది సాధ్యమవుతుంది. We will go accordingly.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరికి సవినయంగా విజ్ఞప్తి చేసేది, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సమస్యలకు సంబంధించిన ఇష్యూ మొట్ట మొదటి రోజు నుండీ వస్తున్నది. అయితే ఆ క్వశ్చన్ వాయిదా పడింది. అది నిన్న కూడా వచ్చింది, మళ్లీ వాయిదా పడింది. అందుకనే దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, స్టేట్‌మెంట్ ఇస్తామని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు వారు రెడీగా ఉన్నారు. కాబట్టి అయిదేసి నిమిషాలు కంటే ఎక్కువ మాట్లాడము. అవకాశం ఇవ్వండి. ఆ తరువాత మిగిలిన స్టేట్‌మెంట్లు తీసుకోండి. ఆ తర్వాత 304 తీసుకోండి. 304 ఖచ్చితంగా తీసుకోవలసిందే.

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్యగారూ, నేను చెప్పింది కూడా అదే. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సంబంధించి మీరు స్టేట్‌మెంట్ అడుగుతున్నారు. పరవాలేదు. కాని వారు (తెలుగుదేశం పార్టీనుద్దేశించి) కరెంట్ సమస్య, కరవు సమస్యలపై అడుగుతున్నారు. ఇటు (అధికార పక్షం) వైపు నుండి 304 ఒకటి టేకప్ చేద్దామంటున్నారు. This is how the issue is before the House.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, 304ను మీరు నిరభ్యతరంగా తీసుకోండి. 6 లక్షల మంది ప్రజలు నష్టపోతున్నారు. అయితే దాని కంటే ముందు ఎస్టీ,ఎస్టీ, బిసిలకు సంబంధించిన ఇష్యూ తీసుకుని, అయిదేసి నిమిషాలు ఇచ్చి కంప్లీట్ చేయండి. ఆ తర్వాత 304 తీసుకోండి. తర్వాత స్టేట్‌మెంట్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : నేనూ అదే చెపుతున్నాను. నిన్న, మొన్న మనం అనుకున్నట్లుగా ఏజెండా పూర్తి కాలేదు. కాబట్టి ఈ రోజు ఎజెండా పెరిగిపోయింది. దానిని అకామడేట్ చేయడం కోసమే ప్రయిత్నిస్తున్నాను. కాబట్టి టెక్నికాలిటీస్‌లోకి పోయి సమయం ఎందుకు వృధా చేస్తారు? ఈపాటికి అయిపోయేది. We will take up. Not more than half an hour will be given for each 304. తర్వాత మీరు అన్నట్లుగా స్టేట్‌మెంట్స్ తీసుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య : 304కు సంబంధించి చాలా ప్రధానమైన అంశాలున్నాయి. లిస్టెడ్ బిజినెస్‌లో మార్గదర్శి అంశం కూడా ఉంది. మార్గదర్శి విషయంలో ప్రజల డబ్బు ఖరాబు కాకుండా ఉండటం, ప్రజల డబ్బును కాపాడేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి మేము అడ్డు రాము. ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదనే విషయంలో we all stand for it తప్పు ఎవరు చేసినా శిక్షించవలసిందే. ఇంతకు ముందు కూడా కొన్ని సంస్థలు ప్రజల్ని ముంచేశాయి. వాటన్నింటిని తోడి, నిందితుల్ని శిక్షించవలసిందే. అయితే ముందు ఈ స్టేట్‌మెంట్ అయిన తర్వాత, దానిని తీసుకోండి. 304కు అడ్డుపడటానికి సిపిఎం పక్షం సిద్ధంగా లేదు. అన్నిటి కంటే ముందు వచ్చింది ఈ ఇష్యూ. ఈ స్టేట్‌మెంట్ అంశం మార్గదర్శి కంటే ముందు రోజు వచ్చింది.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, హౌజ్‌లో ఒక ఇంపాజ్ వచ్చింది. మీరు వయా మీడియాగా ఒక సలహా ఇచ్చారు. అంతకు ముందు కొన్ని స్టేట్‌మెంట్స్ పెట్టమన్నారు. అంతకంటే ముందు హౌజ్ బిజినెస్‌కు సంబంధించి ఎజెండాలో ఎన్నో అంశాలున్నాయి. కాబట్టి అన్నీ ఇంపార్టెంటే. అయితే ఏది తీసుకోవాలనే సమస్య వచ్చినపుడు, ఒక స్టేట్‌మెంట్, ఆ తర్వాత ఒక 304 తీసుకోవడం జరుగుతుంది అని మీరు ఒక డైరక్షన్ ఇవ్వడం జరిగింది. మీరు ఆ విధంగా డెసిషన్ తీసుకున్నప్పుడు, మళ్లీ ప్రతిపక్షాలు అభ్యంతరం చెపుతున్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే, I will suggest a way out. మీరు ఓటింగ్ పెట్టండి...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీ ఆలోచన ప్రకారం, మీరు ఇచ్చిన సజేషన్ ప్రకారం పోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎజెండా ప్రకారం పోవాలా వద్దా , 304 తీసుకోవాలా వద్దా అనే విషయం మీద మీరు ఓటింగ్ పెట్టండి.

(శ్రీ వై. రామకృష్ణుడు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడుగారూ, ఒక్క నిమిషం కూర్చోండి. మీరు టెక్నికాలిటీస్‌లోకి పోవలసిన అవసరం లేదు. నేను ముందే చెప్పాను. హౌజ్ యొక్క మూడ్ చాలా ఇంపార్టెంట్. Mood of the House should prevail. As well as the spirit of the House కూడా చూడాలి. The entire House has to be balanced. ఈ రెండిటిని బ్యాలెన్స్ చేస్తున్నాను. మూడ్ ఆఫ్ ది హౌజ్ అంటే మెజార్టీ ఉంటుంది. స్పిరిట్ ఆఫ్ ది హౌజ్ అంటే మీది ఉంటుంది. It is fair enough. దీంట్లో ఇబ్బంది ఏముంది?

డా.ఎన్. జనార్దన రెడ్డి : మమ్మల్ని బయటకు పంపించి ఓటింగ్ పెట్టుకోండి.

MR. SPEAKER : This is very clear. There is no ambiguity. The Leader of the House has given his information. He has suggested a way out. మీరు మీ ఒపీనియన్ చెప్పారు. ప్రతిపక్షం తరఫున రామకృష్ణుడుగారు, నోముల నర్సింహయ్యగారు చెప్పారు.

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, ఓన్లీ వన్ మినిట్ .

MR. SPEAKER : I have suggested a nice way out.

Sri Y.Ramakrishnudu : We are also suggesting a nice way out. We request the Hon'ble Speaker to take up all the statements first and then take up 304. అదే విధంగా మీరు ఎజెండా అన్నారు. ఎజండా ప్రకారంగా రెవిన్యూ మినిస్టర్‌గారు బిల్లు మూవ్ చేసి, పాస్ చేయించుకున్నారు. దాని తర్వాత వాస్తవానికి ఎజెండాలో ఏముంది? షార్ట్ డిస్కషన్ ఆన్ డ్రాట్ అని ఉంది. దానిని మీరు డీవియేట్ అవుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఎంతో అనుభవజ్ఞులు .....

మిస్టర్ స్పీకర్ : మీకు రోజూ ఎజెండా చదివి వినిపిస్తే బాగుంటుంది. మీరు స్టేట్‌మెంట్ అంటున్నారు. స్టేట్‌మెంట్ అనేది ఎజెండాలో లేదు. అయితే మీకు మూడ్ ఉంది, మీరు కావాలన్నారు are we going as per that ? Let us not get too technical. From the Chair I am trying to find the way out. From this side, I have taken the view.

శ్రీ వై. రామకృష్ణుడు : ముఖ్యమంత్రిగారు బహుశా ఓటింగ్ తీసుకోమంటున్నారు. ప్రజాస్వామ్యంలో రూలింగ్ పార్టీకి ఎప్పుడూ మెజార్టీ ఉంటుంది. దాంట్లో డౌట్ లేదు. కాని ఒకటి క్లారిఫై చేయాలి ముఖ్యమంత్రిగారు. వారు పార్లమెంట్ సభ్యులుగా, ఇక్కడ శాసన సభ్యులుగా, మంత్రిగా, ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. హౌజ్‌లో ఎటువంటి మోషన్, రిజల్యూషన్ లేకుండా ఓటింగ్ ఎట్లా పెడతారు? ఇదెక్కడి సాంప్రదాయం?

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడుగారూ, ఇప్పుడు, ఈ హౌజ్‌లో ఒక ఇంపాజ్ ఉంది కాబట్టి ఒక అవగాహనకు రాలేదు.

మ.1.50

This is the best way out minimum or maximum parliamentary effort I can make. దీనిలో ఒక స్టేల్‌మేట్ వస్తే, we see what is the mood of the House and how to gauge the mood of the House., the spirit of the House and the mood of the House.ouseH నేను ఏమన్నాను? Mood of the House అంటే మెజారిటీ ఉంటుంది. Spirit of the House అంటే మీరూ ఉంటారు. we are trying to balance the both. దాని పైన పోవాలి గానీ, ఇంత టెక్నికాలిటీ ఎందుకు? నర్సింహయ్య గారు చెప్పారు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అని. 304 చెప్పి, క్లోజ్ చేద్దాము. We will immediately take up. Let us get on with it. మేము చెప్పినట్లే నడవాలంటే నేనెందుకు ఇక్కడ? We will take up 304. I will take up all the issues. What is this? You have made your point. They have made their

observation from the Government. I have found a way out. ఒక మార్గాన్ని హౌసుకు చూపించాను. మేము చెప్పిన ప్రకారమే చేయాలంటే మీరు చెప్పిన ప్రకారం చేశాను. There is no need for Ruling or direction. The matter is very simple.

( అంతరాయం)

హౌసును ఆర్డరులోకి తీసుకు రావడానికి ఎజెండా ఏం తీసుకోవాలని. ఏం అంశం టేకప్ చేశాను? ఫస్టు మీరు చెప్పిన ఐటెమ్ తీసుకున్నాను. నెక్స్ట్ 304. I will take up 304. Next we will take up the statement. అలాగే పిల్లలు, కరెంటు మరో రెండు 304లు ఉన్నాయి. వాళ్లవి, మీవి రెండు ఉన్నాయి. we will take up.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇష్యూలోకి పోవడం లేదు. ఈ రోజు ఏమి చర్చించాలన్నది బి.ఎ.సి. లో చర్చించాము. మీరేం చెప్పారు? మినిట్సు రాస్తున్నాను, దాని ప్రకారం చేయాలి అన్నారు. దాని ప్రకారం నడవనపుడు బి.ఎ.సి. ఎందుకు? రద్దు చేయండి. ఇక్కడ ఓటింగ్ ప్రకారం నిర్ణయిస్తే బి.ఎ.సి. ఎందుకు? లక్షలాది ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు, లక్షలాది రైతుల సమస్య ఇది. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ వెనక దిక్కు చూస్తూ ఉంటారు, అదీ మా భయం.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా, బి.ఎ.సి.లో నేను కూడా ఉన్నాను. బిల్సు అయిపోయాక మేము ఫినిష్ చేస్తామని వాళ్లు ప్రామిస్ చేశారు. ఈ రోజు గాని, నిన్న గాని ఈ స్టేట్‌మెంట్సు చేస్తామని ఎక్కడా ప్రామిస్ చేయలేదు. బి.ఎ.సి.లో ప్రామిస్ చేసిన బిల్సు అయిపోయాక ఈ బిజినెస్ మొన్న సాయంత్రం పూర్తి చేస్తామని వాళ్లు ప్రామిస్ చేశారు. దానికి స్టిక్ ఆన్ అయి ఉండాలి. 304 రెండవ రోజు లిస్టు అయింది. 304 టేకప్ చేయాలి. ఎవరికైనా రిజర్వేషన్సు ఉంటే మేమేం చేయలేము. ఎవరైనా చర్చ రాకూడదని అడ్డుకోవాలని రిజర్వేషన్సు ఉంటే మేము ఏం చేయలేం. మార్గదర్శి 304 ఖచ్చితంగా తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అన్ని వెర్షన్సు, ఒపీనియన్స్ వచ్చాయి. జనార్ధనరెడ్డి గారూ, మీమీ అభిప్రాయాలు చెప్పారు. మన ఫ్లోర్ లీడర్సు మీటింగులో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆ రోజు కంప్లీట్ చేద్దామనుకున్నాము. పూర్తి కాలేదు. క్యారీ ఫార్‌వర్డు అయింది. ఈ రోజు వచ్చింది. Now, we have finished one statement. We will take up 304 and I will come back to you also.

(సభ్యులు శ్రీ నాగం జనార్ధన రెడ్డి నుంచి అంతరాయం)

అన్ని పార్టీలకు ప్రయారిటీ ఇస్తూ ప్రతి ఇష్యూ టేకప్ చేస్తున్నాము. వసంత కుమార్ గారూ, Finish it in 10 minutes. We will take up. I will come back to you. వాళ్లు అడిగినవీ మీరు అడిగినవీ అన్నీ వస్తున్నాయి. మొదలు మీరు చెప్పినది అయిపోయింది. ఎజెండాలోని 304ని ఇప్పుడు టేకప్ చేద్దాం. We will take up. Now, you have to co-operate.

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మొదలగు సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి అంతరాయం కలిగించారు.)

సుబ్బారాయుడు గారూ, మీరు ధరలపై అడిగేరు. ఫస్టు ప్రిఫరెన్సు మీకు ఇచ్చాను. ఎజెండాలో 304 వుంది. టేకప్ చేద్దాము. 15 నిమిషాలు ఓపిక పట్టండి. I will take up that. Again, I will take up your

issue. Please co-operate. I will take up. సమస్యపై చర్చ కావాలి గాని అల్లరి కాకూడదు. ఈ హౌసును నడిపించము అంటే బాగుండదు. మీరు సూచించిన సబ్జెక్టే మొదలు టేకప్ చేశాము. ఈ రోజు అన్ని అంశాలూ పక్కన బెట్టి టేకప్ చేశాము. I am advising you that this is not good. మీరు చెప్పిన అంశం పూర్తి కాగానే ఈ అంశం టేకప్ చేశాము. కాని మేము చెప్పిందే హౌసులో జరగాలని అంటే, మీరు చెప్పింది మీరు చెప్పింది మొదలు టేకప్ చేశాను. I am taking that up. This is not good. With due respect to the main opposition parties and with the spirit I have taken up your issue only. Not like this. మీరు లేవనెత్తిన అంశం మొదలు టేకప్ చేశాను. ప్రయారిటీ ప్రకారం ఏది తీసుకోవాలని అడిగేను. మీరు చెప్పారు. 10 నిమిషాలలో పూర్తి చేస్తామని అన్నారు. రెండున్నర గంటలు అయింది. నేను ఎలవ్ చేశాను. We will go to 304. I am advising you to go back to your seats.

(' కరువు, కరెంటు పైన చర్చ జరగాలి' అంటూ పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు నినాదాలు చేయసాగేరు)

I am advising you. I am advising the Deputy Leaders also. Please make a note of this. మీరు చెప్పిన అంశం టేకప్ చేశాను. Please go back to your seats. You cannot stall the House. ప్రతిసారి హౌసును స్టాల్ చేస్తామంటే బాగుండదు. మీరు 304లో పార్టిసిపేట్ చేయండి. మీ అభిప్రాయం చెప్పండి. తర్వాత మీరు కోరింది టేకప్ చేస్తాను. సుబ్బారాయుడు గారూ ఎందుకింత అల్లరి? ఏమిటిది? ఒకవైపు నేను మాట్లాడుతున్నాను. నా ప్రయత్నం ఏమిటి? చర్చించాలని. సభ నడవాలా వద్దా? I am appealing to you. What is this? I will come backs to you. కనీసం ఏం మాట్లాడేరో హౌసుకి చెప్పాలా వద్దా? సుబ్బారాయుడు గారూ మీరు చెప్పిన అం శాన్ని తీసుకున్నాను. రెండున్నర గంటలు తీసుకున్నాను. I will come back to you. తర్వాత మీరు చెప్పిన అంశం టేకప్ చేస్తాను. మీరు కూడా పార్టిసిపేట్ కండి. అలాగే మీరిచ్చిన 304లో వాళ్లు కూడా పార్టిసిపేట్ చేస్తారు. మిగతా పార్టీలు కూడా పార్టిసిపేట్ చేస్తారు. ఈ హౌసులో చర్చ జరగాలి. మేము చెప్పిందే జరగాలని రూలు ఉందా? ఎక్కడైనా సంప్రదాయమా? ఫస్టు ప్రిఫరెన్సు మీకు ఇవ్వడం జరిగింది. second I will take up. Later I will come back to you. I am advising you. What is this? I am advising you to go back to your seats. Nobody stalls the House like this. Nobody can hold the House like this. ఏం మాట్లాడతారు? I am advising. నేను ఏం చెప్పాను? మొదలు మీతో టేకప్ చేశాను. whatever you suggested I will take up. మీరు చెప్పేక టేకప్ చేశాము. But, not like this. ఈ హౌసులో ఐటెమ్సు అనేకం నోటీసుకు వస్తాయి. మీరు అడ్జర్నుమెంటు మోషనులో వచ్చినవి టేకప్ చేయమని అంటే ఎలా? ఆలోచించండి. If you are not serious I cannot help you.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రారంభం నుంచి ఇలా అవుతూనే ఉంది. కనీసం ఆఖరు రోజైనా ప్రజాసమస్యల గురించి చర్చిద్దాము.

మిస్టర్ స్పీకర్ : సుబ్బారాయుడు గారూ ఏమిటిది? ఏమిటీ అల్లరి?

శ్రీ కె. రోశయ్య : ప్రజా సమస్యలు చర్చించేక మంచి వాతావరణం కోసం శత విధాల ప్రయత్నం చేసినా సాధ్యం కావడం లేదు. హౌసును ఆర్డరులోకి తీసుకురావాలి.

మ . 2 . 00

తాము తమరు అనుమతితో సభను ఆర్డరులోకి తీసుకుని రావాలి . లేనిపక్షంలో సభకు అంతరాయం కలిగిస్తున్న వాళ్లు, పదే పదే విజ్ఞప్తి చేసినా వినకుండా ఆందోళన చేయడం పనిగా పెట్టుకున్న వారిని సభనుండి గౌరవప్రదంగా పంపించవలసిందిగా కోరుతూ, తీర్మానం ప్రవేశపెట్టడానికి నాకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను .

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, I beg to move:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today till adjournment."

Smt. Aruna Padala
Sri Atchnnaidu, K
Sri Balarama Krishna Murthy, Karanam
Sri Dayakar Rao, Errabelli
Sri Devender Goud, T.
Sri Govinda Reddy. M.
Sri Govindappa, B.C.
Sri Harishwar Reddy, K.
Sri Janardhan Reddy, N.
Smt. Jayalakshmamma, G.
Sri Jogulu, K.
Sri Kala Venkata Rao, K.
Sri Keshav, P.
Smt. Lalitha Kumari, L.
Sri Maruthi, S.
Sri Narender Reddy, V.
Sri Ramakrishnudu, Yanamala
Sri Ranganayakulu, P.
Sri Satyanarayana Murthy, Ch.
Sri Sayanna, G.
Smt. Sridevi, A.
Sri Subbarayudu, Koothapalli
Smt. Sujatha, P.
Smt. Uma Madhava Reddy, A.
Sri Uma Maheswara Rao, D.
Sri Venkata Rao, Ch.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today till adjournment."

Smt. Aruna Padala
Sri Atchnnaidu, K
Sri Balarama Krishna Murthy, Karanam
Sri Dayakar Rao, Errabelli
Sri Devender Goud, T.
Sri Govinda Reddy. M.
Sri Govindappa, B.C.
Sri Harishwar Reddy, K.
Sri Janardhan Reddy, N.
Smt. Jayalakshmamma, G.
Sri Jogulu, K.
Sri Kala Venkata Rao, K.
Sri Keshav, P.
Smt. Lalitha Kumari, L.
Sri Maruthi, S.
Sri Narender Reddy, V.
Sri Ramakrishnudu, Yanamala
Sri Ranganayakulu, P.
Sri Satyanarayana Murthy, Ch.
Sri Sayanna, G.
Smt. Sridevi, A.
Sri Subbarayudu, Koothapalli
Smt. Sujatha, P.
Smt. Uma Madhava Reddy, A.
Sri Uma Maheswara Rao, D.
Sri Venkata Rao, Ch.

(Pause)

The motion was adopted and the Members named were suspended from the service of the House for the day.

MR. SPEAKER: The Members named are requested to leave the House. The suspended Members may kindly leave the House. Please leave the House. Now, we have to continue with the other business. I request the suspended Members to leave the House. Please leave the House.

(Interruptions)

I request the suspended Members to leave the House. Please leave the House. I request the suspended Members to kindly leave the House.

(At this juncture, the Marshals carried away the suspended Members of the TDP from out of the House.)

MR. SPEAKER: Within half-an-hour we will complete the matter under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## మార్గదర్శి ఫైనాన్షియర్స్ వారు చట్ట విరుద్ధంగా నాన్ బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని వచ్చిన ఆరోపణల గురించి

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : స్పీకర్ సర్, చాలా దురదృష్టకరం . రాజకీయపార్టీలు వారికి ఉన్న పర్సనల్ ఎజెండాను ఈ అసెంబ్లీమీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు . ఉదయం అదే జరిగింది . టిఆర్ఎస్ వాళ్లు బయటే మాట్లాడుకుని ఏదోవిధంగా సస్పెండ్ కావాలని ముందే ప్లాన్ చేసుకుని వచ్చారు . నల్గొండలో విజయోత్సవ సభ ఉందట . దానికి ఎటెండ్ కావడానికి వేరే కారణం చెప్పి సభనుండి బయటకు పోలేరు కాబట్టి చాలా ప్రజావసరాలకు సంబంధించిన విషయాలు డిస్కషన్‌కు వస్తుంది . తప్పించుకోవాలని వాళ్లు అడ్డం తిరిగి అసెంబ్లీని ర్యాన్సం చేసి సస్పెండ్ చేసుకుని వెళ్లారు . పర్సనల్ ఎజెండాను ఎఛీవ్ చేసుకున్నారు . కానీ అసెంబ్లీ ఔన్నత్యాన్ని మాత్రం మంట గలిపారు . ఈరోజు తెలుగుదేశం పార్టీ వారు కూడా మార్గదర్శి అధినేతతో వాళ్లు మార్కులు సంపాదించుకోవాలి . ఇక్కడ డిస్కషన్‌కు వస్తే రు . 2600 కోట్లు లక్షలాది మంది డిపాజిటర్స్ వాళ్లకు ఏ ముఖం పెట్టుకుని వాళ్ల వెర్షన్ చెబుతారు ? ముఖం చాటువేయడానికి చాలా క్లియర్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పారు . మేము కరంటు సమస్య మీద మాట్లాడడానికి తయారుగా వున్నాము, కరువు మీద మాట్లాడితే, వాళ్లు బయటకు వెళ్లాక ఇప్పుడు మాట్లాడుతున్నాము, దాచే సమస్య లేదు . స్కాలర్‌షిప్స్ మీద కూడా మాట్లాడుతున్నాము అని చెప్పిన తరువాత కూడా స్కాలర్‌షిప్స్ మీద కూడా సమయం ఎంతైనా మాట్లాడుదాము అని చెప్పినా కూడా ఆ సంస్థకు అమ్ముడుపోయిన తెలుగుదేశం పార్టీ ఈ రోజు ప్రజలకు ఏమిచెప్పుకోవాలో తెలియక ఆడిన నాటకమే ఈ సస్పెన్షన్ అని తెలియజేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్యగారూ , do you want to protest?

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ , మేము అనేది 10 రోజుల శాసనసభ సమావేశాలలో ప్రజా సమస్యలకు సంబంధించిన అన్నింటికీ మొట్టమొదటి రోజే వచ్చిన ఈ 6 లక్షల మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు సంబంధించింది వస్తే , వీళ్లంతా పార్టిసిపేట్ చేస్తారు, ప్రభుత్వానికి సూచన ఇస్తారు, ప్రభుత్వం కూడా ఎన్‌లైటెన్ అవుతుందనే ఉద్దేశ్యంతో మేము అది చేసిన తరువాత ఇది చేపడదామని అన్నాను . ప్రభుత్వం ఖచ్చితంగా ఇది కావాలని అంటున్నది . మేము దానికి వ్యతిరేకులం కాము . దీనితో అది వాయిదా పడుతుందనే ఒక ఆదుర్దాతో, ఏది ఎమైనా ఈ విధంగా అప్రజాస్వామికంగా వ్యవహరించడం అనేది అత్యంత బాధాకరమైన విషయంగా భావించి సిపి ఎం పార్టీ ప్రొటెస్ట్ చేస్తున్నది .

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, నా పేరు పిలిచి ముప్పావుగంట అయింది . మార్గదర్శి అనంగానే మరి వీళ్ల గుండెల్లో ఎందుకు రైళ్లు పరుగెడుతున్నాయో నాకు అర్థం కావడంలేదు . ఏదో బ్రహ్మాండం బద్దలయిందనే లెవెల్లో చేస్తున్నారు . బహుశా సభలో కూర్చుని ఉంటే మార్గదర్శి వ్యక్తుల గురించి సంభాషణలు జరిగితే ఏ రకంగా విన్నారు అని ఎవరైనా ప్రశ్నిస్తారేమో నాకు తెలియదు . మార్గదర్శి గోల్‌మాల్, మాయాదర్పణం లో ప్రజాస్వామ్య పరిరక్షకులం అని చెప్పుకునే వీళ్లంతా నిజస్వరూపాలు ఈ రూపేణా బట్టబయలు అయినాయని ఈ సభాపూర్వకంగా మీకు తెలియజేస్తున్నాను . ఈ మార్గదర్శి వ్యవహారంలో గతనెలలో 6 వ తేదీన మన రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపి శ్రీ వుండవల్లి

అరుణ్‌కుమార్ అనే వారు ఢిల్లీలో ఫైనాన్స్ మినిస్టరుగారిని కలిసి రాష్ట్రంలో మార్గదర్శి ఫైనాన్స్ అనే , ఆర్‌బి ఐ దగ్గర రిజిస్టర్ కానీ ఒక సంస్థ దాదాపు రు . 2600 కోట్లు ఆనాటికి ఉన్నట్లుగా ఆయన ఇచ్చింది 2004-05 ఆర్థిక సంవత్సరం పూర్తయేప్పటికి వాళ్లు సబ్మిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్ ప్రకారంగా రు . 2200 కోట్లు డిపాజిట్‌కు సంబంధించింది చూపించి అందులో దాదాపు రు . 1100 పై చిలుకు నష్టం చూపిస్తున్నారు . ఇటువంటి పరిస్థితి ఏర్పడితే దీనిలో డబ్బు దాచుకున్న వ్యక్తులందరూ ఏమవుతారు అని ఎలిగేషన్ చేస్తే దానిమీద ఎంత తీవ్రంగా ప్రతిపక్షాలు రియాక్ట్ అయ్యాయి ? అందులో ఈ రోజు సభలో ఉన్న పక్షాలు ఉన్నాయి, బయట ఉన్న పక్షాలు ఉన్నాయి . ఇప్పటిదాకా వేరు వేరు రంగులతో వేరు వేరు ముక్కలుగా వున్నవారంతా సమయానికి ఒకేరంగైపోయి, తామంతా ఒకే తానులోని ముక్కలం అని చెప్పుకోవడం చూస్తే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది . ఔటర్ రింగ్‌రోడ్ విషయంలో లేచిన ఎర్రజెండాలు గానీ, పసుపుజెండాలు గానీ, పువ్వు జెండాలుగానీ, గులాబి జెండాలుగానీ మార్గదర్శి ఫైనాన్స్ విషయంలో కించిత్తయినా తల ఎత్తుకోలేదంటే, చాలా శోచనీయమైన విషయం అనిపిస్తుంది . రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ......

( సిపిఎం సభ్యుల నుండి అంతరాయం )

అయ్యా, మీ నాయకులే స్టేట్‌మెంట్ ఇచ్చారు, అసలు ఎవడు ఈ అరుణ కుమార్, ఏ పద్ధతుల్లో ఎట్లా వెళ్లి కంప్లయింట్ ఇచ్చారు ? ఏ డిపాజిటర్ ..........

( తమస్థానం నుండి శ్రీ ఎం . ఏ గఫూర్ '' రాఘవులు గారి మీద మాట్లాడదలచుకుంటే బయట మాట్లాడండి '' అని అన్నారు )

మిస్టర్ స్పీకర్ ః వసంత కుమార్‌గారూ, with regard to the Members who are not in the House and who are not related to the subject you do not mention their names.

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా, ఇక్కడ నేను ఎవరి పేరు ఎత్తలేదు .
మ.2.10

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా, ఈ మార్గదర్శి ఫైనాన్షియర్స్ సంస్థను చూసినట్లయితే, దాదాపుగా 2.5 లక్షల మంది డిపాజిట్‌దారులు వున్నట్లయితే, ఒక్కొక్క కుటుంబానికి సుమారుగా సగటున ఐదుగురు సభ్యుల చొప్పున వేసుకుంటే, దాదాపుగా 12 లక్షల మంది బ్రతుకు తెరువుకు సంబంధించిన సబ్జెక్ట్ ఇది. ఈ రోజు వారి యొక్క బ్యాలెన్స్ షీట్స్ చూస్తే, చాలా ప్రమాద ఘంటికలను మ్రోగించే పరిస్థితి ఆసన్నమైంది. నిజంగా అనిపిస్తుంది, ఒక బలవంతుడు స్వార్ధపరుడైతే సమాజానికి ఎంత విపత్తో, ఈ మార్గదర్శి యొక్క ఉదంతం తెలియజేస్తోంది. మన రాష్ట్రంలో మొదటి నుంచి ఒక పెక్యూలియర్ పరిస్థితిని చూస్తున్నాము.

ప్రధానమైన మీడియా సంస్థలు ఒక వర్గం అధికారంలోకి వస్తే ఒక రకంగానూ, ఇంకొక వర్గం అధికారం లోకి వస్తే మరొక రకంగానూ వ్యవహారం చేస్తాయి అనే నిందకు వీరు పాత్రులవుతున్నారు. వాణిజ్య పరంగా జనాదరణ ఎలా వున్నా కూడా ఆయా పత్రికలలో, చానల్స్‌లో వార్తల కల్తీని ప్రజలు సులభంగా అర్ధం చేసుకుంటున్నారని దయచేసి వీరు కూడా గ్రహించాలి. ఇక్కడి సమస్య మార్గదర్శిది కాదు, కాంగ్రెస్ పార్టీదీ

కాదు. కేవలం ఈ సమస్య అందులో డబ్బులు దాచి పెట్టుకున్న డిపాజిటర్లది. ఈ సందర్భంలో ప్రూడెన్షియల్ సంస్థ గురించి ఎందుకు మాట్లాడలేదు, కృషి బ్యాంకు గురించి ఎందుకు మాట్లాడలేదని కొందరు మిత్రులు ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రూడెన్షియల్ ఖాతాదారుల సమస్యలను పట్టించుకోవద్దని ఎవరు చెప్పారు ?

అయితే మార్గదర్శి యొక్క లొసుగులను కప్పిపుచ్చుకోవడానికి ఇతర సంస్థలలో వున్న దగాను చూపించడంలో వున్న దుష్ట రాజకీయం క్షంతవ్యం కాదు. వీరు కేవలం పెద్ద గీతను చిన్న గీతగా చేసి చూపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకుల మాదిరిగానే మార్గదర్శి కూడా వారి డిపాజిటర్లను ముంచి వేయగలిగిన దృశ్యం ఈవాళ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపధ్యంలో ఆ మార్గదర్శి ఫైనాన్షియర్స్ యొక్క అధినేత నోటి పూచీకత్తును సమర్ధిస్తూ ఈ ప్రతిపక్ష పార్టీలు వారికి వెన్నుదన్నుగా వుండడం చూస్తుంటే యావగింపు కలుగుతోందని తెలియజేసుకుంటున్నాను. నిజంగా చెల్లింపుల విషయంలో విశ్వసనీయతను కాపాడుకుంటూ ఆ సంస్థ నష్టాలు డిపాజిటర్ల దృష్టిలో పడకుండా చాలా జాగ్రత్తగా నిర్వహించుకుంటూ వచ్చారు. అయితే 2005-06 సంవత్సరపు బ్యాలన్స్ షీట్ చూస్తే రామోజీరావు, కర్త, హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ అనే వుంది కాని, మార్గదర్శి ఫైనాన్షియర్స్ అని లేదు.

రామోజీరావు, కర్త, హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ యొక్క బ్యాలెన్స్ షీట్ చూస్తే రు.2600 కోట్ల డిపాజిట్లతో, రు.1821 కోట్ల నష్టాన్ని చూపిస్తున్నారు, వారు ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి సబ్మిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో. నిజంగా ఇది ప్రమాద ఘంటిక కాదా అని అడుగుతున్నాను. మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు వెన్నుదన్నుగా నిలబడి వున్న వారు, ఏ డిపార్ట్‌మెంటూ కంప్లయింట్ చేయలేదు, మీరు ఎందుకు మాట్లాడుతున్నారని ఎవరైతే అంటున్నారో, వారు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి వచ్చింది. వాస్తవంగా చూస్తే నవంబరు 6వ తేదీనాడు ఉండవల్లి అరుణ్ కుమార్ గారు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి చిదంబరం గారిని కలిసి ఒక రిప్రజెంటేషన్‌ను ఇవ్వడం జరిగింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్ లోని సెక్షన్ 45-ఎస్ ప్రకారం ఈ ఫైనాన్స్ కంపెనీలు నియంత్రించబడుతూ వుంటాయి. ఆ రూల్ ప్రకారం స్పష్టంగా కనిపిస్తోంది, హిందూ అన్‌డివైడెడ్ ఫామిలీ అనే వారు ఎటువంటి పెట్టుబడులనూ డిపాజిట్లుగా స్వీకరించకూడదు అని స్పష్టంగా నిర్ధారించబడి వుంది. ఇక్కడ వయొలేషన్ జరుగుతూ వుంది. దాదాపుగా రు.2200 కోట్లు, ఆ నాటికి 2.5 లక్షల మంది నుంచి డిపాజిట్లుగా స్వీకరించి వున్నారు. సెక్షన్ 45-ఎస్ ప్రకారం హెచ్.యు.ఎఫ్. 22 రకాలైన సమీప బంధువుల నుంచి మాత్రమే డిపాజిట్లను స్వీకరించాలి కాని, ఇతరుల నుంచి స్వీకరించకూడదని స్పష్టంగా వుంది. ఆ సాయంత్రం టి.వి. తెర మీదకు రామోజీరావు గారి కోడలు, ఆ సంస్థ ఎం.డి., వచ్చి, ఎందుకంటే, టి.వి. ఛానల్ వారి చేతిలో వుంది కాబట్టి, ఉండవల్లి అరుణ్ కుమార్ అనే వాడు అబద్ధాలకోరు, ఇతను చెబుతున్న విషయాలు వాస్తవాలు కాదని చెబితే, రామోజీరావు గారు తెర మీదకు వచ్చి, ఇద్దరు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తుల న్యాయ సలహాలను తీసుకుని, ఆ సలహా ప్రకారంగా వసూలు చేస్తున్నానని చెప్పడం జరిగింది.

సెక్షన్ 45-ఎస్ ప్రకారం హిందూ అన్‌డివైడెడ్ ఫామిలీ డిపాజిట్లు కలెక్ట్ చేయకూడదు అనే నిబంధన మాకు వర్తించదని యావత్ ఆంధ్ర తెలుగు ప్రేక్షకులకు చెప్పడం జరిగింది. ఒక పార్లమెంట్ సభ్యుడిగా, ఒక ప్రజా ప్రతినిధిగా అతను కూడా ఒక హిందూ అన్‌డివైడెడ్ ఫామిలీ మెంబర్‌గా, తన తల్లికి, తమ్ముడికి చెందిన డిపాజిట్లు సకాలంలో రెన్యువల్ చేయబడలేదని విచారించినపుడు ఇది నా దృష్టిలోకి వచ్చింది. ఈ రకమైన

కార్యక్రమం తప్పని చెప్పి ఉండవల్లి అరుణ్ కుమార్ కంప్లయింట్ చేస్తే, ఒక ప్రజా ప్రతినిధిని పట్టుకుని అబద్ధాల కోరుగా కావాలని మేము ప్రభుత్వం మీద వ్రాస్తున్న వార్తలకు కలత చెంది అధికారంలో వున్న పార్టీ వారు ఈ రంకమైన తప్పుడు నిందలు మా మీద మోపుతున్నారని రామోజీ రావు గారు టి.వి. తెర మీదకు ప్రత్యక్షంగా వచ్చి మాట్లాడిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

అదే రోజున ఎక్కడో ఒంగోలులో వరద సహాయం మీద వెళ్లిన మన ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు గారు టి.వి. ఛానల్స్ ముందుకు వచ్చి, అసలు ఈ అరుణ కుమార్ ఎవరు, వీడెవడు అక్కడ ఫైనాన్స్ మినిస్టర్ గారికి కంప్లయెంట్ చేయడం ఏమిటి, దీనికి అధికారులు వున్నారు, ఆర్.బి.ఐ., వుంది, వారు చూసుకుంటారు కదా అని మాట్లాడితే అదే విధంగా ఇతరత్రా పార్టీల నేతలు కూడా రియాక్ట్ కావడం జరిగింది. కొత్తగా వచ్చిన పార్టీల వారూ, పాత కాలపు పార్టీల వారూ, జాతీయ పార్టీల వారూ, ప్రాంతీయ పార్టీల వారూ, అందరూ కూడా, అరుణ్ కుమార్ ఏదో హత్య చేసినట్లుగా మాట్లాడుతున్నారంటే ఈ అరుణ్ కుమార్ క్యారక్టర్ అసలు వీరికి తెలుసా అని అడుగుతున్నాను. ఉదాహరణకు చెబుతున్నాను, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నామినేషన్ వేయడానికి పదండయ్యా అని మేమందరమూ కోలాహలంగా బయలుదేరుతూ వుంటే, మీరెవరూ రావద్దని తన స్కూటర్ మీద బయలుదేరి, వెనుక ప్రపోజర్‌ను కూర్చోబెట్టుకుని, స్కూటర్‌ను కలెక్టర్ ఆఫీసులో ఒక చెట్టు క్రింద పెట్టి నామినేషన్ వేసి వచ్చారు. అంత నిరాడంబరత కలిగిన మనిషి అరుణ్ కుమార్ గారు.

ఆ రోజున వీడెవడ్రా, వీడు నెగ్గుతాడా పార్లమెంట్ సభ్యుడిగా అని మాట్లాడారు చాలా మంది. కోస్తా జిల్లాలలో అన్ని పార్లమెంట్ సెగ్మెంట్స్ కంటే ఎక్కువ మెజారిటీతో గెలిచారు. అది కేవలం ఆయన నిరాడంబరత వల్ల మాత్రమే జరిగింది. ఈ సెక్షన్ 45 – ఎస్, ఏదైతే నాకు వర్తించదని రామోజీరావు గారు చెప్పారో, దీనిని 1997లో పార్లమెంట్‌లో అమెండ్ చేయడం జరిగింది. ఇదే రకంగా ఈ సెక్షన్ మాకు వర్తించదంటే మాకు వర్తించదని చెప్పి ఎవరంటే వారు ఒక ప్లీ తీసుకుని ప్రజల నుంచి డిపాజిట్లు కలెక్ట్ చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 1997లో ఆర్.బి.ఐ. యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకొచ్చి, స్పెసిఫిక్‌గా చెప్పిన కొన్ని కంపెనీలు కాని, కొన్ని కోపరేటివ్ సొసైటీలు కాని, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల దగ్గర రిజిస్టర్ అయిన కంపెనీలు కాని, వారి పేరుతో మాత్రమే డిపాజిట్లు స్వీకరించడానికి అర్హులు. అంతే తప్ప unincorporated bodies are not regulated and controlled by any Government agency.
మ.2,20

That is the reason why they are not eligible to collect the deposits from the public other than 22 categories mentioned--అని చెబితే ఆనాడు గుజరాత్ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు సుప్రీంకోర్ట్‌లో ఈ అమెండ్‌మెంట్‌ని ఛాలెంజ్ చేశారు. సెక్షన్ 45(ఎస్)యాక్ట్‌ని, ఆర్టికల్ 14,19 కాన్‌స్టిట్యూషన్‌ని ఇందులో వాయిలేట్ చేశారని సుప్రీం కోర్ట్‌లో ఆ రోజు ఛాలెంజ్ చేస్తె జస్టిస్ బి.ఎన్. కిర్‌పాల్, జస్టిస్ బి.బి.షా., వీరు దీని మీద ఒక డిసీషన్ ఇవ్వడం జరిగింది. ఏదైతే పార్లమెంట్‌లో 1997లో ఈ అమెండ్‌మెంట్‌ని తీసుకువచ్చారో అది కరెక్ట్అని వారు పార్లమెంట్‌లో తీసుకువచ్చిన అమెండ్‌మెంట్‌లో సంబంధం లేని వ్యక్తులు ఎవరూ ఈ డిపాజిట్స్ తీసుకోవడానికి వీలు లేదని చెబుతూ సుప్రీం కోర్ట్ దానికి ఒక తార్కాణం చెప్పారు. They observed: "How can we save the moth from the fire except by putting out the fatal fire?" అంటే, దీపం వెలుగుతూ ఉంటే దానిచుట్టూ ఈ పురుగులు తిరుగుతూ ఉంటాయి.ఈ పురుగులు ఆ దీపం వేడిలో రెక్కలు కాలి ఒళ్లు కాలి మాడి మసై పోతాయి. అయినా కూడా ఆ

పురుగులు ఆ దీపాల చుట్టూ తిరుగుతూ ఉంటాయి. అయినా కూడా ఇది సర్వసాధారణమైనది. ఇక్కడ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశ చూపెట్టబడుతుందో, ఆ వడ్డీకి ఆశిస్తూ, ప్రజానీకం డిపాజిట్స్ పెట్టుకుంటున్నారు. అటువంటి దానిని, ఆ దీపాన్ని ఆర్పేయాలంటే, అసలు అటువంటి డిపాజిట్స్ స్వీకరించడానికి వీలు లేదన్న విధంగా చేయాలని ఆ రోజు సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది. అన్ఇన్కార్పొరేటెడ్ బాడీస్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా vide press release, dated 18.12.1998 వారు డిఫైన్ చేయడం జరిగింది. "The unincorporated bodies engaged in the business of a non-banking financial institution are not allowed to accept deposits except from the relatives specified and the manner prescribed in the provisions of Section 45(S) of the R.B.I. Act. However, as per recommendations of the Task Force on NBFCs, such entities could be allowed to access loans from bodies with a corporate identity, including NBFCs. Accordingly, the deposits from (a) the companies incorporated under the Companies Act; (b) corporations established under any Statute; and (c) the cooperative societies registered under any State law have been exempted from the definition of 'deposit' under the R.B.I. Act. It is clear from the above that the unincorporated bodies like HUFs can collect deposits from the relatives and corporate bodies but not from the general public. ఇక్కడ ~~ఈ~~ చట్టానికి పూర్తిగా వాయిలేషన్ జరిగింది. ఇటువంటి వాయిలేషన్ దృష్టిలో పెట్టుకొని 1997 సంవత్సరంలో కాన్స్టిట్యూట్ చేయబడిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనాన్స్ మినిస్టర్తో చేయబడిన ఒక టాస్క్ఫోర్స్ రెకమెండేషన్స్లో "The Task Force of Government of India on non-banking finance companies has directed all the State Governments to enact legislation to protect the interest of the depositors. Accordingly, Government of Andhra Pradesh had enacted Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Act, 1999, which authorises the State Government to exercise control over the properties of financial establishments which have either defaulted or are likely to default in the payment of interest and repayment of deposits. In the case of defaulting firms Section 5 of the said Act provides for penalty in the form of imprisonment and also penalty." అలాగే, ~~ఈ~~మార్గదర్శి ఫైనాన్సియల్ వ్యవహారంలో 2004-05 ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్లో రు.2,200 కోట్లు డిపాజిట్స్ ఉంటే, 31.3.05 నాటికి నష్టం రు.1100 కోట్లు. సబ్సెక్వెంట్లీ 2005-06 బ్యాలెన్స్ షీట్లో అడిషనల్గా ఆ సంవత్సరం రు.400 కోట్లు డిపాజిట్స్ వారు కలెక్ట్ చేస్తే ఆ రోజు అడిషనల్ లాస్ ఆ సంవత్సరంలో రు.300 కోట్లు తేలింది. రు.2,600 కోట్లు కలెక్ట్ చేస్తే రు.1,400 చిల్లర కోట్లు నష్టాన్ని చూపించడం జరుగుతుంది. వారేమి చెబుతున్నారంటే, ఆ రోజు రామోజీరావుగారు, వారి కోడలుగారు టెలివిజన్ ద్వారా, వారి పేపర్ ద్వారా ప్రముఖంగా ప్రచురించారు. మేము ~~ఈ~~ డిపాజిట్ డబ్బులన్నీ మా సంస్థలకు చెందిన వివిధ వ్యాపారసంస్థలలో పెట్టుబడిగా పెట్టాము. మా రామోజీ హిందు అన్ డివైడెడ్ ఫ్యామిలీ గొడుగు క్రింద మొత్తం మా వ్యాపారసంస్థలు పని చేస్తున్నాయని వారు చెప్పడం జరిగింది. వారు 31.3.2006నాటికి రామోజీరావు హిందు అన్డివైడెడ్ ఫ్యామిలీ రిటర్న్స్, ఇన్కమ్టాక్స్ రిటర్న్స్ చూసుకుంటే రు.1,850 కోట్లు అప్పటికి అక్యుములేటెడ్ లాసెస్ చూపిస్తూ 2005-06 సంవత్సరంలో ఆ గ్రూప్ సంస్థల నుండి రు.4,000 కోట్లు నష్టం చూపించారు. ఎటువంటి పరిస్థితి వచ్చిందంటే, మార్గదర్శి ఫైనాన్షియర్స్ నవంబరు 20వ తేదీ నుండి రిజర్వ్బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ఫేర్ అయిన తరువాత డిపాజిట్స్ తీసుకోవడం మానివేశారు. అంతకుముందు చూస్తే, ప్రతి సంవత్సరం అడిషనల్గా డిపాజిట్స్ బారో చేసుకొని ఆ డబ్బులోంచి కొంత పెట్టి, ఆ వడ్డీకానీ, మెచ్యూర్ అయిన డిపాజిట్లు తిరిగి చెల్లిస్తున్నారు, అంతేకానీ, రామోజీ గ్రూప్ సంస్థలలో తాము క్లెయిమ్ చేసినట్లు చాలా పెట్టుబడులు ఉన్నాయి, వ్యాపారాలు ఉన్నాయి. వాటిలో లాభం ఆర్జించి తీర్చేస్తామని చెప్పిన యం.డి. శైలజా కిరణ్గారు చెప్పింది అది వాస్తవ రూపంలో కరెక్ట్ కాదని వారు సబ్మిట్ చేసిన రిటర్న్స్ వల్ల తెలుస్తోంది. కేవలం ఒక

మార్గదర్శి ఫైనాన్స్ కాదు. ఏదయినా, అన్ఇన్కార్పొరేటెడ్ బాడి, హిందూ అన్డివైడెడ్ ఫ్యామిలీ కుటుంబ రూపేణా వెళితే ఇందాక చెప్పినట్లు ఆర్.బి.ఐ., సెక్షన్ 45(ఎస్)ని వాయిలేట్ చేసినట్లవుతుంది. మరొక్క ఫైనాన్షియల్ ప్రూడెన్స్ దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజల నుండి డిపాజిట్స్ స్వీకరించే ఏ సంస్థలకయినా అది రిజిష్టర్అయి ఉండి, ఆర్.బి.ఐ క్రింద రిజిష్టర్ అయి ఒకసారి నష్టాలబారిన పడితే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ డిపాజిట్స్ మళ్లీ ఫర్దర్గా స్వీకరించడానికి అర్హులు కారు. ఈ విషయంలో కూడా మార్గదర్శి ఫైనాన్షియర్స్ ప్రజలను మభ్య పెట్టి వాస్తవాలను మరుగున పెట్టి వారి కంపెనీలు గ్రూప్ కం పెనీలు నష్టాన్ని పొందుతున్నా, మార్గదర్శి ఫైనాన్షియర్స్ నష్టాన్ని పొందుతున్నా ఆర్.బి.ఐ.,వారు ఇంటర్ఫేర్ అయ్యేవరకు ప్రతీ రోజు డిపాజిట్స్ స్వీకరించే కార్యక్రమం నడుపుతూనే ఉన్నారు. ఆర్.బి.ఐ.లో రిజిష్టర్ అయి ఉండి పర్మిట్ చేసే సంస్థలు కూడా వారి స్వంత పెట్టుబడి ఎంత ఉందో, దానికి నాలుగు రెట్లు మించి వారు డిపాజిట్స్ వసూలు చేయడానికి అర్హులు కారు. వారి క్యాపిటల్ నాలుగు రెట్లు మించి ఏ రకంగానూ ఒక్క రూపాయి కూడా అదనంగా తీసుకోవడానికి వీలు లేదు.

మ.2.30

దీనికి వీళ్లు అప్లై చేసుకొన్న వెంటనే, ప్రీవియస్ మూడు సంవత్సరాల బ్యాలెన్స్ షీట్ ఆర్.బి.ఐ.కి ధఖలు పరచాల్సి వస్తుంది. వీరి యొక్క స్థోమత ఏమిటని , ఇండిపెండెంట్ రేటింగ్ కంపెనీనికి, ఆర్.బి.ఐ. వారు పురమాయించి, ఇంతవరకు డిపాజిట్స్ సేకరించవచ్చే, ఆ సంస్థల రేటింగ్ ప్రకారం దీనిపైన పరిమితి విధిస్తారు. దాన్ని ఆధారంగా చేసుకొని, ఈ పర్టిక్యులర్ కంపెనే వంద కోట్లు తీసుకోవచ్చు. మరో కంపెనీ రెండు వందల కోట్లు తీసుకోవచ్చని పర్మిషన్ ఇస్తారు. ఆర్.బి.ఐ. దగ్గర రిజిష్టర్ కాని కంపెనీగా, చట్ట విరుద్ధంగా చేస్తున్నారు. కాబట్టి, రూ.2600 కోట్లు మార్గదర్శి ఫైనాన్షియర్స్ ప్రజానీకం దగ్గర నుండి కలక్ట్ చేసిందంటే, డిపాజిటర్స్ ఎంత గడ్డు పరిస్థితుల్లో ఉన్నారో అర్ధమౌతోంది.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- అరగంటలో చర్చని ముగిద్దామని అనుకొన్నాం.

శ్రీ వట్టి వసంతకుమార్ :- అవును . 5 నిమిషాల్లో చర్చిస్తామని చెప్పి రెండున్నర గంటలు చర్చించారు. ఈ డిపాజిటర్ల పరిరక్షణ నిమిత్తం నేను మాట్లాడుతుంటే, విషయాలన్ని చెపుతూ ఉంటే, వారికి కంటగింపుగా ఉంటే, ఆ భగవంతుడే ఆ డిపాజిటర్స్ని రక్షించాలి. ప్రత్యేకించి మా వామపక్ష సోదరులు ......

ఛైర్మన్ :- ముగించండి.

శ్రీ వట్టి వసంతకుమార్ :- ఈ రాష్ట్రంలో 166 కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకులు ఉండేవి. 166 కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకుల్లో, దాదాపు 45 అర్బన్ బ్యాంకులు మూత పడిపోయాయి. ఈ 45 కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకుల యొక్క డిపాజిట్సు లిక్విడేటర్స్కి అప్పగించారో అది రు.605కోట్లు. మిగిలిన 121అర్బన్ బ్యాంకులు రన్ ఔతున్నాయి. వీటి పరిస్థితిని చూస్తే, 121 బ్యాంకులు కలిసి ఉన్న డిపాజిటర్స్ రూ. 2394 కోట్లు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కో-ఆపరేటీవ్ బ్యాంకులు కలిపి, ప్రజల నుండి ఎంతైతే డిపాజిటర్స్ వసూలు చేశారో, దానికి మరింత మించి, మార్గదర్శి ఫైనాన్షియర్స్ వారు ప్రజలను తప్పుద్రోవ పట్టించి అడ్డగోలుగా, అర్హత లేకుండా, పర్మిషన్ లేకుండా, దాదాపు రూ.2600 కోట్ల పైగా డిపాజిటర్స్ వసూలు చేయడం జరిగింది. ఒక శో చనీయమైన విషయాన్ని చెపుతాను. ఏదైనా కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు కొద్దిగా

గడ్డు పరిస్థితుల్లో ఉంటే, దానిని పేపర్‌లో ప్రముఖంగా ప్రొజక్ట్ చేసి, 'ఈ బ్యాంకు దివాళా తీసే పరిస్థితి ఉందని క్వశ్చన్ మార్కు పెట్టి, పేపర్‌లో వ్రాసి, డిపాజిటర్స్‌లో గందరగోళం సృష్టించి, డిపాజిటర్స్ అంతా ఒక్క తడవన బ్యాంకు దగ్గరకు వెళ్లి మా డబ్బు మాకు ఇవ్వాండని గొడవ చేసే పరిస్థితులు ఏర్పడే పరిస్థితుల్లో, ఆ బ్యాంకు వారు 'అయ్యా మా దగ్గర ఆస్థులు ఉన్నాయి, రిజర్వు బ్యాంకు దగ్గర డబ్బు పెట్టి ఉన్నామన్నా, మేము కడతామన్నా' ఆనాడు ఉన్న ప్రభుత్వం వినిపించుకోకుండా, ఆ డైరెక్టర్స్ పైనా, ఆ బ్యాంకు పైనా నిర్ధాక్షిణ్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ బ్యాంకుని మూయించే కార్యక్రమం చేశారు. 2003వ సంవత్సరంలో స్టేట్ కో – ఆపరేటీవ్ బ్యాంకుని కూడా మూయించే ప్రయత్నం జరిగింది. ఏప్రియల్, మే నెలల్లో కావాలని ఈనాడు పేపర్‌లో కొన్ని వార్తలు ప్రచురించడం జరిగింది. వసూళ్లు లేకపోతే మునుగుతుంది ముఖ్యమంత్రికి ఆప్కాబ్ మొర, ఖరీఫ్‌లో ఋణ మంజూరు సాధ్యమేనా, దివాళా అంచున ఆప్కాబ్. దూరమైన మదుపుదారులు. మూల ధనంతో చెల్లింపులు ఈ రకమైన టైటిల్స్‌తో వార్తలు వ్రాశారు. ఈ స్టేట్ కో–ఆపరేటీవ్ బ్యాంకులో ఎవరైతే డిపాజిట్స్ పెట్టారో, డబ్బు దాచుకొన్నారో వారిలో భయభ్రాంతులను కలుగజేసి ఆ డిపాజిటర్స్‌ని తమ వైపుకి తిప్పుకొన్నారు. ఆనాడు స్టేట్ కో ఆపరేటీవ్ బ్యాంకుకు ఎమ్.డి. గా ఉన్న శ్రీ చక్రపాణి, ఐ.ఏ.ఎస్. గారు ముఖ్యమంత్రి గార్కి ఒక లేఖ పంపించడం జరిగింది. ' ఈ ఈనాడు పేపర్ వారు కేవలం తమ మార్గదర్శి ఫైనాన్స్‌లో డబ్బులు డిపాజిట్స్ పెంచుకోడానికి ఇటువంటి భయోత్పాతాలు సృష్టించి , మిగిలిన బ్యాంకులు దివాళా తీస్తాయి, మార్గదర్శే సేఫ్‌గా ఉంటుందన్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి, మిగిలిన బ్యాంకులు మూత పడితే, తమకు మోనోపోలీ వస్తుందన్న ఉద్దేశ్యంతో, అటువంటి వ్రాతలు వ్రాశారు. ఇదంతా కూడా డెలిబరేట్‌గా చేస్తున్నారు, కాబట్టి, దీనిపైన మనం క్రిమినల్ డీఫేమేషన్ కేసువేసి రూ. 500 కోట్లు నష్టపరిహారం అడగాలి అని వ్రాశారు. తీరా ఫైల్ మూవ్ చేస్తే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు ఏమని వ్రాశారంటే, discuss with the editor and close the matter . అంటే, ఎవరైతే ఇదంతా చేస్తున్నారో ఆ పత్రిక ఎడిటర్ రామోజీరావు గారు. వారి దగ్గరకు మోకాళ్లమీద వెళ్లి ' అయ్యా మా వల్ల నేరమయిపోయింది మహాప్రభో. తమరు దయచేసి వ్రాయడం మానేయండి. మేము మీ పైన కేసు వేయం అని దణ్ణం పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది దురదృష్టకరం. మరో విషయం చెప్పదలచుకొన్నాను. ఇందులో ఒక డిపాజిట్ దారుడు, మార్గదర్శి ఫైనాన్షియర్స్ దగ్గర డిపాజిట్ చేస్తే, దానికి ఇచ్చే రిసీట్ పై రామోజిరావు, కర్త హెచ్.సి.ఎఫ్. అని చెప్పి సంతకం పెట్టి ఇచ్చారు. అదే డిపాజిటు దారుడు తన డిపాజిట్ కాలం పూర్తి అయిన తరువాత, డిపాజిట్ సొమ్ము వాపస్ అడిగితే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకి సంబంధించిన చెక్ ఇచ్చారు. For Margadarsi financiers, Proprietor, Ramoji Rao అని ఇచ్చారు. ఇవి మీకు పంపిస్తాను.

అధ్యక్షా, ఆరవ తేదీ న వార్త వచ్చిన తరువాత, ఆ రోజు సాయంత్రం 'ఈ టివి' ద్వారానూ, 7వ తేదీన ఈనాడు పేపర్ ద్వారానూ రామోజీరావు ఒక సందేశాన్ని ఇచ్చారు. నా ఆస్థులు పదివేల కోట్ల విలువైనవి ఉన్నాయి, అవాస్తవ, అసత్య ప్రచరాలను నమ్మవద్దు . ఏ ఒక్కరూపాయికైనా నాది పూచి అన్నట్లు ఆయన చెపితే, కావచ్చు అనుకొన్నారు. రామోజిరావుగారు అన్న వారు నీతి నిజాయితీకి ప్రతీక అని ప్రజలు భావిస్తున్నారు. వారి పేపర్ ద్వారా టి.వి. ద్వారా ఈ నీతి నిజాయితీ ల గురించి పదే పదే వల్లెవేస్తుంటారు. ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగితే రామోజీరావు గారు కత్తి పుచ్చుకొని బయల్దేరతారేమో, వారిని నరికేస్తారేమో అన్న ఆలోచన సామాన్య ప్రజానీకానికి ఉంది. అయితే ఆ రోజునే ప్రశ్నించడం జరిగింది. అసలు మీరు ఏ చట్ట ప్రకారంగా తీసుకొన్నారు అంటే ఇద్దరు సుప్రీమ్ కోర్టు మాజీ న్యాయమూర్తుల సలహా తీసుకొని చేశామని చెప్పారు. ఆ న్యాయమూర్తులు ఎవరో దయచేసి చెప్పాలి. వారి సలహా ఏమిటో కూడా బయట పెట్టండి అంటే, దానికి జవాబు లేదు. బహుశా వారికి తెలీదేమో, అధ్యక్షా, సుప్రీం కోర్టు న్యాయమూర్తి గానీ, ప్రధాన న్యాయమూర్తి గానీ

ఏ న్యాయమూర్తి అయినా రిటైర్‌మెంట్ అయిన తరువాత ప్రాక్టీస్ చేయడానికి వీల్లేదు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి as an advocate సలహా ఇచ్చారంటే, వారి పేర్లు బయట పెట్టాలని కోరుతున్నాను.

మ. 2.40

మరొక విషయం నేను కేవలం మొదటి నుంచి కూడా ఇష్యూ వచ్చినా ఉండవల్లి అరుణ్ కుమార్ గానీ, లేకపోతే మేము గానీ , మా పార్టీ గానీ పట్టించులేదు. కానీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారి కుటుంబ సమస్యగా దీనిని తీసుకు వెళ్లి ఫైనాన్సు వారికి అప్లై చేయడం జరిగితే, అక్కడ ప్రతి పక్షాల వారందరూ ఇది తప్పుడు ప్రచారమని, కాంగ్రెసు వెనకాల ఉండి చేయిస్తున్నది, ముఖ్యమంత్రి గారు వెనక ఉండి చేయిస్తున్నారని అన్నారు. రామోజీ రావు కుడా అలాగే అన్నారు. సార్ , ఈ విధంగా వాళ్లు చేస్తున్నా, ఆయన ఇంత చేస్తున్నా, ఇవన్నీ తప్పులని, మేము అడ్డంగా ఉన్నామని పేపర్లలో వారు ఆరోపణలు చేయడం జరిగింది.

అధ్యక్షా, నేను ఒకటే అడుగుతాను. వారికి రూ. 10 వేల కోట్ల విలువగల ఆస్తులు ఉన్నాయని, రామోజీ రావు గారు చెప్పడం, వారి కోడలు రూ. 15 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని మాటలు చెప్పడం జరిగింది. అసలు వారికి ఉన్న ఆస్తుల వివరాలను ప్రకటించండని అడిగాము. మార్చి 2006 నాటికి వారు సబ్మిట్ చేసిన బ్యాలెన్సు షీట్ ప్రకారం వారి ఆస్తులు రూ. 400 కోట్ల చిల్లర . ఆ విధంగా వారు వారి ఆస్తుల వాల్యూ చేసి చూపించారు. మరి ఈ 10 వేల కోట్ల విలువ గల ఆస్తులు , రూ. 15 వేల కోట్లు ఆస్తులు ఎక్కడ ఉన్నాయని అడిగితే దానికి వారి సమాధానం లేదు అధ్యక్షా.

రామోజీ రావు గారు చాలా పవరింగ్ పవరింగ్ పర్సనాలిటీ, వారు లేకపోతే మీ ప్రతిపక్షాల యొక్క మనుగడే లేదు. వాస్తవంగా మాట్లాడుకోవాలి అనుకుంటే ప్రతిపక్ష నేత రామోజీరావుగా వ్యవహరిస్తున్నట్టుంది కానీ, ఈ రాష్ట్రంలో అసలైన ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్నట్టుగా చంద్రబాబు నాయుడి గారికి ఎక్కడా ఆ ఫీలింగ్ లేదు.

నేను పూర్తిగా కేవలం మార్గదర్శికి పరిమితమై మాట్లాడదలచాను. కానీ వారు ఏమి చేశారు మొత్తం నా వ్యాపారాలన్నీ ఈ హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీకి సంబంధించినవి అని చెప్పారు. సార్ నేను ఎందుకు చెబుతున్నానంటే ప్రధాన ప్రతిపక్షాలు 6 వ తేదీన ఉండవల్ల అరుణ్ కుమార్ గారు కంప్లైంట్ ఇచ్చిన తర్వాత రియాక్ట్ అరున వారిలో సి.పి.ఎమ్ నేతలు, టిడిపి నేతలు, బిజెపి నేతలు , ఈ మధ్య కొత్తగా వచ్చిన లోక్‌సత్తా పార్టీ అధినేతలు అందరూ ఉన్నారు. వారి కామెంట్సు రికార్డై ఉన్నాయి.. పేపర్లలోనూ , బయటా ఉన్నాయి.

( అంతరాయం )

సార్, నేను ఒకటే అడుగుతున్నాను. మార్గదర్శి చిట్‌లో చిట్ పాడిన వారు ఎవరైనా చిట్ పాడిన తర్వాత దానిని తీసుకోవాలంటే, ఇద్దరు ష్యూరిటీలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఆ ష్యూరిటీలను మార్గిదర్శి వారు పోలీసు స్క్రూటినీ టైపులో స్క్రూటినీ చేస్తారు. వీరు ఉద్యోగంలో ఉన్నారా, వీరి ఇన్‌కం ఎంత, జీతం ఎంత , వారికి కటింగ్‌లు ఉన్నాయా, ఎంత ఉన్నాయి అనేవన్నీ చూసుకుంటారు. రామోజీ రావు గారు నాదీ

పూచీ అని అంటే, వారు చిత్తశుద్ధితో చెబుతుంటూ, ప్రతి రూపాయికీ నాది బాధ్యత  అని అంటూాంట. ఎందుకయ్యా, ఇలాంటివి ఎందుకయ్యా మాట్లాడుతారని  పెద్దపెద్ద నాయకులు  చెబుతారు.   వాళ్లను నేను అడుగు తున్నాను, మరి ఈ లక్షల డిపాజిట్ దారులందరికీ ఈ రోజు అనుమానం వచ్చింది.  అలా అనుమానం వచ్చిన తర్వాత  నాచురల్‌గా  ఎవరైనా పత్రం  రాసివ్వండనో, లేదా 100 రూపాయల స్టాంప్ పేపరు మీద  వారి బాధ్యత  అంటూ  రాయించి  దానికి  ష్యూరిటీగా  ప్రతిపక్ష  నేతలు  చంద్రబాబు  నాయుడు  గారినో,  బిజెపి నాయకులు  వెంకయ్య  నాయుడినో   ప్రతిపక్ష  నాయకుడిగా  సంతకాలు  పెట్టమనండి,  పెడతారా  అని అడుగుతున్నాను.  ఏమిటి గ్యారంటీ,  వారి ఆస్తులు ఏమిటి   అంటే రామోజీ రావు  వారి ఆస్తి  ఫిలిం సిటీ అని, నాకు 2 వేల ఎకరాలకు పైగా ఆస్తి ఉందని అన్నారు.   పేపర్ల మీద  17 వేలు అన్నారు.   ఇవి గాక శంషాబాద్‌లో, ఇంకోచోట, ఇంకోచోట ఆస్తులున్నాయని  అన్నారు.   ఈ ఆస్తులన్నీ వారు ఏవైతే ఉన్నాయని చెబుతున్నారో ఆ ఆస్తులన్నీ సక్రమమైనవేనా?    ఈ  ఆస్తుల పై వారికి పరిపూర్ణమైన హక్కు ఉందా?  ఆ ఆస్తులపై వారికి హక్కు ఉందా?  వాటిని  అమ్మి వారు డిపాజిటర్సుకు తిరిగి వారి సొమ్మును చెల్లించడానికి అవకాశం ఉందా?  మీకు హక్కు ఉంటే ఏ కంపెనీల  పేరు మీద ఉన్నాయి?  ఏ ఏ ఆస్తులు  ఏ ఏ పేర్ల మీద ఉన్నాయి?    వాటి విలువ ఎంత అన్నవి దయచేసి ప్రకటన చేసి డిపాజిటర్సు మనసులకు ఊరట కలిగించవలసిందిగా చెబుతున్నాను.

వాస్తవాలు చూస్తూ ఉంటే రోజు రోజుగా , సంవత్సరానికి  కోట్లాది  రూపాయలు మురిగి పోతున్న సందర్భాలు ఉన్నాయి.   ఇప్పుడు చూస్తే  మమ్మల్ని నమ్మండి అంటారు.   ముఖ్యంగా మీ వద్దకు తీసుకు రావలసిన  అంశం ఒకటి ఉంది.  ఉండవల్లి అరుణ్ కుమార్ గారు ఫైనాన్సు మినిష్టరు గారికి, సి.ఎమ్ గారికి కూడా ఈ విషయంలో కాపీలు పంపించారు.   సి.ఎమ్ గారు దానిని ఫార్వర్డ్ చేస్తే అక్కడ నుంచి ఆర్.బి.ఐ వాళ్లు ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.  అది  చూస్తే పేపర్లో వచ్చింది.  పేపర్లో వచ్చింది ఏమిటంటే ఆర్‌బిఐ వాళ్లు పిలిచి ఎక్స్‌ప్లనేషన్ అడిగారా అని అడిగితే , అడిగారని, ఇకపై వారు  డిపాజిట్సు సేకరించడం మానుకోమని  చెబుతూ వారిపై ఆంక్షలు విధించారని , ఏవైతే మెచ్యూర్డ్ అన్‌క్లైమ్డ్ డిపాజిట్సు  ఉన్నాయో  వాటిని ఆర్.బి.ఐ అకౌంటు లో పెట్టమన్నారని   చెప్పారు.   అంతేగాక మెచ్యూర్డ్ డిపాజిటర్సు అందరికీ కరెక్టు టైం లతో డిపాజిట్సు చెల్లించాలని కూ ఆంక్షలు పెట్టినట్లుగా వస్తే  వారు దాని మీద పేపర్లో , టి.వీ లో మళ్లీ ప్రకటించారు.  మా మీద ఆర్‌బిఐ  ఏమీ ఆంక్షలు  విధించలేదు ఇవన్నీ  మా అంతట మేము తీసుకున్న నిర్ణయాలని , ఆ విధంగా చేస్తున్నామంటూ మళ్లీ ప్రజలను తప్పు త్రోవ పట్టించేందుకు మరో ప్రయత్నం చేస్తున్నారు.   వారి ఆస్తులు ఎక్కడ ఉన్నాయి,  ఎంత ఉన్నాయి అవి చెప్పమంటే  మా మాటే హామీ, మా మాట నమ్మండి,  మమ్మల్ని నమ్మండి, నా మాటే వేదం హామీ ం అంటారు.  ముఖ్యంగా ఇప్పుడు ఒక పత్రం ...I will read it for the convenience of the House.

Sir, the Chief General Manager, in charge of RBI, Sri Amitab Varma... ఒక లెటర్ రాశారు.   The bank has called the representative of the unincorporated body for discussion on November 13th 2006 and they asked to substantiate the stand that they are not covered under Section-45(s) of the RBI Act.

Sir, clarification was sought by the bank authorities on the following points.

a) Detailed information with regard to protection of interests of the depositors pending submission of replies.

b) The unincorporated body was appraised not to accept fresh deposits nor renew the maturing deposits.

Sir, దురదృష్టం ఏమంటే ఈ రాసిన లెటర్ ఆర్‌బిఐగానీ, ఇప్పుడు ఫైనాన్సు మినిష్టరు గానీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచకుండా వారు జాగ్రత్తపడ్డారు. దీని వెనుక మతలబు ఏమిటో నాకు తెలియదు. అసలు ఆర్‌బిఐ యాక్టు నాకు వర్తించదు అన్నారు. In response, the unincorporated body vide letter November 20th, 2006.. again took the similar stand. ఈ రోజు కూడా వారు అదే మాట అంటున్నార. Sir, they are saying that Section-45(s) is not applicable to HUF, hence, it is not covered under that provision. It has continued to accept the deposits including renewals below Rs.1.00 lakh with effect from September 16th, 2006. In the best interest of the depositors, it has now decided to discontinue acceptance of deposits including renewals with immediate effect. i.e., from 20th November.

బయట ప్రజలకు చెప్పడానికి....this issue is...రు. 2,600 కోట్లుగా రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన విషయం . రెండున్నర లక్షల మంది డిపాజిటర్సు కుటుంబాల వారు ఆందోళనను దయచేసి మీరు గుర్తించాలని కోరితున్నాను. నేను ఎక్కడా విషయాన్ని రిపీట్ చేయడం లేదు. వాస్తవాలను మీ వద్ద పెడుతున్నాను. దయచేసి నాకు మీరు కొద్దిగా సమయం ఇవ్వాలని కోరుతున్నాను.
మ.2.50

Non Banking Financial Companies గురించి గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ నుంచి గతంలో రికమెండేషన్సుకు ఒక టాస్కుఫోర్సును వేశారు " Unauthorized deposit taking by unincorporated financial intermediaries should also be made cognizable offence. The State Governments should quickly enact legislation on the lines of Tamilnadu legislation. " దయచేసి దీనిలో ఉన్న యాక్ట్ పూర్తిగా స్టేట్ గవర్నమెంటు చేతుల్లో వుందా? Another argument put forward by Mr. Ramoji Rao is మా ఖాతాదారుల్లో ఎటువంటి ఆంధోళన కాని ఎటువంటి యాంగ్జైటీ కాని ఎటువంటి ఇన్‌సెక్యూరిటీ కాని ఏమి లేదు. కాబట్టి గవర్నమెంటు కాని లేకపోతే వేరే ఏజెన్సీ కాని ఏ రకంగా దీని మీద చర్య తీసుకుంటుంది . రామోజీరావే కాదు ప్రతిపక్షాలలో కొందరు నాయకులు కూడా దీని మీద మాట్లాడడం జరిగింది. మనం ఇప్పటికే గత నెల 6వ తేదీన కంప్లెయింట్ ఇస్తే, ఈరోజు డిసెంబరు, 22వతేది, అంటే ఒకటిన్నర నెల అయిపోయిన తరువాత కూడా ఈరోజు మనం చర్చించుకుంటున్నాము. అటలీస్ట్ నేను రాష్ట్రప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కారణం ఏమిటంటే, జరిగిన ఆలస్యం గమనించి వెంటనే చర్య తీసుకోకపోతే డిపాజిట్‌దార్లలను పరిరక్షించడం అన్నది చాలా తీవ్రమైన విషయంగా మారే పరిస్థితి గమనించి నిన్న అసలు వాస్తవ పరిస్థితిని స్టడీ చేసే నిమిత్తం Financial Advisor to the Government ని వేయడం జరిగింది. దీని మీద ఏమైనా ఇతరత్రా చర్యలు ఉంటే చేపట్టడానికి ఒక ఐ.పి.ఎస్ ఆఫీసర్ కృష్ణంరాజు గారిని ప్రభుత్వం నియమించడం అన్నది నిజంగా వారిని అభినందించాలి. దీనిని కూడా రాజకీయం చేస్తున్నారు. ఒక విషయం మీ దృష్టికి తీసుకురావాలని చెబుతున్నాను. ఈరోజు కూడా చాలా మంది రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ గారి పిచ్చి గాని, వారు ఏదో కలలు కంటూఉన్నారు. రామోజీరావు గారి టవరింగ్ పర్సనాలిటీని ఇతను ఏమి చేస్తాడని వారు అంటున్నారు. సారా ఉద్యమం లాగ ఇది కూడా నీరు కారిపోతుందని చెప్పి మాట్లాడుతున్నారు. అప్పట్లో సారా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది కూడా ఆ కంపెనీ ఛైర్మన్

గారే. తరువాత దానికి స్వస్తి వాక్యం పలికింది ఆ కంపెనీ ఛైర్మన్ గారే. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పూర్తి నమ్మకం ఉందని ఆ ఛైర్మన్‌గారు తలచుకుంటే సూర్యోదయాన్ని పడమర ఉదయింపచేస్తాడనీ. అందులో ఏ రకమైన అనుమానం లేదని. అయితే, నమ్మేవాడు మా ప్రతిపక్షనాయకుడు. ధర్మో రక్షతి రక్షిత: అంటే ఇందులో ధర్మం అంటే ఛైర్మన్ గారు, వారిని మనం ఆదుకుంటే వారు మనల్ని ఆదుకుంటాడు అన్నది మన చంద్రబాబునాయుడు గారి మనోగతం. అందుకని, దాని నిమిత్తం వారు పడని తాపత్రాయం లేదు. ఈరోజు కూడా ఈ చర్చ జరగకుండా, ఏదో ఒక రకంగా దీనిని చర్చకు రాకుండా చూడాలని చాలా తాపత్రాయపడ్డారాయన. ఈ మధ్య ఎఫ్.ఎం ఛానెల్స్ రేడియోలో చాలా కొత్త కొత్తవి వచ్చాయి. ఒక ఛానెల్‌లో యంగ్‌స్టర్స్ గేమ్ ఆడుతున్నారు. అది ఏమిటంటే, అడిగిన ప్రశ్నలకు అతను అవుననకూడదు, కాదనకూడదు, రిలవెంట్ ఆన్సర్ ఇవ్వనే ఇవ్వకూడదు ఇవి రూల్స్. ఈ రకంగా సక్సెస్ అయిన వారికి ప్రైజ్‌మనీ ఇస్తారు. అదే మా ఎం.పి అరుణ్‌కుమార్ గారి ప్రశ్నలకు మార్గదర్శి వారి నుండి సమాధానాలు ఇంచుమించుగా ఇదే తీరులో వచ్చాయి. అంటే, ఈయన అడిగింది నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం ఎలా సాగిస్తున్నారు అంటే అది మాకు వర్తించదు, నీవు డబ్బులు ఎలాగిస్తావంటే, మా డిపాజిట్‌దారులకు నా మీద చాలా గొప్ప నమ్మకం ఉందని అంటున్నారు. దీనికి భరోసా ఏమిటంటే, నా మాటే వేదం, నా మాటే భరోసా అంటారు. ఏ ఏ కంపెనీలలో పెట్టారు వాటి, వివరాలు ఇవ్వమంటే, మాకు వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదంటారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ గారు ఈ వివరాలు తీసుకొని ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్‌ని రైట్ టు ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ క్రింద దీని వివరాలు అడిగితే, ఆ యాక్ట్ ప్రకారం ఇన్‌కం ట్యాక్స్ వాళ్లు సంబంధిత వ్యక్తుల అనుమతులు ఉండాలని చెప్పి వారికి ఉత్తరం రాస్తే నా వివరాలు వారికి ఇవ్వడానికి వీలు లేదని చెప్పి అభ్యంతరం పెట్టారు. అంటే, అంత గోప్యంగా ఉంచుకోవలసిన అవసరం ఏమొచ్చిందో నాకు అర్థం కావడం లేదు. అదే కంపెనీ వేల కోట్ల రూపాయలు రేపొద్దున ఏ కంపెనీలైతే పెట్టారో ఆ కంపెనీలక్కైతే కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని చెబుతున్నారు. రేపొద్దున బకాయి పడితే ఆ కంపెనీ వాళ్లు చెల్లిస్తారా అని అడిగితే దానికి జవాబు ఉండదు. రేపొద్దున ఏ కంపెనీ బయటకి వెళ్లినా ఇప్పుడు కాగితం పుచ్చుకొని ఎవరి దగ్గరకి వెళ్లాలో తెలియని పరిస్థితి. ఈ కాగితం మీకు పంపిస్తున్నాను.

(ఈ సందర్భంగా కాగితం ప్యానెల్ స్పీకర్‌గారికి పంపించారు)

రామోజీరావు గారి దగ్గరకు వెళ్లడం అన్నది సామాన్య వ్యవహారం కాదు. ఆయనకు ఒక పెద్ద కోట లాంటి దాంట్లో .....

(ఈ సందర్భంగా రామోజిఫిల్మ్ సిటీ మ్యాప్ హౌస్‌లో ప్రదర్శించడం జరిగింది)

అధ్యక్షా, ఇది ఒక సెటిలైట్ ఉపగ్రహం ద్వారా తీసింది. రామోజిరావు గారి ఇంటికి దగ్గరగా వెళ్తే అది ఒక పెద్ద మెహల్‌లాగా ఉంటుంది. దాదాపు డెబ్బై కోట్ల రూపాయల పైచిలుకు వరకూ ఖర్చు పెట్టడం జరిగింది. దీంట్లో బంకర్స్ ఉంటున్నాయని అంటున్నారు. బులెట్ ప్రూఫ్ కాదు. ఇది రాకెట్ లాంచర్స్ ప్రూఫ్. హెలికాప్టర్స్ తిరగడానికి కూడా అవకాశం ఉంది. ప్రపంచ వింతలన్నీ అక్కడే ఉన్నాయి. డెబ్బై కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రామోజిరావు గారు పెద్ద భవంతిని కట్టుకున్నారు. ప్రతిఒక్కరూ ఆహా, ఓహో అంటారు. చాలా సంతోషం. నిజంగా ఎవరైనా పెద్దవారై, డబ్బు సంపాదించి, ఇటువంటివి కట్టుకుంటే ప్రతిఒక్కరూ చప్పట్లు కొట్టవలసిందే ! అయితే ప్రజల సొమ్ము డిపాజిట్‌గా తీసుకొని తన దగ్గర పెట్టుకొని ఆ కంపెనీ పద్నాలుగు వందలు, పదిహేను వందల కోట్ల రూపాయలు ప్రత్యేకించి ఫైనాన్షియల్ నష్టాలను చూపిస్తూ నేను డెబ్బై కోట్ల రూపాయిల భవంతిని కట్టుకున్నాను లేకపోతే నా కొడుకు పేరునో, కూతురు పేరునో ఫలానా చోట అయిదు వందల ఎకరాలు, ఇంకొక

చోట ఇంకొకటి స్టార్ట్ చేసాను అంటే ఎవరి నెత్తి మీద శఠగోపం పెట్టడానికి? ఈ కార్యక్రమాలు నడుస్తున్నాయి. దయచేసి ప్రతి ఒక్కరూ గమనించవలసిన అవసరం ఉంది. 25, 30 సంవత్సరాలు బట్టి ఈ రాష్ట్రంలో ప్రజానీకం పాపం స్వంతంగా ఆలోచించుకొనే అవసరం లేకుండా ఉంది. తెల్లవారు లేచేటప్పటికి పేపర్‌లో చూస్తుంటే ఈ అనన్య ప్రచారం కలిగిన, ఈ అగ్రగామి దినపత్రిక ప్రజల తరపున పవర్ అఫ్ అటార్నీ తీసుకుంటూ తానే పుచ్చేసుకొని ప్రజలకు ఇదే మంచిది, ఇదే చెడ్డది, ఇది చెయ్యాలి, ఇది చెయ్యకూడదు, దేనికి ఏ రకంగా స్పందించాలి, ఎవర్ని నెత్తిమీద పెట్టుకోవాలి, ఎవరి కడుపు కొట్టాలి, ఈ రకమైన వ్యవహారాలు కూడా వాళ్ల వాళ్ల స్వంతంగా మెదడకు పదును పెట్టుకోనక్కరలేకుండా వీరు ఇక్కడ నుండి పవర్ అఫ్ అటార్నీ పుచ్చుకున్నట్లుగా ప్రజలకు నిర్దేశిస్తున్నారు. ఇవన్నీకూడా స్పూన్ ఫీడింగ్‌లాగ చేసినట్లు చేసి ప్రజానీకానికి వెంటనే వారి బుర్రలో ఇది పెట్టాలి. ఇది నిజంగా మార్గదర్శి ఫైనాన్స్ సంస్థ, ఏ కాంగ్రెస్ వారో లేదా తెలుగుదేశాన్ని మినహాయించి మిగిలిన వారు ఎవరైనా పెట్టి ఉంటే, కొన్నిరోజులుగా ఈ రాష్ట్రాన్ని ఊపేస్తున్న ఈ వివాదం, రోజు అలవాటు పడిన ఒక పత్రిక కానీ చిన్న ఛానెల్ అయితే అసలు ఈ పాటికి ఎన్నో నివ్వెరపరిచే నిజాల్ని పాకం పట్టేవి.

మ.3.00

ఏ ఏడాదికి ఆ ఏడాది వందల కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోతుంటే ప్రజల కష్టార్జితానికి ఎవరు జవాబుదారీ అని తప్పనిసరిగా అడిగి ఉండేవారు. అధ్యక్షా, మీకు గుర్తు ఉండే ఉంటుంది. అవుటర్ రింగ్ రోడ్డులో వాస్తవంగా ఏమి జరిగిందో తెలియదుగాని ఈ పత్రికగాని, ఈ ఛానెల్‌గాని

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను తమరిద్వారా వసంత్‌కుమార్‌గారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఇంకా చాలా అంశాలమీద స్టేట్‌మెంట్ ఇవ్వాలి. త్వరగా ముగించమని తమరు ఇప్పటికే చెప్పారు. నేను కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి కన్‌క్లూడ్ చేయమనండి. మిగిలినవారికి కూడా స్పీకర్‌గారు అవకాశం ఇస్తారు లేకపోతే మిగిలిన అంశాలు చాలా ఉన్నాయి. So, let us proceed with the business.

శ్రీ వి. వసంతకుమార్: నేను తొందరగానే కన్‌క్లూడ్ చేస్తాను సర్. పరిస్థితి ఏమంటే రైట్ టు ఇన్ఫర్మేషన్ క్రింద ఇన్ఫర్మేషన్‌క్రింద సమాచారం అడగటానికి అరుణ్‌కుమార్‌గారితోపాటు నేను కూడా ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసుకు వెళ్లాను. పెద్దపెద్ద అధికారులు కూడా ఆ కాగితం పుచ్చుకోవటానికి ఏదో మలేరియా జ్వరం వచ్చినవారులాగా వణికిపోయారు. ఆయనది అంత పవర్‌ఫుల్ పర్సనాలిటీ. అవుటర్ రింగ్ రోడ్డులో ఏమి జరిగిందో నిర్ధారించటానికి సి.బి.ఐ. ఉన్నది. దానిపైన సి.బి.ఐ. ఎంక్వైరీ వేశారు. ఇదే ఇంకొక వ్యక్తి చేసి ఉంటే, "ఈ ఫైనాన్సెస్ సంస్థవారు అసలు పెద్దలా, కాకులా, కుక్కలా" అంటూ ఎంతెంత పెద్ద అక్షరాలతో ఫ్రంట్‌లైన్స్‌లో వచ్చేవి అధ్యక్షా.

ఛైర్మన్: కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వి. వసంతకుమార్: కన్‌క్లూడింగ్ రిమార్క్స్ చెబుతున్నాను సర్. అందరికీ శకునంచెప్పే బల్లి ఒకటి ఉందట సర్. అది వెళ్లి కుడితిలో పడిందట. నీతి నియమాలు, విజ్ఞానం ఇవన్నీ రోజూ ప్రబోధించే ఒక పత్రికా యజమాని, ఒక ఛానెల్ యజమాని, వారి మీడియాద్వారా మనకు చెబుతూ ఉండే ఆయన పరిస్థితి ఈరోజు ఆ శకునం చెప్పే బల్లిలాగా తయారైనది. దీంట్లో ఆర్.బి.ఐ. వారి ఫెయిల్యూర్ క్లియర్‌కట్‌గా కన్పిస్తోంది. 1990 సంవత్సరంలోనే ఈ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌పైన, పర్టిక్యులర్‌గా ఈ మార్గదర్శిపైన ఆర్.బి.ఐ.వారికి కంప్లైంట్ వచ్చిందని ఆర్.బి.ఐ. అధికారులద్వారా తెలిసింది. ఆనాడు చర్య తీసుకోలేదు. 2000 సంవత్సరంలో ఎన్.డి.ఎ. గవర్నమెంట్ అధికారంలో ఉండగా మన రాష్ట్రానికి సంబంధించిన కొంతమంది

వ్యక్తులు ఆర్.బి.ఐ.కు కంప్లైంట్ చేస్తే ఆ రోజు కూడా ఆర్.బి.ఐ. వారు డెలిబరేట్‌గా కళ్లుమూసుకుని వారికి తెలియదన్నట్లు, నిద్రపోతున్నట్లు నటించారు. ఈనాడైనా మరలా ఆర్.బి.ఐ. వారి దృష్టికి ఈ విషయం వచ్చిన వెంటనే దీనిపై వారు క్రిమినల్ కేసు ఫైల్ చేసి ఉండాలి. వారు చేయలేదు. మన రాష్ట్రప్రభుత్వానికి ఎ.పి. ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్, 1999 మనవద్ద ఉన్నది. ఇప్పుడైనా చర్య తీసుకోవలసి వస్తే రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలి తప్ప ఆర్.బి.ఐ.వల్ల కాదు. వారు ఛార్జ్‌షీట్ మినహా వేరే ఏమీ చేయరు. ఈ ఎంటైర్ ఎపిసోడ్‌లో సి.బి.ఐ. ఎంక్వైరీ వేయాలని లేదా జుడిషియల్ ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను. ఏవైతే ఆస్తులు రూ.10,000 కోట్లు మించి ఉన్నాయని అంటున్నారో ఆ ఆస్తులు ల్యాండ్ రిఫామ్స్ యాక్ట్, 1973 పరిధిలో ఉన్నాయా, లేదా అనేది పరిశీలించాలి. ఈ ఆస్తులు రూ.2,600 కోట్లకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకుంటాయి కాబట్టి, ఇతరత్రా వీటిని తరలించే అవకాశం ఉన్నది కాబట్టి వీటిమీద రాష్ట్రప్రభుత్వం తన చేతిలోకి అజమాయిషీ తీసుకుని డిపాజిట్‌దార్ల హక్కులకు రక్షణ కల్పించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇది లాస్ట్ డే. చాలా అంశాలు ఉన్నాయి. మాకు చాలా ముఖ్యమైన విద్యార్థులకు సంబంధించిన ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమంటే లేదు ఇది చాలా ఇంపార్టెంట్ అన్నారు, అర్ధగంటలో ముగిస్తామన్నారు. నా పాయింట్ ఏమంటే పసలేని ప్రసంగానికి అసెంబ్లీని వేదికగా ఉపయోగించారనేదే నా బాధ. ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారు చాలా సందర్భాలలో టి.వి.లలో మాట్లాడుతుంటే నేను విన్నాను.

ఛైర్మన్: ఆయనేమి మాట్లాడితే మీకెందుకు? మీరు మాట్లాడండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, నేను చెబుతున్నదేమంటే మార్గదర్శి ఫైనాన్షియర్స్‌గురించి గత కొద్ది కాలంగా చాలామంది బయట మాట్లాడుతున్నారు. ఒక పార్లమెంటరీ సభ్యుడు చాలా సందర్భాలలో మాట్లాడారు. నేను చెప్పదలచుకున్నది ఏమంటే మిత్రుడు అరుణ్‌కుమార్‌గారు చెప్పిన పద్ధతిలోనైనా మీరు చెప్పలేకపోయారు. సూటిగా లేదు.

ఛైర్మన్: మీరేమి చెప్పాలో చెప్పండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఎవరైనా మాట్లాడవచ్చు. ఏదైనా స్టేట్‌మెంట్ హౌస్‌లో ఉంటే ఆ స్టేట్‌మెంట్‌పైన ఆధారపడి మాట్లాడతాను. వసంతకుమార్‌గారివద్ద చాలా వివరాలు ఉన్నాయి. నావద్ద రోశయ్యగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మాత్రమే ఉంది. ఈ స్టేట్7మెంట్‌లో ఏమీలేదు. స్టేట్‌మెంట్ ఏమి చెబుతున్నదంటే ఆర్.బి.ఐ. చట్టం ఏముంది, ఆర్.బి.ఐ. చట్టంలోని సవరణ ఏముంది, ఆ సవరణలో హిందూ అవిభాజ్య కుటుంబానికి డిపాజిట్లు సేకరించే అధికారం లేదని వారు చెప్పదలచుకున్నారు. రెండవ విషయం ఏమి చెబుతున్నారంటే ఒకవేళ ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే 45(ఎస్), 45(టి), 58(ఇ), ఇది ఆర్.బి.ఐ. యాక్ట్. ఈ ఆర్.బి.ఐ. యాక్ట్‌లో ఉండే ఈ చట్టంక్రింద ప్రాసిక్యూషన్ ప్రారంభించటానికి ఆర్.బి.ఐ., రాష్ట్రప్రభుత్వం స్వతంత్రంగానో, సమానంగానో అధికారాలు కలిగి ఉంటాయని చెబుతున్నారు. నేను అడగదలచుకున్నది ఏమంటే ప్రజలు మిమ్మల్ని ఇక్కడకు పంపించింది, అధికారం మీ చేతికి అప్పచెప్పింది అధికారాన్ని ఉపయోగించమనే. మీరు పరిపాలన చేయమనే మీకు అధికారం అప్పచెప్పారు. మీరు పరిపాలన చేయలేక, మీరు అధికారాన్ని ఉపయోగించలేక, ఉండే చట్టాలలో ఎటువంటి చట్టాలు తీసుకోవాలో తీసుకోకుండా ఈరోజు ఈ హౌస్ సమయాన్ని మీరు ఎందుకు వేస్ట్ చేస్తున్నారు? స్టేట్‌మెంట్ లాస్ట్‌లో కన్‌క్లూజన్‌లో కూడా ఏమి చెప్పారంటే, "ఈ

పరిస్థితుల్లో ఉన్న తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది" అని చెప్పారు. ఎంతకాలం పరిశీలిస్తారో తెలియదు. "డిపాజిటర్ల ప్రయోజనాన్ని పరిరక్షించటం కోసం సముచిత చర్యలు తీసుకోవాలని యోచిస్తోంది" అని అన్నారు. నిన్న ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ రెండు ఇస్యూ చేసినట్లు పేపర్లలో చూశాము. ఒకటేమో రంగాచారి కమిషన్‌ను వేశారని, రెండవదేమో డి.ఐ.జి.ని ఎవరినో ఇన్‌ఛార్జ్‌గాపెట్టి ప్రయోజనాలు కాపాడటానికి చూస్తున్నారని పేపర్లలో వచ్చింది. అంటే ఒకవైపు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ఇస్యూ చేశారు, మాకు అభ్యంతరం లేదు. గవర్నమెంట్ మెషినరీ మొత్తం మీ చేతుల్లో పెట్టుకుని దానియొక్క మంచిచెడులను చూడటానికి బదులు ఇది అత్యంత ప్రజా ప్రాముఖ్యం కలిగిన విషయమని అన్ని విషయాలను ప్రక్కనపెట్టి ఈ హౌస్‌లో ప్రస్తావించటం న్యాయం కాదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం.

ఛైర్మన్: రఘువీరారెడ్డిగారు, మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఒక్క నిమిషం సార్.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, స్పీకర్‌గారి ఆదేశాలను కూడా లెక్క చేయకపోతే ఎట్లా? మంత్రులు ఈవిధంగా ప్రవర్తిస్తే ఎట్లా? డిసిప్లిన్ లేకుండాపోతోంది.
మ.3.10

అధ్యక్షా, ఆర్‌బిఐ యాక్ట్ ఒకటి ఉంది. నేను గౌరవ ఆర్థిక మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ ఆర్‌బిఐ యాక్ట్ క్రింద చర్య తీసుకునే అధికారం మీకుందా? ఆర్‌బిఐ యాక్ట్ అంటే దేశంలో ఉండేటటువంటి ఆర్థిక వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది. ఆర్‌బిఐ చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా తప్పే. దానిలో రెండో మాటకి వీలు లేదు. ఆర్‌బిఐ చట్టాన్ని ఉల్లంఘించినట్లు మీ దృష్టికి వస్తే తక్షణం మనం చేయవలసిన పని ఏమిటిసార్? రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రప్రభుత్వానికి మా రాష్ట్రంలో ఆర్‌బిఐ చట్టానికి సంబంధించి ఈ విధమైన ఉల్లంఘన జరిగింది కాబట్టి చర్య తీసుకోమని చెప్పాలి. ఆ రకంగా చెప్పటానికి మిమ్మల్ని ఎవరు అడ్డుపెడుతున్నారు? ఆ రకంగా చర్య తీసుకోమని మీరు అడగండి. కేంద్ర ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో కేంద్ర ప్రభుత్వం ఇష్టం. కాని కేంద్ర ప్రభుత్వం అది మా పరిధిలో లేదు మేమేమీ చేయలేమనే పద్ధతిలో చెబుతున్న విషయాలు పత్రికలలో వస్తున్నాయి. వాస్తవాలు నాకు తెలియదు మీరే చెప్పాలి. మీరు ఇచ్చిన నోట్‌లో చెప్పిన ప్రకారం రాష్ట్రంలో 1999లో తెచ్చిన ఒక చట్టం ఉంది. ఆ 1999 చట్టం కూడా మీరు చేసింది కాదు. ఆరోజుల్లో అప్పుడున్న గవర్నమెంట్ చేసిన చట్టం ఒకటి ఉందని చెబుతున్నారు. ఆ చట్టం క్రింద నిజంగా మీకు అధికారం ఉంటే ఎందుకు ఆగుతున్నారు? డిపాజిటర్ల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల సంరక్షణ చట్టాన్ని చేసింది. డిఫాల్టు అయినా లేదా వడ్డీ చెల్లింపు, డిపాజిట్ల తిరిగి చెల్లింపులో డిఫాల్టు కాబోతున్న ఆర్థిక సంస్థల ఆస్తులపై నియంత్రణ కలిగివుండటానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ చట్టం అధికారం కల్పిస్తుంది. ఇప్పుడు ఆల్‌రెడీ ఒక చట్టం ఉందంటున్నారు. ఈ చట్టం మీ పరిధిలో ఉండే చట్టం. నిజంగా ఈ చట్టం లో అటువంటి అధికారం మీకుంటే చర్య తీసుకోవటానికి ఎవరు వద్దన్నారో నాకు అర్థం కావటం లేదు. ఈ సభలో ఏదైనా మరొక కొత్త చట్టం తీసుకురాబోతున్నారా, లేదంటే ప్రస్తుతం ఉండే చట్టంలో ఎలాంటి నేరాలు

జరిగాయో అలాంటి నేరాలు అరికట్టటానికి మాకున్న చట్టం సరిపోదు కాబట్టి మేము కొత్త చట్టం తీసుకొస్తున్నామంటే, అలాంటి చట్టం మీరు తీసుకురావటానికి మేము అడ్డుకుంటే, అలాంటి చట్టం మేము వద్దంటే, ఒకవేళ మేము దానిని వ్యతిరేకిస్తే దానికి అర్థం ఉంది. మీరు అలాంటి చట్టం చేయండి. అలాంటి నేరస్తులను కఠినంగా శిక్షించండి. అలాంటి వారిపై చర్య తీసుకోవద్దని ఎవరు చెప్పారు? కాని ఇక్కడ సమస్య ఏమిటంటే ....... మిత్రులు వసంతకుమార్ గారు చక్కగా మాట్లాడతారు. కాని ఆయన ఉపన్యాసం విన్నతరువాత నాకు అనిపించిందేమంటే ..... ఏదో ఒక దినపత్రిక పదే పదే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రభుత్వం మీద జనాల్ని రెచ్చగొడుతూఅవాస్తవాల్ని రాస్తూ ఉంది కాబట్టి వాళ్లకి కీలెరిగి వాత పెట్టాలనే ప్రయత్నం మేము చేస్తున్నామనే మాట ఆయన ఉపన్యాసంలో చెప్పారు. అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ గురించి ప్రస్తావించారు. ఔటర్ రింగ్ రోడ్ మీద అట్లా వార్తలు రాస్తారా అంటూ మాట్లాడారు. మీరు ఏదైతే చేయకూడదో ఆ పనేచేస్తున్నారని నేను చెబుతున్నాను. రామోజీ రావు గారు ఆఫ్టాల్ ఒక వ్యక్తి. మహా అయితే ఒక హిందూ అవిభాజ్య కుటుంబానికి చెందిన కర్త. ఒక హిందూ అవిభాజ్య కుటుంబం గురించి లేదా ఒక వ్యక్తిని గురించి ఈ సభలో చర్చించవలసిన అవసరం లేదు. వ్యక్తులు సమాజం కంటే ముఖ్యం కాదు. వ్యవస్థ కంటేముఖ్యం కాదు. ఎంత పెద్ద వ్యక్తి అయినా సమాజానికి లోబడి ఉండాలి. అతను అనేక వ్యాపారాలు లేదా ఆ కుటుంబం అనేక వ్యాపారాలు కలిగివుంటున్నా చట్టాన్ని ఒకవేళ ఉల్లఘిస్తుంటే అతని మీద చర్య తీసుకోవచ్చు. అయితే ఆ కుటుంబం లేదా ఆ వ్యక్తి ఒక పత్రికా యజమాని మాత్రమేకాక ఆ పత్రిక పదే పదే మాకు వ్యతిరేకంగా రాస్తున్నది. కాబట్టి పగ సాధింపుతో మేము చర్య తీసుకుంటామనేది ప్రభుత్వానికి మంచిది కాదు.

(అంతరాయం )

చర్య తీసుకోమనే మేము డిమాండ్ చేస్తున్నాము. ఇది ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి సిఎల్పికి మధ్య అగాథమేదో ఉన్నట్లుంది. ప్రభుత్వానికి సిఎల్పికి మధ్య అగాథమేదో ఉన్నందు వల్ల ప్రభుత్వం చర్య తీసుకునే విషయంలో అనుమానమెదో వచ్చి సిఎల్పి ఒత్తిడి చేస్తున్నదేమో నాకు తెలియదు. నిజంగా ప్రభుత్వం చర్య తీసుకుంటే ఎవరు వద్దన్నారని అడుగుతున్నాను. ఈ హౌస్‌లోచర్చించటానికి ఇది అంత పెద్ద ప్రజా ప్రాముఖ్యత ఉన్న అంశమా? ఇప్పుడు అనేక సంస్థలు ఈ రాష్ట్రంలో డిపాజిటర్లకు అన్యాయం చేశాయి.

(అంతరాయం )

అయ్యా, మా నాయకులు చెప్పిందే నేను చెబుతున్నాను తప్ప వేరేమీ కాదు.

చైర్మన్ః గఫూర్‌గారూ, వినండి..... దీనిపై మీ సంతకం కూడా ఉంది.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః నిజమే సార్..... ఏప్పుడైతే ఒకరు నోటీసు ఇచ్చారో వాళ్లిచ్చిన తరువాత మేము కూడా ఇచ్చాము. అందుకే మేం చర్య తీసుకోమని డిమాండ్ చేస్తున్నాము. గవర్నమెంట్ ఇచ్చిన నోట్‌లో చర్య గురించిన సమాచారం లేదు.

(అంతరాయం )

కొంచెం వినండిసార్..... ఇప్పుడు మీరిచ్చిన నోట్‌లో ఫలానాచర్య తీసుకున్నామన్న స్పష్టత లేదు. కేవలం పరిశీలిస్తున్నామనే ఉంది.

(అంతరాయం )

అవునండీ వసంత కుమార్ గారూ, ఇప్పుడు మీరు ఏదైనా చర్య తీసుకోబోతుంటే ఎవరైనా వద్దంటున్నారా? ఇప్పుడు మేం చెప్పేదేమంటే రాష్ట్రంలో చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్ ప్రుడెన్షియల్ బ్యాంక్ డిపాజిటర్లు వీధుల్లో పడ్డారు. ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులున్నాయి. ప్రభుత్వం ముందు, ఆఫీసుల ముందు బోరున ఏడుస్తున్నారు. అందుకోసం మేము చెప్పేదేమంటే.....

(అంతరాయం )

ఏమిటి సార్ ఇది? వారు మాట్లాడుతున్నప్పుడు మేము శ్రద్ధగా విన్నాము. మేము మాట్లాడుతున్నప్పుడు వినాలి కదా? వాదనలో పస లేనప్పుడే ఇట్లాంటివి వచ్చేది.... మేమేమి చెబుతున్నాము..... ఇప్పుడున్న ఆర్థిక చట్టాల ప్రకారం చట్టాల ఉల్లంఘన జరిగితే మీరు చర్య తీసుకోండి. మాకెవరికీ అభ్యంతరం లేదు. మీరు చట్టపరంగానే చేయండి. పదే పదే ఒక పత్రిక ఇట్లా రాసింది..... ఒక పత్రిక మాకు వ్యతిరేకంగా ఉంది.... అనేటటువంటిది మీకు శోభించదు. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఇదే హౌస్‌లో చెప్పారు. నాకు కక్ష అనేది ఏ మాత్రం అలవాటు లేదు. ఆయన మాటల్లో చెప్పాలంటే మా ఇంటా వంటా లేదని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. దానిని ఈ ప్రభుత్వానికి మీరు ఎందుకు ఆపాదిస్తున్నారు? ఎందుకు చెడ్డపేరు తీసుకొస్తున్నారు? ఈ సభలో కాంగ్రెస్ నాయకులు ఒక దిన పత్రిక గురించి ఇంత చర్చ తీసుకురావటం అనవసరం. ఇది ఒక దినపత్రిక. మేము పత్రికా స్వేచ్ఛను నమ్మేవాళ్లం. పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడేవాళ్లం. ఇదే పత్రిక మాకు పబ్లిసిటీ ఇవ్వదు. కాని ఇదే పత్రిక గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన సందర్భంలో నడిచి నడిచి ఆయన కాళ్లకు బొబ్బలెక్కిన సంగతి గురించి ఫోటోలు కూడా వేశారు. కాబట్టి ఆ పత్రికకు సంబంధించినంత వరకు రాష్ట్రంలో లార్జెస్ట్ సర్క్యులేటెడ్ పేపర్ కాబట్టి పత్రికా స్వేచ్ఛ మీద దాడిని మేము ..... పరోక్షంగా చెప్పాలంటే ...... దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. పత్రికా స్వేచ్ఛను ప్రస్తావించకుండా మార్గదర్శి ఫైనాన్సియర్స్, మార్గదర్శి చిట్స్ ఇంకా ఏ సంస్థ అయినా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే, మీ దగ్గర ఆధారాలుంటే చట్టపరంగా చర్య తీసుకొనటానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదన మా పార్టీ తరపున మేము సభా ముఖంగా చెప్పదలచుకున్నాను.

(అంతరాయం )

మీరు ఏ చర్య తీసుకున్నా మా సపోర్ట్ ఎందుకండీ? పదేపదే రోజూ టీవీలలో చెపుతున్నారు కాని ఏమి చర్య తీసుకున్నారు? ఏచర్యా తీసుకోవటం చేతకాకుంటే మా సపోర్ట్ మీకు ఎందుకో నాకు అర్థం కావటం లేదు. అంటే మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చెయ్యదలచుకున్నారా? If it is an acting Government, వెంటనే చర్య తీసుకోవాలి. 12 లక్షల మంది డిపాజిటర్లు అన్నారు. ఆ మాట ఈ నోట్‌లో ఎక్కడా లేదు. ఆ విషయం తెలుసుకునే మెకానిజం కూడా మీకు లేదా? రెండు లక్షల మంది డిపాజిటర్లు నష్టపోతున్నారని చెబుతున్నారు. నష్టపోతున్న డిపాజిటర్స్ ఎంతమంది మీకు కంప్లెయింట్ చేశారు? నేను స్వయంగా టీవీలలో చూశాను.

శ్రీ కె.రోశయ్యః గఫూర్ గారూ, మీరు దయచేసి కోపగించబాకండి. మీకు అధికారాలు ఉన్నప్పటికీ మీరు ఎందుకు చర్య తీసుకోలేదు? మీరు ఏమి చేస్తున్నారు అంటున్నారు. అన్నింటికీ జవాబు చెబుతాను. ఒకటి .... శాసన సభలో ప్రశ్న రూపంలో కాని 304 రూపంలో కాని లేదా మరొక మోషన్ ద్వారా కాని ఏదైనా సమస్య గురించి చర్చకు తీసుకువచ్చినప్పుడు ప్రభుత్వం దానికి సరియైన సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంటుందా ఉండదా? అదే చేస్తున్నాము. అసలు చర్చ ఎందుకు పెడతారు? అసలు నా పాయింట్ వినండి.

మీరేమన్నారంటే ఈ విషయంపై సభా సమయాన్ని ఎందుకు వృథా చేస్తున్నారు? దీనిని ఇక్కడ చర్చించటమేమిటని? దీనికి అవసరమేమిటని? మీరు చర్య తీసుకోవద్దని ఎవరన్నారని ఎన్నో చెప్పారు.
మ.3.20

ఇక్కడ సమస్యలను ప్రస్తావించడమన్నది సభ్యుల ఆలోచనలను బట్టి, వారి కోరిక మేరకు సభాపతి అనుమతితో చర్చిస్తాం . ఇక్కడ ఒకటి గుర్తుపెట్టుకోవాలి. మీరు ఎలాగ సభ్యులో, కిషన్‌రెడ్డిగారు ఎలాగ సభ్యులో, వసంతకుమార్‌గారు కూడా అలాగే సభ్యులు . అలాగే మరికొంతమంది సభ్యులు . సభ్యులందరికీ సమానమైన హక్కులుంటాయని మీరు మీరు పదేపదే చెబుతుంటారు గనుక కొంత మంది సభ్యులు ఈ సమస్యను ఇక్కడ ప్రస్తావించడానికి నోటీసు ఇచ్చారు . ఆ నోటీసును ఆమోదించి ఎజెండాలో పెట్టారు. గవర్నమెంటు దానికి తగిన సమాధానం ఇవ్వాలి. పవర్స్ ఉన్నాయా? అని మీరు అడిగారు. రిప్లై చెప్పేటపుడు చాలా స్పష్టంగా రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా యాక్ట్‌లో ఉన్న ప్రొవిజన్స్ కూడా చదివి ఏ రకంగా రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలున్నాయో వివరించడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నేను చెప్పేదేమంటే, మేము కూడా 304 క్రింద నోటీసు ఇచ్చాం . అధ్యక్షా, మీరు ఒక మాట అన్నారు, దాన్ని మన రోశయ్యగారు క్యాచ్ చేసినట్లు లేరు. గఫూర్‌గారు, మేమంతా మా పార్టీ తరపున నోటీసులో సంతకాలు పెట్టాం . ఆనోటీసు హౌస్ ముందుకు వచ్చిన తర్వాత అది హౌస్ ప్రాపర్టీ . నా కంటెన్షన్ ఏమంటే దీన్ని చర్చించకూడదని, చర్చించడం తప్పని కాదు. ఇది ఏదో ఒక వ్యక్తి మీద కక్ష సాధింపుతో చేస్తున్నట్లుగా కనబడుతోంది . సార్, రాజు దైవాంశ సంభూతుడు . ఎప్పుడూ కూడా ఏ రకంగా అతను తప్పు చేయకూడదని రాజనీతి శాస్త్రం చెబుతోంది. మీరు నాకన్నా చాలా సీనియర్లు, రాజకీయాలు మీకు బాగా తెలుసు . రాజరికం పోయిన తర్వాత ప్రజాస్వామ్య క్రమంలో ముఖ్యమంత్రి, గవర్నరు రాజ్యానికి సంబంధించి పెద్ద వారు. మీ వైపు నుంచి కక్ష సాధింపు అన్నట్లు కనబడడం రాజనీతికి విరుద్ధం . తప్పు చేసిన ప్రతి వాణ్ణి శిక్షించాలి. ఈ అంశానికి సంబంధించి నోటీసు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కాదు మేము కూడా ఇచ్చాం . మార్గదర్శి గాని ఏదైనా గానీ తప్పు చేసినపుడు వదలేయవలసిన అవసరం లేదన్నది మా అభిప్రాయం, ఇది సిపిఐఎం పార్టీ స్టాండ్ సార్.

శ్రీ ఎం .ఏ . గఫూర్ ః అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన నోటు మీద మాత్రమే చెప్పాను, వేరే కాదు. ఆ నోటు మొత్తంలో ఒకే ఒక యాక్ట్ – 1999 యాక్ట్ గురించి మాత్రమే చెప్పారు. మిగతా అన్నీ కూడా ఆర్‌బిఐ యాక్ట్‌ల గురించి చెప్పారు. ఏ యాక్ట్ అయినా సరే, మాకు తెలియని యాక్ట్‌లు కూడా ఉండవచ్చు . గవర్నమెంటులో మీరున్నారు కాబట్టి ఏ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలో మీ ఇష్టం . ఇప్పుడు డిపాజిటర్స్ యొక్క ప్రయోజనాలు కాపాడాలి. డిపాజిటర్స్ యొక్క ప్రయోజనాలు కాపాడాలనే దాంట్లో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. ఎలాంటి చర్యలు తీసుకుంటారో తీసుకోండి. అదే సమయంలో మేము ఒకటికి పదిసార్లు చెప్పేదేమంటే, పత్రికా స్వేచ్ఛను మన రాష్ట్ర ప్రభుత్వం హరిస్తోందనే చెడ్డ పేరు రాకుండా చూసుకోవలసిన బాధ్యత మన మీద ఉంది.

శ్రీ కె. రోశయ్య ః గఫూర్‌గారూ, మీకు పెద్దలు నర్సింహయ్య గారికి నా అప్పీలు ఏమంటే , దయచేసి ఒక దినపత్రిక గానీ, దినపత్రికలలో వ్రాస్తున్న వార్తల గురించి గానీ మనం ఇక్కడ చర్చించే ప్రయత్నం చేయవద్దు . అటుగానీ, ఇటుగానీ ఎవరైనా సరే . మీరేమంటున్నారు, కక్ష సాధింపుగా కనపడకూడదని చాలా నైస్‌గా

చెప్పారు. ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపు ధోరణి లేదని చీఫ్ మినిస్టర్‌గారు అనేకసార్లు చెప్పారు. ఆయన ఇంకొకటి కూడా అన్నారు, నాకు ఆ కోపమనే నరం తెగిపోయిందన్నారు. Let us be very clear. మీకు కూడా మనవి చేస్తున్నాను. ఒక పత్రిక అంటున్నారు, ఒక పత్రిక ఏమిటి? అనేక పత్రికలలో వారివారి భావాలను, వారికి అందుతున్న సమాచారాన్ని రోజూ వ్రాస్తున్నాయి. అందువల్ల ఒక పత్రిక మీదే ప్రత్యేకంగా కోపమో తాపమో పెట్టుకోవడం కాదు. ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించాలి. పత్రికలు తమకున్నటువంటి స్వేచ్ఛను పరిమితులకు లోబడి, పరిమితులు దాటకుండా సక్రమంగా వినియోగించుకుంటే అందరమూ కూడా హర్షించే వాళ్లమే . మీరు చదువుతారో లేదో నాకు తెలియదు గానీ నేను ప్రతి నిత్యమూ ' ఈనాడు ' చదువుతాను. అలాగే చాలా మంది చదువుతారు. ఒక్క ఈనాడు మాత్రమే ఆవిధంగా వ్రాస్తుంటే, మిగతా వాళ్లేమైనా మాకు భాజాభజంత్రీలు వాయిస్తుంటే మీరు అనుకున్నటువంటి భావనకు గాని, నర్సింహయ్య గారు అనుకున్నటువంటి భావనకు గానీ ఆస్కారం ఉంటుంది. అలా కాదు . ఏ పత్రికకుండే స్వేచ్ఛ గానీ, ధోరణే గానీ ఆ పత్రికకు ఉంటుంది. పత్రికలలో చేయి తిరిగిన రచయితలు కూడా ఏమి చెప్పారంటే, వార్తలు వేరు, అభిప్రాయాలు వేరని , న్యూస్ వేరు వ్యూస్ వేరని చెప్పారు. అది మీకు, నాకు అందరికీ తెలుసు . ఎవరి వ్యూస్ వారికున్నా ఎవరికీ అభ్యంతరం లేదు, మాతో ఏకీభవించనక్కర్లేదు, డిఫర్ కావచ్చు . కాని న్యూస్‌కు సంబంధించినంత వరకు సహేతుకంగా ఉండాలన్నది మా అందరి కోరిక . మాకు కక్ష సాధింపు అనే ప్రశ్నే లేదు.

శ్రీ ఎం .ఏ . గఫూర్ : మంచిది సార్ . ఇక్కడ రెండు లక్షల మంది డిపాజిటర్స్ ఉన్నారు. మిగతా మూతపడిన బ్యాంకుల్లో కూడా వేలాది మంది డిపాజిటర్స్ గగ్గోలు పెడుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. బయట ఏడుస్తూ అయ్యా, మేము మునిగిపోతున్నామని చెబుతున్న ఈ బ్యాంకు డిపాజిటర్ల ప్రయో జనాల పరిరక్షణ కోసం మీరేమి చర్యలు తీసుకున్నారు? ఎందుకంటే ఈ చర్యలకు సంబంధించి అనేక ఆరోప ణలున్నాయి. నేను వివాదాల్లోకి వెళ్లదలుచుకోలేదు. వాసవి బ్యాంకు అన్నపుడు కొంతమంది పేర్లు వచ్చాయి, ప్రుడెన్షియల్ బ్యాంకు అన్నపుడు కొంతమంది పేర్లు వచ్చాయి. అందుకే మనం పక్షపాత ధోరణితో ఉండకూడ దనే విషయాన్ని ప్రభుత్వం దయచేసి ఆలోచించాలి. ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన నోటులో ఏమీ లేదు గాని ఒక సోదరుడు మాట్లాడారు కాబట్టి నేను ఈ వార్తా పత్రిక విషయాన్ని ప్రస్తావించాను. చివరగా అడగదలుచు కుందేమంటే, గవర్నమెంటుకు ఎంతమంది డిపాజిటర్స్ ఫిర్యాదు చేశారు? లేక మీరే దీన్ని సుమోటోగా తీసు కున్నారా? సుమోటోగా తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? లేదు, డిపాజిటర్స్ ఫిర్యాదు చేస్తే , ఆ డిపాజి టర్స్ తరపున తప్పకుండా మనం యాక్ట్ చేయాలి. కక్ష సాధింపు చర్య ఉందా లేదా అని చెప్పడానికి ఇది తెలియ వలసిన అవసరం వుంది. మార్గదర్శి ఫైనాన్షియర్స్ గాని, మార్గదర్శి చిట్‌ఫండ్స్ గాని లేదా ఇంకొక సంస్థ గాని, వీళ్లదే గాకుండా ఇంకొక కుటుంబానికి సంబంధించిన సంస్థ గాని, రాష్ట్ర ప్రజానీకానికి, డిపాజిటర్స్‌కు నష్టం వస్తుంటే వాటి మీద చర్యలు తీసుకోవడానికి ఏఏ చట్టాలున్నాయో, అన్ని చట్టాలను ఉపయోగిస్తూ మీరు చర్య తీసుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఈ మధ్యలో ఈ అసెంబ్లీలో ఒక బిల్లు పాస్ చేశాం . ఇది కూడా రెఫరెన్స్‌లోకి వస్తుంది. ప్రజల్లో చర్చకు వస్తుంది. ఇప్పటి వరకున్న చట్టాలలో శిక్షించడానికి, ప్రాసిక్యూషన్‌కు ఏవైతే ప్రొవిజన్స్ వున్నాయో వాటిని తొలగించుకుంటూ, మన మీదకు వస్తుంది కాబట్టి మనమే ఇప్పుడు చట్టాన్ని సవరించి మన మీద ప్రాసిక్యూషన్ లేకుండా, ఇతరుల మీద మాత్రమే ఒంటికాలి మీద లేస్తే జనం హర్షించరు కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని మీరు చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి, డిపాజిటర్స్‌ను కాపా డడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య : గఫూర్‌గారూ, మీరు మాకు మంచి హితవు చెప్పారు, ప్రజల్లో ఒక దురభిప్రాయం కలగకుండా జాగ్రత్త పడండని . ఒక పత్రిక మీద కక్ష సాధింపుకు ప్రయత్నిస్తున్నారనే ఇంప్రెషన్ కలగకుండా చేసుకోమని అన్నారు. మీరు ఇచ్చిన సలహాకు ధన్యవాదాలు . తప్పకుండా ఆ ఇంప్రెషనే కాదు, అలాంటి వ్యవహారం చేయం . అదే సమయంలో మేము మీకు చేసే మనవి ఏమంటే – వీళ్లు(సిపిఐఎం)కూడా ఏదో ఒకరిని వెనకేసుకొస్తున్నారనే భావన కలగకుండా జాగ్రత్తపడమని చెబుతున్నాం .

మ.3.30

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు): అధ్యక్షా, మార్గదర్శి మీద చర్చ చేస్తున్నాము. మార్గదర్శి ఫైనాన్షియర్సుకు, మీడియాకు సంబంధం ఏమిటని సోదరులు గఫూర్‌గారు అన్నారు. మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఎమ్.డి., ఈనాడు, ఈటివి రామోజీరావుగారిది. ఇదంతా ఆఫ్‌ట్రాల్ ఎమ్.పి. తెచ్చిన తంట. ఆయన చెప్పనంత కాలం రామోజీరావుగారు చాలా పవర్‌ఫుల్ మనిషి అని నేను కూడా అనుకున్నాను. ఈ రాష్ట్రంలో ఆయన రు.2600కోట్లు డిపాజిట్లు కలెక్ట్ చేశారు. ఈ రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాన్ని తారుమారు చేయడంలో , తాను అనుకున్నది చేయడంలో రాష్ట్రానికి దొరికిన పత్రికాధిపతి, లక్ష్మీపుత్రుడు అని అనుకున్నాను. అరుణ్‌కుమార్‌గారు ఎవరో నాకు తెలియదు, ఎప్పుడూ ఎదురుపడలేదు, మాట్లాడుకోలేదు. నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు ఆంధ్రజ్యోతిలో మార్గదర్శి మీద నెత్తుటి మరకలు అని హెడ్డింగ్‌తో ఐటెమ్ వచ్చింది. ఆయన ఎందుకిలా చేస్తున్నారు? రామోజీరావుగారి లాంటి మహామనిషితో ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అయినా మార్చగల ఉక్కుమనిషితో ఈయన ఎందుకు ఇలా తలపడ్డారని డైరీలో నెంబర్ వెతుక్కుని అరుణ్‌కుమార్ గారికి ఫోన్ చేసి మాట్లాడాను. రామోజీరావుగారి గురించి ఎందుకు అలా మాట్లాడుతున్నారు? ఆయన మీకు తెలుసో, తెలియదో కాని , శాసనసభలో 1983 నుండి ఉన్నాను. ఎంతో ప్రజాభిమానంతో ప్రజల చేత ఎన్నుకోబడి ఒక పార్టీ పెట్టిన ఎన్‌టిఆర్‌గారిని దించి ఇంకొకరిని ముఖ్యమంత్రిని చేసినటువంటి చరిత్ర గలవారు రామోజీరావుగారు. ఆయన గురించి ఎందుకిలా చేస్తున్నారని అడిగాను. అరుణ్‌కుమార్‌గారు మాట్లాడుతూ తమరు మంచి ప్రశ్న వేశారని, రిజర్వ్ బ్యాంక్ యొక్క సెక్షన్ 45–ఎస్ రూల్సు అన్నీ పంపిస్తున్నాను. మీరు చదవండి. నా దగ్గర పొరపాటు ఉంటే బహిరంగంగా క్షమాపణ చెబుతాను. మీరు ఫీల్ అవుతున్నారేమో, మీరు ఫీల్ కావద్దని ఎక్స్‌ప్లెయిన్ చేస్తానని అన్నారు.

చిన్న ఉదాహరణ ఒకటి చెబుతాను. నేను ఈ–టివి2 చూస్తుంటాను. మీరు కూడా చూస్తారనుకుంటాను. ఈ–టివి2లో నేను సైతం అనే అడ్వర్టయిజ్‌మెంట్ ఒకటి వస్తుంది, దానిలో రు.5 వేలు, రు.10 వేలు ఆఫీసర్లుకాని ఎవరైనా కాని లంచం తీసుకుంటుంటే పట్టుకున్న వారు, ముఖానికి చొక్కాలు అడ్డు పెట్టుకొని, గోడలు దూకుతూ, పరిగెడుతూ ఉంటారు. ఈ ఇష్యూ వచ్చిన తరువాత నేను మా లాయరు చూసి నేను సైతం అనేదానికి ఫోన్ చేద్దామని అనుకున్నాము. మా లాయరుగారు రమణ వారితో ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. స్పీకర్ ఫోన్ ఆన్ చేసి, రికార్డు కూడా చేశాము. నేను ప్రముఖ లాయరును, నేను సైతంలో ఈ విధంగా వేస్తున్నారు కదా, ఇది ఎందుకు ఫోకస్ చేయడం లేదని అడిగారు. నీవు కాంగ్రెసు వాడివా అని అడిగారు ఆయన. కాంగ్రెసు వాడు అయితే అడగకూడదా అని మా లాయరుగారు అన్నారు. ఆయన బాస్టర్డ్ అని బూతు మాట తిట్టి ఫోన్ పెట్టేశాడు. అప్పుడు మాకు దీనిలో పెద్ద లోతైన విషయం ఉందని అర్థమైంది. వాళ్లు ప్రజలను చీల్చి చెండాడి, అవినీతిని, లంచగొండితనాన్ని, బ్యూరోక్రట్సును, పొలిటీషియన్సును ఎక్కడ పడితే అక్కడ ఏరివేసి చెండాడుతున్న సంస్థ అది. సామాన్య లాయరుకు వచ్చిన అనుమానాన్ని అడిగితే ఫోన్

పక్కన పెట్టి బూతుమాట తిట్టడం చూస్తే దీనిలో ఏదో పొరపాటు ఉందని, స్టడీ చేయాలని నేను ఆ రోజే అనుకున్నాను. ఎన్‌టిఆర్‌గారు పార్టీ పెట్టిన తరువాత ఆయనతో పన్నెండు సంవత్సరాలు పనిచేశాను. ఒకానొక టైమ్‌లో ఆయన కూడా బాధపడ్డారు. ఆయన సంవత్సరానికి లక్ష పక్కా గృహాలు ఇస్తానని అంటే ఒక మాంత్రికుడు ఫోన్ చేసి హామ్, భీమ్ ఫట్ అని ఒక లక్ష వచ్చాయని పేపర్‌లో వేశారు. పేపర్ చదువుతూ ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల కార్యక్రమాలు చేస్తుంటే మనలను ఈ విధంగా అపహాస్యం చేస్తుంది మీడియా అని అన్నారు. అప్పటి నుండి ఆయనకు వారికి తేడాలేమో. ఆ రోజు నుండి ఎన్‌టిఆర్‌గారు వెనకమాల పడడం బిగిన్ అయింది. ఎన్‌టిఆర్‌గారి వల్ల చిన్న పొరపాటు ఏమైనా జరిగిందేమో, ఆయనను దించి వేసి, ఆయనకు కావలసిన చంద్రబాబుగారిని తీసుకొచ్చి పెట్టారు రామోజీరావుగారు. ఆయన ఏ పని అయినా చేయగలడు. ఎటువంటి బలం ఉన్న రాజకీయ నాయకుడిని అయినా దించగలిగిన పత్రికాధిపతి ఆయన. టివి ఛానెల్సు ఓపెనింగ్‌లో చూశాను. ఈ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు గారిని, స్టేట్ మినిస్టరు దత్తాత్రేయ గారిని రామోజీరావుగారు టివి ఛానెల్స్ ఓపెన్ చేస్తూ పిలిచారు. మనం ఏదైనా శంకుస్థాపన లాంటి కార్యక్రమాలలో ముఖ్యులెవరైనా ఉంటే అందరినీ పిలిచి వారు డయాస్ మీదకు వచ్చిన తరువాత ఆ కార్యక్రమం చేస్తాము. కాని రామోజీరావుగారు మాత్రం చంద్రబాబుగారిని, దత్తాత్రేయగారిని ప్రేక్షకులుగా కూర్చోపెట్టి , రామోజీరావుగారు, ఆయన కొడుకు కలిసి టివి ఛానెల్సు ఓపెనింగ్ చేయడం జరిగింది. ఏదైనా చేయగల గొప్ప వ్యక్తి ఆయన. ఆఫ్‌ట్రాల్ ఒక ముఖ్యమంత్రిని ముందు కూర్చోపెట్టి ఛానెల్సు ఓపెన్ చేశారంటే, ఆయన ఉద్దేశంలో రోజు పొద్దున లేస్తూనే తనతో ఫోన్‌లో మాట్లాడే వాడు, నిత్యం తన పని చేయవలసిన వాడు రాజు, గురువుగారు, చంద్రబాబును నడిపించగల ఇమేజ్ ఆయనకు ఉందని నేను అనుకున్నాను. నా దృష్టిలో ఈ రాష్ట్రంలో ఇద్దరే ప్రజా నాయకులు. ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల యొక్క మనసులు తెలుసుకొని ప్రజల గుండెలలో నిలబడ్డ వ్యక్తి ఎన్‌టి రామారావుగారు అయితే రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రజల మనసులలో ఉండి ప్రజల బాధలు తెలుసుకొని ప్రతి ఇంటి తలుపు తట్టి వారి గుండెల్లో దాక్కున్న వ్యక్తిగా కాంగ్రెసు పార్టీలో ఉన్న ప్రజా నాయకులు రాజశేఖర్ రెడ్డిగారు. వారు కూడా ఏదో నామినేట్ పదవిలో నుండి పైకి ఎదిగితే ఈ రాష్ట్రాన్ని మలచుకోవచ్చని అభిప్రాయం చేతేమో నాకు అర్థం కాలేదు. రాజశేఖర్ రెడ్డి గారు కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వ్యక్తి. ఒక సంవత్సరం దాటిన తరువాత వ్రాస్తే ఫరవాలేదు.
మ.3.40

ఆయన ఎక్కిన ఆరు నెలకే ఈ బలమైన నాయకుడిని ఏ విధంగా దెబ్బకొట్టాలి, ఏ విధంగా అడ్డుపడాలి అని చూస్తున్నారు. ఎవరూ చెయ్యని పని ఆయన చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టిస్తున్నారు, అన్ని ఏరియాస్‌ను సమానంగా చూస్తు బడ్జెట్‌ను అలాట్ చేస్తున్నారు. ఇన్ని చేస్తుంటే, ఈ రాష్ట్రంలో ఎక్కడ పాతుకుపోతారోనని, ఈ రాష్ట్రంలో మళ్లీ ఇంకొక పార్టీ ఉండేదోమోనని, దొడ్డిదారినుండి వచ్చిన ముఖ్యమంత్రులు మళ్లీ బ్రతికి బట్టకట్టలేరోమోనని, ఇప్పటి నుండి ఇతని మీద కాన్సన్‌ట్రేట్ చెయ్యాలని చూస్తున్నారు. ఆ విధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడిని దూరం చెయ్యాలని ఆలోచనచేస్తున్నారు.

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే అంతరాయం)

Sir, I am not yielding. కిషన్ రెడ్డి గారు! మీరు కూడా తరువాత ఒక అరగంట మాట్లాడండి, నాకేమి అభ్యంతరం లేదు.

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే అంతరాయం)

ఛైర్మన్: ఏమిటి ?

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, నేను ఏమైనా పొరపాట్లు చేస్తే, పొరపాటుగా మాట్లాడితే నేను ....

(అంతరాయం)

అధ్యక్షా, ఎన్.టి.రామారావు గారు కూడా ఒక బలమైన నాయకుడు. ఆయన కూడా అభుతాకల్పనతో, మనస్తాపంతో మరణించడం జరిగింది. మార్గదర్శి ఫైనాన్సర్స్‌ది వచ్చింది. మా వసంతకుమార్ గారు లీగల్‌గా అన్ని విషయాలు చెప్పారు. లీగాల్టీలో ఆయనకున్నంత తెలివితేటలు నాకు లేవు కాని కొన్ని విషయాలు చెబుతాను, ఎందుకంటే నాకు కూడా పేపర్ చదివే అలవాటు ఉంది. కొమ్మినేని శ్రీనివాస్ గారు, రమణగారు ఆంధ్రజ్యోతి లో ఆర్టికల్స్ రాశారు. రమణ గారు రాస్తూ ఏమన్నారంటే, ఎక్కడో పొలాలలో తిరుగుతున్న చంద్రబాబు నాయుడు గారు చకచకా ఫ్యాంట్ పైకి తీసి, మీడియాను పిలిచి, అసలు ఈ ఎం.పి ఎవరు క్వశ్చన్ చెయ్యడానికి, ఈ ఎం.పికి ఏమి అధికారం ఉంది, అది ఆర్.బి.ఐ చూసుకుంటుంది, ఎవరైనా కంప్లెయింట్ చేశారా అని ఆయన ఇచ్చారంట. సార్, పెద్దలు వెంకయ్య నాయుడు గారు, రాఘవులు గారు అదే విధంగా లోకసత్తా జయప్రకాష్ నారాయణ్ గారు ఉన్నారు. చిన్న చిన్న విషయాలేమైనా రాజకీయాలలో జరిగితే మా ఫోటోలన్నీ వేసేస్తారు ఆయన. నన్ను ఒక్కడినే కాదు, ఎవరినైనా వేస్తారు. పూర్వాపరాలేమి ఆలోచించరు. లోక్‌సత్తా ఒక సంస్థ, ఆయన ఈ మధ్య ఒక పార్టీ కూడా పెట్టారు. ఆ విధంగా చేసినప్పుడు రమణ గారు ఒక క్వశ్చన్ వేశారు. అయ్యా, జయప్రకాశ్ గారు! మీరు కిరోసిన్ ఆయిల్ కల్తీ అంటారు, రాజకీయాలలో క్రిమినలైజేషన్ అంటారు, కిరోసిన్ ఆయిల్ కల్తీ విషయంలో ఒక విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఉంది, రాజకీయాలలో ఎలక్షన్ కమీషన్ ఉంది ..........

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: పేపర్ ఎడిటోరియల్‌లో వచ్చింది ఆయన చెబుతున్నారు. దేవినేని రాజశేఖర్ గారు చాలా సీనియర్ సభ్యులండీ. 1983 నుండి ఎం.ఎల్.ఏగా ఉన్నారు. కిషన్‌రెడ్డి గారు మీరు ఇప్పుడు ఫస్ట్ టైం ఎం.ఎల్.ఏ. ఆయన్ని మాట్లాడనివ్వండి.

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే తిరిగి అంతరాయం)

శ్రీ దేవినేని రాజశేఖర్: కిషన్‌రెడ్డి గారు! మీకు కావాలంటే నేను పంపిస్తాను.

ఛైర్మన్: కిషన్ రెడ్డి గారు! పేపర్‌లో వచ్చింది పబ్లిక్ డాక్యుమెంట్. పబ్లిక్ డాక్యుమెంట్‌ని ఎవరైనా ఇక్కడ చెప్పవచ్చు. దానిని అలవ్ చేస్తాము.

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే తిరిగి అంతరాయం)

శ్రీ దేవినేని రాజశేఖర్: కిషన్‌రెడ్డి గారు! మీరు ప్రతిదానికి ఎందుకు అడ్డుపడతారు? మీ వకాలతా ఏమిటి? మీరు తరువాత మాట్లాడండి, మీరు ఎందుకు సమర్థిస్తున్నారో చెప్పండి.

ఛైర్మన్: కిషన్ రెడ్డి గారు, నేను మీకు కూడా టైం ఇస్తాను, అప్పుడు మాట్లాడండి.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, నేను మొట్టమొదటిసారి ఆంధ్రజ్యోతి పేపర్‌లో చూశాను.

" తొలిసారిఆత్మరక్షణ వంచనలో రామోజిరావు''  - కొమ్మినేని శ్రీనివాస్,

"ఇదేనా మరో స్వతంత్ర్య సమరం " రమణ,  సేం డే.

సార్, ఇద్దరూ రాసిన ఆర్టికల్స్‌ని చదువుతున్నాను.  పేపర్స్‌లో వచ్చింది నేను చెబుతున్నాను.  ఆ విధంగా దాంట్లో క్లియర్‌గా ఇచ్చారు.  ఇంకొకటి కూడా రాశారు.  ఇందాక మా వసంత్‌కుమార్ గారు కూడా చెప్పారు.  అయ్యా, వారు  హడావుడిగా ప్రెస్‌మీట్స్ పెట్టారు. ఇది కొన్ని కోట్ల మంది ఆర్థిక సవస్య. రెండు వేల నాలుగు వందల కోట్లనుకుంట, ఆ రోజున వచ్చింది. ఆర్.బి.ఐ పర్మిషన్ లేనటువంటి సంస్థ, 2600 కోట్ల రూపాయలు రామోజిరావు గారు కలెక్ట్ చేశారు. డిపాజిటర్స్ ఆందోళనలో ఉంటే, మీకేమి ఫరవాలేదని చెబుతున్నారు.  చంద్రబాబు నాయుడు గారు, వెంకయ్య నాయుడు గారు వంద రూపాయల స్టాంప్ మీద సంతకం పెట్టి,  జయప్రకాష్ గారి విట్‌నెస్‌తో రామోజిరావు గారు ఆస్తులన్నీ తప్పకుండా డిపాజిట్‌దారులకు అందజేసే బాధ్యత మాది అని అఫిడవిట్  పంపిస్తే వాళ్లు చాలా సంతోషిస్తారని ఆ రోజున రావడం జరిగింది. ఇక్కడ ఇందాక గఫూర్ గారు చెప్పారు.  ఆయన అయ్యా ఈ రాష్ట్రంలో మూతపడిన బ్యాంకులు ఎన్నో ఉన్నాయి, నెత్తినోరు కొట్టుకొని డిపాజిట్‌దార్లు ఏడ్చారు. చాలా మంది క్రింది స్థాయిలో ఉన్న వాళ్లు అందులో డిపాజిట్లు పెట్టారు. అది ఏ ప్రభుత్వంలో జరిగాయో అందరికీ తెలుసు.  డిపాజిట్‌దార్లకు న్యాయం చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.  వాళ్లు ఏడుస్తున్నారని మనమే ఒప్పుకుంటున్నాము.  ఎంతో కొంత ఆర్.బి.ఐ నుండి తీసుకొచ్చి అప్పజెప్పాలని మనమే అనుకుంటున్నాము. కాని, ఆర్.బి.ఐ కంట్రోల్‌లో లేనటువంటి ఒక సంస్థ రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయలు కలెక్ట్ చేస్తే అసలు మీకేమిటి ఆందోళన అంటారేమిటి?  దాని గురించి జాగ్రత్త తీసుకుంటామంటే, ఒక వ్యక్తి మీద మీరు దాడి చేస్తారా అని అంటున్నారు.  అధ్యక్షా, చిన్న ఎగ్జాంపుల్ ఒకటి చెబుతున్నాను.  మా హరిజన మంత్రి పెద్దలు కోనేరు రంగారావు గారు ఉన్నారు. పది సంవత్సరాలుగా వారి అమ్మాయి గ్యాస్ పని  చేసుకుంటుంది, దాని మీద ముప్పై వేలే వస్తాయి.  సెంట్రల్ గవర్నమెంట్ క్యాన్సిల్  చేసింది.  అప్పుడు ఆయన ఒక మంత్రిగా కాకుండా ఒక వ్యక్తిగా వెళ్లి పది సంవత్సరాల నుండి  గ్యాస్  పని చేసుకుంటున్నాము, మాకు ముప్పై వేలు మిగులుతుంది, నా కూతురి సంసారం నడుస్తుంది, మీరంతా కోపరేట్ చెయ్యండి, నాకు అడ్డం రాకండి అని రిక్వస్ట్ చేస్తే ఒకరోజంతా, టి.వి.లో, పేపర్‌లో వేశారు.  వాళ్లు 2600 కోట్ల రూపాయలు డిపాజిట్స్ కలెక్ట్ చేస్తే అది పేపర్‌లో క్రింద ఎక్కడో ఉంటుంది. కోనేరు రంగారావు గారు రౌడీఇజం చేసి లాక్కున్నారని పబ్లిసిటీ ఇచ్చారు. ఆరోజు హౌజ్  కూడా జరుగుతుంది. దళిత కుటుంబంలోని వ్యక్తి,  ఆయనకున్నటువంటి ఆర్థికబాధలతో రిక్వస్ట్ చేసుకుంటే కూడా అది తప్పని చెప్పారు.
మ.3-50

ఈ మధ్య అరుణ్‌కుమార్‌గారు  మార్గదర్శి విషయం వెలుగులోకి తెచ్చిన తరువాత అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులవారు విజయవాడలో ఒక మీటింగ్ పెట్టారు.  నేను కూడా ఆ సమావేశం గురించి ఏమి చర్చించారని ఎంక్వైరీ చేశాను.  వారు ఏమి చెప్పారంటే రామోజీరావుగారు ఈనాడు దినపత్రిక ద్వారా వెల్లడించిన అభూత కల్పనలకు ఎన్నో సహకార బ్యాంకులు ఒక్కసారిగా డిపాజిట్లు  తిరిగి చెల్లించలేక దివాళా తీశాయని చెప్పారు. వాసవీ  అర్బన్ సహకార బ్యాంకులోనే నలభై కోట్ల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయి.  అదే విధంగా భీమవరం, చిత్తూరు కోఆపరేటివ్ బ్యాంకులకు 80 సంవత్సరాల చరిత్ర ఉంది.  ఈ రెండు బ్యాంకులు ఈనాడు

దుష్ప్రచారానికి బలయ్యాయి. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అనగా 1999 నుంచి 2004 వరకు నేను ఎమ్మెల్యేగా లేను. ఆ కాలంలో నేను ఒకసారి కాలక్షేపానికి తిరుపతి వెళ్లాను. కాణిపాకం కూడా వెళ్లాను. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఫోటో, అప్పటి ఫైనాన్స్ మంత్రిగారి ఫోటోతో ఒక ప్రకటనలో ఏమని చెప్పారంటే చిన్నమొత్తాల పొదుపు ప్రజలకు మేలుకొలుపు. దానికింద ఒక విషయం రాశారు. కోఆపరేటివ్ బ్యాంకుల్లో డబ్బులు వేస్తే వస్తాయా? దీని ఉద్దేశం ఏమిటని మన మిత్రులను చెప్పమని కోరుతున్నాను. అర్బన్ బ్యాంకుల్లో వేయకుండా తీసుకొచ్చిన డిపాజిట్లన్నింటినీ కూడా మార్గదర్శి ఫైనాన్స్‌లో డిపాజిట్ చేయమని చెప్పడమా? ఇందాక మిత్రులు కూడా చెప్పారు. ఇదే విధంగా ఈనాడు పత్రికలో ఒక వార్త వస్తే తనకు ఇంచుమించు 5 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని చక్రపాణిగారు చెప్పారు. ఆ తరువాత ఆయన చంద్రబాబు నాయుడుగారి వద్దకు వెళితే ఆయన " నాదగ్గరకు వచ్చి ఏమి చెబుతారు, మీరు వెళ్లి ఈనాడు రామోజీరావుకు చెప్పి, ఆయన కాళ్లకు మొక్కి, ఇంకొకసారి ఇటువంటివి రాకుండా చూడమని" చెప్పమని వారు సలహా ఇస్తే దీనిని ఏవిధంగా రక్షించుకుంటారని నేను అడుగుతున్నాను. అదే విధంగా గతంలో టాటా ఫైనాన్స్ గానీ, నాగార్జున ఫైన్యాన్స్‌గానీ ఈరోజు రామోజీరావుగారు చెప్పినట్లే వారు కూడా చెప్పారు. నేను ఉన్నాను, మీకేమీ భయంలేదు, డిపాజిట్‌దార్లు ఎవరూ కూడా బాధపడవలసిన అవసరంలేదని చెప్పారు. కానీ రెండు సంస్థలూ బోర్డులు తిప్పివేశాయి, డిపాజిట్‌దార్లు మాత్రం అయిపోయారు. మరలా అటువంటి పరిస్థితి ఇక్కడ రాకుండా మనం కట్టడి చేయాల్సిన అవసరముందా, లేదా అని సభ్యులను, ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. రేపు ఇదే పరిస్థితి వేరే సంస్థ మీద వస్తే – దీని వెనుక పెద్దల హస్తం ఎవరిది ఉంది? ముఖ్యమంత్రి గారి హస్తం ఉందంటారు. ఎందుకంటే మనమీద ఏ చిన్న ఆరోపణ వస్తే అది పది రూపాయలు ఉంటే పది కోట్ల రూపాయల ఉందని రాసి, దాని వెనుక పెద్దల హస్తం ఉందని, వాడు మొదట సైకిల్ మీద తిరిగేవాడు, తరువాత కారు కొన్నాడు, తరువాత వంద కోట్ల రూపాయలు పెట్టి ఏవేవో కొన్నాడు, వీరి వెనుక క్యాబినెట్ మంత్రులున్నారా? ముఖ్యమంత్రి ఉన్నారా, ఎమ్మెల్యేలున్నారా, లేక ఇతర ప్రజాప్రతినిధులున్నారా అనేది కథలు కథలుగా ఒక నెలరోజులపాటు పుంఖాను పుంఖాలుగా, సీరియల్‌గా వస్తాయి. అలా జరగకూడదని మా అందరి బాధ. అటువంటిది జరగకూడదని, అలా జరగకుండా చూడాలంటే సరైన చర్యలు తీసుకోవాలి. నేను ఇంకొక విషయం కూడా ఆర్థిక శాఖా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మార్గదర్శి చిట్స్‌లో ఒక లక్ష రూపాయలవరకు చిట్స్ వేసే ఇన్‌కంట్యాక్స్ లేదని అంటున్నారట. మార్గదర్శిలో చిట్స్ వేస్తున్న వారందరి లిస్టు మీ దగ్గర ఉందా? అలా లక్ష రూపాయలు చిట్ వేస్తే ఇన్‌కంట్యాక్స్ పడుతుందా? లేదా? అలా చిట్స్ వేసినవారు ఇన్‌కంట్యాక్స్ పరిధిలోకి వస్తారా? లేదా? ఈ విషయం కూడా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వపరంగా అనగా కేంద్ర ప్రభుత్వం కానివ్వండి, రాష్ట్రప్రభుత్వ కానివ్వండి ఒకసారి చట్ట ప్రకారం చూడండి. ఇందుకు సెక్షన్ 45(s)లో చెప్పారు. దానిలో హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ అయి ఉండాలి. లేదా భర్త లేక భార్య అలాగే 21 మంది బంధువులనుంచి డిపాజిట్లు సేకరించాలి. వారిలో 1. తండ్రి 2. తల్లి 3.కొడుకు 4. కోడలు 5.కూతురు 6. అత్త 7. నాయనమ్మ 8. అమ్మమ్మ 9. తాతయ్య 10. కొడుకు కొడుకు 11. కొడుకు భార్య 12. కొడుకు కూతురు 13. కొడుకు కూతురు భర్త 14. కూతురు భర్త 15. కూతురు కొడుకు 16. కూతురు కొడుకు భార్య 17. కూతురు కూతురు 18. కూతురు కూతురు భర్త 19. అన్నయ్య 20. వదిన 21. అక్కయ్య 22.బావగారు. ఇది మొత్తం లిస్టు. అవిభక్త కుటుంబంగా ఈ ఇరవై రెండు మంది దగ్గరే వారు డిపాజిట్లు సేకరించాలి. కానీ ఈ సంస్థ నాలుగు లక్షల మంది నుంచి డిపాజిట్లు సేకరించింది. నేను ఇంకొక విషయం కూడా అడుగుతున్నాను. మొదట రామోజీరావు గారి మీద అరుణ్‌కుమార్‌గారు ఆరోపణలు చేస్తే వారు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. వారు ఒక పార్లమెంట్ సభ్యునిగా మాట్లాడితే ఇది కాంగ్రెస్ కుట్ర, ముఖ్యమంత్రిగారి కుట్ర అని అన్నారు. ముఖ్యమంత్రిగారు వరద పరిస్థితిని పరిశీలించడానికి

కృష్ణా జిల్లాకు వచ్చినపుడు గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రిగారిని అడిగాను. ఏమిటి సార్, అరుణ్‌కుమార్‌గారు ఎందుకిలా చేస్తున్నారని అడిగినపుడు ముఖ్యమంత్రిగారు నెహ్రూ, అది మనకు సంబంధం లేని విషయం . అరుణ్‌కుమార్‌గారి కుటుంబం డిపాజిట్ చేసుకున్నారట. ఇంతవరకు మన దృష్టిలోకి రాలేదు, కాంగ్రెస్ పార్టీగా మనకంత ఇంటరెస్ట్ లేదు, ప్రభుత్వపరంగా కూడా ఇంటరెస్టు లేదని చెప్పారు. మనం ఎందుకు అందులో వేలు పెట్టాలన్నారు. అప్పుడు నేనొక్కడినే కాదు, గుంటూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు కూడా ఉన్నారు. వారి ముందే ఈ విషయం ముఖ్యమంత్రిగారు అన్నారు. ఐఏఎస్, ఐపిఎస్‌లు, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి గారి మీద కూడా ఎడిటోరియల్స్ రాస్తారే, వారి మీద కామెంట్స్ చేస్తారే, మరి ఈ విషయంలో మీ సమాధానం ఏమిటి? మారదర్శి ఫైనాన్స్ అంటే ఎవరో కాదు, రామోజీరావు గారే. ఇవాళ నేను శాసనసభ్యునిగా ఉండి ఏ చిన్న తప్పు చేస్తే, శాసనసభ్యుడిని వదలివేయడానికి చట్టాలు ఒప్పుకోవడంలేదు. కోర్టులు శిక్షలు చాలా పకడ్బందీగా వేస్తున్నాయి. మంత్రులను సైతం తీసుకెళ్లి జైలులో వేస్తున్నారు. దీనిలో మినహాయింపులు లేవు. అరుణ్‌కుమార్‌గారు ఒక వ్యక్తిమీద దాడిచేస్తున్నారని అన్నారు. వారికి ఆవిధమైన అవసరం ఏముంది? ఇవాళ మేం విమర్శిస్తే రేపటినుండి మామీద రాయడం మానివేస్తారా? ఈరోజు నేను మాట్లాడినందుకు రేపటినుంచి నాగురించి ఇంకా ఎక్కువ దృష్టి పెడతారు. వారు మానివేస్తారని నేను మాట్లాడడంలేదు. రాయకుండా ఉండేందుకు మాట్లాడడంలేదు. ఒక సంస్థగా అందులో డిపాజిట్‌చేసిన లక్షలమంది నష్టపోతారు. రేపు ఈ ప్రభుత్వం ఆడపడుచుల కన్నీళ్లు చూడవలసి ఉంటుంది. ప్రభుత్వం వారందరికి సమాధానం చెప్పవలసిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకుండా ట్యాకిల్ చేయాలంటే ఆర్‌బీఐ రూల్స్‌ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వారిమీద ఏవిధమైన చర్య తీసుకోవాలి. హడావుడిగా చేసి, రామోజీరావుగారిమీద, ఈనాడు పత్రికమీద బురద చల్లాల్సిన ఉద్దేశంలేదు. నేను ఈ విషయమై ముఖ్యమంత్రిగారిని, ఆర్థిక శాఖామంత్రిగారిని కోరుతున్నాను. ఈ విషయంలో తొందర పడాల్సిన పనిలేదు. ఇంకా మీరు ఆలోచించండి. నిజంగా రామోజీరావుగారి వద్ద నిధులు లేవని అనడంలేదు. నిజంగా తిరిగి చెల్లించాలంటే ఆయన నివాసముంటున్న ఇల్లు వంద కోట్ల రూపాయల విలువ చేస్తుందని నాతో ఒకరు చెప్పారు. వారు చాలా ఆర్థికంగా బలంగా ఉన్నారు, వారు చెల్లించగలరు. కిషన్‌రెడ్డిగారి, గఫూర్‌గారి, తోటిప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారి ఆస్తులు చూసినా బాధ ఏమీలేదు.

సా 4.00

అధ్యక్షా, నాకు కూడా ఉంటుంది. మీడియాలో నేను చేసిన మంచి పనులు రావాలని, మీడియాలో ఎప్పుడూ కనపడాలని లేదా మీడియా సపోర్టు ఉంటే ప్రజలలోకి వెళ్లగలుగుతానని లేదా మీడియా సపోర్టుతో ఈ రాష్ట్ర పీఠాన్ని అధిష్ఠించగలనని ఒక్కొక్కరికి ఒక్కో ఆశ ఉంటుంది. నేను కాదనను. కానీ అంత మాత్రాన వారు చేసే మంచి పనులు సపోర్టు చేయండి. కానీ మీడియా తరఫున పని చేసే ఫైనాన్స్ సంస్థలు ఏవైతే ఉన్నాయో అవి ప్రజలకు నష్టం కలిగించినప్పుడు అది మనం అందరమూ బాధ్యత వహించవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా తప్పకుండా ఈ ప్రభుత్వ పరంగా సరైన ఆలోచన చేసి తొందరపడకుండా మన రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతయితే ఉన్నదో కేంద్ర ప్రభుత్వానికి ఎంతయితే ఉన్నదో అధికారాలు చూడండి. పకడ్‌బందీగా ఏ విధంగా డిపాజిట్‌దారులను అందరినీ కూడా సేవ్ చేయగలమో ఆలోచించండి. ఆలోచించి తప్పకుండా న్యాయం చేయమని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ప్రతి రోజూ మనం సమావేశాలు చాలా సార్లు 1.30 గంటలకే మనం క్లోజ్ చేస్తున్నాము. కానీ చాలా సంతోషం. ఈ రోజు మనం మరి సాయంకాలమైనా కొనసాగించడానికి ముఖ్యమంత్రి గారు రావడం చాలా సంతోషకరమైన విషయం. అధ్యక్షా మన వసంతకుమార్ గారు మాట్లాడారు. మార్గదర్శి అంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతన్నాయి అన్నారు. నేను అంటున్నాను. మీకు మీ ప్రభుత్వానికి ఈనాడు అంటేనే ఆ పేరు చెబితేనే మీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

(నో నో అని కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి మాటలు)

అందుకే మీరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అయిన మార్గదర్శి ట్రైన్‌ను ఈ ప్రభుత్వం అసెంబ్లీలో ఆపడానికి ప్రయత్నం చేస్తున్నది. ఇది పూర్తిగా అధికార దుర్వినియోగం అని చెప్పి నేను కోరుతున్నాను. చాలా ముందు జాగ్రత్త చర్య. మీరు అంటూ ఉన్నారు. చాలా ముందు జాగ్రత్త చర్య తీసుకుంటున్నామని. మార్గదర్శిని తిడుతున్నప్పుడు కాంగ్రెస్ శాసన సభ్యులు ఎంత శ్రద్ధగా వింటున్నారంటే, ఎంత ఉత్సాహంగా ముఖంలో కవళికలు కనిపిస్తున్నాయంటే " ఆహా, ఓహో ". నేను అనేది దయచేసి మార్గదర్శిని తిడుతున్నప్పుడు వసంతకుమార్ గారు మాట్లాడినప్పుడు, నెహ్రూ గారు మాట్లాడినప్పుడు ఎంత శ్రద్ధగా విన్నారో నేను మాట్లాడుతున్నప్పుడు కూడా అంతే శ్రద్ధగా వినండి.

(అంతరాయం)

ఈ రోజు కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. మీరు మొదటిసారి గెలిచారు. నెహ్రూ గారు మూడు సార్లు గెలిచారు అని. వాస్తవమే. అందులో దాచుకోవలసిన అవసరం లేదు. నేను మొదటిసారి వచ్చాను.

(అంతరాయం)

నేను మీ గురించి అనడం లేదు. నేను వారి గురించి అంటున్నాను.

చైర్మన్:- మీరు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ దేవినేని రాజశేఖర్:- నేను మూడు సార్లు కాదు. 5 సార్లు గెలిచాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పాడు మూడుసార్లు అని. అందుకే నేను మూడుసార్లు అని చెబుతున్నాను. మీ చీఫ్ విప్ గారికే తెలియదు ఎన్నిసార్లు మీరు గెలిచారో. నేను ఏమి చేస్తాను? నేను కొత్తగా వచ్చిన వాడిని ఈ అసెంబ్లీ గురించి తెలియదు. మీ గురించి తెలియదు. నేను కొత్తగా వచ్చిన వాడిని. కిరణ్ కుమార్ రెడ్డి గారే మూడు సార్లు అన్నారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- సర్. One minute. It has to be clarified. నేను చెప్పింది 20 సంవత్సరాల నుంచీ ఈ హౌస్‌లో ఉన్నారు. మీరు మొట్టమొదటిసారి వచ్చారు. ఆయనకు నీతులు చెబితే ఎట్లా కిషన్ రెడ్డీ అని చెప్పాను. 20 సంవత్సరాల నుంచీ ఈ హౌస్‌లో ఉన్నారు. నేను గ్రాడ్యుయేషన్ చదివేప్పుడు ఆయన ఎమ్.ఎల్.ఏ. నీవు నాకంటే చిన్నోడివి. నీవు ఎక్కడ ఉండి ఉంటావో అప్పుడు. అందుచేత do not advise to a senior Member అని చెప్పాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఒక గౌరవ అధ్యక్షుని స్థానంలో స్పీకర్‌గా మీరు ఇచ్చినటువంటి రూలింగ్‌ను మాత్రమే నేను జ్ఞాపకం చేశాను కానీ నేను ఏమీ చెప్పలేదు. మీరు ఇంతకు ముందు ఏమి చెప్పారు.ఈ సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడవద్దు అంటే నేను మాట్లాడానా? నాకు తెలియకపోవచ్చు. అందుకని నేను మీరుఅన్న విషయాన్ని జ్ఞాపకం చేశాను. అదే విధంగా ఇంకో విషయాన్ని జ్ఞాపకం చేశాను నేను. మన గౌరవ అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి రోశయ్య గారు మాట్లాడుతూ పత్రికల గురించీ, ఏ ఒక్క ప్రసార సాధనాల గురించి మేము ఇక్కడ మాట్లాడడం లేదు అన్నారు. నెహ్రూ గారి ఉపన్యాసం తీసి చూడండి రోశయ్య గారూ. ఒకొక్క పదంలో ఏ రకంగా ETV గురించి ఈనాడు గురించి మీ ప్రభుత్వానికి మీ పార్టీకి వ్యతిరేకంగా చేసినటువంటి వార్తల గురించి నెహ్రూగారు మాట్లాడారా, లేదా? మీరు మాకు చెప్పారు. మేము అంగీకరిస్తాము. మాట్లాడము. కానీ మీ శాసన సభ్యులు మా ప్రతిపక్షం సంబంధించిన సభ్యులు గఫూర్ గారు మాట్లాడుతుంటే మీరు అన్నారు. నెహ్రూ గారు అన్నప్పుడు, వసంతకుమార్ గారు అన్నప్పుడు --

చైర్మన్:- కాదండీ. కొంచెం వినండి. ఊరికే అనవసరంగా

(అంతరాయం)

నేను చెప్పేది మొదలు వినండి. ఊరికే అనవసరంగా సబ్జెక్టును వదిలిపెట్టి పక్కదారి పట్టకండి. లేకపోతే నేను మధ్యన ఆపవలసి వస్తుంది. ఎందుకు నేను అంటున్నానంటే మీరు చాలా సెన్సిటివ్. సెన్సిటివ్ కాబట్టి జాగ్రత్తగా పోదాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను ఏ ఒక్క వర్డ్ అయినా డీవియేషన్‌గా మాట్లాడితే ఏ ఒక్క వర్డ్ అయినా డీవియేషన్‌గా వారు అధికార పక్షం నుంచీ మాట్లాడని విషయం కానీ ఇంకేదైనా కానీ చెబితే మీకు పూర్తి అధికారం ఉంది నా పైన చర్య తీసుకోవడానికి. ఏ ఒక్క వర్డ్ అయినా దీనికి సంబంధం లేకుండా వారు మాట్లాడని విషయం నేను మాట్లాడితే నా మీద చర్య తీసుకోండి. మీకు పూర్తి అధికారం ఉంది. నాకు హండ్రెడ్ పర్సెంట్ మీ మీద, మీ అధ్యక్ష స్థానం మీద గౌరవం ఉంది.

అధ్యక్షా, ప్రుడెన్షియల్ బ్యాంక్, వాసవి బ్యాంక్, కృషి బ్యాంక్, చార్మినార్ బ్యాంక్ ---

శ్రీ కె. రోశయ్య:- కిషన్ రెడ్డి గారూఒక్క నిముషం. నెహ్రూ గారు కానీ, వసంత కుమార్ గారూ కానీ మాట్లాడింది దయచేసి ప్రభుత్వ వర్షన్ కాదు. వారు కాంగ్రెస్ పక్ష సభ్యులుగా - కాంగ్రెస్ పార్టీ అధికార పక్షంగా ఉండవచ్చు. అంతే కానీ ప్రభుత్వం వైపున at the end of the discussion నేను సంబంధితమైనటువంటి రిప్లయ్ ఇస్తాను. అది మాత్రమే అధికారపూర్వకమైన రిప్లయ్ అవుతుంది. వారు మాట్లాడితే నేను గఫూర్ గారితో కూడా చనువు తీసుకుని వారు ఏదో ఒక మాట అంటే మీరు జాగ్రత్త పడండి అంటే సదుద్దేశంతో చెప్పిన సూచనగా తీసుకున్నాను. తీసుకుని నా హితవు కోరే మనిషికి ఆయన హితవు నేను కోరాలా, లేదా? అందుకే నే చెప్పా. మేము జాగ్రత్తపడతాము. మీరు కూడా అని. అంతేకానీ నేను ఎక్కడా వేరే అనడంలా. దయచేసి కిషన్ రెడ్డి గారు ఒక్క మాట గుర్తు పెట్టుకోవాలి. దినపత్రికలలో వస్తున్నటువంటివి అది గజిట్‌లో వచ్చినవిగా భావించే రోజులు కావు ఇవి. కానీ, కానీ యాక్చ్యుయల్‌గా ప్రతి నిత్యం ఉదయం పూట - నర్సింహయ్య గారూ మీరు కూడా ముందున్నారు నవ్వుతూను. ప్రతి నిత్యం దినపత్రికలలో వచ్చిన హెడ్ లైన్స్ ను బాగా బ్లో అప్ చేసి పట్టుకుని వస్తున్నారా, లేదా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- మేము ఎప్పుడు కూడా పట్టుకుని రాలేదు.

శ్రీ కె. రోశయ్య:- నేను మీరు అనలా. ఛీ, ఛీ నేను మీరు అని అనలా. మీరు అంటే మీరు అని కాదు. శాసనసభలో పట్టుకుని వస్తున్నారా, లేదా?

(అంతరాయం)

అయితే నేను ఇంకా పట్టుకునేదాకా రాలా? అదే రకంగా ఇక మామూలుగా డిస్కషన్‌లో ఏదో ఒక రైటర్ రాసిన బుక్‌లోని కంటెంట్ కానీ, ఒక ఆర్టికల్‌లో ఉన్నటువంటి మాటను ఉటంకించడం వేరు. మరొక రకమైన రీతిలో పత్రికల మీద విమర్శించడం వేరు. దయచేసి వేరే అపార్థం చేసుకోవద్దు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఈ రోజు అనేకమైనటువంటి కో ఆపరేటివ్ బ్యాంక్స్ మూతపడి వాళ్లు మాకు న్యాయం చేయండి మహా ప్రభో అని హైదరాబాదు రోడ్లలో ఊరేగింపు చేస్తుంటే, ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే మన ప్రభుత్వాలు ఇప్పుడు మీ ప్రభుత్వం కానీ గతంలో ఉన్నటువంటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం కానీ ఎంతమేరకు స్పందించారో అందరికీ తెలుసు. ఈ రోజు అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆ యొక్క కో ఆపరేటివ్ బ్యాంకులలో డబ్బులు పెట్టుకుంటే వారి ఆక్రందనలు ఇప్పటికి కూడా మీకు వినిపించడం లేదు. మిత్రులు ఉండవల్లి అరుణ్ కుమార్ గారి గురించి చెప్పారు. అరుణ్ కుమార్ గారి గురించో రామోజీరావు గారు గురించో చర్చించడానికి ఇక్కడకు రాలేదు. మనం కూర్చోలేదు కూడా. అరుణ్ కుమార్ గారు నాకు చాలా దగ్గర మిత్రులు. చాలా మంచి వారు. చాలా బాగా మాట్లాడతారు. అదే విధంగా ఎమ్.పిగా అందరికంటే ఎక్కువ మెజారిటీతో గెలిచారని చెప్పి వసంతకుమార్ గారు చెప్పారు. చాలా సంతోషం. అంతటి మెజారిటీతో గెలిస్తే ఆయనను మీరు ట్రాన్స్‌లేషన్‌కే ఉపయోగించుకుంటున్నారు తప్ప కనీసం మంత్రి కూడా చేయలేదు. మీరు వచ్చి ఇక్కడ చెబుతారేంటండి. మెజారిటీతో గెలిచారని. అధ్యక్షా, బురద చల్లుతున్నారు అన్నారు. మేము ఏమీ బురద చల్లడం లేదు. ఈ రోజు బురద మీరే పత్రిక మీద చల్లి చల్లి ఆ బురదలో కూరుకుపోయారు మీరు. డిపాజిటుదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసమే మేము ప్రయత్నం చేస్తున్నాము. మా దృష్టి అంతా అదే వేరే ఉద్దేశ్యం లేదని చెప్పారు.

సా. 4.10

కానీ ఈరోజు మీయొక్క చర్యల ద్వారా , మీ యొక్క వాదనల ద్వారా , మీయొక్క ఉపన్యాసాల ద్వారా ఈయొక్క డిపాజిట్‌దార్లకు ప్రయోజనం కలుగుతుందా, వారు నష్టపోతారా అనే విషయం మీరందరూ ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈరోజు ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు. మార్గదర్శిలో చాలా లోతైన విషయం వుంది. ప్రతిపక్షాలు ఆ విషయం గుర్తించాలి అని మీరు అంటున్నారు. ఇందులో లోతైన విషయమే వున్నది. మార్గదర్శి దెబ్బతిన్నది. ఈనాడు దెబ్బతినాలి. ఈటివి దెబ్బతినాలి . రామోజీరావు రోడ్డున పడాలి. ఇది చాలా లోతైన విషయం . ఈరోజు అసెంబ్లీ అయిపోయిన తరువాత....

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: కొంచెం ఆగండి. సబ్జెక్ట్ ఏమిటి? మీరు మాట్లాడేది ఏమిటి? To raise the matter regarding alleged illegal nonbanking financial activities by M/S Margadarsi Finances.

మార్గదర్శిలో అన్నీ తప్పిదాలు వున్నాయి. లాభం లేదని వారన్నారు. బకాయిలు వున్నాయనండి, లేదా లేవనండి.ఆయన అది అన్నాడు, యిది అన్నాడు అనడం ఎందుకు? మీకు ఏమి అవసరం ?

శ్రీ జి. కిషన్ రెడ్డి: వారన్న దానికి డీవియేట్ అయి నేను అనడం లేదు. వుమన్ ఎంటర్‌ప్రెన్యూయర్ క్రింద దీనికి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఒక మహిళ పని చేస్తూ వుంటే మనం సహకరించవలసింది పోయి అడ్డు పడుతున్నాము. ఒక ఆడపడుచు యండిగా వుంటే ఆ సంస్థను దెబ్బతీయడం కోసం మనం ఏ రకంగా ప్రయత్నం చేస్తున్నామో , ఆడపడుచుల సంక్షేమం గురించి మాట్లాడుతున్న మనం ఆలోచించాలి. నిన్న మనం కమిటీ వేశాము. రాష్ట్ర ప్రభుత్వం నిన్న కమిటీ వేసింది. ఈ సంస్థ పరిస్థితులను గురించి రిపోర్ట్ యివ్వవలసిందిగా అడిగారు. ఇది ముందు జాగ్రత్త చర్య. ఏది ముందు జాగ్రత్త చర్య, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ విషయంలో, భూముల విషయంలో, రింగ్ రోడ్ విషయంలో, యస్ఇజడ్‌ల విషయంలో, యింకా అనేక విషయాల్లో మీరు పట్టించుకోలేదు. మార్గదర్శిలో ఏదో కాబోతున్నది. ఏ ఒక్క డిపాజిటర్ కూడా కంప్లయింట్ చేయలేదు ఈరోజు వరకు.

( ఇంటరప్షన్స్ )

చాలా ప్రొ యాక్టివ్‌గా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అసెంబ్లీలో వెనుక గాంధీ గారి ఫోటో పెట్టుకొని సత్యమేవ జయతే అంటున్నాము. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రజలు మనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా యిచ్చారు. ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మనలను శాసనసభకు పంపించారు. మనం పార్లమెంటరీ వ్యవస్థలో కూర్చున్నామంటే కారణం ప్రజాస్వామ్యం . ప్రజాస్వామ్య వ్యవస్థ కారణంగానే మనం ముఖ్యమంత్రులం, మంత్రులం అయినాము. ప్రజాస్వామ్య వ్యవస్థ కారణంగానే శాసనసభ్యులం అయినాము. ఇక్కడ కూర్చున్నాము. ఈ విషయాలన్నీ ప్రజలు చూస్తున్నారు. కారణం డెమోక్రసీ. డెమోక్రసీ భారత దేశానికి ఊపిరి . ప్రపంచంలో భారతదేశం అత్యంత ప్రజాస్వామిక దేశం . ఈరోజు ఈ దేశంలో పత్రికా స్వేచ్ఛ అనేది ప్రధానమైన ఊపిరిగా మేము భావిస్తున్నాము. అధ్యక్షా, గతంలో కూడా యిండియన్ ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించి .....

చైర్మన్: మీరు సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నారు. ఎక్కడ రామోజీరావు, ఎక్కడ గోయంకా? దీనికి, దానికి సంబంధం వుందా? ఆయనను తెచ్చి యిక్కడ పెడుతున్నారు. ఎవరు డీవియేట్ అయినా నేను సహించను. రామోజీరావు గురించి మంచో, చెడో మాట్లాడండి. మరొకరి గురించి ఎందుకు?

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో యిదే విధంగా జరిగింది. అనేక వేధింపులు చేశారు.

( ఇంటరప్షన్స్ )

ఈరోజు రామోజీరావుకు వంతపాడుతున్నారు అంటున్నారు. అవును, పత్రికా స్వేచ్ఛ కోసం , పత్రికల మీద మీరు దాడి చేయాలనుకుంటే తప్పకుండా వంతపాడతాము. మార్గదర్శికి సంబంధించిన పొరబాట్లు ఏవి వున్నా వాటిపై చర్యలు తీసుకోండి. మీకు పూర్తి అధికారం వుంది. ప్రజలు మనలను ఈ సీట్లలో కూర్చోబెట్టింది ఎవరు తప్పులు చేసినా సరిదిద్దడానికే. అనేక రకాల ఏజన్సీలు వున్నాయి. ఏవి ఏ తప్పు చేసినా చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుంది. ఆ విధంగా మీరు వుండాలి. పక్షపాతంతో అధికార దుర్వినియోగంతో మీరు

వ్యవహరించకూడదని కోరుతున్నాను. అధ్యక్షా, రామోజీరావు గురించి నన్ను అంటున్నారు. రామోజీరావు బుల్లెట్ ప్రూఫ్ కారు వాడతారని, శత్రుదుర్భేధ్యమైన కోట వుందని, బంకర్స్ కట్టుకున్నారని వారు అన్నారు.

చైర్మన్: ఆయనకు బిల్డింగ్ లేదు, శత్రు దుర్భేధ్యమైన కోట లేదు, బంకర్స్‌లేవు, బుల్లెట్ ప్రూఫ్ లేదు అనండి, తప్పు లేదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈనాడు పబ్లిక్ దగ్గర డెమోక్రసీ అనే బుల్లెట్ ప్రూఫ్ వుంది. మీరు ఏమీ చేయలేరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీరు ఏమి చేసినా శత్రు దుర్భేధ్యమైన ఆ బుల్లెట్ ప్రూఫ్‌ను దాటలేరు అనే విషయం కాంగ్రెస్ పార్టీ గ్రహించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యం కోసం, పత్రికా స్వేచ్ఛ కోసం పోరాటం చేసిన మా లాంటి పార్టీలు బంకర్స్ లాగా పత్రికా స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని చెబుతున్నాను. అధ్యక్షా, ఈరోజు పత్రికా స్వేచ్ఛ కోసం పోరాటంబ చేసే శక్తులు, వ్యక్తులు ఈ దేశంలో వున్నాయి. ఆవిషయం మీరు గ్రహించాలి. మీరు రింగ్ రోడ్డు గురించి ఏమి చెప్పారు? ' రింగ్ రోడ్డు గురించి, యిరిగేషన్ ప్రాజెక్టులను గురించి ఆ పత్రిక మాకు వ్యతిరేకంగా వ్రాసింది. కోనేరు రంగారావు గారికి వ్యతిరేకంగా వ్రాసింది' అన్నారు. తప్పు వుంటే చట్ట ప్రకారం మీరు చర్యలు తీసుకోండి. మీకు అనేక రకాల చట్టాలు వున్నాయి. కానీ ఈయొక్క చట్టసభలో ,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పత్రికను గురించి , ఆయొక్కపత్రికా యాజమాన్యం గురించి యింతసేపు మాట్లాడడం, ఈరకంగా చేయడం ఎంతవరకు సబబో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

( బెల్ )

సిబిఐ ఎంక్వయిరీ, న్యాయ విచారణ అన్నారు. ఎవరి మీద అధ్యక్షా?

( శ్రీ దేవినేని రాజశేఖర్ నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: వినండి, విన్నాక చెప్పండి. ఆయన మాట్లాడడం అయిపోయిన తరువాత మీరు ఏదయినా క్లారిఫై చేయదలచుకుంటే సమయం యిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సిబిఐ ఎంక్వయిరీ, న్యాయ విచారణ మేము వ్యతిరేకించడం లేదు. ఎవరు పొరబాటు చేసినా చర్య తీసుకోండి, మీకు అధికారం వుంది. దీనిపై రిజర్వ్ బ్యాంక్ చర్య తీసుకోవాలి తప్ప మీకు చర్య తీసుకునే అధికారం వుందా? అనవసర విషయాల్లో మీరు జోక్యం చేసుకోవద్దని చెబుతున్నాను. మీరు తీసుకునే చర్య డిపాజిట్‌దార్లకు నష్టం కలిగించరాదని, వారి కుటుంబాలకు నష్టం కలిగించరాదని కోరుతున్నాను. మన చర్యల వల్ల డిపాజిట్‌దారు నష్టపోతే మన ప్రభుత్వానికి , మనకు చెడ్డపేరు వస్తుంది. ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. న్యాయవిచారణ, సిబిఐ ఎంక్వయిరీ యింకా అనేక విషయాల్లో ఆలోచించవలసిన అవసరం వుంది. మార్గదర్శికి చెందిన అన్ని ఎకౌంట్స్ గురించి చూశాము అన్నారు.

చైర్మ న్: ఎంతసేపు చెప్పినా అదే కదా కూర్చోండి. చాడా వెంకటరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మార్గదర్శి ఎకౌంట్ ఒకటే కాదు. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఎకౌంట్స్ చూడాలి. భూముల ఎకౌంట్స్ చూడాలి. అవన్నీ చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు కిషన్‌రెడ్డి గారు తమ ప్రసంగం ద్వారా ఒక అపోహ కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు. నేను ముందే చెప్పినట్లుగా ఈనాడుతో గాని, రామోజీరావుతో గాని మాకు ఏ రకమైన శత్రుత్వం లేదు. లేనటువంటి దానిని మీరు ఉన్నట్లు సృష్టించి తద్వారా లబ్ది పొందుతామని, రేపటి నుండి మీ వార్తలు బాగా ప్రచురిస్తారని అనుకుంటున్నట్లున్నారు. 1999లో మనం సెక్షన్ 3, డిపాజిట్ పేమెంట్ యాక్ట్ క్రింద యిలాంటి కేసుల్లో కావాలంటే స్ట్రెయిట్ ఎవే ప్రాపర్టీస్ ఎటాచ్ చేయడానికి , యాక్షన్ తీసుకోవడానికి ప్రొటెక్షన్ వున్న విషయం మీకు తెలుసా?
సా.4.20

ఈ ప్రభుత్వం తొందరపడేదే అయితే, మీరు ఆపాదిస్తున్నట్లుగా ఈ ప్రభుత్వానికి తొందరపాటు, కక్ష సాధింపో ఉంటే ఇక్కడ దాకా అక్కర్లేదు. మీరు ఒక సూచన చేశారు. మీరే కాదు, ఎవరు మాట్లాడినా నిగ్రహంతో చేసే సూచనల్ని మేము కూడా ఆలోచించుకుని, మీ సూచనల కంటే ఉత్తమోత్తమైన రీతిలో విజ్ఞతతో కూడిన ఆలోచన చేయాలి, మనం తీసుకునే చర్య చట్ట సమ్మతంగా ఉండాలి ఒకటి. తొందరపాటు ఏ మాత్రం పనికి రాదు. రెండు, డిపాజిటర్ల ఇంటరెస్టును మనం కాపాడాలి, లేకపోతే వారు ప్రమాదంలో పడతారనే ఉద్దేశ్యంతోనే ఈ exercise అంతా చేస్తున్నది. అంతే తప్ప అసలు ఏముందండీ? సార్, ఇంకొకటి, అధికారం ఉన్నా దానిని మేము ఉపయోగించలేదు. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరక్టు ట్యాక్సెస్‌కు ఛైర్మన్‌గా అత్యుత్తమ పదవిని నిర్వహించిన రంగాచారిగారిని నియమించి, విచారించమని కోరింది ఏమిటి? నువ్వు వెళ్లి రామోజీరావు మీద కేసు పెట్టమనలేదే? అరెస్టు చేయమని అనలేదే. అంతేకాకుండా పోలీసు ఆఫీసర్ని ఎందుకు వేయవలసి వచ్చింది? కావలసిన డాక్యుమెంట్లు వారి దగ్గర తీసుకుని వీరికి ఇవ్వడం కోసం. స్పెసిఫిక్‌గా కాపీస్ ఇవ్వడం కోసం, రిజర్వు బ్యాంక్ రూల్స్ ప్రకారం అపాయింట్ చేశాము. సార్ తొందరపాటే ఉంటే పత్రికల్లో వచ్చిన వార్తలే కరెక్టు అని అనుకుంటే ప్రభుత్వం ఎప్పుడో ఏవో కొన్ని నిర్ణయాలు తీసుకుని ఉండేది. పొరపాటున తీసుకోలేదు. తీసుకోబోము. అలాంటి దురుద్దేశ్యం మాకు లేదు. లేని దురుద్దేశ్యాన్ని అంటగట్టి ప్రయోజనం పొందే దానికి దయచేసి ప్రయత్నించబోకండి. అది పద్ధతి కాదు. విషయానికి సంబంధించి మాట్లాడుకుందాము. కిషన్‌రెడ్డిగారూ మీరూ ఆలోచించండి. 2500, 2600 కోట్ల రూ.లు డిపాజిట్లు ఉంటే దానికి తగినటువంటి ఆస్థులు లేవని నివేదికలు చెపుతుంటే, మీరే రేపొద్దున అంటారు--ఈ రాష్ట్ర ప్రభుత్వం గుడ్డి ప్రభుత్వం, చెవిటి ప్రభుత్వం, బుర్రలేని ప్రభుత్వం, కళ్లు మూసుకుని కూర్చొన్న ప్రభుత్వం, రామోజీరావుతో లాలూచీపడి, ఏవో తిన్న దిక్కుమాలిన ప్రభుత్వం అని తిరిగి మాట్లాడుతారు. కాబట్టి మీలాంటి వారికి ఆ అవకాశం ఇవ్వకూడదని చర్యలు తీసుకోవడంలో కూడా చాలా జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము. మామూలుగా ఇంకా ఎవరైనైతే ఇది ముఖ్యమంత్రి నోటీసుకి, మంత్రుల నోటీసుకి వచ్చి ఉండేది కాదు. మామూలుగా సబ్ ఇన్‌స్పెక్టరే యాక్షన్ తీసుకుని ఉండేవారు. అలా వ్యవహారం చేయడం లేదు. దయచేసి కిషన్‌రెడ్డిగారు మీరు చాలా తెలివిగా మాట్లాడినా లేని అపోహలు కల్గించవద్దు. ప్రభుత్వ ధోరణిని ఒకటికి నాలుగుసార్లు అతి పవిత్రమైన శాసనసభ వేదిక మీద చెప్పిన తరువాత కూడా మాకు ఆ కక్ష సాధింపు లేదు, తొందరపాటు లేదు, డిపాజిటర్ల ఇంటరెస్టును కాపాడటమే మనందరి ధ్యేయం, ప్రభుత్వానికి గాని, మీలాంటి వారికి గాని అని అనుకుని, మాట్లాడుకుంటున్నాము, చర్యలు చేసుకుంటున్నాము. మీకు బహుశా కొంత సానుభూతి ఉంటే

ఉండొచ్చు.  కాని ఇంతగా అడ్డగోలుగా అసలు విషయం ఏమి లేకుండా, మీరు లోతుపాతులు చూడకుండా మీరు ఇలా బలపరుస్తారని అనుకోలేదు. దయచేసి మీరు కూడా పునరాలోచించుకోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్ : సార్, సోదరుడు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మేము ఏదో రామోజీరావుగారిని ఇప్పటికిప్పుడు అరెస్టు చేయాలనో, జైలులో పెట్టాలనో, వారి ఆస్థుల్ని చిన్నాభిన్నం చేయాలనో వసంతకుమార్‌గారు, నేను మాట్లాడినట్లుగా చెపుతున్నారు. మా స్పీచ్‌లను ఒకసారి వారిని వినమనండి. నేను మాట్లాడుతున్నప్పుడు వారు ఏదో వ్రాసుకుంటున్నారు. బహుశా వినలేదేమో.  ఇందాక కూడా మేము గవర్నమెంట్‌కు ప్రపోజ్‌చేసింది --తొందరపడకండి, ఆలోచించండి, డిపాజిటర్లను సేవ్ చేయడమే మా లక్ష్యం అని చెప్పాము. ఒక వ్యక్తిని టార్గెట్‌గా పెట్టుకుని మాట్లాడలేదు. మేము పొరపాటున కూడా రామోజీరావును అగౌరవపరుస్తూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. వారు మహానుభావుడు, లక్ష్మీపుత్రుడు అనే చెప్పాం తప్ప వారిని ఏదో చిన్నాభిన్నం చేస్తామనే భాష మా నోట వెంట రాలేదు.

ఛైర్మన్ ; చాడ వెంకట రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, నేను కన్‌క్లూడ్ చేయలేదు. ఒక నిమిషం ఇవ్వండి. ఈ సందర్భంగా సభకు కాని, రాష్ట్ర ప్రజలకు గాని నేను  వివరించేది బిజెపి గురించి --నిజంగా రామోజీరావు గురించో, మార్గదర్శి గురించో మేము ఇక్కడ మాట్లాడటం లేదు. నేను చెప్పేది ఒక్కటే. మా పార్టీ పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఎమర్జన్సీలో లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ పిలుపు మేరకు మొత్తం జనసంఘ్ పార్టీని జనతా పార్టీలో విలీనం చేసిన పార్టీ మాది. కాబట్టి ఆ రకంగా మేము పత్రికా స్వేచ్ఛ కోసమే మాట్లాడుతున్నామే తప్ప మార్గదర్శి తప్పుల్ని సమర్థించడం కోసమే ప్రజలు నన్ను ఇక్కడకు పంపించలేదు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షణ కొరకే ప్రజలు నన్ను ఇక్కడకు పంపారు. మీరు అసెంబ్లీ ముందు ఉన్న రోడ్డు మీద వేళ్లే వారిని ఎవర్ని అడిగినా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కాని, కాంగ్రెస్ ప్రభుత్వం కాని ఎందుకు మార్గదర్శి మీద చర్య తీసుకుంటున్నారు అని అడిగితే, రామోజీరావు గురించే అని రాష్ట్రంలో ఎవరైనా చెపుతారు. అటువంటి పరిస్థితి ఈ రోజు ఉంది. కాబట్టి ఆలోచించుకోవలసిన అవసరం ఉందని చెపుతూ ముగిస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మార్గదర్శి ఫైనాన్షియర్స్ అక్రమ నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించి 304 పైన చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించి సిపిఐ పార్టీగా కొన్ని విషయాల్ని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావాలనుకుంటున్నాను. సార్, ఈ చర్చను ప్రారంభించిన మిత్రులు వసంత్‌కుమార్‌గారు మాట్లాడుతూ, ఎర్ర జండా పార్టీ, గులాబీ పార్టీ , పచ్చ పార్టీలు మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు ఏదో వత్తాసు పలుకుతున్న పద్ధతిలో స్టేట్‌మెంట్ ఇచ్చారనే అర్థం వచ్చేటట్లు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి ఆలోచన మా సిపిఐ పార్టీకి లేదని తమరి ద్వారా ప్రభుత్వానికి చెపుతున్నాను. ప్రధానంగా మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు సంబంధించి చర్చలో పాల్గొన్న మిత్రులు తమ అభిప్రాయాలు చెప్పారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంలోని సెక్షన్ 45(s) నిబంధనను అనుసరించి, హిందూ అవిభక్త కుటుంబానికి చెందిన సంస్థ 22 కుటుంబాల నుండి మాత్రమే డిపాజిట్లు సేకరించవలసి ఉన్నప్పటికీ, వేలాది మంది నుండి డిపాజిట్లు సేకరించినట్లుగా మనకు అర్థమవుతోంది. నోట్‌లో ఏమి లేదు. దాదాపు 2 లక్షల కుటుంబాల పైబడి మార్గదర్శి ఫైనాన్షియర్స్‌లో డిపాజిట్లు పెట్టినట్లుగా తెలుస్తోంది బయటి సమాచారం

ప్రకారం.  నోట్‌లో అది లేదు.  అయితే డిపాజిటర్లకు సంబంధించి 2600 కోట్ల రూ.లు అందులో ఉన్నట్లుగా తెలుస్తోంది.  అయితే ఇదంతా ప్రజా ధనం.  ప్రజలు నిల్వ చేసుకున్న సొమ్ము అది.  మన రాజ్యాంగం చెపుతున్న క్రమంలో  ప్రజల సొమ్ముకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, వారికి ఎలాంటి కష్టం కలుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.  మనందరిపైన కూడా ఉందని చెప్పేసి తమరి దృష్టికి తీసుకుని వస్తున్నాను. శాసనసభ ఈ అంశాన్ని ఇప్పుడు చర్చించడం జరుగుతున్నది. సరే, గతంలో కూడా మనం అనేకం చూశాం. 1980–90 మధ్య కాలంలో అనేక ఫైనాన్స్ కంపెనీలు వచ్చాయి.  అవన్నీ మధ్యలోనే వచ్చాయి, మధ్యలోనే పోయాయి. చాలా మంది   కోట్లాది రూపాయలను డిపాజిట్ చేశారు.  వారంతా నష్టపోయారు.  కష్టాల పాలయ్యారు. వారు నిజంగా తమ ఆస్థిపాస్థుల్ని అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

సా.4.30

అయితే చట్టాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో, ఉపయోగించుకోవడంలో వాటిని వర్తింపచేయడంలో ప్రభుత్వాలు వైఫల్యాలు చెందుతూ ఉంటాయి.  దీని వల్ల చట్టం కూడా పూర్తిగా నిర్లిప్తతకు గురి అవుతూ వస్తోంది.  వీటన్నిటినీ పురస్కరించుకుని 1999లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల సంరక్షణ చట్టం చేసింది.  వడ్డీ తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయి, లేక డిఫాల్టు కాబోతున్న ఆర్థిక సంస్థలపై నియంత్రణ కలిగి ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారం కల్పిస్తోంది.  ఇలాంటి చట్టం వచ్చేక ఈ రోజున ఆలాంటి డిపాజిటర్సుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోడానికి చట్ట పరంగా  అధికారం ఉందని అర్థం అవుతోంది.  దీనికి సంబంధించి ఈ సందర్భంగా సి.పి.ఐ. పార్టీ స్పష్టంగా చెప్పాము. మార్గదర్శిలో డిపాజిట్సు ఎవరు పెట్టినా వారికి ఎలాంటి నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది.  అది రిజర్వు బ్యాంకు ద్వారా గాని, ఇతర చట్టాల వెలుగులో గాని వారికి నష్టం కలగకుండా చూడాలని.  ఎందుకంటే, రిటైర్ అయినవాళ్లు మధ్యతరగతి     కుటుం బాల వాళ్లు  ఎంతో కష్టపడి దాచుకున్న డబ్బుల్ని అందులో దాచుకుంటారు కాబట్టి.  మార్గదర్శి నమ్మకమైన సంస్థ అని.  వాళ్ల నమ్మకం వమ్ము కావడానికి వీలు లేదు. దానికి సంబంధించి తప్పనిసరిగా వాళ్ల డిపాజిట్లను రక్షించవలసిన అవసరం ఉందన్న అభిప్రాయం చెబుతున్నాము.

మార్గదర్శి పైననే దృష్టి సారించి ఉండవల్లి అరుణ కుమార్ గారు ఎం.పి. కాబట్టి కేంద్రంలో ఆర్థిక శాఖామంత్రి గారికి రిప్రజెంట్ చేశాడని, అలాగే ఇక్కడ కూడా అనేక పద్ధతులలో మీడియాకు చెబుతున్నారని, కాంగ్రెసు పార్టీ కావాలనే కక్ష కట్టి చేస్తోందని ప్రచారం సాగుతోంది.  దానికి సంబంధించి మేము చాలా స్పష్టంగా చెప్పాము.  ఈ ప్రభుత్వానికి అనేక ఫైనాన్సు సంస్థలు, అలాగే మన శాసన సభలో చర్చకు వచ్చిన వాసవి, ప్రుడెన్షియల్, చార్మినార్, కృషి వంటి సంస్థలకు సంబంధించి, శాసన సభలో చర్చించిన అనంతరం ప్రభుత్వం ఒక కమిటీ వేస్తే, అందులో నేను, నోముల నర్సింహయ్య గారు, డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు ఉన్నాం.  ఆ రోజు కమిటీలో చెప్పాం.  ఇవిదివాళా తీయడానికి బ్యాంకు డిపాజిటర్లే కారణం.  బారోయర్సు తిరిగి డబ్బు కట్టకపోవడం వల్ల, బ్యాంకర్సు డిపాజిటర్లకు డబ్బు చెల్లించలేకపోతున్నాయి.  మార్గదర్శికి సంబంధించి దివాళా తీస్తే నష్టాల పాలు అయితే, వారికున్న ఇతర వ్యాపారాలలో డిపాజిటర్ల డబ్బును తీసుకుపోయి పెట్టడం వల్ల అవి నష్టాల పాలైతే సర్వస్వం కోల్పోతారు.  డిపాజిటర్లు రోడ్డున పడతారు.  వాళ్లు బజారు పాలవుతారు.  మేము చెప్పేది, ఈ రాష్ట్రంలో ఉన్న మన బ్యాంకులు దివాళా తీసినవి మన ముందు ఉన్నాయి.  ఇతర సంస్థలు కూడా ఉన్నాయి.  చట్టం అందరికీ ఒకే విధంగా వర్తింప చేయాలి.  చట్టం అందరికీ సమానమే.  రాజ్యాంగపరంగా చట్టం చెబుతున్న ఆదేశిక సూత్రాలను అనుసరించి, మనం వివరించవలసిన అవసరం ఉందని స్పష్టంగా చెప్పాము.

రామోజీరావు గారికి దినపత్రిక ఉందని, ఈటీవి ఉందని మద్దతు పలకడం గాని, ఖండించడం గాని అవసరం లేదని, వాస్తవాలకు దగ్గరగా ప్రజలపక్షంగా డిపాజిటర్ల పక్షంగా, అందులో దాచుకున్న మధ్య తరగతి పేదవర్గాల పక్షంగా మాట్లాడుతున్నాము. డిపాజిటర్లు కొందరు మాతో మాట్లాడేరు. వాళ్లు చెప్పింది, డిపాజిట్లు ఎక్స్‌పెయిర్ అయినాక కూడా డబ్బు ఇవ్వని పరిస్థితులు ఉన్నాయని, నెల రోజుల తర్వాత ఆగి రమ్మని చెబుతున్నారని చెప్పారు కొంతమంది. ఇలాంటివి కొన్ని జరుగుతున్నాయి. ఇలాంటి దశలో వారికి రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. అందుకే లోతుగా అధ్యయనం చేసి ఏ రకంగా అయినా ఏ పద్ధతులలో అయినా డిపాజిటర్లకు న్యాయం చేసే విధంగా చట్టాల ను ఉపయోగించవలసిన అవసరం ఉంది. 1999లో ఆంధ్రప్రదేశ్ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం – ఈ రెండు ప్రభుత్వాలూ కూడా తప్పనిసరిగా చర్య తీసుకోడానికి ప్రయత్నం చేయాలి. ఈ లోగా రాష్ట్రంలో అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దివాళా తీసిన బ్యాంకులు, ఫైనాన్సు సంస్థల విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు. వీటి నన్నింటినీ పట్టించుకోవాలని కోరుతున్నాము. చట్టం అందరికీ సమానమే. ఎంత పెద్ద వారైనా, ఎంత ఉన్నత స్థానంలో ఉన్నవారైనా, ఎంత పలుకుబడి కలిగిన వారైనా అలాగే లేనివాడైనా చట్టం ముందు సమానం కనుక ఆ విధంగా ప్రభుత్వం కృషి చేయాల్సి వుంది. దానికి ఉన్న చట్టాలు సరిపోతాయని నా అభిప్రాయం. దీనికి సి.బి.ఐ. న్యాయ విచారణ చాలని ప్రభుత్వం అనుకుంటే, ఆలోచించి నిర్ణయం తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఏది ఏమయినప్పటికీ డిపాజిటర్లకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలని సిపిఐ తరపున ప్రభుత్వాన్ని కోరుతన్నాను.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎం. రాజశేఖర్ (చిలకలూరిపేట) : అధ్యక్షా, డిపాజిటర్లకు, వారి సొమ్ముకు సెక్యూరిటీ ఉండాలని, రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ప్రొవిజన్సును పెట్టడం జరిగింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్సు ఎవరు రన్ చేయాలో, ఎవరు రన్ చేయకూడదో చట్టంలో వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్సు అంటే కంపెనీ గాని, కార్పొరేషన్ గాని, కోఆపరేటివ్ సొసైటీ గాని. వీటి యొక్క ముఖ్యమైన వ్యాపారం పబ్లిక్ నుండి డిపాజిట్సు స్వీకరించడం. ఇట్లా డిపాజిట్సు స్వీకరిస్తూ వ్యాపారం చేయాలంటే ఆర్.బి.ఐ. వద్ద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందవలసిన అవసరం ఉంది. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడానికి ఆ కంపెనీ గాని, కార్పొరేషన్ గాని, కోఆపరేటివ్ సొసైటీ గాని, కొన్ని అర్హతలు కలిగి ఉండాలి. ఆ అర్హతలలో మొదటిది ఆ యొక్క డిపాజిటర్లు ప్రస్తుతం ఉన్న వారు గాని, రాబోయే వారు గాని, వారికి వీరి వద్ద తిరిగి చెల్లించగలిగిన శక్తి ఉందా లేదా అనేది అప్లికేషనులో తెలియజేయాలి. అంతే కాకుండా ఆ కంపెనీకి క్యాపిటల్ స్ట్రక్చర్ ఉందా లేదా అది కూడా తెలియజేయాలి. తర్వాత గడచిన 3 సంవత్సరాలలో ఆ కంపెనీ పెర్ఫార్మెన్సు కూడా తెలియజేయవలసిన అవసరం ఉంది. ఇది అందరు డిపాజిటర్ల భద్రత కోసం. గతంలో డిపాజిటర్సు భద్రత చూడకుండా ఎవరు పడితే వారు డిపాజిట్లు తీసుకుని వ్యాపారం చేసి, డిపాజిటర్లను నష్టపరిచారు కాబట్టి, వాళ్ల సేఫ్టీ కోసం ఈ అంశాలన్నీ ఆర్‌బిఐ యాక్టులో పొందుపరచి, 1997లో ఎవరెవరు అర్హులో చెప్పడం జరిగింది.

దాని ప్రకారం మార్గదర్శి ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్ నాన్‌బ్యాంకింగ్ వ్యాపారం చేస్తోంది. ఇలా చేయడానికి వారికి చట్ట పరంగా పర్మిషన్ ఉందా లేదా అనేది మనందరం చూడాల్సిన అవసరం ఉంది. వారు రిజర్వు బ్యాంకు వద్ద అప్లికేషన్ పెట్టి, రిజర్వు బ్యాంకు వద్ద నుండి సర్టిఫికెట్ పొందారా? వారి అనుమతితో వ్యాపారం చేశారా? లేదా అనేది ఆలోచన చేయాలి.

మ. 4 .40

అధ్యక్షా, సెక్షన్ 45 ప్రకారం No person be an individual or a firm or unincorporated association of individuals shall accept any deposit. Clause (2): If his or its principal business is that of receiving of deposits under any scheme or arrangement or in any other manner or related in other manner. .. అధ్యక్షా, మార్గదర్శి ఫైనాన్సర్స్ మనకు తెలిసిన విషయం , 2005-06 సంవత్సరానికి వారు స్వీకరించిన డిపాజిట్లు రు 2600 కోట్లు . ఇది తీసుకోడానికి వారికి చట్టబద్ధమైన అర్హత ఉందా లేదా వారు ఇల్లీగల్‌గా కలక్ట్ అంటే పత్రికల ద్వారా తెలిసింది ఏమిటంటే, హిందూ అవిభాజ్య కుటుంబంలో రామోజి రావుగారు కర్తగా ఉన్నారు . ఉంటూ వారు వ్యాపారం చేస్తున్నారు అని చెప్పడం జరిగింది . చట్టంలో ఇండివిడ్యుయ్ గానీ, ఫరమ్స్ గానీ అన్ ఇన్‌కార్పొరేటెడ్ బాడీలకు డిపాజిట్స్ తీసుకునే అధికారం లేదు . అలాగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 18 . 3 . 1998 న హిందూ అవిభాజ్య కుటుంబం కూడా ఇండివిడ్యుయల్ డిపాజిట్లు తీసుకోడానికి అవకాశం లేదు . తీసుకున్న డిపాజిట్లన్నీ చట్ట విరుద్ధమైనవని ప్రకటించారు . దీని ద్వారా మనకు తెలుస్తుంది . మార్గదర్శి ఫైనాన్స్ చట్టబద్ధంగా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ లేకుండా రు . 2600 కోట్లు ప్రజల వద్దనుండి డిపాజిట్ రూపంలో తీసుకోవడం జరిగింది . వారు తీసుకున్న డబ్బులు ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలో కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని సూచనలు చేసింది . ప్రజల వద్ద తీసుకున్న డబ్బులు లాభాలు వచ్చే కంపెనీలలో పెట్టాలి . ఆ లాభాలు తీసుకుని ప్రజల డిపాజిట్లు తిరిగి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . ఇక్కడ లాభాలు వచ్చే కంపెనీలో పెట్టుబడి పెట్టలేదు . తద్వారా వచ్చింది 2005-06 సంవత్సరానికి రు . 1800 కోట్ల నష్టానికి ఆ సంస్థలన్నీ ఉన్నాయి . వారు దానికి ఏమిచెబుతున్నారంటే రు . 10 వేల నుండి రు . 15 వేల కోట్ల ఆస్థులు తమకు ఉన్నాయని చెబుతున్నారు . ఆ ఆస్థులు ఎక్కడ వున్నాయి ? ఎక్కడ దాచిపెట్టారు ? ఎట్లా బ్యాలెన్స్ షీట్ చూపించారు అనేవి ఎక్కడా దాఖలాలు లేవు . రు . 1800 కోట్ల అప్పు కనిపిస్తున్నది . రు . 2600 కోట్లు ప్రజలకు ఇవ్వాల్సిన డిపాజిట్లు కనిపిస్తున్నాయి . వారికి డిపాజిట్లు తిరిగి చెల్లించగలిగే స్థితిలో ఉన్నారా ? ప్రతి సంవత్సరం కూడా వారు డిపాజిట్లు స్వీకరిస్తునే ఉన్నారు . 2005-06 లో వారి బ్యాలెన్స్‌షీట్ ప్రకారంగా రు . 294 కోట్ల డిపాజిట్లు స్వీకరించితే, అందులో ఇంటరెస్ట్ పే చేయడానికి రు . 245 కోట్లు అయితే, వారికి చెల్లించడానికి మరల డబ్బులు కావాలి, ఆ డబ్బులు మరల ప్రజల వద్ద నుండి స్వీకరిస్తున్నారు . డిపాజిట్ల రూపంలో స్వీకరిస్తున్న వడ్డీలనం ప్రజలకు తిరిగి చెల్లిస్తున్నారా ? లాస్‌ల నుండి ఇంటరెస్ట్ రికవరీ కావడానికి ఏ మాత్రం మార్గం లేదు . రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉంటే వారి ఎకౌంట్స్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున

ఉన్న  ఆడిటర్ తనిఖీ చేసి ప్రతినెల స్టేట్‌మెంట్ రూపంగా, ఇన్ఫర్మేషన్ రూపంగా మేము ఇన్నివందల కోట్ల రూపాయల లాస్‌లో ఉన్నాము, మా దగ్గర ఇన్ని వందల కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయి అని ఆర్‌బి ఐ కి తెలియజేస్తే వాళ్ల వ్యాపారం ఎప్పుడో ఆపివేసే వారు . వారికి తెలియకుండా, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందకుండా ఇన్నిరోజులు వ్యాపారం చేశారు కనుక ఇన్ని వందల కోట్లు లాస్ వచ్చింది . కలక్ట్ చేసిన డబ్బులు వారి వ్యాపారం అభివృద్ధి చేసుకోడానికి , వారి సంస్థలు అభివృద్ధి చేసుకోడానికి అక్కడ పెట్టడం జరిగింది . రామోజీ రావుగారు హిందూ అన్ డివైడెడ్ కుటుంబానికి కర్తగా ఉన్నారు . మార్గదర్శి ఫైనాన్స్ ఆయన నడుపుతున్నాడు . మార్గదర్శి ఫైనాన్స్‌కు ఆయన కర్తగా ఉండడమే కాదు . రాష్ట్రంలో మీడియా మొగల్, ఒక పత్రికాధిపతి, ఒక టివి నడుపుతున్నారు . ఎన్నో వ్యాపారాలు చేస్తునారు . మీడియా వ్యాపారం చేస్తూ, డిపాజిట్లు స్వీకరించి ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారు . ఒక పత్రికాధిపతి ప్రభుత్వంలో తప్పులు జరుగుతున్నాయని రోజూ పేపర్లో రాస్తున్నారు . న్యాయవ్యవస్థలో తప్పులు జరుగుతున్నాయని తీర్పులు ఇట్లా వున్నాయని రాస్తున్నారు . ప్రతివారి తప్పులు ఎత్తి చూపిస్తున్నారు . ఇతరుల తప్పులు ఎత్తి చూపించే ఒక పత్రికాధిపతి , పత్రిక నిర్వహించే వారు ఫైనాన్స్ వ్యాపారం చేస్తునారు . సినిమా వ్యాపారం చేస్తున్నారు . ఇంకా రకరకాల వ్యాపారాలు చేస్తున్నారు . ఈ తప్పులు ఎత్తి చూపించే నువ్వు చట్టబద్ధంగా వ్యాపారం చేయడంలేదు . చట్టానికి వ్యతిరేకంగా పత్రికాధిపతి కాబట్టి నీమీద ఉన్న నమ్మకంతో ప్రజలు నీవు చట్టబద్ధమైన వ్యాపారం చేస్తున్నావనే ఉద్దేశ్యంతో ,నమ్మకంతో రు . 2600 కోట్లు డిపాజిట్ చేస్తే, చట్టవిరుద్ధంగా ఉందని ఎంపిగా వున్న వుండవల్లి అరుణకుమార్‌గారు చెబితే ఇది పత్రికమీద దాడి అంటున్నారు . పత్రిక నిర్వహించుతూ వ్యాపారం చేసుకోవచ్చు . చట్టబద్ధంగా ఉండకపోయినా ఫరవాలేదు . వారి డిపాజిట్లు తిరిగి చెల్లించడానికి కావలసిన సోర్స్ ఆఫ్ ఇన్‌కం చూపించకపోయినా ఫరవాలేదు . అడిగితే పత్రిక మీద దాడి అని ఈ రకంగా ప్రతిపక్షాల వారు మిగతావారు ఆరోపణలు చేస్తున్నారు . అక్కడ మార్గదర్శి ఫైనాన్స్ చేస్తున్నారు . వ్యాపారం చట్టబద్ధంగా చేస్తున్నారా, విరుద్ధంగా చేస్తున్నారా, డిపాజిటర్లకు తిరిగి డబ్బు చెల్లించగలిగే స్థితిలో ఉన్నారా లేదా అనేది వదిలిపెట్టి పత్రికమీద దాడి అని ఈ రకమైన ఆరోపణలు ప్రభుత్వం మీద చేయడం సముచితం కాదు . డిపాజిటర్ల భద్రత ఇక్కడ మనం చూడాలి . డిపాజిటర్లకు తిరిగి డబ్బు చెల్లించేవిధంగా ఆ సంస్థ ఉందా లేదా అని మనం చుడాలి . అందుకు కావలసిన చర్యలు మనం ప్రభుత్వానికి సూచించాలి . అవన్నీ వదిలిపెట్టి పక్కదారి పట్టి అనేకమైన ఆరోపణలు చేస్తున్నారు . ఇది సముచితం కాదు . ప్రభుత్వం ఆలోచన చేసి ప్రజల వద్ద స్వీకరించిన డిపాజిట్లకు భద్రత చేకుర్చాలి . దానికోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్ పొందుపరచడం జరిగింది . ఇన్ని సంవత్సరాల నుండి చట్ట బద్ధంగా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా వ్యాపారం చేస్తున్నా ఆర్‌బి ఐ కూడా, ఇప్పటివరకు చూచి చూడనట్లు వూరుకోవడం సముచితంగా లేదు . ఇప్పటివరకు వారిమీద యాక్షన్ తీసుకోవాలి , వారి ఆస్థుల మీద యాక్షన్ తీసుకోవాలి . వారి ఆస్థులపై ప్రభుత్వం చార్జి ఫ్రేంచేసి , ఇంకొకరకంగా కలుగజేసి డిపాజటర్లకు భద్రత చేకూర్చి, డిపాజిటర్లకు వారి సొమ్ము తిరిగి చెల్లించేవిధంగా చట్టాలన ఉల్లంఘించిన వాళ్లపై ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా ఆదేశించాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను .

*శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను . నేను మాట్లాడే ముందు చిన్న విషయం సభదృష్టికి తెచ్చి, వివరణ ఇవ్వాలను కుంటున్నాను. ఉదయం మాట్లాడిన సందర్భంలో నేను శ్రీ పి . జనార్ధన రెడ్డిగారి పేరు తీసుకున్నాను ఆ సందర్భంలో వారు కొంత మనసు నొచ్చుకునారు . నాకు దురుద్దేశ్యం లేదు . జనార్ధన రెడ్డిగారంటే అభిమానం, ప్రేమ, గౌరవం ఉంది . తెలంగాణా వాదిగా ఆయనను గౌరవిస్తున్నాను . వారి పేరు ప్రస్తావించినందుకు వారి మనసు గాయం అయినట్లున్నది. అందుకు క్షమించమని కోరుతున్నాను . అపార్థం చేసుకోవద్దు . నాకు ఏ దురుద్దేశ్యం లేదు .

సా.4.50

ఈ సమస్యకు ముందు నాకు రామోజీరావు గారు తెలియని రోజులలో ఈనాడు పత్రిక అనేది ప్రియ పచ్చళ్లు అనేది నేను వినని రోజులలో రామోజీరావు పేరు అన్నదాత పత్రిక ద్వారా తెలిసింది. ఆ తరువాత అన్నదాత డైరీ – తెలుగు రైతాంగానికి అన్నదాత ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని కలిగించడంలో రామోజీరావు చేసిన కృషి అభినందనీయం. ఆయన గౌరవనీయులు, అద్భుతమైన శక్తి సామర్థ్యాలు కలిగిన వాడు. అందులో రెండో అభిప్రాయం లేదు. అయితే ఎన్నడూ లేని మార్గదర్శి మీద చర్చ ఎప్పుడు ప్రారంభమైందంటే, ఉండవల్లి అరుణ్ కుమార్ అనే ఒక పెద్ద మనిషి, ప్రజా ప్రతినిధి, పార్లమెంటు సభ్యుడు, వారి తల్లి గారు డిపాజిట్ చేసిన మొత్తాన్ని రెన్యువల్ చేసుకునే క్రమంలో మార్గదర్శి సంస్థకు మొత్తం రు.1800 కోట్లు నష్టం వచ్చినట్లు, ఆ సంస్థ రు.2200 కోట్ల మేరకు డిపాజిట్లు సేకరించినట్లుగాను, దానికి సంబంధించిన ఆర్థిక లెక్కలలో చూపించిన తరువాత డిపాజిట్ దారులలో సహజంగానే ఆందోళన కలిగి, గగ్గోలు పుట్టి తమ డిపాజిట్లు ఏమవుతాయనే భయం లక్షలాది మంది డిపాజిట్‌దారులలో కలిగింది.

ఒక హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీకి చెందిన సంస్థకు ఇన్ని వందల, వేల కోట్ల రూపాయల మేరకు డిపాజిట్లను సేకరించే అర్హత లేదు. అది చట్ట విరుద్ధం. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు ఎట్లా జరుగుతున్నాయి ? ఆ హక్కును వీరికి ఎవరిచ్చారు ? మరి రిజర్వ్ బ్యాంకు ఏమి చేస్తోంది ? ఈ ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి ? ఉండవిల్లి అరుణ్ కుమార్ గారు ఈ విషయం ప్రస్థావించేవరకూ ఈనాడు జోలికీ, మార్గదర్శి జోలికీ ఎవరూ పోలేదు. అయితే వారు లేవనెత్తిన తరువాత రామోజీరావు గారు స్పందిస్తూ, ఈనాడు పత్రిక మీద దాడి, పత్రికా స్వేచ్ఛ మీద దాడి అని చెప్పారు. నా మీద కోపం వచ్చి నా మీదకు ఎవరైనా ఒక రాయి విసిరేస్తే, నేను తప్పుకొని నా వెనుకనున్న పిల్ల వాడిని ముందుకు నెట్టి ఒక పసివాడిని చంపుతాడా ఈ దుర్మార్గుడు అని ఆరోపించినట్లుగా వుంది రామోజీ ధోరణి. పత్రికల గురించి ఎవరూ అసలు ప్రస్థావించలేదు. వ్యాపారంలో జరుగుతున్న చట్ట విరుద్ధమైన అక్రమాలకు, పత్రికా స్వేచ్ఛకూ ముడి పెడుతున్నారు. బోడి గుండుకూ మోకాలికీ ముడి పెడుతున్నట్లుగా వుంది.

మా దగ్గర ఒక ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ వున్నాడు. ఆయన పురోహితుడు కూడా. ఊళ్లో ఎక్కడ పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాలైనా, లేక తద్దినాలు వంటి అశుభ కార్యాలైనా ఆయన చేయిస్తాడు. అందుకు గ్రామస్థులు గౌరవిస్తారు ఆయన్ని. ఆయన తప్పుడు తూకాలు తూచినా, ధర ఎక్కువ తీసుకున్నా, ఊళ్లో వాళ్లు వెళ్లి ఆయన చొక్కా పట్టుకుని కొట్టారనుకోండి. ఆయన వెంటనే ఒక బ్రాహ్మడుని కొడితే నీకు కుష్టు రోగం

* An asterisk before the name indicates confirmation by the Member.

వస్తుంది, పాపం తగులుతుంది అని తిట్టినట్లుగా వుంది ఈనాడు ప్రచారం. ఆయన పురోహితుడుగా పని చేస్తుండగా ఎవరూ కొట్టలేదు. ఆయన ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ గా ఏమైనా అన్యాయంగా వ్యాపారం చేసినట్లయితే అందుకు కొట్టారు కాని, ఆయన పురోహితుడిగా పని చేస్తూంటే ఎవరూ కొట్టలేదు. ఈనాడు పత్రికలో ఎవరిపై ఏ దుష్ప్రచారం చేసినా ఆ పత్రికా స్వేచ్ఛకు ఎవరూ భంగం కలిగించలేదు. పత్రికా స్వేచ్ఛపై దాడిగా వర్ణించడం సమంజసం కాదు.

ఈ సందర్భంగా నేను ఒక కథ చెబుతాను. ఆ ఎం.పి.గారు మార్గదర్శి ఫైనాన్షియర్స్ గురించి అనేక అంశాలను ప్రస్థావించినపుడు, మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు వత్తాసు పలుకుతున్న వారికి, వకాల్తా తీసుకున్న పెద్దమనుషులకు ఒక మాట చెబుతాను. ఒక ఊర్లో ఒక ముసలమ్మ వుంది, ఆమె ఇంట్లో ఎవరూ లేరు. ఆమె ఇంటిలో ఒక కుక్కను పెంచుకుంటోంది. ఆ ఇంటి ముందు నుంచి ఒక రోజు ఒక బాటసారి పోతుంటే, అతనిని ఆ కుక్క కరిచింది. ఇప్పుడు మన మార్గదర్శి సంస్థ తరపున వకాల్తా తీసుకున్నటువంటి పెద్ద మనుషుల లాంటి పెద్ద మనుషులు తీర్పు చెప్పారు. నీ కుక్క కరిచింది, ఆ పెద్ద మనిషికి నష్టం కలిగింది, అందుచేత నువ్వు రు.500 జరిమానా కట్టమని చెప్పారు.

అది జరిగిన కొంత కాలానికి అదే ఊర్లో వున్న దొర గారికి ఒక కుక్క వుంది. అది ఊర్లో ఒక పెద్ద మనిషిని కరిచింది. దొరగారిని పంచాయతీకి పిలిపించారు. ఇప్పుడు మార్గదర్శి సంస్థకు వకాల్తా తీసుకున్నటువంటి పెద్ద మనుషుల్లాంటి పెద్ద మనుషులే మళ్లీ తీర్పు చెప్పారు. కుక్క కరిచిందంటే, అది దొర గారి కుక్కని నీకు తెలియదా ? అది కరుస్తుందని తెలియదా ? అది దొర వారి కుక్కని, అది కరుస్తుందని నీకు తెలుసు. మరి తెలిసి అక్కడకు ఎందుకు పోవాలి ? దొరవారి ఇంటి ముందు నుండి కాక ప్రక్క నుంచి పోవచ్చు కదా అని అడిగారు. దొరగారిపై ఫిర్యాదు చేసినందుకువ గాయపడ్డ వ్యక్తికే జరిమానా విధించారు. కొలమానం అందరికీ ఒకే రకంగా వుండాలి. మార్గదర్శి రామోజీ రావు గారికి ఒక చట్టం, వై.ఎస్.రాజశేఖర రెడ్డికి ఒక చట్టం, చంద్రబాబు నాయుడికి ఒక చట్టం, మందాడి సత్యనారాయణ రెడ్డికి ఒక చట్టం వుండకూడదు. చట్టమన్న తరువాత అది అందరికీ ఒకే రకంగా వుండాలి.

ఇదేదో చిన్న విషయమైనట్లుగా మాట్లాడుతున్నారు. ఇది ఏమి రభస, ఏదో ఒక చిన్న విషయాన్ని పట్టుకుని అని కొంత మంది ఇంతకు ముందు మాట్లాడారు. అక్కడికేదో ఇది చిన్న విషయమైనట్లు. రు.2600 కోట్లు డిపాజిట్లు సేకరిస్తే, అందులో రు.1800 కోట్ల మేరకు నష్టం వచ్చిందని అంటుంటే ఇది చిన్న విషయమా ? బోఫోర్స్ కుంభకోణంలో రు.60 కోట్ల ముడుపులు తీసుకున్నారని ఆరోపణలను రాజీవ్ గాంధీ బ్రతికి వున్నపుడు మొదలు పెట్టి ఆయన చచ్చిన తరువాత కూడా గగ్గోలు పెట్టారు. అంత చిన్న మొత్తానికే అంత గగ్గోలు పెట్టిన వాళ్లే ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారు. సరే, బోఫోర్సు దుమారం తరువాత తీర్పు ఏమొచ్చిందో అందరికీ తెలుసు. రాజీవ్ గాంధీ నిర్దోషి అని తీర్పు వచ్చింది. .మరి ఇప్పుడేమంటారు ? రు.60 కోట్ల భోఫోర్సు కుంభకోణమని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలకు, పత్రికల నిఘా కళ్లకు రు.1600 కోట్ల నష్టం, రు.2500 కోట్ల అక్రమ డిపాజిట్లు కనిపించటం లేదా ?

అరుణ్ కుమార్ గారు అనే పెద్ద మనిషికి ఎవరు ఫిర్యాదు చేసారని ఇంత రాద్ధాంతం చేస్తున్నారని జయప్రకాష్ నారాయణ్‌గారు అన్నారు. బాల కార్మికులను పెట్టుకున్న వారు చట్టప్రకారం శిక్షార్హులు. మరి ఎవరైనా పిలిచి ఫిర్యాదు చేస్తారా ? పోలీసులు వెళ్లి ఎందుకు పట్టుకుంటారు ? తెలిస్తే చాలు వెళ్లి

పట్టుకుంటారు. అట్లాగే, సర్కారు ఉద్యోగాలు చేస్తున్న చిన్న చిన్న క్లర్కులు, ఇన్‌స్పెక్టర్లు వుంటారు. వారి అత్తగారు ఇచ్చిన సొమ్ముతోనో, లేక సెలవుల్లో పనిచేసి సంపాదించుకున్న డబ్బుతోనో డాబాపై ఒక రూమ్ వేసుకుంటారు, లేక ఒక కారు కొనుక్కుంటారు. అక్కడికి ఏదో పెద్ద అన్యాయం జరిగిపోయినట్లుగా, ఆదాయానికి మించిన ఆస్థులు వున్నాయని ఎ.సి.బి. వారు దాడి చేస్తారు, పట్టుకుంటారు, జెయిల్‌లో పెడతారు. మరి ఎవరు ఫిర్యాదు చేశారని ఇదంతా చేస్తారు ?

నేను అడుగుతున్నాను, మార్గదర్శి సంస్థ 1984లో ప్రారంభమైందని అంటారు. అప్పటి నుంచీ ఇప్పటి దాకా ఎన్ని ప్రభుత్వాలు మారాయి ? మార్గదర్శి విషయంలో మొత్తం ఇదంతా జరగడానికి గల కారణం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కాదా అని నేను సూటిగా అడుగుతున్నాను. ఆర్.బి.ఐ.,యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తున్నాయి ? వరుసగా ప్రభుత్వాలు మారాయి. మరి వారికి కూడా బాధ్యత వుంది. పోయి పోయి ఈనాడు అనే కొరివితో తల గోక్కోవడం ఎందుకని ఉద్యోగస్తులు భయపడ్డారేమో. మరి వీరందరూ భయపడి ఊరుకున్నట్లే గదా ?

సర్, మీకెవరికీ తెలియదు కాని, మా పార్టీ అధ్యక్షులు ఎప్పుడో చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ అంతా అక్రమ సంపాదన, మా తెలంగాణా రైతులను ముంచిన భూములని చెప్పారు. మీ సర్కార్ పసిగట్టలేకపోయింది కాని మా నాయకుడు ముందే తెలుసుకున్నాడు. అందుకే లక్ష నాగండ్లతో ఫిలిం సిటీని దున్నించి పేద రైతులకు పంచిపెడతాం అని చెప్పారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

నేను అనేది ఏమిటంటే ఎక్కడ అక్రమాలు జరిగినా, ఎకనామికల్ అఫెన్సెస్ కాని, లేక మరొక రకమైన అఫెన్సెస్ కాని, ప్రభుత్వం తనకు తానుగా సుమటోగా రంగంలోకి దిగి ప్రజల ప్రయోజనాలను రక్షించాల్సిన అవసరం వుంది.

( మళ్లీ చప్పట్లు )

ఇక్కడ ఈ ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం సముచితమైన చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నారు అని అన్నారు. అంటే ఆలోచించడానికి ఇంకొక ఆరు నెలలు పడుతుందా ఈ ప్రభుత్వానికి?

( చప్పట్లు )

సా.5,00

ఆవులు పోయిన ఆరు నెలలకు బోయుడు పోయినట్లుంది. ఈ ప్రభుత్వ దోరణి ఈ రోజు రాష్ట్రంలో కొన్ని లక్షల మంది డిపాజిట్‌దార్లంతా తమ సొమ్మును, తినక, తాగక కష్టపడి పొదుపు చేసిన సొమ్మును, అక్కడ దాచిపెట్టారు. దానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి. డిపాజిట్‌దార్ల ప్రయోజనాలు కాపాడాలి. మార్గదర్శి దాని సిస్టర్ ఆర్గనైజేషన్స్ ఏవి ఉన్నాయో, వాటి ఆస్థులను ప్రభుత్వం తన అజమాయిషీలో తీసుకోవాలి.

(సభలో చప్పట్లు )

మార్గదర్శి యాజమాన్యానికి తన వైపు తన డిఫెన్స్, తన అభిప్రాయము చెప్పుకునేదానికి అవకాశం ఇవ్వాలి. ఏది జరిగినా, పారదర్శకంగా చట్టసమ్మతంగా ఆవేశావేశాలకు పోకుండా, పగలు, వైశమ్యాలు, వైరుధ్యాలు మరచి

డిపాజిట్ దారుల ప్రయోజనాలు కాపాడడానికి ప్రభుత్వం ముందుకు రావాలి స్పష్టమైన హామీ ఇవ్వాలి. దానికిగాను ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః మాట్లాడిన మిత్రులందరికి ప్రప్రథమంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చాలా విషయాలు వివరించడం జరిగింది. ఎక్కువ సమయం తీసుకోకుండా ఒక స్టేట్‌మెంట్ చదివి అదనంగా నాలుగు పంక్తులు కలిపి మాత్రమే మాట్లాడడానికి ప్రయత్నం చేస్తాను. ఈస్టేట్‌మెంట్ చదివే ముందు ఒక్కటి మనవి చేయదలచుకున్నాను. ఇప్పటికే రెండు, మూడు సార్లు చెప్పాను. మరొక్కసారి చెబుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఎవరి మీద కక్ష సాధింపు చర్య లేదు. దయచేసి ఎవరు అపార్థం చేసుకున్నా, స్వార్థపర ఉద్దేశ్యంతో ఎటువంటి అపోహ కల్పించడానికి ప్రయత్నం చేసుకున్నా అది మార్చుకోవాలని కోరుతున్నాను. ఇది వరలో మన రాష్ట్రంలో 45 కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లు దివాలా తీయడం, మూత వేయడం, అల్టిమేట్‌గా జరిగిందేమంటే, వాటికి ఆస్థులు ఉన్నాయి, ఆ వివరాలజోలికి పోదలచుకోలేదు. డిపాజిటర్స్ వీధిన పడ్డారు. కొందరయితే ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఆ రోజు కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నాయి. ప్రజలు ఏమంటున్నారంటే, ఈ రెండు ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయి. చర్య తీసుకోవడం లేదు. మాకు అన్యాయం జరుగుతోందని అంటున్నారు. అంతేకాకుండా, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులకు సంబంధించినంతవరకూ రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలకు లోబడి అవన్నీ రిజిస్టర్డ్ కాబడినాయి. అందువల్ల రు.1.00 లక్ష డిపాజిట్ పెట్టినంతవరకూ ముందు కొంత ప్రొసీడ్జర్ జరిగినా, వారికి మెల్లమెల్లగా చెల్లిస్తున్నారు. లక్ష రూపాయలకన్నా ఎక్కువ ఉన్న వారు మాత్రం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంస్థలలో పెట్టిన వారందరూ కష్టపడి ఆర్జించినవారే. ఉద్యోగులుగా పని చేసి అంతిమచరమ దశలో రు.10 లు దాచుకుంటే వారి పోషణ కోసం, వైద్యం కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం దాచిపెట్టుకున్నవారే ఉన్నారు. వారంతా బోరుబోరున విలపించి, అన్ని పార్టీల దగ్గర ప్రభుత్వం దగ్గర మొరపెట్టుకోవడం అందరం చూశాము.

ఈ వ్యవహారానికి సంబంధించినంతవరకూ మీకు కంప్లయింట్స్ వచ్చాయా, ఎవరి దగ్గర నుండి వచ్చాయి, ఎన్ని వచ్చాయి అనేది కాదు. ప్రభుత్వం గతంలో జరిగిన తప్పిదం, పొరపాటు, ఏమరపాటు ఏమైనా అనండి, పెద్దలు సత్యనారాయణరెడ్డిగారు ఒకమాట అన్నారు. ప్రభుత్వ వైఫల్యం అన్నారు. దానికి మేము ఆగ్రహించడం లేదు. సదుద్దేశ్యంతో తీసుకుంటున్నాము. ఎటువంటి మాటలకు ఆస్కారం లేకుండా ఉండే నిమిత్తం ఈ విషయం బయటకు వచ్చిన తరువాత ఎంత జాగ్రత్తగా ప్రతి అడుగూ వేస్తున్నామో ఒక్కసారి ఆలోచించాలి.

సా. 5.10

హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యుఎఫ్) గా ఉన్న మార్గదర్శి ఫైనాన్సియర్స్ ఒక నమోదు కాని సంస్థ. 1956 కంపెనీల చట్టం క్రింద రిజిస్టరయిన కంపెనీలు, 1860 సంఘాల రిజిస్ట్రేషను చట్టం క్రింద రిజిస్టరయిన సంఘాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సహకార సంఘాల చట్టం క్రింద రిజిస్టరయిన సహకార సంఘాలు, పార్లమెంటు వివిధ నిర్ధిష్ట చట్టాల క్రింద రిజిస్టరైన ప్రభుత్వ సంస్థలు, 1949 బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం క్రింద రిజిస్టరైన బ్యాంకులు, 1982 కేంద్ర చిట్‌ఫండ్ల చట్టం క్రింద రిజిస్టరైన చెట్‌ఫండ్లు మున్నగునవి నమోదైన సంస్థలలో చేరి ఉన్నాయి. హిందూ అవిభాజ్య కుటుంబాన్ని ఏ చట్టం క్రింద నమోదు చేయలేదు.

హిందూ కుటుంబంలో జన్మించడం ద్వారా ఇది ఏర్పాటవుతుంది. అందువల్ల హిందూ అవిభాజ్య కుటుంబం నమోదుకాని సంస్థ అవుతుంది.

ప్రజల నుండి డిపాజిట్లను సేకరించేందుకు వ్యక్తులు, భాగస్వామ్య సరస్థలు, నమోదుకాని వ్యక్తుల అసోసియేషన్‌ను నిర్దిష్టంగా నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం 1997 సంవత్సరంలో 1934, భారతీయ రిజర్వ్ బ్యాంకు చట్టంలోని 45 ఎస్ విభాగానికి సవరణను తీసుకొచ్చింది. ఈ వ్యాపార సంస్థలు, చార్టర్డు అకౌంటెంట్లు స్వతంత్ర సంస్థచే తమ ఖాతాలను ఆడిట్ చేయించుకోవడానికి ఏదేని చట్టం రీత్యా నిబంధన లేనందున, ఈ సవరణను తీసుకొని రావడమయింది. ఇందుకు సంబంధించి వెల్లడించడానికి నిబంధలు ఏవీలేవు. వారి వ్యవహారాలను పరిశీలించడానికి ప్రజలకు అందుబాటులో ఉండవు. అయితే కంపెనీల విషయంలో, కంపెనీల రిజిస్ట్రారుకు రు. 100/- లను చెల్లించడం ద్వారా ఎవరేని వ్యక్తి ఆయా కంపెనీల వ్యవహారాలు, ఆర్థిక స్థితిని పరిశీలించవచ్చును. నమోదుకాని సంస్థలను ఏదేని ప్రభుత్వ ఏజెన్సీ క్రమబద్ధీకరించి నియంత్రించనందున భారీ సంఖ్యలో నమోదుకాని సంస్థలను ఏదేని ప్రభుత్వ ఏజెన్సీ క్రమబద్ధీకరించి నియంత్రించనందున భారీ సంఖ్యలో నమోదుకాని సంస్థలు, బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీని ఆఫరు చేయడం ద్వారా డిపాజిట్లను సేకరిస్తూ సులువుగా మోసపోయే ప్రజలను, అమాయక ప్రజలను మోసం చేసిన గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, నమోదుకాని సంస్థలు ప్రజల నుండి డిపాజిట్లను సేకరించడంపై పూర్తి నిషేధాన్ని విధించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

వాస్తవానికి, ఆర్.బి.ఐ చట్టంలోని 45-ఎస్ విభాగానికి చేసిన ఆక్షేపిత సవరణ భారత రాజ్యాంగంలోని 14, 19 పరిచ్ఛేదాలను ఉల్లంఘించిందని గుజరాత్‌లో సాంప్రదాయ వడ్డీ వ్యాపారులైన షరాఫ్‌లు సదరు సవరణను సవాలు చేశారు. 2000 సంవత్సరంలో భవేష్ డి. పరేష్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో గౌరవ సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ బి.ఎన్. కృపాల్, జస్టిస్ బి.బి.షా దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని 45-ఎస్ విభాగపు చెల్లుబాటును సమర్థిస్తూ ఆర్థికంగా నష్టపోయిన అమాయక ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడకుండా చూసేందుకు వీలుగా నమోదుకాని సంస్థలను డిపాజిట్లను సేకరించకుండా నిషేధించడమయిందని స్పష్టంగా పేర్కొన్నారు. వీటిని నిషేధించనట్లయితే, అమాయక ప్రజలు ఈ సంస్థలు ఇవ్వజూపే అధిక వడ్డీరేట్లకు ఆకర్షితులవుతూ ఉంటారు. ప్రాణాంతక అగ్నిని ఆర్పివేయడం ద్వారా మినహా అగ్ని నుండి చిమ్మటను ఏ విధంగా కాపాడగలమని కూడా వారు అభిప్రాయపడ్డారు

భారతీయ రిజర్వు బ్యాంకు 18.12.1998 తేదీగల తన పత్రికా ప్రకటన ద్వారా, భారత రిజర్వు బ్యాంకు చట్టంలోని 45-ఎస్ విభాగానికి సవరణలు చేసేందుకు ఎన్‌బిఎఫ్‌సిలకు, నమోదుకాని సంస్థలకు డిపాజిటు ప్రమాణాలలో మార్పులను ప్రకటించింది. సదరు పత్రికా ప్రకటనలోని 9వ పేరాను తిరిగి ఈ క్రింది విధంగా ప్రకటించడమయింది.

<u>"నమోదుకాని సంస్థలు "</u>

(i) నాన్ బ్యాంకింగు ఆర్థిక సంస్థ వ్యాపారాలలో నిమగ్నమైన నమోదుకాని సంస్థలు ఆర్‌బిఐ చట్టంలోని 45-ఎస్ విభాగంలోని నిబంధనలలో బంధువుల నుండి తప్ప నిర్ణయించిన విధానంలో డిపాజిట్లను అంగీకరించకూడదని ప్రకటించింది. అయినప్పటికీ, ఎన్‌బిఎఫ్‌సిలపై ఉన్న టాస్క్‌ఫోర్స్ సిఫారసుల ప్రకారం, ఎన్‌బిఎఫ్‌సిలతోబాటు కార్పొరేటు గుర్తింపుతో సంస్థల నుండి రుణాలను పొందడానికి అట్టి సంస్థలను

అనుమతించవచ్చు. ఆ ప్రకారంగా (ఎ) కంపెనీల చట్టం క్రింద నమోదైన కంపెనీలు (బి) ఏదేని శాసనం క్రింద ఏర్పాటైన కార్పొరేషన్లు (సి) ఏదేని రాష్ట్ర చట్టం క్రింద రిజిస్టరు అయిన సహకార సంఘాల నుండి స్వీకరించే డిపాజిట్లను, ఆర్‌బిఐ చట్టం క్రింద "డిపాజిటు " నిర్వచనం నుండి మినహాయించడమయింది. వ్యక్తులు, ఫర్ములు, వ్యక్తుల అసోసియేషన్లు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, భాగస్వామ్య ఫర్ములు తమ ఆర్థిక వ్యాపారాల కోసం పైన తెలియజేసిన కార్పొరేటు సంస్థల నుండి కూడా డిపాజిట్లను తీసుకోవచ్చును.

హెచ్‌యుఎఫ్‌లు వంటి నమోదుకాని సంస్థలు సాధారణ ప్రజల నుండి కాకుండా బంధువులు, కార్పొరేటు సంస్థల నుండి డిపాజిట్లను వసూలు చేయవచ్చని పై విషయాలవల్ల స్పష్టమవుతున్నది.

నాన్ బ్యాంకింగు ఆర్థిక కంపెనీలపై కేంద్ర ప్రభుత్వ టాస్క్‌ఫోర్స్, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడడానికి చట్టాలను చేయవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల సంరక్షణ చట్టాన్ని చేసింది. డిఫాల్టు అయిన లేదా వడ్డీ చెల్లింపు, డిపాజిట్ల తిరిగి చెల్లింపులో డిఫాల్టు కాబోతున్న ఆర్థిక సంస్థల ఆస్తులపై నియంత్రణ కలిగి ఉండడానికి రాష్ట్రప్రభుత్వానికి ఈ చట్టం అధికారం కల్పిస్తుంది.

ఇదే విధంగా 1934, ఆర్.బి.ఐ చట్టం యొక్క 45-ఎస్ విభాగాన్ని ఉల్లంఘించినట్లయితే రెండు సంవత్సరాల కాలం వరకు జైలుశిక్ష, వసూలు చేసిన డిపాజిట్లకు రెండింతల మొత్తం జరిమానా విధించడానికి 1934, ఆర్.బి.ఐ చట్టం, 45-ఎస్, 45టి, 58ఇ విభాగాల క్రింద తప్పు చేసిన సంస్థలపై ప్రాసిక్యూషన్‌ను ప్రారంభించడానికి ఆర్.బి.ఐ, రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగాను, సమానంగాను అధికారం కలిగి ఉంటాయి.

నమోదుకాని సంస్థ (యుఐబి) అయిన మార్గదర్శి ఫైనాన్సియర్స్ 31-3-2005 తేదీ నాటికి ప్రజల నుండి రు. 2,200/- కోట్ల మొత్తాన్ని డిపాజిట్లుగా సేకరించింది. ఆ తేదీనాటికి సంస్థకు వాటిల్లిన నష్టం రు. 110 కోట్లు. 2004-05 సంవత్సరానికి నష్టం రు. 235 కోట్లు.

మార్గదర్శి ఫైనాన్సియర్స్ ప్రజల నుండి సేకరించిన మొత్తాలను రామోజీరావు హెచ్.యు.ఎఫ్ నిర్వహిస్తున్న అనేక వ్యాపారాలలో పెట్టుబడిగా పెడుతుంది. వీటిలో మార్గదర్శి ఫైనాన్సియర్స్ కూడా ఒకటి. లభ్యంగా ఉన్న సమాచారాన్ని బట్టి రామోజీరావు హెచ్.యు.ఎఫ్ (ఇందులో మార్గదర్శి ఫైనాన్సియర్స్ కూడా చేరి ఉంది). 31.3.2006 తేదీనాటికి మొత్తం రు. 1819.16 కోట్ల నష్టాలలో ఉంది. 2005-06 సంవత్సరంలోనే రు. 434 కోట్ల నష్టం వాటిల్లింది. వడ్డీ, గడువు ముగిసిన డిపాజిట్లను తిరిగి చెల్లించడానికి మార్గదర్శి ఫైనాన్సియర్స్ ప్రతి సంవత్సరం అదనంగా డిపాజిట్లను సేకరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టంగా తెలియవస్తుంది. ఈ రేటు వంతున లభ్యంగా ఉన్న సమాచారాన్ని బట్టి ఈ సంస్థ తన లాభాల నుండి తిరిగి చెల్లింపులు చేయడం సాధ్యం కాదని తెలియవస్తుంది.

అందుచేత, హెచ్.యు.ఎఫ్‌లో ఒక నమోదుకాని సంస్థ అయిన మార్గదర్శి ఫైనాన్సియర్స్ ఆర్.బి.ఐ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ప్రజల నుండి డిపాజిట్లను వసూలు చేస్తున్నది. ఈ సంస్థ ప్రజల నుండి అన్ సెక్యూర్డ్ రుణాలను/డిపాజిట్లను సేకరించరాదు.

ఈ పరిస్థితిలో ఉన్న తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. డిపాజిటర్ల ప్రయోజనాన్ని పరిరక్షించడం కోసం సముచిత చర్యలను తీసుకోవాలని యోచిస్తుంది.

అధ్యక్షా, సత్యనారాయణ రెడ్డి గారు గట్టిగా ఒక మాట అన్నారు. ఎంత కాలం ఆలోచిస్తారు, ఇంకొక ఆరు నెలలు ఇట్లాగే ఉంటే, మూతపడిపోతుంది అని వారు అన్నారు. అధ్యక్షా, తొందరపాటు పనికిరాదు, అంతమాత్రాన కళ్లు మూసుకొని ఉండడం కూడా మంచిది కాదు. Sir, In pursuance of it, G.O.Ms.No.800, dated 19.10.2006. రంగాచారిగారు అడ్వైజర్ టు గవర్నమెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, వీరిని మేము తీసుకురాలేదు. వీరు సెంట్రల్ బోర్డ్ అఫ్ డైరెక్ట్ టాక్సేషన్, ఛైర్మన్‌గా చేసినటువంటి అనుభవశాలి, ఎకానమిస్ట్‌గా ప్రతిష్ట ఉన్నటువంటి వారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారిని రాష్ట్రానికి తీసుకొచ్చి, వారి సేవలను తీసుకోవడం ప్రారంభించారు. వారు అనుభవం ఉన్న వ్యక్తి. ఎవరినో పెట్టి ఎవరి మీదో కక్ష తీర్చుకోడానికి వ్యవహరిస్తున్నారనే అపోహకు ఆస్కారం ఉండకూడదని జాగ్రత్తగా ఆలోచిస్తూ చేశాము. రెండు, ఆ మనిషిని ఎవరు తీసుకొచ్చారు అనేవి చూచి జాగ్రత్తగా ఉండడం కోసం ఇంత సమయం తీసుకోవడం జరిగింది సత్యనారాయణ రెడ్డిగారూ. కాబట్టి వారిని అపాయింట్ చెయ్యడం జరిగింది. చట్టప్రకారం వారికి కావాలసిన సమాచారాన్ని అందించడానికి ఒక పోలీసు అధికారిని కూడా నియమించాము. కృష్ణ రాజు, ఐ.పి.ఎస్, ఇన్స్‌పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్, సి.ఐ.డి వారిని authorized officer to file application in course of jurisdiction and take other action as enjoined under the provisions of Reserve Bank of India Act, 1930. So, and in particular, authorized the said officer to take action under Section 45(t) and 58(e) for the said act. ఇది జి.ఒ.ఎం.ఎస్.నెం. 800 ద్వారా 19వతేదీన జారీ చెయ్యడం జరిగింది.

సారీ సార్, ఇందాక నమోదు కాని సంస్థ అయిన మార్గదర్శి ఫైనాన్షియర్స్ 31.3.2005 తేదీ నాటికి ప్రజల నుండి రు. 2200 కోట్ల మొత్తాన్ని డిపాజిట్లుగా సేకరించింది. ఆ తేదీ నాటికి వాటిల్లిన నష్టం రు. 110 కోట్లని చెప్పాను. కాదు, అది 1100 కోట్లు. అది ప్రింట్‌లో వచ్చిన పొరపాటు. ఇది తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేసినప్పుడు జరిగిన పొరపాటు. ఒక అంకె పోయింది. కరెక్ట్ చేస్తున్నాను. కొందరు మిత్రులు మాట్లాడారు. వారికి అపోహలు అక్కరలేదని మనవిచేస్తున్నాను. వారి పేరు నాకు పదే పదే రిపీట్ చెయ్యడం ఇష్టం కాదు. వారు పత్రికాధిపతి మాత్రమే కాదు. నెంబర్ అఫ్ సినిమాలు తీసే నిర్మాత, వారికి హోటల్స్ ఉన్నాయి, ఎక్స్‌పోర్ట్ చేసే పికిల్స్, రకరకాల సారీస్ ఉన్న కళాంజలి షాప్ ఇలా చాలా ఉన్నాయి.
సా. 5.20

ఆయనకు ఒకటే కాదు అనేకమైనటువంటి వ్యాపకాలు కలిగినటువంటి పెద్ద వారు . కనుక ఇంకో చోట ఎక్కడైనా తప్పు జరిగితే మనం బాధపడాలి గానీ ఇక్కడ కాదు. ఉదాహరణకు సేల్స్ టాక్స్ కట్టడంలో వేరే వారి సంగతి వేరు. వారి గురించి పత్రికలలో వస్తాయి..... ఒక పత్రిక కూడా ఉండేది. రామోజీరావు గారి లాంటి వారికి అలాంటిది లేదు. కాని నాలాంటి చిన్న వాడు ఉంటే ఒక వార పత్రిక పెట్టుకుంటే ప్రభుత్వానికో లేక మరొకరికో అనుకూలంగానో వ్యతిరేకంగానో వార్త వస్తే, ఒక దుకాణంలోనో టాక్సు కట్టవలసి వచ్చి, అది ఎగ్గొడితే సి.టి.వో. గారు నన్ను చూసి నేను బ్రతిమలాడుతున్నాననో, నా జోలికి రావద్దని నేను చెప్పడం వంటి వార్తలు, హంగామా ఉంటుంది. ఇక్కడ ఉన్న వారు ఏ ఒక్కరి వద్దకో సి.టి.ఓ. వెళ్లకూడదు అంటారని నేను అనుకోను. కనుక డిలిట్ చేయండి. పత్రికా స్వేచ్ఛకు దీనికి, సంబంధం లేదు. పత్రికా స్వేచ్ఛకు అడ్డు వచ్చే ప్రభుత్వం మాది కాదు. ఎంతో టాలరేట్ చేస్తూవుంటే, టాలరేట్ చేయడం అంటే, ఒక భాగంగా ఒక బాధ్యతగా

తీసుకున్నాము. బాధ్యత తీసుకున్న తర్వాత దండలు వేయడం ఒకటే కాదు. విమర్శలు కూడా వస్తూ వుంటాయి. మంచి అంటారు, చెడు అంటారు, లేదా బాగా ప్రోగ్రెసివ్‌గా వేగంగా వెడుతూ వుంటే ప్రమాదకరం అంటారు. ఎన్నో అంటారు. అన్నీ కూడా సంయమనంతో తీసుకుని, విశ్లేషించుకోవలసింది మనమే.

మనం ఒక దశ నిర్దేశం చేసుకున్నాము. ఇప్పుడు గమ్యం చేరాలి అంటే మనం అనుసరించవలసిన పద్ధతి ఇది. ఆ సందర్భంలో ఏ విధమైన వార్తలు వచ్చినా అవి సదుద్దేశంతో చేసిన విమర్శలుగా తీసుకోవాలి. పొరబాట్లు ఉంటే సరిదిద్దు కోవాలి మనుషులం కాబట్టి. పొరబాట్లు లేకపోతే మన దారిన మనం వెడదాం అనుకుంటాం తప్ప, పత్రికల మీద గాని, మీడియా మీద గాని కక్ష కార్పణ్యాలు ఉన్న ప్రభుత్వం ఇది కానే కాదు. ఒకటికి నాలుగు సార్లు చెబుతున్నాను. దయచేసి, ఏ ఒక్కరూ కూడా ఇలా వాటితో లింకు చేయడం న్యాయం కాదు.

కిషన్ రెడ్డి గారు, మీరు కూడా చూడండి అని అడుగుతున్నాను. 2 వేల 6 వందల కోట్ల రూపాయల వరకూ డిపాజిట్సు ఉంటే, 18 వందల కోట్ల పైచిలుకు – ఒకటి, డిపాజిట్సు సేకరణ చట్ట విరుద్ధంగా జరిగింది. చట్ట విరుద్ధంగా తీసుకున్న డిపాజిట్ల నుంచి అక్కడక్కడ పెట్టుబడులు పెడితే, ఆ సంస్థలన్నీ విపరీతమైన నష్టాలలో ఉండి ఉంటే, ఆ సంస్థలకు, ఈ సంస్థలకు మొత్తం కలిపితే 18 వందల కోట్ల రూపాయల పై చిలుకు నష్టం వచ్చింది. ఇవన్నీ బయటకు వచ్చిన తర్వాత ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చుంటే మీరు గాని, రాష్ట్ర ప్రజలు గాని, డిపాజిట్ దారులు గాని అంగీకరిస్తారా అని అడుగుతున్నాను. డిపాజిట్సు చేసిన వారు రామోజీరావు వద్దకు వెళ్లి, మా డిపాజిట్సును వదులుకుంటాము అంటే రామోజీరావు గారేమో గానీ నేను మాత్రం వారి వారి ఉదారతకు నమస్కారం పెడతాను. రెండు చేతులూ ఎత్తి. ఆ డిపాజిటర్సు అందరూ కూడా నాకు అక్కర లేదు అని రామోజీ రావును ఈ డబ్బును మీరే వాడేసుకోండి అంటే, ఇంతకంటే మంచి వాతావరణం మరొకటి ఉండదు. మేము ఇంకా పెట్టుబడి పెడతాము అని అంటే, వద్దనే వారుంటారా? ప్రాణమిస్తామంటే ఎవరైనా వద్దంటారా? కనుక డిపాజిట్లు లేకుండా ఈ నాడు మేము ఉదారంగా రామోజీరావు గారి వ్యక్తిత్వాన్ని చూసి, వారు ఇబ్బందుల్లో ఉన్నారు, వారిని ఇబ్బందులలో నుండి కాపాడాలనే భావంతో – అంటే కష్టాలు నష్టాలు అని కాదు. ఎందుకంటే అక్కడ ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది కాబట్టి. ఎవరైనా బాగా డబ్బున్న వారు మీకు వంద కోట్ల రూపాయలు ఇస్తామంటే వద్దనే వారు ఎవరుంటారు? ఏ పొలిటికల్ పార్టీ అయినా 500 కోట్ల రూపాయలు ఇస్తామంటే వద్దనే గాడిద ఎవరు అధ్యక్షా? ఇవ్వండి, ఆదుకుంటామంటే ఎవరూ వద్దనరు. కాని, సొమ్ము తీసుకోకూడని విధంగా, చట్ట వ్యతిరేకంగా, నేనిందాకా చెప్పాను, మిత్రులు కిషన్ రెడ్డి గారు ప్రత్యేకంగా చూడాలి, 45 C రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్టు చదివి వినిపిస్తాను. This is the correct version. Sir, this is Reserve Bank of India Act 1939. Power to issue Search Warrants, It says that " any court having jurisdiction to issue Search Warrants under the Code of Criminal Procedure, 1973, made by an application, by an officer of the bank or of the State Government authorized in this behalf. రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడ అధికారం ఉంది? రిజర్వు బ్యాంక్ యాక్టులో ఉంది. అలాగే 58 E చదువుతాను. రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు మొత్తం చదవను, 58 E లో ... relevant clause. " Provided that in respect of any offence punishable under Sub-section -v(a), Section-58(b) to complain in writing may also be made by an officer, దయచేసి గుర్తు పెట్టుకోండి complain in writing may also be made by an officer, , not by the depositor, .....of the State Government, generally or specially authorized in writing in this behalf by that Government. నార్మల్‌గా చేయవచ్చు.

నార్మల్‌గా కాకుండా స్పెసిఫిక్‌గా ఆథరైజ్ చేయవచ్చు అని ఉంటే, గౌరవ నీయులైన పెద్ద వారితో వ్యవహారమిది. ఎవరిని పడితే వారిని మీరు ఆఫీసరు నాకు సంతకం పెట్టండి అంటే బాగుండదు. అయినా కూడా నిజాయితీ గల ఆఫీసరా లేదా జాగ్రత్తగా ఆలోచించి, ( కిషన్ రెడ్డి గారి వైపు చూపిస్తూ) ఇలాంటి మిత్రుల సలహాలు తీసుకుని ఒకటి రెండు సార్లు ఆలోచించి, ఆఫీసరును ఆథరైజ్ చేయడం జరిగింది. ఆ ఆఫీసరు నిజాయతీ పరుడై ఇతర ఏ వ్యవహారాల జోలికి పోకుండా అతీతంగా ఉండే వారు మంచి పేరు ఉన్న వారు అయి ఉండాలి. అలాంటి వారిని నియమించడం జరిగింది అధ్యక్షా! ఈ ప్రభుత్వం కక్షగట్టో, పక్షపాతంతోనో వ్యవహరిస్తూ వుంటే మీరు చెప్పండి.

అడ్వర్టైజ్‌మెంట్ టారిఫ్ నాకు తెలిసినంత వరకూ సబ్జెక్టివ్ టు కరెక్షన్. ఈ నాడు పేపర్లలో ఎక్కువగా ఉంటుంది. కంపేరిటివ్ వేరియస్ అదర్ పేపర్స్. కాని రాష్ట్ర ప్రభుత్వమే అడ్వర్టైజ్‌మెంట్ హైరేట్ అయినా ఇవ్వడం ఆపకుండా ఈ టివికే ఇస్తున్నది. ముఖ్యమంత్రి గారి ఇందిరమ్మ ప్రోగ్రామ్స్ గానీ, జలయజ్ఞం ప్రోగ్రామ్స్ గానీ ఈ టివి కే ఇవ్వడం జరుగుతోంది . అప్పుడప్పుడు నేను అవి చూస్తూ ఉంటాను. నేను ఏమీ అనుకోవడం లేదు. .... నేను ఈ ప్రభుత్వంలో భాగస్వామిని , రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వంలో పని చేస్తున్నాను.

కాని పిల్లలు మాత్రం కొంత మంది అడుగుతూ ఉంటారు , " ఏమయ్యా మీకు బుద్ధి లేదటయ్యా, తెల్లవారితే మీకు నెగిటివ్‌గా రాస్తాడు, నెగిటివ్‌గా తిడుతూ రాస్తూ ఉంటాడు " అని అంటే, నేను " ఆ తిట్లన్నీ మాకు దీవెనలు, ఆ రాతలు మాకు అక్షింతలు " అనే మాట అన్నాను. మేము వివక్ష చూపలేదు అన్న మాట చెబుతున్నాను. నా మాటలను నచ్చుతారు కొంతమంది. కొంతమంది నచ్చరు. Sir, a number of college going students have asked me. ఏమిటి సార్ ఇది అని అడిగారు . నేమ్ చేయడం ప్రాపర్ కాదు. ఐ.ఐ.టి చదివిన ఒక కుర్రాడు నన్ను నిన్నో మొన్నో ఇంటర్వ్యూ చేశాడు. I am so and so and I have completed my IIT. అంటే నేను " చాలా సంతోషం . I wish you a bright future.... అన్నాను. అంటే అతను " ఏమి బ్రైట్ ఫ్యూచరండీ, మీ లాంటి వారందరూ ఈ రాష్ట్రంలో ఉండి పరిపాలిస్తే మాకు బ్రైట్ ఫ్యూచర్ ఉందా ? " అన్నాడు . అంటే నాకు అర్థం కాలేదు. ' ఏమయ్యా మీకు ఇక్కడ ఆపర్చ్యూనిటీస్ లేవా ? " అని అడిగాను. అంటే అతను ' మిమ్మల్ని తిట్టే వాడికి మీరు అడ్వర్టైజ్‌మెంట్స్ ఇస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారి అడ్వర్టైజ్ మెంట్స్ ఈటివి లో ఎందుకు ? మాలాంటి వాళ్లు, ఉద్యోగాలు లేని వారికి, చదువుకున్న వారికి ఇవ్వాలి గాని , వాళ్లకు ఎందుకు " అని అన్నాడు. నేను ఏదో కుర్రాడు ఉద్రేకంలో మాట్లాడి ఉంటాడని అనుకున్నాను తప్ప మరొకటి కాదు. వేరే విధమైన భావన నాకు రాలేదు. ఆ విధమైన భావన ఎవరికీ ఉండకూడదనే మాట మనవి చేస్తున్నాను.

ఇందాక వసంత కుమార్ తొలిసారి మాట్లాడుతూ చెప్పారు. మామూలుగా చట్ట ప్రకారం ఈ నాడు ఉన్నటువంటి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులలో ఉన్న డిపాజిట్సు మొత్తం ఎంత? ఒక చట్టానికి విరుద్ధంగా -ఏర్పడినటువంటి ఒక హెచ్.యు.ఎఫ్. లో ఉన్న డిపాజిట్సు ఎంత అన్న ఫిగర్సు చెప్పారు. నేను ఆంధ్ర జ్యోతిలో తేది. 7-11-95 న వచ్చిన చిన్న కటింగ్ ఇది. భారత దేశంలో ఉన్న శైవ దేవాలయాలలో సుప్రసిద్ధమైన ద్వాదశ క్షేత్రాలలో ఒకటైన శ్రీశైలం లో నుంచి ఇచ్చిన వార్తా ప్రకటన ఇది. మాజీ ముఖ్యమంత్రిగా మారిన తర్వాత కాబోలు , ఆయన అసెంబ్లీ కార్యక్రమాలను ప్రసారం చేసే కాంట్రాక్టు ఈటివి కి చంద్రబాబు నాయుడు గారు కట్టబెట్టడాన్ని గురించి విమర్శించారు. సోమ వారం, 7-11-95 న

శ్రీశైలంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు " ఈ అసెంబ్లీ కార్యక్రమాలను వ్యాపారం చేసే వారికి డబ్బులు ఇచ్చి ప్రజలకు తెలియచేస్తారా? ఏమిటి ఈ విధానం? ఎవరి కోసం " అంటూ తమ ఆగ్రహం వ్యక్తం చేశారు.
మ.5.30

అసెంబ్లీ కార్యక్రమాలు ప్రచురించేందుకు పత్రికలకు డబ్బు లు ఇస్తున్నారా అంటూ అసెంబ్లీ కార్యక్రమాలు ప్రచురించడం సామాజిక బాధ్యత మాదిరిగానే అసెంబ్లీ కార్యక్రమాలను ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికి తెలిసే విధంగా ప్రసారం చేయవలసిన బాధ్యత టి.వి.లకు వుందని ఎన్.టి.రామారావుగారు అన్నారు. నూరు తప్పులు చేసిన శిశుపాలుడు పాపం ఏవిధంగా పండిందో అదేవిధంగా రామోజిరావు పాపం పండుతుందని ఎన్.టి.రామారావుగారు వ్యాఖ్యానించారు. రామోజిరావు తన పత్రికల్లో రాస్తున్న తప్పుడు రాతలు, వేస్తున్న కార్టూల్ను ప్రజలు సున్నితంగా గమనిస్తున్నారని ప్రజలు ఆయన తప్పులు లెక్క గడుతున్నారని ఎన్.టి.రామారావుగారు అన్నారు. 1984లో ఎన్.టి.రామారావుగారి ప్రభుత్వ పతనానికి పార్టీ చీలికకు రామోజీరావు వక్రబుద్ధి, పదవి వ్యామోహం, అధికార వ్యామోహమో కారణమని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుగారు ఇటీవల చేసిన ఆరోపణల గురించి వ్యాఖ్యానించమని కోరగా ఎన్.టి.రామారావుగారు పై విధంగా అన్నారు. రామోజీరావు విషయమై పూర్తిగా చెప్పదల్చుకోలేదని సమయం ఆసన్నమైనప్పుడు అన్ని విషయాలు వివరిస్తానని ఎన్.టి.రామారావుగారు అన్నారు. సర్ మీకు పంపిస్తున్నాను. ( ఆంధ్రజ్యోతి పత్రికా ప్రకటనను ప్యానల్ చైర్మన్‌గారికి పంపించినారు) వారు ఆ నాడు నవంబరు 6 వ తారీఖున 1995లో ఎన్.టి.రామారావుగారు శ్రీశైలంలో శివుని సానిధ్యంలో చెప్పినటువంటి మాటలు 7వ తారీఖున ఆంధ్రజ్యోతి అని మీరు గుర్తు పెట్టుకోండి, ఆంధ్ర జ్యోతిలో వచ్చిన కటింగ్, వార్త, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభలోనే వచ్చింది అని అనుకోబాకండి, ఆంధ్రజ్యోతిలో వచ్చిన పత్రిగా ప్రకటన అఫిషియల్‌గా వచ్చింది కాబట్టి వారికి పంపిస్తున్నాను. ఇది నా సొంతం కాదు, దీంట్లోఒక్క మాట నాది కాదు స్వర్గీయులైన ఎన్.టి.రామారావుగారు, వారు అన్న మాట అని నేను మనవిచేస్తున్నాను. ఇవి అన్ని ఎందుకు చెప్పవలసి వస్తుంది అంటే ఈప్రభుత్వానికి కక్ష సాధింపు లేదు ఒకటి తాక్షారం చేయాలని అలోచన లేదు. ప్రజల రక్షించకోకుండా బాధ్యత నుంచి పారిపోవోలాని తప్పుకుందామని అలక్ష్య స్వభావం అసలే లేదు. కాని వ్యవహరించేతీరులోకాని జాగ్రత్తగా చట్టబద్ధంగా తరతమ బేధాలు లేకుండా వ్యవహరించాలి. గతంలో ఎప్పుడైనప్రభుత్వ నోటీసుకు రాకుండా కొన్ని తప్పులు జరిగివుంటే అవి సరిదిద్దడానికి మాకు ఏమన్నా వెయ్యికళ్లు ఉన్నాయా? భారత్ స్వర్ణధామం సృష్టించామని చెప్పే వాళ్లం కాదు. ప్రభుత్వ నోటీసుకి వచ్చినప్పుడు యాక్ట్ చేయవలసిన బాధ్యత ఉందా? లేదా? ఆ బాధ్యతను విస్మరిస్తే మమ్ములను సమాజం హర్షిస్తుందా లేదా ఉపేక్షిస్తుందా , మా బాధ్యతలను నిర్వహించామే తప్ప మరొకటి కాదు. ఈ బాధ్యత నిర్వహణ న్యాయ బద్ధంగా చట్టబద్ధంగా, ప్రతి అడుగు ఆచి తూచి వేస్తూ ఒక్కరికి కూడా ఈవెన్ ఫర్ రామోజీరావు, వారికి కాని వారితో ఉన్న మిత్రులకు కాని వారిని బలపర్చే వారిని కాని వారి పట్ల సానుబూతి ఉన్నవారు కాని ఏ ఒక్కరి మనస్సు గాయపర్చాలని కానేకాదు. కాని ప్రభుత్వం ప్రజల పట్ల డిపాజిట్‌దారుల పట్ల ఉన్నటువంటి బాధ్యతని నిర్వహించకపోవడం సాధ్యం కాని పని. ఆ బాధ్యత నిర్వహించాం సరైనటువంటి రీతిలో మా నడక సాగిస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సుమోటివ్‌గా కేసుపెట్టి గొడవ అనేది కాకపోయిన కాని డిపాజిట్‌దారుల దరఖాస్తులు ఏమి లేవు. సూమోటుగా పెట్టడానికి వీలు వుంది. ఆఫీసరు ఆథరైజ్డు చెపితే చెప్పి అని అన్నారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుంది ఇది అందరికి వర్తించాలని నేను ముందు నుంచి

చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ఆస్థులు తక్కువై డిపాజిట్‌లు ఎక్కువ అయినటువంటి సంస్థలు మీరు ఎన్ని గుర్తించారు. ఆ గుర్తించిన వాటి వివరాలు ఏమైనా మీ దగ్గర ఏమైనా ఉన్నాయా? దీనితోబాటు వాటిని కూడా ప్యానలైజ్ చేయడానికి సిద్దపడుతున్నారా ? లేదా? కృషి బ్యాంక్, చార్మినార్,ప్రొడన్షియల్, వీటి అన్నిటికి సంబంధించి డిపాజిట్‌దారులందరికి, ఈరకమైన ఆర్థికపరమైన వైట్‌కాలర్ అఫేండర్లతో బాదితులైనటువంటి వాళ్లను ఎప్పటి లోగా వాళ్లను పూర్తి స్థాయిలో రక్షిస్తారు?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను అడ్మిట్ చేస్తున్నాను, రైట్‌నొ మా దగ్గర ఏ సంస్థ వ్యవహారాలు ఏలా ఉన్నాయో ఓన్లీ రిజిష్టర్డు ఆర్గనైజేషన్సుకు సంబందించినంతవరకు మా దగ్గర ఉంటాయి. రిజర్వు బ్యాంక్ దగ్గర లేకపోతే గవర్నమెంటులో ఎక్కడైనా మనం తీసుకోవడానికి లభ్యం అవుతాయి. కాని అన్‌రిజిష్టర్డు ఏవి అయితే ఉన్నాయో ఇవి అన్ని చట్ట వ్యతిరేకంగా చేస్తున్న కార్య క్రమాలు సంబంధించి మీరు అన్నటువంటి మాట దృష్టిలో పెట్టుకొని మేము కూడా కొంత పరిశీలనచేసి ఈ కోవలోకి చెందినవి ఏమిటి అనేది విచారించవలసిందని ఇన్‌ఫర్మేషన్ కలక్టు చేయవలసింది తప్ప, రైట్ నొ మా దగ్గర మరొక సంస్థ గురించి కాని వారి ఆస్థిపాస్థుల గురించి కాని లేదండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రోశయ్యగారిని ఒకటి చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఎవరో ఇంజనీరింగ్ స్టూడెంట్ రోడ్డు మీద కలిసి మీకు బుద్ధి లేదా మీకు తెలివి లేదా అని అడిగినారని అన్నారు. కనీసం మీరు ఆంధ్రజ్యోతి పత్రికకు హైకోర్టు డైరక్షన్ ఇచ్చేదాకా మేము అడ్వర్‌టైజ్‌మెంటు ఇవ్వలేదు మా తెలివైన ప్రభుత్వం మేము సరిగా చేస్తున్నాము ఎందుకు చెప్పలేకపోయారు మీరు. ఆ విషయం క్లారిఫికేషన్ ఇవ్వండి. అడ్వర్‌టైజ్‌మెంటు ఇవ్వలేదు. మేము చాలా బాగా చేస్తున్నాము, మేము సమర్ధ వంతంగా చేస్తున్నాము అనేటటువంటి విషయం మీరు చెప్పదల్చుకొకపోవడమే అనేది చాలా విచారకరం .

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇవాళ అందరికి అడ్వర్‌టైజ్‌మెంటు ఇస్తున్నాము. నేను ఇప్పుడు ఈనాడు ప్రస్తావన వచ్చింది సమాచారం వుంది కాబట్టి చెప్పాను. మీరు ఎదైనా ఇంకా ఎవరికి అన్నా ఇవ్వడంలేదని అయినా వుంటే మీరు అన్నట్లు ఆంధ్రజ్యోతికి ఇవ్వడంలేదు అన్నారు. నాకు వెంటనే సమాధానం వినపడుతోంది ఏమంటే వారికి కూడా ఇస్తున్నాము. ఇంకా ఏమైనా వుంటే మీరు ఇస్తే కనుక్కొని చెబుతాను. హైకోర్టు ఇచ్చిన తీర్పును మేము గౌరవించామా? లేదా?

సా.5.40

## వివరణలు

## 1. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మరియు వెనుకబడిన తరగతుల వసతి గృహములు, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలల స్థితిగతుల మెరుగుదలకు మరియు ఉపకార వేతనాల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మరియు వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల విద్యాభివృద్ధికోసం వసతిగృహాలు, ఆశ్రమపాఠశాలలు, గురుకుల పాఠశాలలు నిర్వహించటంతోపాటు ప్రీమెట్రిక్ మరియు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలను విద్యార్థులకు మంజూరుచేయటం జరుగుతోంది. వసతిగృహముల నిర్వహణ మరియు స్థితిగతులను మెరుగుపర్చటానికి గత

రెండేళ్ల కాలంలో ఎన్నో ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఉపకార వేతనాలను సకాలంలో విద్యార్థులకు పంపిణీ చేయడానికి కూడా కృషిచేస్తున్నాము. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ మరియు బి.సి. సంక్షేమశాఖలద్వారా నిర్వహింపబడుచున్న వసతిగృహములు, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలు 5,384 ఉన్నవి. మొత్తము 8,59,263 మంది విద్యార్థులు ఇందులో విద్యను అభ్యసిస్తున్నారు. వసతి గృహములు, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వము మొత్తం రూ.906.72 కోట్లు బడ్జెట్ కేటాయించినది. ఎస్.సి. ఎస్.టి., బి.సి. వసతిగృహాలు మరియు ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు మొత్తం 5384కుగాను 3631 ప్రభుత్వ భవనాలలో నిర్వహింపబడుతున్నాయి. మిగిలిన 1753 వసతిగృహాలు మరియు ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు అద్దె భవనాలలో నడుపబడుతున్నాయి. ప్రభుత్వం రూ.395.92 కోట్ల ఖర్చుతో 529 ప్రభుత్వ భవన సముదాయాల నిర్మాణము చేపట్టింది. మిగిలిన 1224 వసతిగృహాలు మరియు గురుకులాలు అద్దె భవనాలలో నిర్వహింపబడుచున్నవి. వీటికి కూడా క్రమంగా భవనాలు నిర్మించటం జరుగుతుంది. ప్రభుత్వ వసతిగృహాలు మరియు గురుకుల పాఠశాలల్లో మార్చ్, 2006 సంవత్సరం 10వ తరగతి ఫలితాలు ఉన్నత ప్రమాణాలు కలిగి ఉన్నాయి. సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో ఉత్తీర్ణత 75.90%, గురుకుల పాఠశాలల్లో 93.53%, గిరిజన సంక్షేమశాఖలోని వసతిగృహాల్లో 74.06% మరియు గురుకుల పాఠశాలల్లో 88.36%, అలాగే బి.సి. సంక్షేమశాఖలోని వసతిగృహాల్లో 77.75% మరియు గురుకుల పాఠశాలల్లో 99.60% శాతం ఫలితాలు సాధించటం జరిగింది. వసతిగృహాల్లో మరియు పాఠశాలల్లో 3వ తరగతినుండి 7వ తరగతివరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నెలకు రూ.338, 8వ తరగతినుండి ఇంటర్మీడియెట్‌వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.412 మెస్ ఛార్జీలు మంజూరుచేయబడుచున్నవి. విద్యార్థులకు అవసరమైన సబ్బులు, నూనెల కొనుగోలు నిమిత్తము బాలురకు నెలకు ఒక్కొక్కరికి రూ.20 చొప్పున మరియు బాలికలకు 3వ తరగతినుండి 7వ తరగతివరకు ఒక్కొక్కరికి నెలకు రూ.25 చొప్పున, 8వ తరగతినుండి ఇంటర్మీడియెట్‌వరకు రూ.40 చొప్పున మంజూరు చేయబడుతోంది. కాని బి.సి. సంక్షేమ వసతిగృహాల్లోని బాలికలకు నెలకు రూ.25 చొప్పున మాత్రమే చెల్లించడం జరుగుతున్నది. ఇదికాకుండా వసతిగృహాల్లో, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలో నివసిస్తున్న విద్యార్థులందరికీ ఉచితంగా ఏడాదికి రెండు జతల టెరికాటన్ దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ట్రంకు పెట్టెలు, ప్లేటు మరియు గ్లాసులు అయిదేళ్లకు ఒకసారి, బెడ్డింగ్ మెటీరియల్ రెండేళ్లకు ఒకసారి ఇవ్వడం జరుగుతున్నది.

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి విద్యా ప్రావీణ్యతను మెరుగుపర్చుకోవడానికి నాలుగు సబ్జెక్ట్‌లలో ప్రత్యేక ట్యూటర్లను నియమించి ఒక్కొక్కరికి నెలకు రూ.500 చొప్పున పారితోషకం ఇవ్వబడుతుంది. 7వ తరగతి చదువుచున్న విద్యార్థులకు 3 సబ్జక్ట్‌లలో ట్యూటర్లను నియమించి ఒక్కొక్క ట్యూటర్‌కు నెలకు రూ.300 చొప్పున పారితోషకం ఇవ్వడం జరుగుతోంది. ఇదియేకాక తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులకు అదనంగా పఠనా సామగ్రికూడా సరఫరా చేయబడుతున్నది. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్క ఎస్.సి., ఎస్.టి. విద్యార్థికి వసతి గృహములలో తప్పనిసరిగా ప్రవేశము కల్పించటం జరుగుచున్నది. డాక్టర్ రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క ఎస్.సి., ఎస్.టి. పిల్లవాడు హాస్టల్‌లో ఉండటానికి దరఖాస్తు చేసుకున్నా వారందరికీ అడ్మిషన్స్ ఇవ్వటానికి ఆదేశాలు ఇవ్వటం జరిగింది. 2003-04 సంవత్సరముకన్నా 2006-07 సంవత్సరములో 27,182 ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు అదనంగా వసతి కల్పించటం జరిగింది. ఇదియేకాక 15,135 మంది బి.సి. విద్యార్థులకు కూడా అదనంగా వసతి కల్పించటం జరిగింది. ఏ విద్యార్థి సంఘాలు, పొలిటికల్ పార్టీస్ ఎవరూ అడగనప్పటికీ

గౌరవ ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం మార్చ్‌కు ముందు మా శాఖను రెవ్యూ చేసినప్పుడు 25% మెస్ ఛార్జ్‌లు పెంచాలని నిర్ణయం తీసుకుని దానికి అనుగుణంగా బడ్జెట్‌లో వారు పొందుపరచటం జరిగింది. జూన్ 2006నుండి అన్ని వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పెంచిన మెస్ ఛార్జీలతోపాటు క్రొత్త మెనూ ఇచ్చి మెరుగైన ఆహారం అందించటం జరుగుతోంది. తద్వారా 8.59 లక్షలమంది విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించటానికి అవకాశం కలిగింది. ఈ రెండేళ్లలో క్రొత్తగా షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం 44 బాలికా వసతిగృహాలను, షెడ్యూల్డ్ తెగల బాలికలకోసం 40 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను మరియు బి.సి. బాలికల కోసం 2 వసతిగృహాలను ప్రారంభించటం జరిగింది. గత ప్రభుత్వం 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఒక్క ఎస్.సి. హాస్టల్, ఒక్క ఎస్.టి. హాస్టల్ మంజూరుచేయని విషయాన్ని గౌరవసభ్యులు దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రెండేళ్లలో సాంఘిక సంక్షేమశాఖలోని 194 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్ట్‌లను భర్తీచేయటానికి అనుమతి ఇవ్వడమైనది. ఇప్పటికే 150 వార్డెన్ పోస్ట్‌లు భర్తీచేసాము. మిగతావి కూడా తొందరలో భర్తీచేస్తాము. షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం నూతనంగా 6 గురుకుల పాఠశాలలను మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల కోసం 10 గురుకుల విద్యాలయాలను ప్రారంభించటం జరిగింది. ఇదియేకాక 17 బాలకార్మికుల బ్రిడ్జ్ స్కూళ్లను రెగ్యులర్ గురుకుల పాఠశాలలుగా మార్చబడినవి. పోస్ట్‌మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం నూతనంగా 69 మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల కోసం 38 మరియు బి.సి. విద్యార్థినుల కోసం 14 కాలేజ్ హాస్టళ్లను ప్రారంభించటం జరిగింది. ఇదికాకుండా క్రొత్తగా 46 కాలేజ్ హాస్టళ్లు షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం ఈ సంవత్సరం ప్రారంభించటానికి చర్యలు చేపట్టబడుచున్నవి. 2006-07 సంవత్సరంలో 120 సమీకృత వసతిగృహాలను ప్రారంభించుచున్నాము. రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ స్కూల్స్ విషయంలో విమర్శ తక్కువగా ఉన్నది. అక్కడ నిర్వహణ బాగానే జరుగుతోన్నది. ప్రత్యేకంగా చెప్పాలంటే హాస్టల్స్ నిర్వహణ సరిగా లేదు. ఈరోజు కూడా సరిగా చేయటంలేదు. పిల్లలను సరిగా చూడటంలేదనే విమర్శ ఉన్నది. ఇదంతా దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు హాస్టల్స్ ఈవిధంగా ఉంటే మంచి ఎడ్యుకేషన్ అందివ్వటం కష్టం, నిర్వహణ కష్టమని, ఎస్.సి.లకు ఎస్.సి. హాస్టల్స్, బి.సి.లకు బి.సి. హాస్టల్స్, ఎస్.టి.లకు ఎస్.టి. హాస్టల్స్ అని వేరుగా విభజించి హాస్టల్స్‌ను నిర్మించటం మంచిది కాదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసి 400 మంది పిల్లలు ఉండేవిధంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకొరకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ కాంప్లెక్స్‌ను నిర్మించి అందులో మంచాలు మొదలగు అన్ని వసతులు కల్పించి మెరుగైన నిర్వహణ చేయాలనే లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ మంజూరుచేశారు.

హడ్కోద్వారా ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణంకొరకు రూ.1.50 కోట్లు మంజూరుచేయటానికి కార్యక్రమం చేపట్టటం జరుగుతోంది. వచ్చే కేబినెట్ మీటింగ్‌లో అప్రూవ్ కాబడుతుంది. ఆ తరువాత ఇంకా అవసరమైన భవనాల నిర్మాణం చేపట్టబడుతుంది. ఈ 120లో సాంఘిక సంక్షేమశాఖ పిల్లలకు 60, బి.సి. సంక్షేమశాఖ పిల్లలకు 40, గిరిజన సంక్షేమశాఖకు చెందిన 14 మంది పిల్లలకు వసతి కల్పించాలనే నిర్ణయం తీసుకోవటం జరిగింది. వచ్చే అకడమిక్ ఇయర్‌నుండి ఇది పాటిస్తాము. ఆ తరువాతి సంవత్సరం 300 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్, ఆ తరువాత మిగిలిన హాస్టల్స్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల సౌకర్యార్థ నిర్మించాలని భావిస్తున్నాము. మొదటి దశలో నిర్మించే 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణం కొరకు రూ.180 కోట్లు ఖర్చవుతుందని నిర్ణయించటం, ఆ డబ్బు హడ్కోద్వారా ఋణంగా తీసుకుని ఈ భవనాలను నిర్మించాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది.

ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. వసతిగృహాల భవనాల మరమ్మత్తుల నిమిత్తము ఈ రెండేళ్లలో రూ.4.57 కోట్లు ఖర్చుచేయటం జరిగింది. ఎస్.సి., ఎస్.టి. మరియు గురుకుల విద్యాలయాల భవనాలకు రూ.181.26 కోట్ల ఖర్చుతో మరమ్మత్తులు మరియు అదనపు వసతి కల్పించడానికి చర్యలు తీసుకొనబడినవి. ఇదికాక ఇటీవల సంభవించిన తుఫాను, వరదలలో దెబ్బతిన్న షెడ్యూల్డ్ కులాల గురుకుల భవనాలు మరమ్మత్తులు చేపట్టుటకు ప్రత్యేకంగా రూ.4 కోట్లు విడుదల చేయటం జరిగింది. గిరిజన సంక్షేమ విద్యాలయాల్లోని విద్యార్థుల ఆరోగ్య భద్రతకై "రాజీవ్ గిరిబాల రక్ష" పేరిట ఆరోగ్య భీమా పథకాలను నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, సికింద్రాబాద్‌వారి సహకారంతో 2006-07 సంవత్సరంనుండి అమలుపరచడం జరుగుతున్నది. క్రొత్తగా ఎ.పి. స్టడీ సర్కిల్ బ్రాంచ్ విజయవాడలో ప్రారంభించడం జరిగింది. కడప మరియు వరంగల్ కేంద్రాలలో బ్రాంచీలు ప్రారంభించడానికి చర్యలు గైకొనబడుతున్నవి. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన 8791 మంది ఎస్.సి. మరియు ఎస్.టి. విద్యార్థులను పేరొందిన పాఠశాలలో చేర్పించి వారికై రూ.5.27 కోట్లు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల రూపంలో ఖర్చుచేయబడుతుంది. ఇదియేకాక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామాంతపూర్, బేగంపేటలలో విద్యను అభ్యసిస్తున్న 1037 మంది ఎస్.సి. మరియు ఎస్.టి. విద్యార్థులకు రూ.4.78 కోట్లు ఉపకార వేతనాలకై ఖర్చుచేయటం జరుగుతుంది. రాష్ట్రంలో పోస్ట్‌మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న 10,61,466 మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం ఈ సంవత్సరం రూ.492.66 కోట్లు ఖర్చుచేయటం జరుగుతున్నది. ఈ మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపరచబోతున్నాము. రాష్ట్రప్రభుత్వం స్కాలర్‌షిప్ రేట్లను 2004-05 సంవత్సరంలో ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థుల సౌలభ్యము కోసం కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన రేట్లకు అనుగుణంగా పెంచడం జరిగింది. బి.సి. విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలకుగాను బడ్జెట్ కేటాయింపు 2005-06 సంవత్సరంలో రూ.99 కోట్లు ఉండగా 2006-07 సంవత్సరంలో రూ.120 కోట్లకు పెంపుచేయటం జరిగింది. అదేవిధంగా బి.సి. విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకమునకై 2006-07 సంవత్సరంయందు రూ.6.20 క్లోట్లు కేటాయింపును రూ.26.20 కోట్లకు పెంచడం జరిగింది. కేంద్రప్రభుత్వంనుండి రావాల్సిన స్కాలర్‌షిప్ నిధుల మంజూరులో ఆలస్యమును దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల చదువుకు ఆటంకమురాకుండా ఉండేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.100 కోట్లు అదనంగా షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం ఇవ్వడానికి నిర్ణయము తీసుకున్నది.

సా.5.50

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్ చాలా బాగుంది. ఎందుకంటే కొండంత రాగం తీసి పస లేని పాట పాడావురా అని మా దగ్గర చెబుతారు. మేము హాస్టల్ విద్యార్థులకు సంబంధించి కేటగేరికల్‌గా కొన్ని అంశాలను ప్రభుత్వం ముందుంచాము. ఆ స్టేట్‌మెంట్‌లో ప్రభుత్వమే చెప్పింది. 8 లక్షల 59 వేల మంది ఎస్‌సి, ఎస్‌టి బిసి విద్యార్థులకు సంబంధించి అన్నానికి రోజు ఒక్కింటికి ఆరవ తరగతి లోపు చదువుకునే విద్యార్థులకు రు. 10, ఆరు నుంచి పదవ తరగతి లోపు విద్యార్థులకు రు. 14 ఇస్తే వాళ్లు మూడు పూటలా ఎట్లా తింటారు? నేను మీ సర్కార్‌ను అనడం లేదు. ఈ వ్యవస్థలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన పాలక పార్టీల గురించి అంటున్నాను. ప్రత్యేకించి ఇప్పుడు మీరు అధికారంలో ఉండి ఎంతో కొంత పెంచారు కాబట్టి తప్పు మీదనడం లేదు. మీరు పెంచింది ఎంత? గమనించాలని అంటున్నాను. ఇక కాస్మెటిక్స్‌కు సంబంధించి మగ పిల్లలకు రు. 20, ఆడపిల్లలకు రు. 25. అంటే ఆ డబ్బుతో ఒక సబ్బు మాత్రమే వస్తుంది. మీ ద్వారా ప్రభుత్వానికున్న ఉద్దేశాన్ని రాబట్టే ప్రయత్నం చేసేదేమంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసి ప్రజలు రాష్ట్రంలో దాదాపు 80 శాతం ఉన్నారు. అలాంటి పేదలకు సంబంధించి ఆయా వర్గాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్రం లాంటి వాళ్లు. సరస్వతికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రం ఇది. దీనిలో నుంచి వచ్చిన పిల్లలు మీరిచ్చే డబ్బుతో

అంతర్జాతీయ ప్రమాణాలు అందుకుంటారా? నేను రఘువీరారెడ్డి గారినో లేక రాజశేఖర రెడ్డి గారినో తప్పు చేశారని అనడం లేదు. ఇందిరమ్మ రాజ్యం అన్నారు, ఇంటింటా సౌభాగ్యం అన్నారు. హైటెక్ అని ఉంటే మిమ్మల్ని అడిగేవాడిని కాదు. మీ చర్యల వల్ల అంతర్జాతీయ ప్రమాణాల కోసం పేద పిల్లలు పోయే ప్రశ్నే లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న ఎనిమిది కోట్ల జనాభాలో ఎంత మంది విద్యార్థులు ఏ రకంగా బయటకి పోయేదానికి వీలవుతుంది? అసలు ఏ రకంగా అంతర్జాతీయ ప్రమాణాలే కాదు చదువు చదివి కూడా అంతో ఇంతో ప్రయోజకుడయ్యే పరిస్థితి కూడా లేదు ఈ హాస్టల్‌లో చదివితే. దీనికి కేటాయిస్తున్న డబ్బు ఎంత? ప్రస్తుతం ఉన్న ధరల పరిస్థితి ఏమిటి? పొద్దున్నేరఘువీరా రెడ్డి గారు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని అన్నారు. బియ్యం మాత్రం సివిల్ సప్లైస్ నుండి ఇస్తారు సరే, కాని నూనెలు, పప్పులు, ఉప్పులు అన్నీ కూడా నాలుగు వందల నుండి అయిదు వందల రెట్లు పెరిగాయి. మీరిచ్చే డబ్బు మాత్రం రు. 10 నుండి 14 కంటే పెరగలేదు. దీనితో ఎట్లా అంతర్జాతీయ ప్రమాణాలకుఎట్లా చేరుకుంటారో చెప్పండి. కేటాయింపుల విషయంలో పెరుగుతున్న ధరలకు సంబంధించి ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు దయచేసి ఆలోచించాలి. 10, 14 రూపాయలు ఇస్తున్నారు. కాని, నాలుగు, అయిదు వందల రెట్లు ధరలు పెరిగాయి. మీరు ఆయా ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని పేపర్ మీద ఉన్న దానికి ఆధారంగా రీయింబర్స్‌మెంట్ ఇవ్వండి లేకపోతే, మీరైనా సప్లై చెయ్యండి. బియ్యమేమో సప్లై చేస్తున్నారు కాని మిగిలినది కూడా మీరే సివిల్ సప్లైస్ నుండి మీరే సప్లై చెయ్యండి. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకి అది ఎంత తియ్యగా ఉంది అనే సామెత మా గ్రామంలో అంటారు. ముఖ్యమంత్రి గారు దయచేసి అర్థం చేసుకోండి. మీరు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోతే పేద పిల్లలు ఏ రకంగానూ చదవలేరు. చదివినా మధ్యలో వదిలిపెట్టే పరిస్థితి ఉంటుంది. ఇక మాట్రన్స్, వార్డెన్స్ పోస్టులు సగానికి పైగా ఖాళీలు ఉన్నాయి. మీరు వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటి మూడు సంవత్సరాలు కావొస్తుంది. మీకు సంక్షేమం అనే ఒక దిశ ఉందని చెప్పారు. ఇప్పుడు నా నియోజకవర్గంలో అయిదారు హాస్టల్స్ ఉంటే, ఒకొక్కరికి రెండు మూడు హాస్టల్స్ ఉన్నాయి. వార్డెన్లు ఎక్కడ కాన్సంట్రేట్ చేస్తారు? వారు తొమ్మిదిన్నర ఏళ్లలో చేయలేకనే అటువైపు నుండి ఇటువైపుకి వచ్చారు. పెరిగిన ధరలతో ఈ తిండి ఎట్లా తింటారు? మీరే ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడున్న పరిస్థితులలో నాలుగు వేల పైచిలుకు హాస్టల్స్ ఉంటే హాస్టల్స్‌లో సరైన వసతులు లేవని విద్యార్థులు చలికి గజగజా వణుకుతూ ఉన్నారని వారి పరిస్థితి మెరుగుపరచాలని ఎస్.ఎఫ్.ఐ సైకిల్‌యాత్ర పేరుతో రాష్ట్రమంతటా తిరుగుతూ వారు ఇక్కడికి వచ్చారు తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రి గారు కోట్ల రూపాయలు భవిష్యత్ ఉత్పాదకత రంగాల కోసం ఖర్చు పెడుతున్నారు. ఏది వ్యర్థమవుతుందో, ఏది ఉపయోగపడుతుందో మీరే బేరీజు వేసుకోండి. ఇది కూడా ఉత్పాదకత రంగమే. విద్యార్థులంటే జాతికి ఉత్పాదకత సాధించే వారు. వారి పరిస్థితి నాసిరకంగా ఉంటే వారి భవిష్యత్ కూడా నాసిరకంగా తయారవుతుంది. విద్యార్థులు జాతిరత్నాలు. వారేఈ జాతి సౌధాలు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను ఆర్థాకలితో ఉంచితే ఇంతకంటే క్షమించరాని నేరం పాలకుల ఎడల మరొకటి ఉండదు. ఇప్పుడున్న పరిస్థితిలో సెమీ నొమాడిక్స్‌కి సంబంధించి వడ్డెర, గొల్ల వారికి సంబంధించి విద్యార్థుల హాస్టల్స్ తీసి వేశారు. మీరు ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ పెడతామంటున్నారు. ఆ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కూ అంతా కలిపితే మీరు కేటాయించింది వెయ్యి కోట్ల రూపాయలే. ఈ డబ్బు ఎంతవరకూ సరిపోతుందో ఒకసారి ఆలోచించుకోవలసి ఉంది. ఇక ఫిషర్‌మెన్ విద్యార్థులకు సంబంధించి 42 హాస్టల్స్‌ను తీసివేశారు. అలాగే మైనారిటీస్‌కి సంబంధించిన దూదేకుల వారు పేదవారిగా ఉన్నారు. వారికి సంబంధించి కూడా ఏమిలేవు. ఉపకార వేతనాలను మేము వచ్చిన తరువాత పెంచామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాని అది ఏ రకంగా కూడా అవసరాలకు ఉపయోగపడడం లేదు. మీరు ఇది ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈరోజు హాస్టల్స్‌లో సరైన మ్యాట్రన్స్, వార్డెన్స్ లేకపోవడం వల్ల కొంతమంది ఆడపిల్లలు గర్భవతులు అవుతున్నారు. ఇది

తలవంపులు కాదా అని అడుగుతున్నాను. ఈ విషయాలన్నిటినీ గమనించి పేద విద్యార్థులకు చదువు చెప్పించే విషయంలో మనం అనేక రకాలైన శ్రద్ధ, చిత్తశుద్ధి ప్రదర్శించవలసిన అవసరం ఉంది. దీనికోసం డబ్బు పెంచండి. ధనం మూలం ఇదం జగత్ అన్నట్లు వీటన్నిటికీ కారణం డబ్బే. ఆ డబ్బు పెంచి విద్యార్థుల సౌకర్యాలు అన్నీ సమకూరే విధంగా మీరు చర్యలు తీసుకోవాలి తప్ప మీరు అధికారంలోకి వచ్చే ముందు చెప్పిన విషయాలు శుష్కప్రియాలు శూన్యహస్తాలు కాకుండా తగిన చర్యలు తీసుకోండి. విద్యార్థులకు సంబంధించిన సౌకర్యాల కోసం అవసరమైన డబ్బు కేటాయిస్తే తప్ప వారి చదువు సాగదు. వారి చదువు నాసిరకంగా తయారవుతుంది. ప్రస్తుతం ఆయా హాస్టళ్లలో ఉన్న ఉద్యోగవర్గాలు విద్యార్థులకు మొండి చెయ్యి చూపించి పాలక వర్గాల అడుగులకు, మడుగులు ఒత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఆ వర్గాలకు చెందిన పిల్లల పరిస్థితి మారకపోతే పాలకవర్గాలను మార్చే పరిస్థితి కూడా వస్తుంది. అటువంటి పరిస్థితి రాకుండా చూసుకొని మీరు అటువైపు నుండి ఇటువైపుకు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నాకున్న భావన.

సా.6.00

అధ్యక్షా, నేను క్షేత్రస్థాయి నిజాలు చెబుతున్నాను, అవి చేదుగా వున్నాయనంటే నేనేమీ చేయలేను సార్ . పాపం రెడ్యానాయక్‌గారు రియలిస్టిక్‌గా ఉంటారు, ఆయన బాగా హాస్టల్స్‌ను విజిట్ చేస్తుంటారు . ఏరా, జంతువులు పిల్లలు ఒకే దగ్గర వుంటారా అంటూ వెంటబడుతుంటారు. కాని ఏమి చేస్తారు సార్, అవసరమైన డబ్బు పెట్టనైతిరి, వాచ్‌మెన్లను పెట్టనైతిరి, ప్రహరీ గోడలు కట్టనైతిరి . 32 శాతం హాస్టళ్లు అద్దె భవనాలలో వున్నాయి. గుమ్మిలోనిది గుమ్మిలోనే ఉండాలి, పిల్లలు మాత్రం పుష్టిగా వుండాలంటే అవుతుందా? మీరు కొంత డబ్బు ఇవ్వండి, వీళ్లకు సంబంధించి రోజువారీ డబ్బులు పెంచండి . కనీసం రూ. 35, 40 లు లేకుంటే తిండి రాదు. పూటకు పది రూపాయల ఇవ్వండి. మూడు పూటలకు సంబంధించి రూ. 30 లేదా 40 లు ఇస్తే వాడికి కొద్దోగొప్పో వస్తుంది, మీరు ఆవిధంగా ఇవ్వండి. ఒకవేళ డబ్బులు పెంచకపోతే నిత్యావసర వస్తువులను మీరే సరఫరా చేయండి . ఆవిధంగా ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. లింగయ్య (నేరెళ్ల): అధ్యక్షా, దురదృష్టమేమంటే ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, బిసిల సంక్షేమానికి సంబంధించిన చర్చ లేదా స్కాలర్‌షిప్‌లపై చర్చ ఎప్పుడూ కూడా సాయంత్రం నాలుగు గంటల తర్వాతే ఈ హౌస్‌లో వస్తోంది, బడ్జెటు సెషన్‌లో కూడా అదే విధంగా వస్తోంది. ఇంతకు ముందే నర్సింహయ్య గారు చెప్పారు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు రాష్ట్రంలో 80 శాతం మంది వున్నారని . అంతమందికి సంబంధించిన విషయాలపై చర్చ జరుగుతుంటే ఈ సభలో ఎంతమంది సభ్యులున్నారో మీరు గమనించవలసిన అవసరం వుంది. మీరేమో టైమ్ అవుతోందని అంటుంటారు. అయ్యా, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో వుంటున్న విద్యార్థులు అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నారు. నిన్నగాక మొన్న నల్గొండ జిల్లాలో హాస్టలు విద్యార్థులకు చద్దర్లు లేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు అన్ని పత్రికలలో ప్రముఖంగా వచ్చింది.

స్టూడెంట్ మేనేజ్‌మెంటు హాస్టల్స్ ఇస్తున్నామని అంటున్నారు. మా కరీంనగర్ జిల్లాలో సుమారు రెండు వేల మంది విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక రూములు కిరాయికి తీసుకుని ఉంటున్న పరిస్థితి వుంది. వారి ఇబ్బందులు ఎవరు చూడవలసిన అవసరం ఉందో ఒకసారి ఆలోచించాలి . నిరుపేదలైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు ఎవరైతే ఓపెన్ యూనివర్శిటీలో చదువుతున్నారో వారికి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమాత్రం స్కాలర్‌షిప్స్ ఇవ్వని పరిస్థితి వుంది. గతంలోనైతే వీరికి పుస్తకాలు, స్కాలర్‌షిప్స్ ఇచ్చారు. ఇప్పుడు దానికి సంబంధించి బడ్జెటు కేటాయింపులేదు. కావున ప్రభుత్వం దయచేసి ఈ దిశలో ఆలోచించి తగు చర్యలు

తీసుకోవాలి. డైరెక్టుగా ఎవరైతే కాలేజీల్లో చదవలేక ఓపెన్ యూనివర్శిటీ ద్వారా విద్యను అభ్యసిస్తున్నారో వారికి నేరుగా డబ్బును సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అందజేయాలని కోరుతూ, ప్రభుత్వం ఈ విషయంపై శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు): అధ్యక్షా, మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమం గురించి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వీళ్లు అడిగింది కాదనకుండా, లేదనకుండా చూస్తూ విద్యార్థులకు, హాస్టల్స్‌లో వుంటున్న వారందరికీ సకల సౌకర్యాలు సమకూర్చడానికి వారు ఎనలేని ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈమధ్య కొన్ని విద్యార్థి సంఘాలు స్కాలర్‌షిప్స్ సకాలంలో రావడం లేదని ధర్నాలు చేయడం, వీధుల్లో ఆందోళన చేస్తుంటే ఆ విషయాల మీద మేము ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి చెబితే, ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి సెక్రటేరియట్‌లో సోషియల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ వంటి ఉన్నతాధికారులను పిలిపించి , ఉన్నత స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉన్నత స్థాయిలో వున్న అధికారులకు గాని, పెద్దలకు గాని బలహీన వర్గాల మీద అంత ఆసక్తి వుండదు. కాని మన ముఖ్యమంత్రిగారు ఆ సమావేశంలో గంటన్నర సేపు కూర్చుని సంబంధిత ఉత్తర్వులను, ఫైనాన్స్ సెక్రటరీ, సోషియల్ వెల్ఫేర్ కమిషనర్ లు ఇచ్చిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి స్కాలర్‌షిప్స్, రెన్యూవల్స్ గాని, ఫ్రెష్ గాని ఏమాత్రం జాప్యం చేయవద్దు, వెంటనే మంజూరు చేయండని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ వున్నటువంటి కొంతమంది అధికారులు బడ్జెటు తక్కువగా ఉంది, సరిపడ లేదంటే, నీటిపారుదల రంగానికి తగ్గించైనా సరే సంక్షేమ రంగంలోని విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వమని అక్కడికక్కడ ఆదేశాలు ఇచ్చారు. సోషియల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీని వెంటనే ఢిల్లీకి వెళ్లి, ఢిల్లీలోనే వుండి ఏదైతే మనకు స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి బకాయి రావాలో అది వచ్చేవరకు అక్కడే క్యాంపు చేసి తీసుకుని రమ్మన్నారు. ఆ సమావేశం అయిన తర్వాత మనకు రావలసిన రెన్యువల్ స్కాలర్‌షిప్స్ అన్నీ కూడా మంజూరు ఏసి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వాటిని పంచడం జరిగింది. ఇప్పుడు ఎవరికి కూడా బకాయిలు లేవు. ఫ్రెష్ స్కాలర్‌షిప్స్ ఫిబ్రవరి లోపు విద్యార్థులందరికీ ఇప్పించడానికి ఏర్పాట్లు చేసి వున్నారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్. అంబేద్కర్, ఇందిరాగాంధీ, పొట్టి శ్రీరాముల వంటి మహనీయులు బలహీన వర్గాల కోసం ఎంతో పాటుపడ్డారు. అస్పృశ్యతను నివారించడానికి పొట్టి శ్రీరాములుగారు 26 రోజులు నెల్లూరులో నిరాహార దీక్ష చేశారు. నెల్లూరులోని వేణుగోపాలస్వామి దేవాలయంలోకి అస్పృశ్యులకు ప్రవేశం లేకపోతే 26 రోజులు అక్కడ సమ్మె చేసి వారికి దేవాలయ ప్రవేశం కల్పించారు. ఆ మహనీయుల తర్వాత మన రాష్ట్రంలో బలహీన వర్గాల సంక్షేమాన్ని పట్టించుకున్న నాయకులు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారని చెప్పి ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం సాంఘిక సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని చెప్పి ప్రతిపక్ష పార్టీలు బజారుల్లో గగ్గోలు పెడుతున్న విషయం కేవలం రాజకీయం తప్ప అందులో ఏమాత్రం సత్యం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంకా మీరు అవకాశం ఇస్తే ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌తో సహా వచ్చి ఈ ముఖ్యమంత్రిగారు బలహీన వర్గాల వారికి చేస్తున్న సహాయాన్ని ఈ సభలో తెలియజేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెబుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, అధికారులు ఈ నోటును మాత్రం చాలా బాగా తయారుచేశారు. నోటులో అక్షరాలు కూడా చాలా పెద్దగా పెట్టారు. మంత్రిగారు కూడా బాగా చదివారు. ఈ నోటులో ఉన్నట్లుగా నిజంగా జరిగి వుంటే రాష్ట్ర వ్యాప్తంగా స్టూడెంట్ యూనియన్స్ ఎందుకు ధర్నాలు చేస్తు

న్నాయి, ఎందుకు విద్యార్థులు పోలీసు లాఠీ చార్జీలు తింటున్నారు? అన్నీ సక్రమంగా ఉంటే ఇవన్నీ ఎందుకు? ఎస్సి, ఎస్టి విద్యార్థులకు సంబంధించి మంత్రిగారు ఒక మాట చెప్పారు. ఎంత మంది వచ్చినా ఎస్టి లను మేము జాయిన్ చేయించుకుంటున్నామన్నారు. జాయిన్ చేసుకోవడం నిజమే. కాని హాస్టల్‌కు వెళ్లిన తర్వాత విద్యార్థి ఎక్కడ ఉంటున్నాడు? వరంగల్‌లో వుంటున్నాడా, లేక హాస్టల్ లో ఉంటున్నాడో చూడాలి. ఈరోజు సంక్షేమ హాస్టల్స్‌ను ఎక్కడ చూసినా 20 మంది పట్టే గదిలో 30, 40 మంది పెడుతున్నారు, 50 మందిని కూడా పెడుతున్నారు ఒక్కొక్కచోట . కాదంటే, మంత్రిగారు ఎప్పుడు వస్తారో చెప్పండి, ప్రత్యేకంగా మా విశాఖ జిల్లాకు వస్తే నేను స్వయంగా వుండి పరిస్థితి ఎలా వుందో చూపిస్తాను. ఇక ఆశ్రమ పాఠశాలల పరి స్థితి చూస్తే, అక్కడ వున్న హాస్టల్స్‌లో సంఖ్య పెరిగింది, ఏడేసి వందల మంది విద్యార్థులు ఉంటున్నారు ఒక్కొక్క హాస్టల్‌లో .

సా.6.10

రూమ్సు చాలా తక్కువగా ఉన్నాయి. పిల్లలు పడుకోవడానికి ఏ మాత్రం అవకాశం లేదు. కొన్ని బిల్డింగ్సుకు ప్రహరీ గోడలు లేవు, అడవులలో ఉన్నాయి. లోపలికి జంతువులు వస్తున్నాయి. బాలికల ఆశ్రమ స్కూల్సులో కనీసం స్నానం చేయడానికి స్నానపు గదులు, లెట్రిన్స్ కూడా పూర్తి స్థాయిలో లేవు. కాలువ గట్లు, కొండగట్లు దగ్గర స్నానం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే బురద నీరుతో స్నానం చేస్తున్నారు. పిల్లలు గజ్జి , తామరతో బాధపడుతున్నారు. రగ్గులు ఇచ్చామని అంటున్నారు. అక్కడికి వెళ్లి చూస్తే చలికి ఎలా వణుకుతున్నారో తెలుస్తుంది. కొన్ని చోట్ల కరెంటు కూడా లేదు. బుడ్డి దీపాలు పెట్టుకుంటున్నారు. ప్రతి స్కూలులో సైన్సుకు, లెక్కలుకు టీచర్సు లేరు. ల్యాబ్స్ లేవు. ట్యూటర్ అంటే అతనికి ఏమి తెలుస్తుంది? వారికి క్వాలిటీ విద్య ఎలా వస్తుంది? ఏజన్సీలో చదివే వారికి గంధకం, పాదరసం అంటే కూడా తెలియదు. గంధకం నీటిలో కరుగుతుందా, లేదా కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉంది. నా నియోజక వర్గంలో కొయ్యూరు గురుకుల పాఠశాలలో మనుష్యులు ఉండడానికి ఉందో, జంతువులు ఉండడానికి ఉందో అక్కడ పరిస్థితి చూస్తే తెలుస్తుంది. మా జిల్లాకు 11 మండలాలకు ఒక డిగ్రీ కాలేజి ఉంది. అందులో 5400 స్టూడెంట్సు, 7 లెక్చరర్స్, 17 మంది ట్యూటర్సు, మూడు బిల్డింగ్సు ఎలా సరిపోతాయి? వారికి సరైన విద్య ఎలా అందుతుంది? బిసిలకు సంబంధించి వృత్తి విద్యల వారున్నారు. చేతి వృత్తులు చేసుకొని బ్రతికే బిసి వారు ఎక్కువగా ఉన్నారు. తరువాత వ్యవసాయం చేసుకునే వారు ఎక్కువ మంది ఉన్నారు. ఇంతకు ముందు పిల్లలను బయటకు పంపడం ఇష్టం ఉండేది కాదు. బయటకు పంపాలని, చదివించాలని ప్రభుత్వాలు చెబుతున్నాయి. బిసిలలో అన్ని వర్గాల వారు ఆడపిల్లలను, మగపిల్లలను బయటకు పంపి చదివించడానికి సిద్ధంగా ఉన్నారు. జాయిన్ అవడానికి వెళితే వారికి సరిపోను హాస్టల్సు లేవు. 120 మందికి లిమిట్ అంటున్నారు. ఎస్సి, ఎస్టిల వారు ఎంతమంది వస్తే అంతమందిని జాయిన్ చేసుకుంటున్నారు. బిసిలకు కూడా అలాగే జాయిన్ చేసుకోవాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. మీరు చెప్పినట్లుగా బిసిల స్కాలర్‌షిప్స్ చాలామందికి ఇంకా ఇవ్వలేదు. మైదాన ప్రాంతాలలో చదువుతున్న గిరిజనులకు కొన్ని హాస్టల్సు ఉండేవి. మాజిల్లాలో నర్సీపట్నం, చోడవరం, అనకాపల్లి, ఏల్చూరులలో స్కూల్సు, హాస్టల్సు ఎత్తివేశారు. మరల ఇప్పుడు అక్కడ స్కూల్సు పెట్టాలి. ఎస్టిలకు రెండు, మూడు శాతం అంటున్నారు. మైదాన ప్రాంతాలలో గిరిజనులకు హాస్టల్సు లేవు. వారు విద్యలో వెనుకబడిపోతున్నారు. హాస్టల్సులో నూనె, సబ్బులకు ఇచ్చే డబ్బులు వారికి చాలడం లేదు. ఇందులో చెప్పినట్లుగా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థులు ధర్నాలు ఎందుకు చేస్తారు? పోలీసులతో లాఠీ దెబ్బలు తిని , కళ్లు, కాళ్లు పోగొట్టుకొన్నారు. పరిస్థితి చాలా సివియర్‌గా ఉంది. పోస్ట్ మెట్రిక్, స్కాలర్‌షిప్స్ రీఇంబర్స్‌మెంట్ గురించి చెప్పారు. కాలేజిలలో,

యూనివర్సిటీలలో సకాలంలో ఫీజు కట్టక పోతే జాయిన్ చేసుకోరు. డబ్బు లేని వారు ఫీజు కట్టలేక, వెనుకకు వచ్చి ఇంటి వద్ద ఉంటున్నారు. వారు సగం సగం చదువు వల్ల వ్యాపారం చేయడానికి, వ్యవసాయం చేయడానికి పనికిరాకుండా పోతున్నారు. బిసిలకు ఇప్పుడిస్తున్న డయట్ చాలడం లేదు. చిత్తశుద్ధి ఉంటే వారికి స్కాలర్‌షిప్స్ పెంచాలి. అన్ని పాఠశాలలకు మౌలికసదుపాయాలు కల్పించాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు సంబంధించిన సమస్య. అసెంబ్లీ స్టార్ట్ అయినప్పుడే బిఎసి మీటింగులో కూడా చర్చించాలని చెప్పాము. రు.65000కోట్లు బడ్జెట్‌లో పెంచామని అంటున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రు.65000 కోట్లలో ఎంత పర్సెంటేజ్ పెరిగింది? వారి జనాభాకు అనుగుణంగా బడ్జెట్ పెంచామా? గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్కాలర్‌షిప్స్ పెంచామని అంటున్నారు. గతంలో ఉన్న ఇంజనీరింగు కాలేజి ఫీజు రు.22 వేల నుండి రు.26 వేలకు పెంచారు. ఇంజనీరింగ్, ఎల్‌ఎల్‌బి, ఎమ్‌సిఎ, ఎమ్‌బిఎ, బిఇడిలలో పెరుగుతున్న స్కాలర్‌షిప్స్‌కు అనుగుణంగా కేటాయింపుల చెల్లించే సంఖ్య పెరుగుతుందా? ఈ సంవత్సరం ఎంతమంది బిసి విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు? మీరు ఎంతమందికి చెల్లించారు? బిసి విద్యార్థులు ఎంతమంది ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు? ఎంతమందికి చెల్లించారు? ఎస్‌సి విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్స్ ఇంతవరకు ఎందుకు చేరలేదు? ఇప్పటికే డిసెంబర్ నెలలో ఉన్నాము. ఇంకా రెండు నెలలైతే స్కూల్సు, కాలేజీలు అయిపోతాయి. ఎస్‌సి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదు? రు.100 కోట్లు కేటాయించామని అంటున్నారు. ఎప్పటిలోగా చెల్లిస్తారు? మొదలైన వాటిని తెలపాలని కోరుతున్నాను.

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల)ః అధ్యక్షా, సంక్షేమ హాస్టల్సు గురించి చర్చకు వచ్చింది. ముప్పై సంవత్సరాలుగా ఈ హాస్టల్సు విద్యార్థుల పరిస్థితి గమనిస్తున్నాము. ఈ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ఇంత పెద్దయెత్తున సంక్షేమ హాస్టల్సు పనితీరుకు సంబంధించి దృష్టి పెట్టింది. కొత్తగా ఎస్‌సిలకు 64 హాస్టల్సు, బిసిలకు కస్తూరిబా స్కూల్సు, పోస్టు మెట్రిక్‌లో ఎస్‌సిలకు 69, ఎస్‌టిలకు 38, బిసి వుమెన్‌కు 14 హాస్టల్సు రాష్ట్రంలో రావడాన్ని ఇప్పుడే చూస్తున్నాము. 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్సు గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడినప్పుడు వచ్చే మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రం మొత్తం మీద అన్ని మండలాలలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్సు స్టార్ట్ చేస్తామని చెప్పారు.
సా. 6.20

ఈ విషయాలను గమనించాలి. సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చింది కాదు. ఇది శ్రద్ధ లేని ప్రభుత్వాల కాలంలో, ప్రత్యేకించి , తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న 10 సంవత్సరాల కాలంలో జరిగిన వాస్తవం గమనించాలి. ఈ విషయం కాదనగలమా? కొత్త హాస్టల్స్‌ను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. కేంద్రం నుండి సహాయం రాకపోతే రు. 100 కోట్లు రిలీజ్ చేయడానికి అనుమతించిన ముఖ్యమంత్రిని ప్రశంసిద్దాము. అప్లయ్ చేసిన ప్రతి యస్‌సి, యస్‌టి విద్యార్థికి హాస్టల్స్‌లో సీట్స్ యిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే. మెస్ ఛార్జెస్ 25 శాతం హైక్ చేసిన చరిత్ర ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుంది అధ్యక్షా. ఏది ఏమయినప్పటికీ దశాబ్దాలుగా నాశనం వైపు అడుగు వేస్తూ పోయిన ఈ వ్యవస్థను కాపాడడమే కాకుండా అభివృద్ధి పథం లోకి తీసుకుపోతున్న పరిస్థితి నేడు కనబడుతోంది. అయినప్పటికీ సత్వర చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. డైట్ ఛార్జెస్ పెంచాలి. ఎదిగే పిల్లలకు తగిన మాంసకృత్తులు లభించే విధంగా

ఆహారంలో కోడిగుడ్డు యిచ్చే ఏర్పాటు చేయాలి. ఈ విధంగా చేయవలసిందిగా అధికారులను, ప్రత్యేకించి మంత్రిగారిని అడుగుతున్నాను. ' కాస్మెటిక్' అనే పదం అసంబద్ధమైనది. నెలకు యిచ్చే రు. 20, రు. 30 యివ్వడానికి కాస్మెటిక్ ఛార్జెస్ యివ్వడమా, మానడమా అని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ మల్లగుల్లాలు పడవలిసన అవసరం లేదు. దాన్ని సబ్బులు, నూనె గా మార్చుకుంటే బాగుంటుంది. నేను వీటికొరకు రు. 100 యివ్వవలసిందిగా కోరుతున్నాను. దుప్పట్లకు సంబంధించి పాలసీలో వచ్చిన మార్పు వల్ల విద్యార్థులు చలికి యిబ్బంది పడుతున్నారు. దుప్పట్లు రెండు సంవత్సరాలకు ఒకసారి యిస్తున్నారు. హాస్టల్‌లో చేరిన ప్రతి విద్యార్థికి పెట్టె, గ్లాసు, కంచం, వీటితోబాటు కప్పుకోవడానికి, పర్చుకోవడానికి దుప్పట్లు యిస్తే బాగుంటుంది. విద్యార్థులకు ప్రతి సంవత్సరం దుప్పట్లు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అందుకు పెద్ద ఖర్చు కూడా కాదు. దయగల ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. నెగెటివ్ దృక్పథంతో కాకుండా, వాస్తవిక దృక్పథంతో రాష్ట్రప్రభుత్వం, ప్రత్యేకించి రాజశేఖర రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గం చేస్తున్న అనేక సూచనలకు సంబంధించి , యింకా చక్కని పద్ధతుల్లో డెమోక్రాటిక్‌గా ఫంక్షన్ కావడానికి సహాయసహకారాలు యివ్వాలని కోరుతూ , ' కాస్మెటిక్ ) అనే పదం తొలగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంట్ చాలా బాగుంది. ఇంకా కొరచెం వాస్తవానికి దగ్గరగా వుంటే బాగుండేది. ముఖ్యంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి వచ్చిన తరువాత అప్లయ్ చేసిన ప్రతి యస్‌సి, యస్‌టి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పిస్తున్న విధంగా , ఆన్ పార్ విత్ యస్‌సి, యస్‌టీస్ ,బిసిలకు కూడా హాస్టల్ వసతి కల్పించవలసిందిగా కోరుతున్నాను. స్టూడెంట్స్ అన్‌రెస్ట్ ఎప్పుడూ వుండకూడదు. స్టూడెంట్స్ అన్‌రెస్ట్ అవుతే సమాజం అన్‌రెస్ట్ అవుతుంది. విద్యార్థులు అర్థాకలితో వుండి రోడ్డు మీదకు రాకూడదు. వారు రోడ్డు మీదకు వచ్చే విధంగా ఏ ప్రభుత్వం చేయకూడదు. ప్రైమరీ లెవెల్ పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ యిస్తే ఫౌండేషన్ గట్టిగా వుంటుంది. జనభాలో సింహభాగమైన యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీస్ విద్యార్థుల అభ్యున్నతి కొరకు ఏ ప్రభుత్వం అయినా నూటికి నూరు పాళ్లు పాటుపడవలసిందేనని కోరుతున్నాను. ఆకలితో అలమటించే విద్యార్థికి సిద్దాంతం చెబితే రుచించదు. కడుపు నిండా భోజనం పెడితే మంచి చదువు చదివి నేటి కాంపిటీటివ్ సొసైటీలో కార్పొరేట్ రంగంలోని విద్యార్థులతో సమానంగా రాణించగలుగుతారు. ముఖ్యంగా భోజనం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. అద్దె భవనాల్లో వున్న హాస్టల్స్‌కు పర్మనెంట్ బిల్డింగులు కేటాయించాలి. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జెస్ మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకు రు. 600, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు నెలకు రు. 1200 , సబ్బులు, నూనెల గురించి రు. 200 నెలకు యిచ్చే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. కరీంనగర్ జిల్లాలోని మేడిపల్లి, మెదక్ జిల్లాలోని బూరుగుపల్లిలో యిన్‌కంప్లీట్ హాస్టల్స్ వున్నాయి. రెండు హాస్టల్స్‌ను వెంటనే కంప్లీట్ చేయుడం కోసం కమిషనర్, సోషల్‌వెల్ఫేర్ గారిని ఆదేదించవలసిందిగా కోరుతున్నాను.అనేక హాస్టల్స్‌లో వార్డెన్స్ కొరత వుంది. అదే విధంగా హాస్టల్స్‌లో టాయిలెట్స్ కొరత వుంది. డ్రింకింగ్ వాటర్ కొరత వుంది. వీటిని సత్వరమే తీర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి: అధ్యక్షా, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలలో వున్న విద్యార్థినీ విద్యార్థులకు 8,59,263 మందికి మంచి భోజనం, మంచి వసతి, తగు సౌకర్యాలు, చక్కటి భవిష్యత్తు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపడుతున్నందుకు వారిని అభినందిస్తున్నాను. నేను శాసనసభ్యుడిగా హాస్టల్స్‌లో వసతి సదుపాయాలను పరిశీలించాను. అందువల్ల నేను చేస్తున్న కొన్ని సూచనలను గమనించవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్స్‌లో కొన్ని సమస్యలు వున్నాయి. 100 మంది వుండవలసిన హాస్టల్స్‌లో 300 మంది

వుంటున్నారు. ఎంఎల్‌ఏ దేవుడు గారు చెప్పినట్లుగా గదులు చాలా యిరుగ్గా వుంటున్నాయి. అవసరమైన చోట అదనపు గదులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. పాత హాస్టల్స్‌లో 200, 300 మంది విద్యార్థినీ విద్యార్థులు వుంటున్నప్పటికీ వారికి డైనింగ్ హాల్ వుండడం లేదు. వర్షాకాలం, చలికాలం, ఎండాకాలంలో వారు భోజనం చేయడానికి చాలా యిబ్బందిగా వుంది. డైనింగ్ హాల్స్ లేని హాస్టల్స్‌లో డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేయడానికినిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. టాయిలెట్ వసతికి సంబంధించి, మంచి నీటి సౌకర్యానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కొత్త హాస్టల్స్ నిర్మాణం చేస్తున్నచోట్ల కూడా డైనింగ్ హాల్స్ లేవు.
సా.6.30

మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. క్రొత్తగా నిర్మింపతలపెట్టిన ఎస్.సి., ఎస్.టి., బి.సి. హాస్టల్స్‌లో కిచెన్, డైనింగ్ హాల్ ఏర్పాటుచేయాలి. 20% కేటాయింపులు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదే సందర్భంలో నిధుల కేటాయింపు మరికొంత పెంచాలని కోరుతున్నాను. సబ్బులువంటి కోసం కేటాయించే డబ్బు ఏమాత్రం సరిపోవటంలేదు. ఈ కేటాయింపులను రెట్టింపుచేసి హాస్టల్స్‌లో నివాసం ఉండి చదువుకుంటున్న పేద విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన, ఎస్.సి., బి.సి., మైనారిటీ విద్యార్థులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. గిరిజన విద్యార్థులు, ఎస్.సి. విద్యార్థులు, బి.సి. విద్యార్థులు, మైనారిటి విద్యార్థులు చాలా సమస్యలతో సతమతమవుతున్నారు. మొన్ననే రాష్ట్రం నలుమూలలనుండి విద్యార్థులు వచ్చి వారి సమస్యలను తెలియచేశారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 60 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ తిండి తినే పళ్లెంలోనే మంచినీళ్లు కూడా పట్టుకుని త్రాగే పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి. మంచి అన్నం పెట్టమని, సంక్షేమ హాస్టల్స్ మెరుగుపరచమని, ఉపకార వేతనాలు పెంచమని కోరుతున్నారు. ఇచ్చే ఉపకార వేతనాలు రూ.340, రూ.440లు చాలవు. 3వ తరగతినుండి 7వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులు రూ.500, ఇంటర్మీడియెట్, డిగ్రీ మరియు పి.జి. చదువుతున్న విద్యార్థులు రూ.1000 ఉపకార వేతనాన్ని పెంచమని అడిగినందుకే మొన్న ప్రభుత్వం లాఠీఛార్జ్ చేసింది. అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిచేస్తున్నాను. కాలే కడుపులతో, చాలీచాలని వసతులతో ఇబ్బందులుపడుతున్న విద్యార్థులను, మారుమూల ప్రాంతాలనుండి, దళితవాడలనుండి, బి.సి. హాస్టల్స్‌నుండి వచ్చిన విద్యార్థులను లాఠీలతో, బూటుకాళ్లతో కొట్టారు. నేను గిరిజన ప్రాంతాలలో ఉంటున్నవాడిని. ఏజన్సీ ప్రాంతాలలో ఉంటున్న హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు సరైన వైద్య సదుపాయంలేక చనిపోతున్నారు. భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో 15 మంది మగపిల్లలు, ఆడపిల్లలు కీళ్ల వాపులతో, మోకాళ్లవాపుతో చనిపోయారు. సరైన వైద్యం అందుబాటులో లేదు. జబ్బుచేస్తే హాస్పటల్‌కు తీసుకెళ్లే పరిస్థితి లేదు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో మొన్నీ మధ్యనే 3 పాఠశాలలను ఎక్స్‌లెంట్ పాఠశాలలుగా ప్రభుత్వం గుర్తించింది. అవి భద్రాచలం, శ్రీశైలం, పాడేరులలో ఉన్నాయి. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, హాస్టల్ వసతి కల్పించి ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఆశ్రమపాఠశాలలు, హాస్టల్స్ ప్రారంభించి సుమారు సంవత్సరం అయినది. గత నెల 8వ తేదీని భద్రాచలంలో ఉన్న ఎక్స్‌లెంట్ పాఠశాలలో, చుట్టూ అడవి, తుప్పలు, కంచె, గడ్డి, చెట్లు ఉన్న ఆ పాఠశాలలో నవీన అనే గిరిజన అమ్మాయి, మహబూబ్‌నగర్ జిల్లా ఆమ్రాబాద్‌కు చెందిన అమ్మాయి రాత్రిపూట పాము కరచి చనిపోయింది. అక్కడ 20 మంది

అమ్మాయిలు పండుకుని ఉన్నారు. ఈరోజు పరిస్థితులు ఆ రకంగా ఉన్నాయి. విద్యా సౌకర్యాలు మెరుగుపరచాలి. హాస్టల్స్‌కు బిల్డింగ్స్ కట్టాలి. నేడు చాలా చోట్ల కరెంట్ లేని పరిస్థితి ఉన్నది. సబ్బులు, నూనెలకు ఈరోజు ఇచ్చే మొత్తం ఇరవై రూపాయలే. ఆ ఇరవై రూపాయలు ఏ మూలకు సరిపోతుంది సర్? ఆ మొత్తం సరిపోదు. కనుక చిన్న స్కూల్స్‌లో రూ.50, అదేవిధంగా ఇంటర్మీడియెట్ మరియు ఆ పైన చదివే విద్యార్థులకు రూ.100 ఇవ్వాలి. ఆవిధంగా ఇవ్వటంతోపాటు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలి. ముందుగా మెడికల్ సౌకర్యాలను మెరుగుపరచవలసి ఉన్నదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, హాస్టల్స్‌లో ఉంటున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థుల సమస్యలపై మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వటం జరిగింది. రెండు, మూడు విషయాలు ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. హాస్టల్ వార్డెన్‌ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అని అంటున్నారు. ఒకొక్క హాస్టల్‌లో వార్డెన్ లేని పరిస్థితి ఉన్నది. ఆ హాస్టల్‌లో పనిచేసే వర్కర్స్‌కు ఇన్‌ఛార్జ్ ఇవ్వటంవలన ఆ వర్కర్స్ విద్యార్థులకు భోజనం పెట్టేదాంట్లో, వారి సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను చేసేదాంట్లో ఇబ్బందులుపెడుతున్నారు. రెండు, మూడు హాస్టల్స్‌కు కలిపి ఒక వార్డెన్ ఉంటున్నారు. ఉదాహరణకు నా దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి ఎ.టి.డబ్ల్యు.ఓ.గారు మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్, భువనగిరి రెవెన్యూ డివిజన్, సూర్యాపేట రెవెన్యూ డివిజన్ చూస్తారు. ఈ మూడు రెవెన్యూ డివిజన్‌లు కలిపితే దాదాపు సగం జిల్లాకంటే ఎక్కువగానే ఉంటుంది. ఒక్కరే ఎ.టి.డబ్ల్యు.ఓ. ఉండటంవలన వందలాది హాస్టల్స్‌ను ఒక్కరే ఏవిధంగా వెరిఫై చేస్తారు, ఏవిధంగా చెక్‌చేస్తారనేది ఆలోచన చేయాలి. ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులు ఎవరు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అడ్మిషన్స్ ఇస్తున్నామని అంటున్నారు. అడ్మిషన్స్ అయితే ఇస్తున్నారు, రిజిస్టర్‌లో పేరు వ్రాసుకుంటున్నారుగాని ఎకామడేషన్, దుస్తులు, భోజనంవంటి సౌకర్యాలు సరిగా అందటంలేదు. రిజిస్టర్‌లో పేరు వ్రాసుకుంటున్నారు తప్ప పిల్లలకు ఏ సౌకర్యాలు కల్పించటంలేదు. మంచినీరు లేవు, టాయిలెట్స్ లేవు, ఏమీ లేవు. రిజిస్టర్‌లో పేరు ఉంటే వార్డెన్‌లు బిల్లులు డ్రా చేసుకుంటారు తప్ప ఒరిగేదేమీ లేదు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ అంటున్నారు. 120 హాస్టల్స్‌ను ఎక్కడెక్కడ ఇస్తున్నారు? ఎస్.టి. కాన్‌స్టిట్యుయెన్సీ ఉన్నచోట, ఎస్.టి. విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట ఈ హాస్టల్స్‌ను ఇవ్వాలి. దేవరకొండ నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని అక్కడ కూడా ఒక హాస్టల్ ఇవ్వాలి. రిపెయిర్స్ అంటున్నారు. రిపెయిర్స్‌కు నాలుగున్నర కోట్లు ఖర్చుపెట్టారు. మావద్ద హాస్టల్ బిల్డింగ్స్ చాలా పాతవి. పిల్లలు పండుకుంటే పెచ్చులూడి పడుతున్నాయి. తక్షణమే వాటి రిపెయిర్ చేయాలి. గర్ల్ హాస్టల్స్ విషయానికి వస్తే నా నియోజకవర్గంలో 600 మంది అమ్మాయిలు ఉన్న హాస్టల్‌కు ఒకరే వార్డెన్, ఇద్దరు వర్కర్స్, ఒక ముసలి వాచ్‌మెన్ మాత్రమే ఉన్నారు. అమ్మాయిలు బయట ఎక్కడకు వెళుతున్నారో తెలియదు ఏమవుతున్నారో తెలియదు. పాఠశాలకు వెళుతున్నారో, లేదో కూడా తెలియదు. హాస్టల్స్ మెయింటైన్ చేయటం చాలా కష్టమవుతున్నది. 600 మంది ఒకే వార్డెన్ ఎట్లా సముదాయిస్తారు? నేను మీద్వారా కోరేదేమంటే 10వ తరగతిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు మంచి ర్యాంకులు రావాలంటే ప్రత్యేకమైన హాస్టల్స్ ఏర్పాటుచేయాలి. 10వ తరగతి బోర్డ్ ఎగ్జామినేషన్ కాబట్టి కనీసం వారికొరకైనా ప్రత్యేకమైన హాస్టల్స్ ఏర్పాటుచేసి క్వాలిటి విద్యను అందించాలని మీద్వారా కోరుతున్నాను.

డా. కె. రవిబాబు (ఎస్.కోట): అధ్యక్షా, సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థుల ఉపకారవేతనాలకు సంబంధించిన ఈ చర్చలో నన్ను కూడా భాగస్వామిని చేసినందుకు నేను సంతోషిస్తున్నాను. అణగారిన సమాజంలో విజ్ఞాన జ్యోతులను వెలిగించాలనే ప్రయత్నాన్ని మన ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారి

ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమం బహుశా 50 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే క్రొత్త అధ్యాయాన్ని ఈనాడు మనం నిర్మాణం చేసుకోబోతున్నాము. ఈ అంశంమీద చాలా మంది పెద్దలు రకరకాలుగా మాట్లాడారు. చాలావరకు వీటిలో వాస్తవాలు ఉన్నాయి. ఇందులో సరిచేసుకోవలసిన విధానాలు కూడా కొన్ని ఉన్నాయి. అయితే ఒక్క విషయం స్పష్టంచేయదలచుకున్నాను. 20, 25 సంవత్సరాలనుండి సంక్షేమ హాస్టల్స్ తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేసిన వ్యక్తిగా కొన్ని స్పష్టమైన ఆలోచనలు మీద్వారా సభముందు పెట్టాలని అనుకుంటున్నాను. హాస్టల్స్‌లో ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం అప్పటి ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ నిర్ధారించబడితే గత సంవత్సరం దాకా, గతంలో సుమారు 9 సంవత్సరాలు పరిపాలించిన ................

మిస్టర్ ఛైర్మన్: త్వరగా పూర్తిచేయండి.

డా. కె. రవిబాబు: సర్, నేను స్పష్టమైన విషయాలు మాట్లాడుతున్నాను. నేను రెండే విషయాలు మాట్లాడతాను, ఎక్కువ మాట్లాడను.

సా. 6.40

పది సంవత్సరాల నుంచీ కూడా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచుకోలేకపో వడం ఎన్నో ప్రజా ఉద్యమాలు విద్యార్థి ఉద్యమాలు వాస్తవంగా జరిగినా కూడా గతంలో ఉన్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకం ఆగ్రహంతోబాటు విద్యార్థుల ఆగ్రహం కూడా చోటుచేసుకున్న ఘనత ఆ ప్రభుత్వానికే ఉంది. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్ పెంచుతామన్న మాటలకు అనుగుణంగా ఆనాడు ఉన్నటువంటి స్కాలర్‌షిప్స్‌ని 25 శాతం పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. అయితే ఇవ్వాళ ఉన్నటువంటి ధరలు ఆ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలతో సరిచూసుకుంటే ఇంకా కొన్ని ఇబ్బందులు హాస్టల్స్‌లో స్పష్టంగా కనిపిస్తున్నది. దీనిని కూడా పరిశీలించవలసిందిగా మంత్రిగారిని హృదయపూర్వకంగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి రాజఖర రెడ్డి గారు వచ్చిన తరువాత ---

ఛైర్మన్:- మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు. కూర్చోండి. మీ పాయింట్ వచ్చేసింది కదా.

డా. కె. రవిబాబు:- నేను చెప్పదలచుకున్న పాయింట్ రాష్ట్రంలో సంక్షేమంలో విద్యార్థులను భావి భారత పౌరులుగా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తయారు చేయాలని, ఎవరైతే ఎస్.సి., ఎస్.టి., బి.సి విద్యార్థులు ఉన్నారో వారిని మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తయారు చేయాలని ---

ఛైర్మన్:- పాయింట్‌కు రండి. ఇంకా ఏమైనా ఉంటే బడ్జెట్ సెషన్‌లో చెప్పండి.

డా.కె. రవిబాబు:- ఒకే ఒక్క పాయింట్. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాన్సెప్ట్ బహుశా ఇండియాలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా అందరు విద్యార్థులు ఒకే హాస్టల్ కాంప్లెక్స్‌లో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తయారు చేయాలనే ఆలోచన ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి వచ్చింది. అద్భుతమైన ఆలో చన. ఎందుకంటే ఇవ్వాళ మనం బయట హాస్టల్స్ చూస్తున్నాము. కార్పొరేట్ హాస్టల్స్, వరంగల్ హాస్టల్స్ చూస్తు

న్నాము. విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10, 10.30 గంటలదాకా వాళ్ల టైము హాస్టల్‌లో వార్డెన్ చేతులలో ఉంటుంది. ఆ విధంగా సంక్షేమంలో ఉన్నటువంటి అన్ని రంగాలలో ఉన్న విద్యార్థులు కూడా మంచి క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించాలి అన్నటువంటి ఆలోచనే ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టి నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇవ్వాళ ఇచ్చిన 120 హాస్టల్స్ కాకుండా ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ పెట్టే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:–శ్రీ నోముల నర్సింహయ్య గారు, దేముడు గారు, సాంబయ్య గారు, కాశి పేట లింగయ్య గారు , శైలజానాధ్ గారు, జనార్ధన్ రెడ్డి గారు, శశిధర్ రెడ్డ గారు, కిష్టారెడ్డి గారు, రాజయ్య గారు రవికుమార్ గారు అందరూ కూడా చాల సూచనలు ఇచ్చారు. ఎస్.సి., ఎస్.టి, బి.సి హాస్టల్స్, ఆశ్రమ్ స్కూల్స్, గురుకుల పాఠశాలల విషయంలో వారి వారి యొక్క అనుభవం అనుకోండి లేకపోతే వారి సూచనలు ఇచ్చారు. తప్పకుండా ప్రభుత్వం గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టకుని మెరుగైన చర్యలు తీసుకుంటా మని చెప్పి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మెస్ ఛార్జీలు గత జూన్‌లోనే పెంచడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులు 8 లక్షల 59 వేల పిల్లలకు సుమారు రు.80 కోట్లు అదనంగా పెంచి వారు అడిగినా అడగకున్నా బాధ్యతగా ఈ ప్రభుత్వం గౌరవ రాజశేఖర రెడ్డి గారు మా శాఖ సమీక్షించినప్పుడు ఈ మూడు శాఖలకు చెందిన పిల్లలందరికీ కూడా మంచి భోజన వసతి కల్పించాలని మెరుగైన మెనూతో ఇవ్వాలని చెప్పి గతంలో ఇచ్చిన మెస్ ఛార్జీల మీద 25 శాతం పెంచి రు. 80 కోట్లు అదనంగా ఖర్చు అయినా కూడా ఇవ్వడం జరిగింది. అది గత జూన్ నుంచీ అమలవుతున్నది కాబట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. గతంలో కూడా మెస్ ఛార్జీలు 1999 లో 10 శాతం పెంచారు. అదే ఎంతో ఎక్కువ అనుకు న్నాము. ఈ ప్రభుత్వం 25 శాతం ఒకేసారి పెంచి ఇవ్వడం జరిగింది. ఇకపోతే గౌరవ సభ్యులు చాలా మంది సబ్బులు, నూనెలు, స్టిచింగ్ ఛార్జెస్, శానిటేషన్, బెడ్ మెటీరియల్స్ గురించి చెప్పారు. తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలన చేస్తున్నామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది హాస్టల్ వార్డెన్స్ లేరని చెబుతున్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వం 9 1/2 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఒక్క పోస్టు కూడా నింపలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి హాస్టల్‌కు ఒక వార్డెన్ ఉంటే తప్ప సరైన నిర్వహణ జరగదు అని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయి 344 పోస్టులు ఖాళీలు ఉంటే సోషల్ వెల్ఫేర్‌లో అప్పటికప్పుడు 194 పోస్టులు నింపుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. కలక్టర్లకుఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే 150 పోస్టులు నింపడం జరిగింది. మిగతావి కూడా నెల రోజుల్లో అవి నింపడం జరుగుతుంది. 128 పోస్టులు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో కంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోవడానికి కూడా ఉత్తరువులు ఇవ్వడం జరిగింది. జనవరిలోగా అవి కూడా భర్తీ చేయడం జరుగుతుంది. అయితే ఇంకా కొన్ని ఖాళీలు ఉన్నాయి. కానీ మా ప్రభుత్వం ఇప్పుడు కూడా కొత్త కాన్సెప్ట్‌తో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలనే తలంపుతో 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లు మంజూరు చేసింది. కాబట్టి రు.180 కోట్లు డబ్బు మంజూరు చేస్తుంది కాబట్టిఅప్పుడు ఎస్.సి, ఎస్.టి, బి.సి అటువంటి నాలుగు హాస్టల్స్ మెర్జ్ చేసి ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ చేయబోతున్నాము కాబట్టి మిగతా పోస్టులు మంజూరు చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్సే సరిపోతారు. ఇంకా మిగులుతారు. మిగిలితే డెప్యూటీ వార్డెన్ గానో ఇంకా వారి సేవలు వేరే విధంగా వాడుకోవడానికి అవకాం ఉంది కాబట్టే మిగతా చర్యలు తీసుకోలేద ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బిల్డింగ్‌ల విషయంలో చెబుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 529 హాస్టల్ బిల్డింగ్స్ మంజూరు చేసి ఇప్పటికే 402 బిల్డింగ్స్ పూర్తి చేసి ఇవ్వడం జరిగింది. మిగతావి కూడా ప్రోగ్రెస్‌లో

ఉన్నాయి. మీకు ఇంకో విషయం కూడా చెబుతున్నాను. ఇంటగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లు మంజూరు చేస్తు న్నాము కాబట్టి వచ్చే మూడు సంవత్సరాలలో తఫాల వారీగా ఈ అన్ని హాస్టల్స్‌ను ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్ లుగా తీసుకువస్తున్నాము కాబట్టి అదనంగా హాస్టల్స్‌కు భవనాలు మంజూరు చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ మంచి భవన వసతి కావలసిన డైనింగ్ హాల్ కానీ, కిచెన్, వార్డెన్ క్వార్టర్, పిల్లలకు సరిపడా అకామడేషన్ కానీ పిల్లలు పడుకోవడానికి మంచాలు కానీ బెడ్‌షీట్స్ కానీ అన్నీ కూడా ఇచ్చి చేయాలనే ఒక మంచి లక్ష్యంతోటి ప్రభుత్వం ఆ కార్యక్రమం చేయబోతున్నది కాబట్టి ఆ కార్యక్రమం చేస్త న్నాము. ఇవన్నీ కూడా పూర్తిగా ఒకచోటుకు తీసుకువస్తే ఏ విధంగా అయితే గురుకుల పాఠశాలల్లో ఏ విధంగా విద్యాబోధన జరుగుతున్నదో అదే మాదిరిగా ఇక్కడ కూడా జరగాలనే లక్ష్యంతోనే ఉన్నాము. ఈ హాస్టల్స్ ఉండడం మూలంగానే విమర్శ వస్తుంది, సరిగా హాస్టల్స్‌లో వార్డెన్ ఉండడం లేదు కొంత లోపాలు ఉన్నా యన్న ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లు తీసుకువస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి పిల్లలు ఇవ్వాళ హాస్టల్‌లో ఉండేవారు కానీ అదే విధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పొందేవారు 19 లక్షల పైన ఉన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ హాస్టల్ కానీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కానీ నాలుగు లక్షల పైన పిల్లల సంఖ్య పెరిగింది అని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దానికి కావలసిన స్కాలర్‌షిప్స్ అదనంగా రు.200 కోట్లు అదనంగా ఖర్చు అయినప్పటికీ అదంతా మంజూరు చేసి ఇవ్వడం అది కూడా మార్చి లోపల రెన్యువల్స్ కానీ, ఫ్రెష్ క్యాండిడేట్స్‌కు కానీ వారికి స్కాలర్‌షిప్స్ అందివ్వాలనే లక్ష్యంతోటే ఇవ్వాళ మేము ఉన్నాము. మేము బాధ్యత గల ప్రభుత్వం డా. రాజశేఖర రెడ్డి గారు దళితులు, గిరిజ నులు వెనుకబడిన వర్గం అందరూ సపోర్టు చేస్తేనే ఈ ప్రభుత్వం మంచి మెజారిటితో అధికారంలోకి వచ్చింది. అందుచేత వారి పిల్లల యొక్క అభివృద్ధి పట్ల మంచి కమిట్‌మెంట్‌తో ఉంది. చిత్తశుద్ధితో *ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఒక్క ఎస్.సి, ఎస్‌టి బిసి హాస్టల్ మంజూరు చేయలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి* వచ్చిన తరువాత 140 హాస్టల్స్ కొత్తగా మంజూరు చేశాము పిల్లలు చదువుకోవడానికి అందులో ఉండడానికి. కొత్తగా గతంలో ఉన్న హాస్టల్స్ కాకుండా. అదే కాకుండా గురుకులాలు 62 ఎస్.సి., ఎస్.టి, బి.సి పిల్లలకు మంజూరు చేశాము. అదే విధంగా ఎస్.సి., ఎస్.టి పిల్లలు ఎంతమంది ఉన్నా సరే చేర్చుకునే విధానం కొత్తగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే చేర్పించుకోవడం జరిగింది.

శ్రీఎమ్.ఎ. గఫూర్:- వారంతా ఎక్కడ పడుకుంటున్నారో చెప్పండి.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- వినండి. నేను చెప్పేది వినండి. ఇంతసేపు మీరు చెప్పేది విన్నాను కదా. ఇది కాకుండా 529 హాస్టల్ భవనాలు మంజూరు చేయడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో 85 రెసి డెన్షియల్ స్కూల్స్‌కి రు.197 కోట్లు మంజూరు చేసి ఇవన్నీ కూడా ఇప్పుడు కూడా టెండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇవన్ని కూడా పూర్తిగా భవనాలు కట్టిస్తే ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు మంచి ఎకామడేషన్, స్టాఫ్ క్వార్టర్స్, ప్రిన్సి పాల్ క్వార్టర్స్ , డైనింగ్, డార్మిటరీ అన్నీ కూడా ఉండే విధంగా , అక్కడ కావలసిన డ్రింకింగ్ వాటర్ కానీ, టాయి లెట్స్ కానీ, కాంపౌండ్ వాల్ కానీ, గేటు వేసుకుంటే ఎవరూ లోపలకు పోని విధంగా చేయాలనే ఆలోచనతో ఇవ్వాళ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు రు.197 కోట్లు మంజూరు చేయడం జరిగింది.
సా. 6.50

రెసిడెన్షియల్ స్కూల్స్‌కి 197 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగింది. అదే విధంగా ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కి ప్రత్యేకంగా 180 కోట్ల రూపాయలను మేము ఇస్తున్నాము. గతంలో ఎస్.సి, ఎస్.టిలకు

సంబంధించి కాలేజ్ హాస్టల్స్ మొత్తం 53 ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చినతరువాత 112 కొత్త కాలేజ్ హాస్టల్స్ మంజూరు చెయ్యడం జరిగింది, ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరం ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొన్నారు. దానికి కావలసిన బడ్జెట్‌ను ప్రొవైడ్ చేశాము. మార్చి లోపల చర్యలు తీసుకుంటాము. గత ప్రభుత్వ హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం క్రింద సీట్లు ఇచ్చే విధానాన్ని రద్దు చేశారు. బ్రైట్ బాయిస్‌కి మంచి విద్యను అందించాలని, మేము వచ్చిన తరువాత పునరుద్ధరించాము. 1245 మందికి అదనంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం క్రింద అడ్మిషన్స్ ఇచ్చాము. 8791మంది ఎస్.సి, ఎస్.టి పిల్లలు ఆ స్కీం క్రింద లబ్ధి పొందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో, రామాంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో అడ్మిషన్స్ బంద్ చేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 397 మందికి అదనంగా అడ్మిషన్ ఇచ్చి ఒకొక్క విద్యార్థికి మంచి విద్య అందాలనే ఉద్దేశ్యంతో సంవత్సరానికి అరవై అయిదు వేలరూపాయలు ఇచ్చే దిశగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అరవై అయిదు వేల రూపాయలు పబ్లిక్ స్కూల్‌లో ప్రతి స్టూడెంట్‌కి ఇస్తున్నారు. మా గ్రామాలలో చిన్న పిల్లలకు 338 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అరవై అయిదు వేల రూపాయలకు, మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలకు చాలా తేడా ఉంది. వారికి ఇంకొక పది రూపాయలు పెంచాలని ముఖ్యమంత్రి గారిని, రోశయ్య గారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, సంవత్సరానికి అరవై అయిదు వేల రూపాయలు ఇన్‌స్టిట్యూషన్‌ని బట్టి, మిగతా పిల్లలతో సమానంగా ఉండాలని, తేడా కనపడొద్దని ఇస్తున్నాము. ఎస్.సి, ఎస్.టి, బి.సి పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఎంతెంత ఇచ్చారని కిషన్‌రెడ్డి గారు అడిగారు. మొత్తం నాలుగు లక్షల పద్నాలుగు వేల మంది ఎస్.సి పిల్లలకు ఇచ్చాము. రెన్యువల్స్ విషయం వచ్చేసరికి రెండు వందల పదిహేడు కోట్ల రూపాయలు నవంబర్, 30కి ఇవ్వడం జరిగింది. మిగతా వారంతా ఫ్రెష్ క్యాండిటేడ్స్ వాళ్ల దరఖాస్తులు వచ్చాయి, ఎ.ఎస్.డబ్ల్యు.ఒలు, ఎ.డి.డబ్ల్యు.ఒలు ప్రతి కాలేజీకి వెళ్లి స్టూడెంట్ చదువుతున్నాడా లేడా అని వెరిఫై చేసి సర్టిఫై చేసి పంపిస్తే, మార్చి లోపల ఇవ్వడం జరుగుతుంది. యాభై వేల ఆరు మంది ఎస్.టి పిల్లలకు పద్దెనిమిది కోట్ల నలభై అయిదు లక్షల రూపాయలు, రెండు లక్షల ఇరవై అయిదు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు మంది ఎస్. సి విద్యార్థులకి అరవై కోట్ల రూపాయలు, ఆ విధంగా మొత్తం ఈ మూడు క్యాటగిరీలలో కలిపి సుమారు 5 లక్షల మందికి రెండు వందల తొంభై అయిదు కోట్ల నలభై అయిదు లక్షలు ఇచ్చాము. వార్డెన్ పోస్టుల గురించి దేముడు గారు చెప్పారు, 128 మంది ఎస్.టి వార్డెన్ పోస్టులను నింపడానికి ఆదేశాలు ఇచ్చాము. అదే విధంగా ఎస్.ఎం.హెచ్‌లు లేవని కాశీపేట లింగయ్య గారు అన్నారు. ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు మంజూరు చేశాము. ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు లేవని దేముడు గారు అన్నారు. విశాఖపట్నం జిల్లాలో అదనపు గదుల కొరకు అయిదు కోట్ల ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేశాము. 714 టీచర్ పోస్టులను కూడా నింపడం జరిగింది. అదే విధంగా కొయ్యూరులో గురుకుల పాఠశాల భవనానికి డబ్బు కావాలని అన్నారు, ముప్పై ఎనిమిద లక్షల డెబ్బై అయిదు వేల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగింది. డిగ్రీ కళాశాలలోని బాలురకు, బాలికలకు హాస్టల్స్ కావాలని అన్నారు, అవి కూడా మంజూరు చేస్తున్నాము. సున్నం రాజయ్య గారు వైద్యం గురించి చెప్పారు. గిరిజన బాలికల కోసం ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాము. ఒకొక్క విద్యార్థికి ఇరవై రూపాయలు ప్రభుత్వ పరంగా వారి పేరుతో ప్రీమియం కడుతున్నాము. పదిహేను వేల రూపాయల వరకూ వైద్యానికయ్యే ఖర్చు ఇన్సూరెన్స్ వారు భరిస్తారు. పిల్లలకు వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం

చేపట్టడం జరిగింది. భద్రాచలం స్కూల్ అఫ్ ఎక్స్‌లెన్స్‌కు మూడు కోట్ల ఎనభై మూడు లక్షల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగింది. సభ్యులు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, వచ్చే బడ్జెట్‌లో ఏ మేరకు వీలుంటే ఆ మేరకు వాటికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థుల విద్య పట్ల పూర్తి చిత్తశుద్ధితో ఉంది. ఎంత డబ్బైనా సరే, మెస్ ఛార్జీలకు, స్కాలర్‌షిప్స్‌కు అన్నింటికీ పూర్తిగా నిధులిస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, మొత్తం డిమాండ్ మీద చర్చ కాదు సార్ మేము అడిగింది. స్పెసిఫిక్‌గా ఒక ఇష్యూ మీద మేము పట్టుబట్టాము. చాలా అన్‌రెస్ట్‌గా ఉంది. ఉదయం పౌరసరఫరాల శాఖ మంత్రి గారు 100% ధరలు పెరిగాయని చెప్పారు. పెంచినటువంటి మెస్ ఛార్జెస్ వల్ల వారికి అసలు పౌష్టికాహారమే అందడం లేదు. కాబట్టి మెస్ ఛార్జెస్ పెంచమని అడిగాము. కాస్మోటిక్ ఛార్జెస్ ఇరవై రూపాయలు ఇస్తున్నారు. అవి సరిపోవడం లేదు, దుప్పట్లు లేవు, వసతులు లేవు, చాలా అధ్వానమైన పరిస్థితి ఉంటుంది. మేము పొలిటికల్ పార్టీస్‌గా చెప్పడం లేదు. టి.విలలో కూడా వస్తున్నాయి. ఈ రకమైన దారుణమైన అమానుషమైన పరిస్థితి ఉంది. ఆ పిల్లలు జంతువుల లాగ బ్రతుకుతున్నారు. వారిని ఆదుకోండి, మెస్ ఛార్జెస్ పెంచండి, వసతులు సమకూర్చండి అంటే ఏమి చెబుతున్నారు సార్? డిమాండ్ లాగ చర్చ పెడుతున్నారు. విద్యకు ఇచ్చే డబ్బు మొత్తం రాష్ట్రప్రభుత్వానిది కాదు కేంద్ర ప్రభుత్వ కోటా కూడా ఉంది. రాష్ట్రప్రభుత్వ బడ్జెట్ ఎంత పెరిగింది, ఎస్.సి, ఎస్.టి, బి.సి మైనారిటీల జనాభా ఎంత పర్సెంటేజ్ సార్? ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. ఏ రూలింగ్ పార్టీ అయినా ఇలాగే చెబుతుంది. ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పిన విననందుకు నిరశన తెలియజేస్తూ, మా పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పొద్దున చర్చ జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మెస్ ఛార్జెస్ ఇరవై అయిదు శాతం పెంచడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. అది ఏ మాత్రం కూడా సరిపోదనేది వాస్తవం. మేము హాస్టల్స్‌లో స్వయంగా చూశాము. అక్కడ పచ్చి పులుసు పెడుతున్నారు తప్ప సరైన పౌష్టికాహారం పెట్టడం లేదు. పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. అదే విధంగా దుస్తులు, దుప్పట్లు హాస్టల్స్‌లో లేనటువంటి పరిస్థితి ఉంది.

రా.7.00

సబ్బులు, ఆయిల్సు ధరలు పెరిగినా డబ్బులు ఏ మాత్రం పెంచలేదు. స్కాలర్‌షిప్పులు కూడా ఇప్పటివరకు మొదటి సంవత్సరానికి సంబంధించి ఇవ్వలేదని చాలామంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగారు మాట్లాడుతూ వార్డెన్సు, మ్యాట్రిన్సును చెక్ చేశామని చెప్పారు. వారిపై అజమాయిషీ లేదు. కంట్రోల్ లేదు. ట్యూషన్సు చెప్పడం లేదు. మొదలైన వాటికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుండి బయటకు వెళ్లిపోయారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ సంవత్సరం బిసి విద్యార్థులు 4 లక్షలకు పైగా దరఖాస్తు చేసుకుంటే ఈ సంవత్సరం రెండు లక్షల వరకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న ఎస్‌సి విద్యార్థులకు

కూడా స్కాలర్‌షిప్పు ఇవ్వలేదు. హాస్టల్ మెస్ ఛార్జీల విషయంలో సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుంది.ఈ వైఖరికి నిరసనగా బిజెపి పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి బయటకు వెళ్లిపోయారు.)

## 2. విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి

CHAIRMAN : Now, statement on power supply position by the Minister for Energy.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీః అధ్యక్షా, తమరి ఆదేశం మేరకు స్టేట్‌మెంట్ ఇస్తున్నాము. స్టేట్‌మెంట్ కేవలం ఇంగ్లీషులో ఉంది. తెలుగులో, ఉర్దూలో ఇవ్వలేకపోతున్నాము.

During the first week of December 2006, the daily average energy supplied was 153 MU/day as against 131.5 MU/day during corresponding period last year, registering an increase of 14%. During this year the peak demand met was 7470 MW in December, 2006 as against 6417 MW in corresponding period last year registering an increase of 14%.

The increase in demand during the first week of December 2006 (up to 8.12.2006 is met by generating 12.2. MU/day from Srisailam Power Station as compared to 3 MU/Day last year.

Irrigation authorities advised to stop power generation at Nagarjuna Sagar Main Power House from 5-12-2006.

Power generation is again resumed at the main Power House, Nagarjuna Sagar, on 14-12-2006. Currently 4000 cubic centimetres are released for power generation, generating 2 MU/day.

The following are the reservoir levels at Srisailam and Nagarjuna Sagar at 6 AM on 22-12-2006 as compared to last year:

| | 22-12-2006 | 22-12-2005 |
|---|---|---|
| Srisailam | 867.9 Feet | 879.6 Feet |
| Nagarjuna Sagar | 571.4 Feet | 570.6 Feet |

Around 130 TMCft water is available at Srisailam reservoir between the present level of 868.0 feet and Minimum Draw Down Level (MDDL) of 800 feet, from which it is possible to generate around 720 MU. If the current level of 12.2 MU/day generation is continued at this Power House, the reservoir will reach the MDDL by middle of February, 2007 and no power generation will be possible during the peak of Rabi season in March 2007.

Therefore, the generation of Srisailam is being limited from second week of December so that power generation can be continued at this station till April 2007. The

following is the generation plan at Srisailam power station for the months of December 2006 (12.12.2006 to 31-12-2006) and for the months of January 2007 to April 2007.

| Month | Daily Water releases cu. centimetres | Daily generation (MU/day) | Demand (MW) | Expected level of Srisailam reservoir by Month end(Ft) |
|---|---|---|---|---|
| Dec-2006 (12.12.2006 to 31.12.2006) | 2500 | 1.3 | 200 to 700 | 865 |
| Jan -07 | 8000 | 4 | 200 to 800 | 859.5 |
| Feb -07 | 10000 | 5 | 200 to 800 | 850.5 |
| Mar -07 | 18000 | 8 | 200 to 1000 | 825.2 |
| Apr-07 | 9000 | 4 | 200 to 800 | 800.5 |

Currently the following units are under outrage :

| | | |
|---|---|---|
| Talcher 4 | 110 MW | Overhaul expected by 9.1.2007 |
| V ijjeswaram Stage1 | 100 MW | Gas Shortage |
| KTS 10 | 250 MW | Generator problem expected by 25-12-2006 |
| KTS 7 | 110 MW | Generator problem expected by 25-12-2006 |
| KTS 1 | 40 MW | Mill problem and overhaul. Expected by 23-12-2006 |
| Spectrum 3 | 46 MW | Gas shortage |
| GVK 1 | 44 MW | Gas shortage |
| Nevyeli 1 & 2 | 80 MW | Overhaul & lignite shortage |
| RTS 'B' | 62 MW | Overhaul expected by 31-12-2006 |
| Madras Atomic Power Plant 1 | 13 MW | Maintenance works expected by 23-12-06 |
| LVS | 30 MW | Closed |
| Lanco1 | 112 MW | Gas shortage |
| TOTAL | 1057 MW | |

In view of the above, overdrawals from the Central Generating Stations are being continued to the possible extent ( 5 to 12 MU/day and 200 to 800 MW) as per the grid conditions and loads are being restricted from 8-12-2006. Loads are being cut from 2 to 4 hours in all towns and mandal headquarters. The schedule of cuts has been announced by DISCOMs locally. At some periods during the day, if frequency falls below 49 HZ, due to increased demand/drawals from the Southern States, then loads have to be regulated for the safety of the grid, to prevent grid collapse. Such cuts cannot be announced in advance. However, A.P.TRANSCO is making all efforts to minimize such load regulation.

The load relief availed on 21-12-2006 is 18.23 MU and ranging from 300-700 MW.
రా.7.10

మనకు తెలుసు. గత నాలుగు మాసాల నుంచి ఈ రాష్ట్రంలో డే బై డే 14 శాతం డిమాండు పెరిగింది. 14 శాతానికి రీచ్ కావడానికి ఇదే నెలలో ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పెద్ద హృదయంతో ఎ.పి. ట్రాన్స్‌కోకు బయట నుంచి కొనడానికి రూ. 600 కోట్లు అడిషనల్ అమౌంటు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకందరకూ తెలుసు, రూ. 1352 కోట్లు సబ్సిడీ ఉంటే ఈ సంవత్సరం అడిషనల్‌గా రూ. 600 కోట్లు ఇచ్చారు. 500 మెగావాట్ల అడిషనల్ కరెంటు కావాలని టెండరు ఇస్తే 300 నుంచి 315 మెగావాట్లు బజారులో కొనుక్కునే పరిస్థితి లేదు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే 14 శాతం ఇన్‌క్రీజ్ ఉన్న మాట వాస్తవం . పంపు సెట్లు 2004 లో కేవలం 21 లక్షలు ఉంటే ఈ రోజు 24 లక్షల 30 వేల పంపు సెట్లు అనగా 3.5 లక్షల అదనంగా కనెక్షన్ ఇవ్వడం జరిగింది.

గత ప్రభుత్వం గ్యాస్ లేదని తెలిసి కూడా తప్పు విధానాలతో, తప్పు ప్లానింగ్ వల్ల ఈ రోజు రాష్ట్రంలో 8 కోట్ల మంది ప్రజలు సఫరవుతున్నారంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం . 990 మెగావాట్లు ఇప్పుడు జరిగే దానిలో 400 మెగావాట్లు షార్టేజ్ ఉంది. గ్యాస్ ఎలోకేషన్ 6.3 ఎమ్‌సిఎండి ఉంటే గ్యాస్ 3.3 ఎంసిఎండి వస్తోంది. రావలసిన గ్యాస్ తక్కువ వస్తోంది. రాబోయే కాలంలో 4 సిద్ధంగా ఉన్నాయి. 1500 మెగావాట్ల గ్యాస్ ప్లాంట్స్ సిద్ధంగా ఉన్నాయి. కాని గ్యాస్ లేదు. చంద్రబాబు నాయుడు గారి కాలంలో అగ్రిమెంటు ప్రకారం గ్యాస్ లేకపోయినా, వాళ్లు ఎలక్ట్రిసిటీ తయారు చేయకున్నా మనం ఫిక్స్‌డ్ కాస్ట్‌గా రూ. 1200 కోట్లు అదనంగా భారం వేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. కాని మన ముఖ్యమంత్రి గారు ఆ కంపెనీలతో మాట్లాడి, ఇదేమి అగ్రిమెంటు, పవర్ జనరేట్ చేసే వాళ్లకు ఇచ్చే బదులు వీరికి ఇవ్వడం ఏమిటని గత ప్రభుత్వం చేసినది పొరపాటని, గ్యాస్ ప్రొడ్యూసర్ అయిన ఓ.ఎన్.జి.సి కి కాకుండా గెయిల్ వంటి వారితో అగ్రిమెంటు చేయడాన్ని గుర్తించారు. గెయిల్ సప్లయర్స్, ట్రాన్స్‌పోర్టర్సు. అతను చేతులెత్తేసి మా వద్ద గ్యాసు లేదు, ఓఎన్‌జిసి ప్రొడ్యూస్ చేయలేదు కాబట్టి మేము ఇవ్వమని అంటే ఇలాంటి అగ్రిమెంటు ప్రపంచంలో ఎవరూ చేయరు. అలాంటి అగ్రిమెంటు చేసి 8 కోట్ల మంది ప్రజలను ఇబ్బంది పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. అది ఇప్పుడు రూ. 1200 కోట్లు ఫిక్స్‌డ్ కాస్ట్.

తర్వాత, ఇప్పుడు మన ముఖ్యమంత్రి గారు వారితో మాట్లాడి, ఇదేమి అగ్రిమెంటు? మీరు పవర్ ప్రొడ్యూస్ చేయలేనప్పుడు మీకు ఫిక్స్‌డ్ కాస్ట్ ఎలా ఇస్తారు, నేను ఒప్పుకోను అని అంటే, కేవలం ముఖ్యమంత్రి గారి మీది మర్యాదతో ఆ కంపెనీలు అగ్రిమెంటు ఉన్నప్పటికీ, వారితో మాట్లాడి , ప్రెషర్ తేవటం వల్ల ఈ రోజు ఆ 4 కంపెనీలూ ముందుకు వచ్చి గ్యాస్ ఉన్నప్పుడే ఫిక్స్‌డ్ కాస్ట్ పేమెంట్ చేయాలని చెప్పి,

ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టాల నుంచి బయటకు తీసుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తున్నాను. ఇది వారు తీసుకున్న చొరవ వల్ల ఇది సాధ్యమైంది. ఇట్లా 400 గ్యాస్ ప్లాంట్సుతో మనకు షార్టేజి. 1500 మెగావాట్లు సిద్ధంగా ఉన్నాయి. దానికి గ్యాస్ లేదు. అలాగే 1000 మెగావాట్లు థర్మల్ పవర్ స్టేషన్సులో ప్రాబ్లెం వచ్చింది. డిసెంబరు 11 వ తేదీన ఎన్.టి.పి.సి సింహాద్రి లో 1000 మెగావాట్సులో బ్రేక్ వచ్చింది. ఇవన్నీ చూసి ముఖ్యమంత్రి గారు అనౌన్సు చేశారు.

ఏది ఏమైనప్పటికీ డబ్బు ఎంత ఖర్చు అయినా 7 గంటలు రైతులకు కరెంటు ఇస్తామని కమిట్మెంట్తో సభకు హామీ ఇస్తున్నాము. అయితే గత రెండు మూడు రోజుల నుంచి ప్రాబ్లెం వచ్చిన మాట వాస్తవం . కారణం 1000 మెగావాట్స్ ఎన్.టి.పి.సి లో, కొత్తగూడెంలో, రామగుండం, విజయవాడలలో సాంకేతిక సమస్యలు వచ్చాయి. ఇవన్నీ 25 వ తేదీ నాటికి రెక్టిఫై అవుతాయి. మేము ఇంతవరకూ 7 గంటలు సప్లై చేయకుండా మధ్యలో టెక్నికల్ ప్రాబ్లెమ్స్ వల్ల ఎంత షార్టేజ్ అయిందో అంత రైతులకు నింపుతామని సభాముఖంగా హామీ ఇస్తున్నాను. రాబోయే దినాలలో ప్రాబ్లెం ఉంటుందని అందరం చెప్పడం జరిగింది. మేము 3 నెలల ముందే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, ఎమ్.డి, ఎమ్మార్వోలతో అన్ని మండలాల్లో రైతులకు చెప్పడం జరిగింది. ఎందుకంటే గ్యాస్ షార్టేజ్ అయిపోయింది. కొత్త ప్రాజెక్టులు రావడానికి ఒక సంవత్సరం పడుతుంది. గ్యాస్ లేదని తెలిసి, ప్రాజెక్టు పెట్టడం వల్ల మన ముఖ్యమంత్రి గారు గ్యాస్ కంటే ముందు మన వద్ద కోల్ ఎవైలబుల్గా ఉందని, కాబట్టి కోల్ ప్రాజెక్ట్సు ఉన్నప్పుడు కోల్కి పోకుండా గ్యాస్కి పోవడం గత ప్రభుత్వం చేసిన తప్పు. ఇది ఆలోచించి ఈ రోజు 1500 మెగావాట్లు, భోపాల్పల్లిలో 2500 మెగావాట్లుతో తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు వచ్చే సంవత్సరం 2008 లో రాబోతోంది. అలాగే కొత్తగూడెంలో 2500 మెగావాట్లు సిద్ధంగా ఉంది. ఇది 2009 లో వచ్చే అవకాశం ఉంది. అలాగే ఈ మధ్యలో గ్యాస్ ఎవైలబుల్గా ఉందని, కొన్ని కంపెనీలు వస్తే బాగుంటుందని, రిలయన్సు కంపెనీ, గుజరాత్ కంపెనీలతో మాట్లాడి, ముందు మా రాష్ట్రంలో అవసరాలకు ఇచ్చాకనే గ్యాస్ బయటకు తీసుకోవాలని చెప్పడం జరిగింది. దానివల్ల గ్యాస్ కంపెనీల వాళ్లు మనతో ఎంఓయూలు చేసుకున్నాక దానికి 2100 మెగావాట్లు సుమారు రూ. 15000 కోట్లతో చేయడానికి ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి అయింది. అది మొదలు పెడతామని మనవి చేస్తున్నాను. అలాగే కృష్ణపట్నం 1600 మెగావాట్లు కోల్ బేస్గా చేయడానికి కోల్ లింకేజ్ కూడా వచ్చింది.

మన ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రం వద్ద హయ్యస్ట్ పవర్ ఉందని, ఎక్కువ ప్రొడ్యూస్ చేసి ఎక్కువ కంపెనీలను తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ను 4000 మెగావాట్లుగా చేయడం, ఈ మధ్య ఒరిస్సా ప్రభుత్వం ద్వారా కోల్ మైన్ మనకు రావడం జరిగింది. ఆ కోల్ మైన్ కంపెనీకి మన ముఖ్యమంత్రి గారు ఏమని ఆదేశాలు ఇచ్చారంటే, కోల్ ఎంత ప్రొడ్యూస్ చేస్తారో దానిలో ముందుగా గవర్నమెంటు కంపెనీలకు ఇచ్చాకనే, మిగిలింది బయట అమ్ముకోవాలని. ఈ ప్రభుత్వం వచ్చాక జెన్కో ద్వారా ఈ రోజు 1500 మెగావాట్లు, 2100 మెగావాట్లు గానీ, గ్యాస్ బేస్ గానీ, 4000 మెగావాట్లు కృష్ణపట్నంలో ప్రాజెక్ట్స్ వస్తున్నాయి. బహుశా 2007 లో రాయలసీమకు సంబంధించి 210 మెగావాట్లు ఈ నెలాఖరుకు గాని, జనవరి మొదటి వారానికి గాని రావచ్చు. మార్చిలో 2010 మెగావాట్లతో కలిపి మొత్తం 4020 మెగావాట్లు రాయలసీమ పవర్స్టేషన్ నుంచి రావచ్చు. ఆ విధంగా చేయాలని మానిటర్ చేస్తున్నాము.

ముఖ్యమంత్రి గారు ప్రతి రోజూ ఉదయాన్నే లేవగానే ఎలక్ట్రిసిటీ గురించి రెవ్యూ చేస్తున్నారు. ప్రాబ్లెమ్స్ ఉన్నాయి. ఎంత ప్రాబ్లెం ఉన్నా వాటిని ప్రజలకు చెప్పాలన్నారు. సిటీలకు, టౌన్సుకు ఎంత ఖర్చు వస్తున్నది

ప్రజలకు వార్తా పత్రికల ద్వారా చెప్పాలన్నారు. ఇబ్బందులు ఉంటే దాచుకోకుండా ప్రజలకు చెప్పాలని డిస్కంలకు ఆదేశాలిచ్చారు. ఎన్ని గంటలు కట్ చేస్తున్నదీ చెప్పాలన్నారు. ఈ నెల 13 నుంచి 18 వరకూ 4 రోజులు మేజర్ టెక్నికల్ ప్రాబ్లెం రావడం వల్ల కొంచెం ఇబ్బంది అయింది. ఎంత త్వరగా అయితే అంత త్వరగా సామాన్య పరిస్థితికి తీసుకు వచ్చి ఇబ్బందులను తొలగించి 7 గంటలు రైతులకు ఖచ్చితంగా కరెంటు ఇస్తాము. అవసరం అయితే పట్టణాలకు 3-4 గంటలకంటే ఎక్కువ కట్ చేసి, ఇంకా అవసరం అయితే ఇండస్ట్రీస్‌కు కూడా కట్ చేసి రైతులకు 7 గంటలు పవర్ ఇస్తామని మీకు తెలియజేస్తున్నాను.
రా . 7 . 20

శ్రీ జె . రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, కరంటు సమస్యపైన చివరిరోజు ఇది చాలా ముఖ్యమైన సమస్య ఇది . కరంటు సమస్య 10 రోజులుగా ఈ సమావేశాలు నడిస్తే ఈ రోజు చివరన ముగింపు సందర్భంగా ఈ ముఖ్యమైన కరంటు సమస్యపైన మన గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చి వివరాలు మాట్లాడడం జరిగింది . మేము వాస్తవాలు చెబుతాము . మీరు పవర్ సమస్యతో పవర్‌లోకి వచ్చారు . గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజానీకానికి , రాష్ట్ర రైతాంగానికి మేము పవర్‌లోకి వస్తే ఉచిత కరంటు ఇవ్వడంతో పాటు లో వోల్టేజ్ సమస్య లేకుండా చేస్తామని అన్నారు . ఆ నమ్మకంతో రాష్ట్రప్రజలు, రైతాంగం అత్యధిక మెజారిటీతో ఈ పవర్ అనేది మీరు ఏదైతే ఇచ్చారో ఆ నమ్మకంతో మిమ్ములను పవర్‌లోకి తెచ్చారు . అయితే మొదట్లో ఇది చాలావరకు రైతాంగానికి వూరట కలిగించింది . ఇప్పటికి కూడా ఉచితకరంటు రైతాంగానికి కొంత ఉపయోగం జరుగుతున్నది కానీ, లో వోల్టేజ్ సమస్య చాలా తీవ్రంగా ఉంది . దీనిని మనం గమనించి, అధికారపార్టీ శాసనసభ్యులు కూడా చాలా ఆందోళన చెందుతున్నారు . మా నల్గొండ జిల్లాలోనే రెండుమూడు సార్లు డిడిఆర్‌సి మీటింగ్ జరిగితే కరంటు సమస్యపైన గంటలు గంటలు చర్చించాము . లో వోల్టేజ్ సమస్యతో రైతుల పంటలకు నీళ్లు అందక పంట ఎండిపోయి, రైతు పెద్దఎత్తున నష్టపోయారు . రెండువేల ట్రాన్స్‌ఫార్మర్స్ రావాలని మేము డిడిఆర్‌సి మీటింగ్‌లో తీర్మానం చేసి రెండువేలు కావాలని అన్నపుడు దానికి బదులుగా 3, 4 వందలు మాత్రమే పంపితే దానికి శాసనసభ్యులం మేము కుస్తీలు పట్టాము . నా కానిస్టిట్యుయెన్సీకి ఇన్ని కావాలి, తక్కువ పడుతున్నాయనే పరిస్థితి వస్తుంది . నేను చెప్పేది వాస్తవం . వాస్తవాలు చెబుతున్నాను . వేరే ఉద్దేశ్యంతో చెప్పడంలేదు . అందుకని ఈ లో వోల్టేజ్ సమస్య చాలా తీవ్రంగా ఉంది . కనీసం 7 గంటలపాటు కరంటు సప్లయి కూడా కొన్ని ప్రాంతాలలో సక్రమంగా జరగడంలేదు . రెండుమూడు సార్లు కరంటు సప్లయి ఇవ్వడంతో, ఒక మడికే నీరు పోయి, కరంటు పోయి వచ్చిన తరువాత మళ్లీ ఆ ఒక్కమడి మాత్రమే నీళ్లు పారకం జరిగిన రెండవ మడి వరకు అసలు పారకం జరగని పరిస్థితి ఉంది . ఇవి వాస్తవాలు, కావాలంటే మీరు రిపోర్టులు తెప్పించుకోండి, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల రైతులు లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతూ, మనం ఇస్తున్న కరంటు ఏ మాత్రం సరిపోక రైతులు నష్టపోతున్నారో లేదో మీరే రిపోర్టు తెప్పించుకోండి . ఏ పవర్‌తో నయితే మీరు పర్‌లోకి వచ్చారో, తిరిగి ఆ పవర్‌తోనే పతనం అయ్యే పరిస్థితి కనిపిస్తున్నది . ఇది గమనించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను . వేరే ఉద్దేశ్యంతో కాదు . అనేక గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిన దానికి కావలసిన మెటీరియల్ కావాలని అడిగితే కావలసిన విధంగా సప్లయి చేయడంలేదు . దీనిని ప్రత్యేకంగా గమనించి అవసరమైన చోట అడిగినంత మెటీరియల్ సప్లయి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . 7 గంటలు సక్రమమంగా ఉండేవిధంగా ప్రయత్నం చేయండి . కరంటు కోత విషయంలో జిల్లాల్లో మరీ ఎక్కువగా కోత ఉంటున్నది, ఏ గ్రామానికి వెళ్లినా, రైతులు చాలా ఇబ్బంది, ఆందోళన

పడుతున్నారు .  రైతులు ఇబ్బంది పడితే మన అందరికీ ఇబ్బంది ఉంటుంది కాబట్టి దానిని గమనించాలి .  గ్రామాలలో దళితులు, గిరిజనులు నివసిస్తున్న కాలనీలకు వెళితే ఎట్లా ఉందంటే కరంటు బిల్ కొంతమంది  కాలనీ సభ్యులు  కట్టకపోతే కాలనీకి సప్లయి ఆపివేస్తున్నారు .  వాళ్లమీద కేసులు రాస్తున్నారు . తరువాత  వాళ్లకు ఫైన్ వేస్తున్నారు, జైలుకు పంపుతున్నారు .  ఎస్సి, ఎస్టి కాలనీలలో కరంటు సప్లయి ఆపివేయడం  మంచిది కాదు .  ఈ విషయం ఆలోచించాలి .  పగలు గ్రామాలలో సింగిల్ ఫేజుతో  కరంటు  సప్లయివస్తే  అక్కడ వుండే  వృద్ధులు, పిల్లలు  టివి  చూడడానికి  కూడా వీలుండడం లేదు .  పట్టణాలలో  సాయంత్రం 6 నుండి  10  గంటల వరకు  సప్లయి  పూర్తిగా  పోతున్నది . ఎట్లా  పోతుంది, ఎప్పుడు  వస్తుందనేది  అర్థం కాని  పరిస్థితి  ఉంది .  దీని  విషయంలో  ప్రత్యేకించి జిల్లాస్థాయిలో , నియోజకవర్గస్థాయిలో  కమిటీలు  ఏర్పాటుచేసి  రెవ్యూ జరిపి  కరంటు  సప్లయి,  టైం బౌండ్ ప్రోగ్రాం   నిర్ణయించి  దాని ప్రకారంగా  సప్లయి చేస్తున్నామని  చెబుతున్నారు  కానీ,  ఆ విధంగా  ఎక్కడా జరగడంలేదు .  ఎప్పుడు పోతుంది,  ఎప్పుడు  వస్తుంది  అర్థం కాని  పరిస్థితి  ఉంది .  ఇందిరమ్మ  ఆదర్శ గ్రామాలలో   ఇండ్ల నిర్మాణం  చేయడం  జరుగుతోంది .  అక్కడ  కూడా  కరంటు సౌకర్యం  కలిగించడానికి కావలసిన  లైన్స్  ఏర్పాటుచేయండి,  అక్కడ  విద్యుత్ సౌకర్యం   కల్పించడానికి  కావలసిన   ప్రయత్నం జరగడంలేదు .  ఇందిరమ్మ గ్రామాలు  కరంటు లేని గ్రామాలుగా  మారిపోయే  పరిస్థితి  ఉంది .  సబ్ స్టేషన్ల విషయం  కూడా  పరిశీలించవలసి  ఉందని  విజ్ఞప్తి  చేస్తున్నాను .

శ్రీ  చాడా   వెంకట రెడ్డి :  అధ్యక్షా,  మంత్రిగారు  నోట్  ఇచ్చారు కానీ   దానికి  సంబంధించి వాస్తవాలు  నోట్‌లో  చూస్తే,  స్పాట్‌లో  ఏదైతే  కనిపిస్తుందో  నోట్‌లో  అదే  కనిపిస్తున్నది .  డిసెంబరు 8 నుండి పవర్ కట్  పెద్దఎత్తున  రాష్ట్రవ్యాప్తంగా  జరుగుతున్న  పరిస్థితి , వ్యవసాయం  తెలంగాణా,  రాయలసీమలలో విద్యుత్‌పైన  ఆధారపడి  కరంటుబావులు వీటికి  సంబంధించి  రైతాంగం  తీవ్రమైన  ఆందోళన  చెందుతున్న పరిస్థితి  ఉంది .   ముఖ్యమంత్రిగారు   దీనికొరకు   అదనంగా  మరొక  రు . 600 కోట్లు  ఇచ్చారని మంత్రిగారు  చెబుతున్నారు  .  సంతోషం .  ఎందుకంటే  ఉచిత విద్యుత్తుకు  సంబంధించి  ఈ ప్రభుత్వానికి మంచిపేరు  ఉంది . రైతులు  ఈ ప్రభుత్వాన్ని  బాగా  నమ్ముకున్నారు .  రైతుల గురించి  ప్రభుత్వం ఆలోచిస్తుందనే  విశ్వాసం  ఉంది .  ఇప్పుడు  నిరంతరం  అంతరాయం వలన  7 గంటలు  వస్తున్నది . గత  10,  12  రోజుల నుండి   అక్కడక్కడ   7 గంటలు  కాదు గదా  కనీసం  4, 5 గంటలు  కూడా రావడంలేదు .  2, 3 గంటలు  ఇంటరప్షన్  అవుతున్నది .  100 కెవి  ట్రాన్స్‌ఫార్మర్ల  దగ్గర  250  హెచ్‌పి ఉంది .  ఆ విధంగా  ఉండడం  వలన   కరంటు మోటార్లు  కాలి పోతున్నాయి .  దీనివలన  రైతాంగం తీవ్రమైన  నిరాశ,  నిస్పృహలకు  గురౌతున్నారు .  దీనికి  సంబంధించి  వారికి  ఏమీ తోచక,  దురుద్దేశ్యం కాదు ప్రభుత్వంపైన  వ్యతిరేకభావం  కాదు  గాని,  వారికి  ఇవన్నీ  తెలియదు,  గుడ్డెద్దుకు  కావలసింది  కన్ను లాగా ,  కరంటు  ఎక్కడో  పైన  ఆపివేస్తున్నారు , మాకు  అన్యాయం  జరుగుతున్నది  అనే  పరిస్థితి  ఉన్నది .  ఇక్కడ  ప్రొడక్షన్  తక్కువ  అయింది .  ఇతర  రాష్ట్రాల నుండి   కొనాలని  మనం  ఇక్కడ మాట్లాడుకుంటున్నాము .  వారికి  కావలసింది  కరంటు,  అనే  కోరిక  సహజంగా  వాళ్లకు ఉంటుంది . దాంతో వాళ్లు  ఆందోళన  చేయడం,  ట్రాన్స్‌కో అధికారులను  ఘెరావ్ చేయడం, నిర్బంధించడం వంటి అస్తవ్యస్త  పరిస్థితి దాదాపు  చాలా  జిల్లాల్లో  చూస్తున్నాము .  కానిస్టిట్యుయెన్సీలో  తిరగడానికి  వెళితే మమ్ములను   పట్టుకుని  ఏ జనరల్‌బాడీ  మీటింగ్‌కు  వెళ్లినా  అడుగుతున్నారు .  మేము  కూడా  పరిస్థితి చెబుతున్నాము .  ప్రభుత్వం  ప్రయత్నం  చేస్తున్నది , అందులో  భిన్నాభిప్రాయం  లేదు . పట్టింపు  లేకుండా ఉంది  అని  కాదు  ఉన్న  పరిస్థితులు  చూస్తే  రాక రాక  నీళ్లు   రావడం  జరిగింది .  చాలా  జిల్లాల్లో  కరువు

కొన్ని ప్రాంతాలలో ఉన్నా, నీళ్లు వాడడానికి ఉన్న పరిస్థితులలో వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగాన్ని ఆదుకోవలసిన ఆవశ్యకత ప్రభుత్వంపైన ఉంది . విద్యుచ్ఛక్తికి మనం ఏదైతే మాట ఇచ్చామో, పవర్ తోటి పవర్‌లోకి వచ్చామో తప్పనిసరిగా దానిని నిలబెట్టుకోడానికి కరంటు సరఫరా చేయాలని నేను అభిప్రాయపడుతున్నాను . సింగిల్‌ఫేజు ఇండ్లకు ఇవ్వడం ఒక భాగం టౌన్లలో కట్ చేయడం కూడా జరిగే ప్రక్రియ . ముందు రైతాంగాన్ని ఆదుకునే పనిచూడాలి . వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కాబట్టి దాదాపు 65 శాతం ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడ్డారు కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకుని , ఒకవైపు జలవిద్యుత్తు ప్రాజెక్టు అవుతుంది, ఇతర ఉత్పత్తి కూడా అవుతుంది కాబట్టి దీనిపై సీరియస్‌గా ప్రయత్నం చేసి, ముఖ్యమంత్రిగారు మానీటర్ చేసి దీనిపైన స్పందించి, రైతాంగాన్ని కాపాడడానికి చర్యలు తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

రా.7.30

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, మళ్లీ రాష్ట్రంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయి, ధర్నాలు గొడవలు ఎక్కువయ్యాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. మినిస్టర్ గారు మాట్లాడుతూ ఎప్పుడూ ఇచ్చేదాని కంటే ఎక్కువే ఇస్తున్నాము కదా ఇట్లా ఎందుకు జరుగుతోందని అనుకుంటున్నారు. వాస్తవంగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వర్షాలు బాగా వచ్చాయి. వర్షాలు రాగానే రైతులలో సంతోషం వెల్లివిరిసింది. గత 9 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ వేసుకోని పంటలు వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, భూగర్భ జలాలు పైకి వచ్చిన తరువాత, బోర్లు రీఛార్జ్ అయ్యాయి. పంట బాగా పండుతుందని నమ్మకం పెరిగిన తరువాత, అప్పటి వరకూ ఒక ఎకరంలో పంట వేసుకునే వారు ఇంకొంచం ఎక్కువ విస్తీర్ణంలో వేసుకోవడం వల్ల, ఎంత ఎక్కువ కరెంటు సప్లయ్ చేసినప్పటికీ కూడా ఈ పరిస్థితి నెలకొంది. మనం వాస్తవ పరిస్థితిని గ్రామాలలో చూస్తున్నాము. పగటి వేళల్లో కూడా స్ట్రీట్ లైట్లు వెలుగుతాయి. అక్కడ వుండే సర్పంచులు కాని, లైన్‌మెన్‌లు కాని దాని మీద దృష్టి పెట్టడం లేదు. దీని వల్లనే జరుగుతున్నాయనీ కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్లా కాదు.

ఇప్పుడు కరెంట్ వినియోగం ఎక్కువైంది కాని దానికి తగిన సప్లయ్ చేసే పరిస్థితి లేదు. మన రాష్ట్రంలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత, ఇందిరమ్మ గ్రామాలలో గత 50 సంవత్సరాల నుంచీ కరెంటు లేని గ్రామాలలో కూడా కరెంట్ వచ్చింది, అక్కడ ప్రభుత్వం తరఫున అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. అందువల్ల కొంచం పరిస్థితిని అర్థం చేసుకుని ఇళ్లలో కరెంటు సప్లయ్ తక్కువ చేయాలి, లైన్‌మెన్‌లకు జాగ్రత్తలు చెప్పి, కరెంటు వినియోగం విషయంలో కొంచం జాగ్రత్తగా వుండి, వృధాను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, గుజరాత్ రాష్ట్రంలో 24 గంటలూ, వారానికి 7 రోజులూ 3 ఫేజ్ కరెంటు ఇస్తున్నారు. చతీస్‌ఘడ్ రాష్ట్రంలో కూడా 3 ఫేజ్ కరెంటు, అన్-ఇంటరప్టెడ్ కరెంట్ తక్కువ ధరలకే ఇస్తున్నారు. మన దగ్గర కూడా అదే విధంగా 24 గంటలూ సరసమైన ధరలకు కరెంటు ఇచ్చే పరిస్థితి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలి. భూపాలపల్లిలో విద్యుదుత్పత్తికి సంబంధించిన పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. అక్కడ పని చేస్తున్న ఆఫీసర్స్‌ను తీసుకెళ్లి కడపలో వేసారు. వారు ప్రస్తుతం కడపలో పని చేస్తున్నారు. అందువల్ల భూపాలపల్లిలో జరగాల్సిన పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఇక గ్యాస్ విషయానికి వస్తే, మనకు అడిషనల్ గ్యాస్ కాదు, వచ్చే గ్యాస్ కూడా సరిగా రావడం లేదు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క యూనిట్ నుంచైనా అదనపు కరెంట్ వస్తోందా ? ఎందుకు ప్రొడక్షన్ తగ్గింది ? ఈ రోజు మీ పార్టీకి చెందిన ప్రభుత్వమే కేంద్రంలో వుంది. మనకు అవసరమైన గ్యాస్‌ను తీసుకురావలసిన అవసరం వుంది. మనకు ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్‌ను ఎక్కువ చేయాల్సిన అవసరం కూడా వుంది. మన అవసరాలకు తగినంతగా ప్రొడక్షన్ రావడం లేదు. ఎన్నో యూనిట్లు ఈ రోజు మూత పడ్డాయి. జనరేటర్ల రిపేరింగ్, గ్యాస్ షార్టేజ్ వల్ల అనేక యూనిట్లు మూత పడ్డాయి. మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన ఎలాటెడ్ పవర్‌ను తెచ్చుకోవలసిన అవసరం వుంది. మీరు రిలయన్స్ నుంచి తెస్తారో, ఎక్కడ నుంచి తెస్తారో, లేక గుజరాత్ గ్యాస్ కంపెనీ నుంచి తీసుకొస్తారో మీరే ఆలోచించాలి. భూపాల పల్లి ప్రాజక్ట్ తెలంగాణా ప్రాజక్ట్, అనేక సంవత్సరాల నుంచీ ఆలస్యం అవుతోంది. అది త్వరిత గతిన పూర్తయితే కాని, మీరు పెట్టుకున్న లక్ష్యాలు పూర్తయ్యే అవకాశం లేదు. భూపాల పల్లి ప్రాజక్ట్ గురించి ఆలోచించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై.కిష్టారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు తెలియజేసినట్లుగా రబీ సీజన్‌లో కూడా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వ్యవసాయానికి ఉదయం 4 గంటలు, రాత్రి 3 గంటలు, మొత్తం 7 గంటలు విద్యుత్‌ను ఇచ్చుటకు నిర్ణయించి ఉచితముగా ఇస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించుచున్నాను. ప్రతిపక్ష పార్టీలు ఒక విషయాన్ని మరచిపోతున్నాయి. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల భూగర్భ జలాలు బాగా పెరిగి ఎండిపోయిన బావులలో, బోర్లలో నీరు సమృద్ధిగా వచ్చినందున గత రబీలో రైతులు ఆశతో అక్రమ కనెక్షన్ల ద్వారా కూడా అధిక పంటలు సాగు చేసుకొంటే, ఆ పంటలను కాపాడడానికీ, ట్రాన్స్‌ఫారాలు ఇచ్చి సబ్ స్టేషన్ల నిర్మాణం చేసి అవసరమైన చోట పవర్ ట్రాన్స్‌పారమ్స్ స్థాయిని పెంచి అవసరమున్న చోట అదనంగా గంట సరఫరా ఇచ్చి రైతులకు ఏ మాత్రము ఇబ్బందులు లేకుండా సాగు చేసిన పంటలన్నింటినీ పూర్తిగా కాపాడడం జరిగినది.

రాబోయే రబీ సీజనులో కరెంటు సరఫరాలో అంతరాయము లేకుండా చూడాలి. కరెంటు ఉత్పత్తిని పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనవలసిన అవసరమున్నది. మనము విద్యుత్‌ను హైడల్ ద్వారా, థర్మల్ ద్వారా మరియు గ్యాస్ ఆధారితంగా ఉత్పత్తి చేస్తున్నాము. రోజు రోజుకూ పెరుగుతున్న డిమాండును తట్టుకునేందుకు వీలుగా వ్యవసాయానికి, పరిశ్రమలకు మరియు గృహావసరాలకు అనుకూలంగా ఉత్పత్తిని పెంచేందుకు అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయుటకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ప్రభుత్వము పెద్దఎత్తున అవసరమున్న చోట్ల సబ్ స్టేషన్ల నిర్మాణము చేయుచున్నది, ట్రాన్స్‌ఫారాలను రైతులకు ఇస్తున్నది. ఐడిల్‌గా ఉన్న ట్రాన్స్‌ఫారమ్‌లను, బ్యాక్ టు బ్యాక్‌గా పెట్టిన ట్రాన్స్‌ఫారములను అవసరమున్న చోట్ల పెట్టి కావలసిన మెటీరియల్ ఇచ్చి, వినియోగంలోకి వెంటనే తీసుకురావాలని, రైతులకు ఏ మాత్రం ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరుచున్నాను. గత 10 రోజులుగా వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన మాట వాస్తవం. తమరి ద్వారా ప్రభుత్వానికి మరియొకమారు మనవి చేయుచున్నాను. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ రంగానికి, ఈ రాబోయే రబీ సీజనులో కూడా రోజుకు 7 గంటల పాటు విద్యుత్ సరఫరా తప్పకుండా ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రి మరియు వ్యవసాయ శాఖామాత్యుల విజ్ఞప్తుల మేరకు రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం జరిగినది. అవసరమైతే ప్రభుత్వము పరిశ్రమలకు కోత విధించియైనా వ్యవసాయ రంగానికి 7 గంటల పాటు

సరఫరా చేయాలని మా జిల్లాలో ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బ తిన్నందున రబీలో సాగు చేసిన పంటలను కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాను.

( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )
( మైక్ కట్ చేయబడింది )

MR. SPEAKER: Now the Minister will reply. Thereafter we will close. I am happy that at least on the last day we could transact some business.

SRI KOMIREDDY RAMLU: Sir, now that we are winding up the debate...

MR.SPEAKER: We are winding up the entire session.

SRI KOMIREDDY RAMLU: Sir, Diwakar Reddy Garu is restless. He wants to wind up the debate soon. I will take only half a minute. I will appreciate the Hon'ble Chief Minister's efforts to improve the power position. The Hon'ble Minister has rightly said that after advent of Dr. Y.S.Rajasekhara Reddy Garu's Government, free power given to farmers. People are happy now. I have two requests. One is that the defaulters should not be sent to jail. ఎక్కడైనా వినియోగదారులు చిన్న చిన్న మొత్తాలలో వున్న పవర్ బిల్స్‌ను చెల్లించలేకుండా డీఫాల్ట్ అయిన వారిని జెయిల్‌కు పంపిస్తున్నారు. ఆ సిస్టమ్‌ను వైండప్ చేయండి. ఇక ముందు ఎక్కడా డిఫాల్టర్స్‌ను జెయిల్స్‌కు పంపించకుండా సరియైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. అట్లాగే మా దగ్గర తెలంగాణా ప్రాంతంలో అనేక మంది మస్కట్, దుబాయ్ వంటి పొరుగు దేశాలకు వలసలకు పోతున్నారు. ఇక్కడ వారి కుటుంబ సభ్యులు మాత్రమే వుంటున్నారు. రాత్రిపూట విద్యుత్‌ను సరఫరా చేయడం వల్ల ఇళ్లలో వుండే ఆడవారు పొలాలకు వెళ్లవలసి వస్తోంది కాబట్టి రాత్రిపూట విద్యుత్ సరఫరా చేయవద్దని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( మైక్ కట్ చేయబడింది )

రా.7,40

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: నేను నోట్‌లో క్లియర్‌గా చెప్పాను. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారి ఆదేశాలు ఉన్నాయి. ఏమయినా కూడా వాస్తవాలు చెప్పమన్నారు. కొంచెం సమస్య ఉంది. రెక్టిఫై చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. వేరే రాష్ట్రాల నుండి కొనుగోలు చేయడానికి రు.600 కోట్లు ముఖ్యమంత్రి అడిషనల్‌గా శాంక్షన్ చేశారు. త్వరలో తీసుకొని కరెంటు సప్లై చేస్తామని చెబుతున్నాను. గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు చెప్పారు. లో వోల్టేజ్ ఉందన్నారు. నల్గొండ జిల్లాలో గతంలో 2004లో ఒక్క ట్రాన్‌ఫార్మర్‌ని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదు.

అక్కడ రైతులు కొనుక్కున్నారు. ఎం.పి. ఫండ్స్‌తో రైతులు కొన్నారు. 9 సంవత్సరాలు గత తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వలేనిది మేము ఈ రెండు సంవత్సరాలలో దానికన్నా ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్ నల్గొండకు ఇచ్చామని తెలియచేస్తూ 2005-06లో 3,600 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చాము. దానిలో 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్, 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి. ఒక్కనల్గొండ జిల్లాలోనే ఇచ్చాము. 2006-07లో ఫైనాన్షియల్ ఇయర్ పూర్తికాకముందే 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ 600, 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ 780 ఇవ్వడం జరిగిందని పెద్దలకు తెలియచేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే దొరికేది కాదు. ఎస్.సి., ఎస్.టి కాలనీల గురించి తెలిసినదే. ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

రైతులకు రు.1200 కోట్ల బకాయిలు మాఫీ చేశాము. రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి., కాలనీల వారి గత బకాయిలన్నీ మాఫీ చేయాలనీ, వారి మీద ఉన్న కేసులు ఎత్తి వేయాలని చెబితే ముఖ్యమంత్రి ఈ విషయం గురించి ఒక సమావేశంలో స్పీచ్‌లో చెప్పడం జరిగింది. ఇంప్లిమెంటేషన్ కూడా జరుగుతోంది. నవంబరు 1వ తేదీ నుండి అమలులో వచ్చింది. రు.183 కోట్లతో 6.45 లక్షల మంది బకాయిలు ఉన్న వారివి ఎస్.సి., ఎస్.టి కాలనీలు కలిపి మొత్తం మాఫీ చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఏపిఈఆర్‌సి.,కి పంపించాలి. ఫైనాన్స్‌లో డబ్బులు ఉన్నాయి. టెక్నికల్ శాంక్షన్ నిమిత్తం ఏపిఈఆర్‌సికి పోతుంది, మేము మాత్రం డిస్‌కనెక్షన్‌కి సంబంధించి వద్దని ఆర్డర్ ఇచ్చాము. ఏపిఈఆర్‌సి ఆర్డర్ వచ్చేవరకూ వేచిఉండకండీ, ఎవరి కనెక్షన్స్ డిస్‌కనెక్ట్ చేయవద్దని చెబుతున్నాము. నవంబరు నెలలో ఒకవేళ ఛార్జీ రు.50 వస్తే ఇప్పటి సిస్టం పెట్టాము. దాని ప్రకారంగా, ఒకవేళ రు.1,000 బకాయి ఉంటే, అందులో ఈ నెల రు.30 వస్తే , రు.30 కట్టాలి. దానికి ప్రభుత్వం,వారి తరఫున నుండి రు.30 కన్జ్యూమర్‌కి కడితే వీరి బకాయిలు రు.970 అవుతాయి. వాడుకొన్నంత బిల్లు కడితే ప్రభుత్వం వీరి దగ్గర నుండి డబ్బులు కట్టేస్కీమ్ కూడా ముఖ్యమంత్రి పెట్టారు. ఫైనాన్స్ సమస్య వచ్చినా ఎస్.సి., ఎస్.టిలకు రు.183 కోట్లతో ఈ స్కీమ్ ఇచ్చాము. రాజీవ్‌గాంధిగ్రామీణ విద్యుత్ యోజన స్కీమ్‌కి మనకు ఇంకా డబ్బులు కేంద్రం నుండి రావాలి. కేవలం రు.19 కోట్లు మాత్రమే ఇప్పటికి వచ్చాయి. ఇంకా రావాలి. అయినా, ముఖ్యమంత్రి ఇదేశాల మేరకు ఇప్పటికి అడిషనల్‌గా రు.80 కోట్లు మా డిస్‌కామ్ ద్వారా ఖర్చు పెట్టి రాష్ట్రం అంతటా త్వరగా పని చేస్తున్నాము. కేవలం రు.125 కడితే ఆర్.జి.జి.వై., విద్యుత్ యోజన ప్రకారంగా వారికి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది.

కనెక్షన్స్‌కి సంబంధించి కూడా మొన్న ఇందిరమ్మ పథకం రెవ్యూ సమావేశంలో కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో ఈ సబ్జక్ట్ రెవ్యూ చేస్తె మంచి రిజల్ట్స్ వచ్చాయి. ఈవర్క్ ఆపకుండా డిస్‌కామ్ బడ్జెట్‌తో చేస్తున్నామని తెలియచేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, చాలా ఆరోపణలు చేశారు. ఒక్కసారిగా గ్యాస్ సమస్య ఎందుకు వచ్చిందని వారు ప్రశ్నించారు. దానికి తెలుగుదేశం ప్రభుతం మాత్రమే బాధ్యులు కారు, వారు కూడా బాధ్యులే. అప్పుడు అక్కడున్న వెంకయ్యానాయుడు, అప్పటి ఎన్.డి.ఏ ప్రభుత్వం అందరూ కలిసి గూడుపుఠాణి ఆడారు. ఓఎన్‌జిసితో అగ్రిమెంట్ చేయకుండా గ్యాస్ అథారిటి ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తో అగ్రిమెంట్ చేస్తారా? ఎవరు ప్రొడ్యూజ్ చేస్తారోవారితో అగ్రిమెంట్ చేయకుండా ట్రాన్స్‌పోర్టర్‌తో అగ్రిమెంట్ చేసి ఈ రోజు ఆ బాధ్యతను తప్పించుకోలేరని తెలియచేస్తున్నాను. గేల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్రిందకు వస్తుంది. అది కూడా పెట్రోలియం మంత్రిత్వ శాఖా క్రిందకు వస్తుంది. అప్పుడు వీరు వారు కలిసి చేసిన దాని ఫలితమే ఈనాడు 8 కోట్ల రాష్ట్ర ప్రజలకు ఇబ్బందకల్గించేదిగా మారింది. కిషన్ రెడ్డిగారికి తమ ద్వారా మనవిచేసేదేమంటే, ఏ ప్లాంట్ అయినా 36 నెలలకి మినిమం తయారవుతుంది. జీరో అవర్‌కి దానికి 36 మాసాలు అంటే దాదాపు మూడు సంవత్సరాలు. ఏ ప్లాంట్ ఆ సమయం లేకుండా ప్రపంచంలోనే తయారుకాదు. జీరో డేట్ నుండి 36 మాసాలు. మేము పదవిలోకి రాగానే మా ప్రభుత్వ కంపెనీ జెన్కో ద్వారా మాకు బొగ్గు ఉన్నప్పటికీ కోల్ కంపెనీలను పెట్టకుండా ప్రైవేట్‌వారి మీద ఆధారపడకుండా ప్రభుత్వ కంపెనీ ద్వారా 1500 మె.వా. వచ్చే రెండు సంవత్సరాలు అంటే 2008కి ముఖ్యమంత్రి ద్వారా దీనిని తీసుకువస్తాము. 36 నెలలు కాలేదు. మీరు ఏమి తెచ్చారు, ఏమయింది అంటే ఏ ప్రాజెక్ట్ మొదలు పెట్టినా దాని ప్రారంభం తేదీ అంటే జీరో అవర్ నుండి 36 నెలలు పడుతుందని తెలియచేస్తున్నాను. కిష్టారెడ్డిగారు ఒక విషయం చెప్పారు. దానికి సంబంధించి మేము పూర్తిగా ప్రయత్నం చేస్తున్నాము. గతంలో ఎప్పుడూ లేనిది వేల సంఖ్యలో ప్రతీ జిల్లాలో 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ 25 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్స్‌కానీ క్వాలిటీ కరెంటు ఇవ్వలేని

ఉద్ధేశంతో ఎటువంటి రైతులకు కూడా ఇబ్బంది లేకుండా చేశాము. అవసరమయితే ఇండస్ట్రీస్‌కి కరెంటు కోత విధించాలని ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. అవసరమయితే పరిశ్రమలకు కరెంటు కోత విధించి రైతులను ఆదుకొని 7 హెచ్‌పి కరెంటు ఖచ్చితంగా ఇస్తామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః పోతిరెడ్డిపాడు మీద స్టేట్‌మెంట్ ఉండింది. నోటీస్ ఇచ్చిన సభ్యులు సస్పెండ్ అయ్యారు.....

( అంతరాయం )

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ ఒక్కరైతును కూడా జైలుకి పంపలేదు. అయితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2.72 లక్షల మంది రైతులను జైలులో పెట్టిన ఘనత వారికి దక్కింది. మా ప్రభుత్వ హయాంలో అటువందిటి ఒక్క సంఘటన కూడా జరగలేదు. ఎక్కడయినా డొమెస్టిక్ కనెక్షన్స్‌లో ఏదైనా ఇబ్బంది జరిగితే పరిశీలించి చేస్తామని తెలియచేస్తున్నాను.

రా.7.50

MR. SPEAKER: The subject relating to Pothireddipadu Head Regulator stands in the name of the Members suspended. The Statement by the Hon'ble Minister for Major Irrigation will form part of the proceedings. It is laid on the Table of the House.

The second 304 regarding alleged irregularities in Yellampalli Irrigation Project Tenders also forms part of the proceedings of the House.

## పన్నెండవ శాసనసభ ఎనిమిదవ సమావేశపు గణాంక వివరములు

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | 10 |
| 2. | No.of hours for which the Assembly worked | 54Hrs.50 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | 70 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | 80 |
| 5. | No. of Short Notice Questions answered | 3 |
| 6. | No. of Supplementaries answered | 136 |
| 7. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 22-12-2006 | 41 |
| 8. | No. of answers to Starred Questions placed on the Table of the House on 22-12-2006 | 120 |
| 9. | No. of answers to SNQs. placed on the Table of the House on 22-12-2006 | 9 |
| 10. | No.of Notices under Rule 304 admitted and Statements made by the Ministers. | 1 |
| 11. | No.of Speeches made by the Members | 96 |
| 12. | No. of Statements made by the Ministers | 19 |
| 13. | No. of Bills Introduced | 9 |
| 14. | No. of Bills Passed | 10 |
| 15. | No. of Short Discussions discussed | 3 |
| 16. | No. of Adjournment Motions Received and Disallowed | 74 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 22-12-2006**

| | | |
|---|---|---|
| 1. | Indian National Congress | 186 |
| 2. | Telugu Desam Party | 45 |
| 3. | Telangana Rashtra Samithi | 26 |
| 4. | Communist Party of India (Marxists) | 9 |
| 5. | Communist Party of India | 6 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | 5 |
| 7. | Bharatiya Janata Party | 2 |
| 8. | Janata Party | 2 |
| 9. | Bahujan Samaj Party | 1 |
| 10. | Samajwadi Party | 1 |
| 11. | Independents | 11 |
| 12. | Nominated | 1 |
| | Total | 295 |

With the consent of the House, I adjourn the House *sine die.*

(Then the House adjourned sine die at 7.52 p.m.)